# అధికారిక నివేదిక

(తొమ్మిదవ సమావేశము: ఇరవైమూడవ రోజు)

బుధవారము, 17 మార్చి 1993.

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### ఎన్. ఎస్ కాలువలకు మరమ్మతులు

131-

*8295-(ఓ)- సర్వశ్రీ ఎన్. రాఘవరెడ్డి, (నక్రేకల్), టి. వెంకటేశ్వరరావు (మధిర), పాటూరు రామయ్య (నిడుమోలు), డి. రాజగోపాల్ (ఆచంట), సిహెచ్. జయరాం బాబు (గుంటూరు-II), పి. నాగేశ్వర రావు (ఖమ్మం), సి. శేఖర్ రెడ్డి (నర్సాపూర్), మహమ్మద్ రజబ్ అలీ (సుజాతనగర్), డి. చినమల్లయ్య (ఇందుర్తి), కె. భిక్షం (భూర్గంపహాడ్), జి. యాదగిరి రెడ్డి (రామన్నపేట), ఎం. టి. చౌహాన్ (దేవరకొండ):-ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎన్.ఎస్. కాలువల వ్యవస్థకు పడిన గండ్లు గత రెండు సంవత్సరాలుగా వ్యవసాయ దారులకు విపరీతమైన నష్టాన్ని కలుగజేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) వచ్చే సంవత్సరం నీటిసరఫరా నిరంతరాయముగా జరుగునట్లు చూచుటకై రానున్న ఆఫ్‌సీజనులో బేధ్యస్థానములన్నింటికి మరమ్మతులను చేపట్టుటకుగాను ఏవైనా ప్రత్యేక చర్యలను గైకొనుటకు ప్రభుత్వం యోచిస్తున్నదా; అయినచో, అందుకు సంబంధించిన వివరాలెవ్వి;

(ఇ) ఎన్.ఎస్. డ్యాంయొక్క కుడి, ఎడమ కాలువల క్రింద ప్రస్తుతం సాగుచున్న భూమి విస్తీర్ణంఎంత?

ముఖ్యమంత్రితరఫున వాణిజ్య పన్నులశాఖ మంత్రి (శ్రీ కే. ప్రభాకరరావు):-
(అ) నాగార్జునసాగరు ప్రాజెక్టు కాలువ వ్యవస్థకు గండ్లుపడినప్పటికి, యుద్ధ ప్రాతిపదిక మీద గండ్లను పూడ్చడానికి శాఖ తక్షణ చర్యలు తీసుకుని నీటి సరఫరాను పునరుద్ధరించినందువల్ల పంటలకు స్వల్పంగా నష్టం వాటిల్లింది.

*An asterisk before the name indicates confirmation by the Member.

(ఆ) అవునండీ, తరచుగా గండ్లు పడటానికిగల కారణాలను గురించి ఎడమ, కుడి కాలువల వ్యవస్థకు తరచుగా గండ్లు పడకుండా అరికట్టడానికి నివారక చర్యల సూచనలను గురించి ఒక సమగ్ర నివేదికను పొందే నిమిత్తం, 3-2-1993 తేదీ గల ప్రభుత్వ ఉత్తరువుననుసరించి ఒక నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేయడమయింది. కాలువల వ్యవస్థను మెరుగుపరచడం కోసం స్వల్పకాలిక, ప్రాతిపదికప్పైన, దీర్ఘకాలిక ప్రాతిపదికప్పైన తీసుకోవలసిన చర్యలను కూడా సంఘం సూచించగలదని ఆశించడమయింది. నిపుణుల సంఘం సిఫారసుల ఆధారంగా, నాగార్జునసాగరు ప్రాజెక్టు క్రింది కాలువల వ్యవస్థ పనితీరును మెరుగుపరచాడానికి చర్యలను తీసుకోవడమవుతుంది.

(ఇ) 1991-92, 1992-93 సంవత్సరాలలో ఒక్కొక్క కాలువ వ్యవస్థ క్రింద సాగయిన భూమి మొత్తం విస్తీర్ణం ఈ క్రింది విధంగా ఉంది:-

నాగార్జునసాగర్ ఎడమకాలువ:-

| | | |
|---|---|---|
| 1991-92 | | 7.60 లక్షల ఎకరాలు. |
| 1992-93 | మొదటి పంట క్రింద | 6.796 లక్షల ఎకరాలు. |
| | రెండవ పంట క్రింద | 2.077 లక్షల ఎకరాలు. |

నాగార్జునసాగరు కుడి కాలువ:-

| | | |
|---|---|---|
| 1991-92 | | 9.18 లక్షల ఎకరాలు. |
| 1992-93 | మొదటి పంట క్రింద | 9.33 లక్షల ఎకరాలు. |
| | రెండవ పంట క్రింద | 1.50 లక్షల ఎకరాలు. |

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, కుడికాలువ లెక్క తీసుకుంటే, 1964లో ఒకసారి తెగింది; 1972లో తెగింది; 1974లో తెగింది; 1976లో తెగింది.; 1984లో తెగింది; 1986లో తెగింది ; 1972లో తెగినప్పుడు పోచంపాడు, (శ్రీరామసాగర్ ప్రాజెక్టుం నాగార్జునసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్సుతో ఒక కమిటి వేశారు. ఎందుకు తెగింది; ఏమి చేయాలని వేశారు, ఆ కమిటి రిపోర్టు ఎక్కడ పారేశారు? అది చెప్పండి? తరువాత 1984లో తిరిగి వీర్రాజు ఒకాయన టెక్నికల్ ఆఫీసర్‌ను వేశారు. ఆయన రిపోర్టు ఏమైంది? మళ్లీ యిప్పుడు నిపుణుల సంఘం వేశారు అంటున్నారు. గండ్లు ఎప్పుడు పడినా నిపుణుల సంఘం వేస్తాము, వారు రిపోర్టు ఇస్తారు. అది చదువుకుంటారు. ఖచ్చితంగా అడిగినప్పుడు నిపుణుల సంఘం అనే అర్థం వస్తుంది: కాని, గత రెండు రిపోర్టులలో ఏమి వున్నది? సభముందుపెట్టండి. అదేవిధంగా వీర్రాజుగాని, చీఫ్ ఇంజనీర్లు కాని యిచ్చిన రిపోర్టుపై మీరు తీసుకున్న చర్యలు ఏమిటి చెప్పాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే, మీరు స్వల్పమైన నష్టం అయింది అన్నారు. నష్టం లక్షల ఎకరాల్లో నాట్లు పడలేదు; వేల ఎకరాలు ఎండిపోతున్నాయి. ఫిడేలు వాయిస్తున్న సామెత చెప్పాల్సి వస్తుంది. దీన్ని సీరియస్‌గా తీసుకోవలసిన అవసరంవున్నది. యిన్ని కమిటీలువేసి, మళ్లీ ఇంకొక కమిటి వేయడం అర్థంలేకుండా వున్నది.

శ్రీ కె. ప్రభాకరరావు:– అధ్యక్షా, యీ కమిటీ వేసిన మూల ఉద్దేశం. యిప్పుడు ఏమిటంటే, వేసినటువంటి కమిటీలో....

శ్రీ యన్. రాఘవరెడ్డి:– అంతకు ముందు వేసిన కమిటీలో 1973లో ఇద్దరు చీఫ్ ఇంజనీర్లను కలిపి కమిటీవేశారు. మళ్లీ 1984లో వీరాస్వామిగారిని వేశారు. ఆ వీరాస్వామి కమీషన్ రిపోర్టు ఏమైంది. చీఫ్ ఇంజనీర్ల కమిటీ రిపోర్టు ఏమైంది.? వారు చెప్పిన సూచనలు ఏమిటి? మీరు తీసుకున్న చర్య ఏమిటి? యేటా, 5 – 6 సార్లు తెగడం, వేల ఎకారాలలో పంటలు ఎండిపోవడం జరుగుతున్నది. రైతులు నానా కష్టాలు పడుతున్నారు. ఆ రిపోర్టులను సభావేదిక మీద పెట్టండి? మళ్లీ కమిటీ వేశారంటున్నారు. 1984లో రిటైర్డ్ ఆఫీసర్ వీరాస్వామిని వేశారు. యిప్పుడు మీరు వేసిన నిపుణుల సంఘం చాలు అన్నారు. ఏమైనా వున్నదా? అది అయినా చెప్పండి?

శ్రీ కె. ప్రభాకరరావు:– తమకు మనవి చేసినట్లుగా 1973లో చీఫ్ ఇంజనీరు, నాగార్జునసాగర్, చీఫ్ ఇంజనీరు, పోచంపాడు ప్రాజెక్టు వారిని వేయడం జరిగింది. వారు కొన్ని సిఫార్సులు చేశారు. కట్టలను కట్టే మట్టిలో కరుగు శాతం 5-20 వున్నచో, అటువంటి మట్టి వాడరాదు, అని కొన్ని వారు టెక్నికల్ సూచనలు యిచ్చారు. దానిమీద తీసుకునే ఏక్షన్ ఏమిటంటే, నిధుల కొరత మూలంగా గండ్లు పూడ్చడానికి మాత్రం కమిటీ సూచన మేరకు పనిచేయడం జరిగింది. మిగిలిన పనులు కాలువ కట్ట వేసిన తరువాత ప్రయత్నం చేయడం జరుగుతుంది. అప్పుడు జరుగుతుంది. అప్పుడు 1984లో ఎక్స్‌పర్ట్ కమిటీ -- వీరాస్వామి కమిటీవేయబడింది. వారు కూడా నీటి గ్రావెల్ లేక రివెట్‌మెంట్ చేయడం నేలలో కరుగు లవణాలు ఎక్కువగా వుంటే, రివేట్‌మెంటుకు గ్రౌటింగుచేయడం, కట్టలకు వాడిన మట్టి పొంగేస్వభావం కలిగినదైతే, 8–9 ఫీట్ల నీటివైపు గ్రావెల్‌లోనికి మొరంతో నింపి, రోలర్‌తో రాపోల్ చేయడంతగినపరిమాణంలో మట్టిని చేర్చి కన్సాలిడేట్ చేయాలని యిలాగే యిచ్చారు. గవర్నమెంటు వారి ఆమోదంపొందింది. 1984లో నిధుల కొరతవల్ల అప్పుడే గవర్నమెంటు ఆమోదం పొందబడి గండ్లుపడిన చోట్ల కమిటీవారి సూచనలు మేరకు చేయబడిన పనులు బాగానే వున్నాయి. కొన్నికొన్ని చోట్ల కొద్దిగ నష్టం వచ్చింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– దయచేసి ఆనివేదికను పెట్టమనండి? ఒకటి – మళ్లీమళ్లీ నిపుణుల సంఘం ఎందుకు వేయబడింది చెప్పండి?

శ్రీ కె. ప్రభాకరరావు:– పెట్టడానికి నాకు అభ్యంతరంలేదు. యిట్ యీజ్ ఎ పబ్లిక్ డాక్యుమెంటు. అలాగే రాఘవరెడ్డిగారు – యిప్పుడు వేసిన కమిటీ ఏమో ముఖ్యమంత్రిగారు ఒక ప్రత్యేకమైన ఉద్దేశ్యంతో టెంపరరీ మెజర్స్–ఇమ్మీడియెట్‌గా ఏమి చేయాలి? లాంగ్‌స్టాండింగుగా ఏమి చేయాలి అనేదానికి సమగ్రమైన నివేదికను యివ్వాలనే ఇంజనీర్లతో ఒక ఎక్స్‌పర్టు కమిటీ, రిటైర్డు సిఇతో వేయడం జరిగింది. ఫిబ్రవరిలో వేశాము – సుమారు ఏప్రిల్ నెలలో రిపోర్టు వస్తుంది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:– చంద్రవంక ద్వారా 1967లో నీరు వదిలితే కట్టలు పోయాయి. అంత భద్రంగా వున్నాయి. దాన్ని బట్టి అసలు కమిటి రిపోర్టు...

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– మంత్రిగారు సమాధానం చెప్పారు. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు కూడా సభలో వున్నారు. వారి దృష్టికి రావలిసిన అవసరం వున్నది. కమిటి వేశారు. యిప్పటికి ఏమి నివేదిక వచ్చిందో తెలియదు. ఫిబ్రవరిలో వేశారు. ఏ రైతుకు తెలియదు. రైతులతో ఆలోచించలేదు. అధ్యక్షా, కుడి, ఎడమ కాలువ కింద నిర్ధారించిన ఆయకట్టు మొత్తం ఎంత? ఎడమకాలువ కింద సేద్యం అయింది మీరు లెక్క యిచ్చారు. కుడికాలువ కింద ఐడి గాని వెట్‌గాని నిర్ధారించిన ఆయకట్టు ఎంత? ఈ కాలువల్లో నీరు వదిలిన దగ్గర నుంచి ఎన్నిసార్లు గండ్లు పడ్డాయి? ఇది ఒక కీలకమైన ఆధునిక దేవాలయంగా నెహ్రూగారు అభివర్ణించిన ప్రాజెక్టు అధ్యక్షా, నీరు రావడంలేదు పదేపదే –గత 5 సంవత్సరాలనుంచి మొత్తుకుంటున్నా అరణ్యరోదన అయింది. మొత్తం ఎన్నిసార్లు గండ్లుపడ్డాయి? మంత్రిగారు చెప్పారు. వీర్రాజు కమిటి రిపోర్టు గురించి 1987లో అప్పుడు గుంటూరు జిల్లాకు సంబంధించి సత్తెనపల్లి శాసనసభ్యుడు అడిగితే ఒక
.30 మాట చెప్పారు. కొన్ని కాగితాలు దొరకలేదని. అది ఎలా? కాగితాలు ఏమయిపోయాయో నాకు అర్థం గావడం లేదు. ఇది యథార్థమయిన విషయం. ఏక సభ్య కమీషన్‌ను వేస్తే ఆయన ఇచ్చిన కాగాతాలు పోయాయని పెట్టలేదు. కాగితాలు పోయిన మాట నిజమేనా? ఆ కాగితాలు పోవడానికి గల కారణాలు ఏమిటి? ఎడమ కాలువ క్రింద మూడు జోన్‌లు వున్నాయి. నల్గొండ జిల్లా నుంచి మున్నేరు దాకా ఫస్ట్‌జోన్. మున్నేరు దాటిన తరువాత నూజివీడు పోవడానికి ఖమ్మం జిల్లాలో రెండవ జోన్ వున్నది. ఆ తరువాత మూడవ జోన్. చివరి జోన్ ఐ.డి.గా నిర్ధారించడం జరిగింది. 1990–91వ సంవత్సరం నుంచి 1992–93వ సంవత్సరం వరకు ఈ ఐ.డి. క్రాప్‌కు నవంబర్ నెల నుంచే నీరు యివ్వాలి. నవంబర్ నుంచే ఐ.డి. క్రాప్ దాదాపు పొద్దుతిరుగుడు పువ్వు, వేరుశెనగ వగైరా వేసుకుంటారు. 1990–91వ సంవత్సరంలో మూడు నెలల లోపే 5 సార్లు గండిపడింది. సగటున ఒక గండి పూడ్చడానికి 10రోజులు పట్టింది. అయిదు పదులు యాబది రోజులు పోయిన తరువాత నీరు ఇస్తే మూడు తడులు, రెండు తడులు పోయిన తరువాత కొద్దిగా పంట నష్టం జరిగిన మాట వాస్తవం అని అంటున్నారు. మరి ఇది వాస్తవమేనా? ఎందుకు మమ్మలను మభ్య పరుస్తారు? ఈ కాలువ మొత్తం వాడకం బట్టి వారు చెప్పారు. అందుకుని ముఖ్య మంత్రిగారికి మనవిచేసేది ఏమిటంటే నివేదిక తెప్పించాలి. ఈ కమిటి వెళ్ళినప్పుడు రైతులను ఎవ్వరిని సంప్రదించలేదు. అందు చేత నిధులను సమకూర్చి ఎన్ని రోజుల లోపు బాగు చేయిస్తారు? మొత్తం నిర్ధారించిన ఆయకట్టు ఈ రెండు కాలువల క్రింద ఎంత? ఎన్ని సార్లు గండ్లుపడ్డాయి? సగటున ఎన్ని రోజులు పట్టింది? ఇప్పటికి ఎన్ని కోట్ల రూపాయలు నాశనం చేశారు? వీర్రాజు కమిటీ రిపోర్టు పెట్టిస్తారా? ఎడమ కాలువ క్రింద నీరు ఇచ్చారా?

శ్రీ కె. ప్రభాకరరావు:– ఈ సమస్య ఈనాటిది కాదు. దశాబ్దాల నుంచి వున్న సమస్య. దీనికి తరచు ఇన్ని సంవత్సరాల నుంచి సరైన నిధులు లేకపోవడం వలన శాశ్వతమైన నివారణోపాయం చేయలేక పోయారని మనవిచేస్తున్నాను. అలాగే ఆయకట్టు విషయం నాగార్జునసాగర్ రైట్ కెనాల్ క్రింద ఆయకట్టు ఉద్దేశింపబడినది. 11 లక్షల

74 ఎకరాలు. ఆయకట్టు లోకలైజ్ చేసింది. 11 లక్షల 20 వేల ఎకరాలు. అలాగే ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేసింది. 11 లక్షల 4 వేల ఎకరాలు. ఇవాళ ఇరిగేట్ అవుతున్న యావరేజ్ ఏరియా 9 లక్షల 50 వేల ఎకరాలు.

మిస్టర్ స్పీకర్:– సమాచారం పంపితే సరిపోతుంది. వివరాలన్నీ చదవాలంటే 20 నిమిషాలు పడుతుంది.

శ్రీ కె. ప్రభాకరరావు:– బర్నింగ్ ప్రాబ్లెమ్. ఆయకట్టు కాంటెంప్లేట్ చేసినది 10 లక్షల 38 వేల ఎకరాలు. ఆయకట్టు లోకలైజ్ చేసింది 9 లక్షల 80 వేల ఎకరాలు. ఇన్షియల్‌గా పొటెన్షియల్ క్రియేట్ చేసింది 8 లక్షల 75 వేల ఎకరాలు. ఇవాళ యావరేజ్‌న ఇరిగేషన్ అవుతున్నది 8 లక్షల 6 వేల ఎకరాలు. అధ్యక్షుల వారు మనవిచేసినట్లుగా టైమ్ అయిపోతుంది కాబట్టి నాదగ్గర వివరాలు వున్నాయి. అవి టేబుల్ ముందు పెడతాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, తమరి అటెన్షన్‌లో ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. " Eventhough breaches occurred on Nagarjuna Sagar Project Canal system there was minimam damage caused to crops because of immediate action taken by Department for closure of breaches on war footing basis and restoring water supply"- అని జవాబు ఇచ్చారు, which is not correct. పోయిన సంవత్సరం 1992-93 ఈ సీజన్‌లో లెఫ్ట్ కెనాల్‌కు కాని, రైట్ కెనాల్‌కు కాని ఎన్ని సార్లు బ్రీచెస్ పడ్డాయి? రిపేర్ చేయడానికి ఎంత సమయం పట్టింది? దీని వలన పంట మాగ్జిమమ్ డ్యామేజ్ అయిందని నా అభిప్రాయం. రెండవ జవాబులో ఎక్స్‌పర్ట్ కమిటీని వేస్తామన్నారు. ఎక్స్‌పర్ట్ కమిటీ అవసరంలేదు. రెండు ఎక్స్‌పర్ట్ కమిటీలు అయిపోయాయి. అయిపోయిన తరువాత what is the reply given by the Minister? Because of paucity of funnds we could not implement it. ఫండ్స్ ఇస్తారో లేదో ముఖ్యమంత్రిగారు, రోశయ్యగారు, అందరు ఆలోచించి చెప్పాలి. యాక్చువల్‌గా ఒకటే స్థలంలో పదేపదే పడుతున్నది. లెఫ్ట్ కెనాల్ అయితే మాకు తెలుసు. 10 కిలో మీటర్ల రేంజ్‌లో మూడు లేక నాలుగు సార్లు ఒకే స్థలంలో పడుతున్నది. నేటిని ఎలౌవ్ చేయడం లేదు. అందుకని will you provide more funds for the permanent repairs? I want a direct answer. నాకు డైరెక్ట్ ఆన్సర్ కావాలి. మరల, మరల నలుగురం అడగం, ఏప్రిల్ 15వ తారీకున గండ్లు పడ్డాయి. నవంబర్, డిసెంబర్ నెలల్లో కూడా గండ్లు పడి పంటలు దెబ్బతిన్నాయి. ఇప్పుడు ఏదో పంటలు వేసుకున్నారు. ఈ ఏప్రిల్ 15వ తారీఖుకు అయినా నీరు ఇస్తారా? రైతులకు నష్టం జరిగింది.

శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి:- అధ్యక్షా, కుడి, ఎడమ కాలువలకు తరచుగా గండ్లు పడడం వాస్తవమే. ఇది ఆందోళనకరమైన విషయం. నల్గొండకు వెళ్ళినప్పుడు నాకు కూడా చెప్పారు. తరువాత గుంటూరు వెళ్ళినప్పుడు చెప్పారు. దాని గురించి ఫిబ్రవరి నెలలో కమిటీ వేశాము. ఏప్రిల్‌లోగా రిపోర్టు వస్తుంది. డబ్బులు లేని పరిస్థితి వున్నది. అయినా కూడా ఇది చాలా తీవ్రమైన విషయం కాబట్టి రిపోర్టు వస్తూనే చర్య తీసుకోడానికి ప్రయత్నం చేస్తాము. సంవత్సరానికి రెండు, మూడు సార్లు గండ్లు పడుతున్నాయని చెబుతున్నారు. 1955వ సంవత్సరంలో తుంగభద్రాలో లెవల్ కెనాల్‌కు నీరు ఇచ్చారు. సంవత్సరానికి 10, 12 సార్లు గండ్లు పడుతున్నాయి. ఎన్నోసార్లు పంటలు పోతున్నాయి. రైతులకు చాలా ఇబ్బంది కలుగుతుంది. అందువలన వున్న పరిస్థితిని ఆనాడు కాలువలు సరిగ్గా త్రవ్వారా, లేదా అనే విషయం ఇంజనీర్లకు వదలివేద్దాము. రిపోర్టు వస్తూనే తీవ్రంగా ఆలోచించి ఏమయినా చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఇక నీటి విషయం అడిగారు. ఏప్రిల్ వరకు యివ్వాలని అన్నారు. ఈ సంవత్సరం అదునుకు కొంత ముందుగా వర్షాలు పడ్డాయి. అందుకే లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్ కానీ నీరు వుంటే తప్పకుండా యివ్వడానికి ప్రయత్నం చేస్తాము. మరల తెలుసుకుని చెబుతాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ముఖ్యమంత్రిగారు స్పందించి సమాధానం చెప్పినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను ఎక్కువ వివరాలలోకి వెళ్ళకుండా ఒకటే ప్రశ్న అడుగుతాను. ఫిబ్రవరి నెలలో కమిటీ వేశామన్నారు. నేను మనవి చేసేది ఏమిటంటే లైనింగ్ మొత్తం పోయింది. కాలువే మొత్తం పోయింది. బ్రీచ్‌స్ చాలా పడుతున్నాయి. దయచేసి ఏప్రిల్ నెలలోనే పని ప్రారంభిస్తే తప్ప ఈ పనులు జరుగవు. గండ్లు పూడ్చకపోతే ఆయకట్టు మధ్యలో నాశనం అయిపోతుంది. లక్షలాది ఎకరాలు నాశనం అవుతుంది. అందుచేత నేను మనవిచేసేది ఆయా ఎం.ఎల్.ఎ. లతో సమావేశం ఏర్పాటు చేసి 'కాడా' వేస్తారా? దీనితోబాటు ఏప్రిల్ నెల వరకు ఈ తరచు గండ్లు పడే దగ్గర అవసరమయిన నిధులు కేటాయిస్తారా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- అధ్యక్షా, రిపోర్టు వచ్చిన తరువాత ఆయా ఎం.ఎల్.ఎ.లను కన్సల్ట్ చేయడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. రిపోర్టు రానివ్వండి. ఏ చర్య కావాలంటే ఆ చర్య తీసుకుందాము. నీటి విషయం ఇంతకు ముందు చెప్పాను. ఎలక్ట్రిసిటీ బోర్డు వారిని కన్సల్ట్ చేసి నీరు తప్పకుండా రైతులకు ఇస్తాము.

ఉ

5.50 శ్రీ వి. చందర్ రావు(కోదాడ):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెప్పారు. గండ్లు పడిన మాట వాస్తవం, రైతులకు నష్టం జరిగిందన్నారు. జబ్బు ఒకటయితే మందు ఒకటి ఇచ్చినట్లు కాలువలు సిల్ట్‌తో పేరుకుపోవడంతో 10 వేల క్యూసెక్కుల నీరు ఎడమ కాలువకు వదిలితే, కాలువలు పైకి వచ్చి, తెగిపోతున్నాయి. ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు ఇచ్చామన్నారు. ఈ సిల్ట్ తీసివేస్తే కొన్ని వేల ఎకరాలు సేవ్ అవుతాయి. ఎకరానికి వెయ్యిరూపాయలు ఖర్చు చేస్తే 13వ నెంబరు కాలువ క్రింద 50 వేల ఎకరాలకు లాభం కలుగుతుంది. ఏప్రెల్ చివరినాటికల్లా పని ప్రారంభిస్తే రైతులను ఆదుకోవచ్చు. కాలువలు తెగడం వల్ల లేట్‌గా నాట్లు వేశారు. ఏప్రెల్ చివరకు నీరు ఇచ్చే ప్రయత్నం చెయ్యాలి.

మిస్టర్ స్పీకర్:- నీటి గురించి చెప్పారు. ఇంజనీరింగ్ విభాగం వారి రిపోర్టు రాగానే చేస్తామన్నారు.

## AQUEDUCT ON BHATTIPROLU DRAIN

132-

*8172-Q.-Sri Ambati Rambabu(Repalle):- Will the Chief Minister be please to state:

(a) whether it is a fact that the aqueduct on Bhattiprolu drain on Repalle-Nazampatnam raod has not been commissioned eventhough it was completed five years back;

(b) if so, the reasons therefor; and

(c) when the said aqueduct will be opened.

On behalf of Chief Minister (Sri K. Prabhakara Rao:-

(a) The aqueduct on Bhattiprolu Main Drain was not completed five years back but only the main structure portion was completed during March, 1990. The canal diversion and road- approaches are to be completed. Hence, the aqcueduct has not been commissioned.

(b)&(c) While forming the approaches to the raod, the May, 1990 cyclone distrupted the work. The R&B autnorities insisted moldification to the alignment and scope of the raod work. The work could not be taken up for want of funds under drainage sector, Canal Diversion and road approaches will be taken up and completed during 1993-94.

శ్రీ అంబటి రాంబాబు:- అధ్యక్షా, మార్చి 1990 లో పూర్తి అయినట్లు మంత్రిగారు చెప్పారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ కేవలం ఎప్రోచ్ రోడ్ వెయ్యక కాలువ మళ్లింపు ఆగింది. సాధ్యమయినంత త్వరలో 1993-94 వ సంవత్సరం కాకుండానే ఇంతకుముందే నిర్మించే విధంగా చూడాలి. పాత అక్విడక్టు శిధిలావస్థలో ఉంది. దీనిపై వాహనాలు వెళ్లడం ప్రమాదకరంగా ఉంది. కనీసం అక్విడక్టులో కాలువ మళ్లింపు ఉన్న దాని మీదుగా బస్సులు వెళ్లే రోడ్డయినా సరే తక్షణం ఓపెన్ చెయ్యకపోతే, పాత అక్విడక్టు తెగిపోతుంది. మూడు సంవత్సరాల నుంచి ప్రారంభించక పోవడం వల్ల అంతరాయం కలుగుతోంది. కనుక సాధ్యమైనంత త్వరలో ప్రారంభించాలి. పాత అక్విడక్టును పడగొట్టి కొత్తది ప్రారంభించక పోతే ఇబ్బంది కలుగుతుంది. కనుక సాధ్యమైనంత త్వరలో కొత్తది ఓపేన్ చేసి, పాతది తీసివేయాలి. రోడ్డు నిర్మాణం త్వరలో చెయ్యాలి.

శ్రీ కె. ప్రభాకరరావు:- అక్విడక్టు వెంట్స్ ఇరుకుగా ఉండడం వల్ల వాటర్ డిస్చార్జ తక్కువగా ఉంది. వెడల్పు వెంట్స్ పెట్టడం, సిల్ట్ లెవెల్ తగ్గించడం జరుగుతుంది. ఎప్రోచ్ రోడ్ డిసెంబరు 1993 లోగా కంప్లీట్ చేసే ప్రయత్నం చేస్తాము. అక్విడక్టు రోడ్డు జూన్ 1994 నాటికి పూర్తి చెయ్యడం జరుగుతుంది.

శ్రీమతి ఇ. సీతారావమ్మ (కూచినపూడి) :– దక్కేపోగులు మెయిన్ డ్రెయిన్ క్రింద డ్రైనేజి రంగం క్రింద నిధులు లభ్యంగా లేనందున పని చేపట్టలేక పోయినట్లు చెప్పారు. డ్రయినేజి నిధుల క్రింద కోట్లాది రూపాయలు ప్రపంచ బ్యాంకు నుంచి తెచ్చింది కాలువలో పోశారు కానీ ఈ డ్రెయిన్‌కు ఎందుకు ఉపయోగించలేదు? మూడు సంవత్సరాల నుంచి చెబుతున్నారు. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. ప్రధాన ఉద్దేశం పెద్ద కెనాలు కావాలని అక్విడక్ట్ కట్టారు. వ్యవసాయానికి ఇబ్బందిగా ఉందని కట్టిన ఈ బ్రిడ్జి, మూడు సంవత్సరాలయినా ఓపెన్ చెయ్యకుండా, చెయ్యవలసిన పనికి ఒక్క పైసా కూడా ఖర్చు చెయ్యకపోతే ఎట్లా? వెంటనే పని పూర్తి చేసి, నీరు మళ్లించాలని కోరుతున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు:– ఇది కృష్ణా గోదావరి డేల్టా డ్రెయినేజి బోర్డు వారు పెట్టిన కార్యక్రమం. రూపాయలను పట్టికెళ్లి కాలువలలో వెయ్యలేదు. వేస్తే నీరు పైకి రాదు. పని చెయ్యడం జరుగుతుంది. ఎప్రోచ్ రోడ్స్ డిసెంబరులో అవుతాయి. అక్విడక్ట్ జూన్‌కి పూర్తవుతుంది.

## వయోజన విద్యాపథకం రద్దు

133–

*7424– సర్వశ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్), సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి), ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్) :– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో వయోజన విద్యా పథకాన్ని రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసినదా;

(ఆ) అయినచో, ఈ పథకం క్రింద నియమించిన ఉద్యోగులను వేరే చోట్ల విలీనం చేసుకొనుచున్నారా;

(ఇ) ఈ పథకంనిమిత్తం జరిగే వ్యయమును కేంద్ర రాష్ట్రప్రభుత్వములు రెండూ సమానంగా భరించుచున్నవా ?

ముఖ్యమంత్రి తరపున, ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ పి. రాజం) :–

(అ) లేదండి, వయోజన విద్యా కార్యక్రమాన్ని ఇదివరలో ఒక కేంద్రం ద్వారా నిర్వహించేవారు. ఆ పథకంస్థానే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టి ప్రస్తుతం ఆ కార్యక్రమాన్ని వాలంటీరు ద్వారా నిర్వహిస్తున్నారు. కొత్త విధానాన్ని సంపూర్ణ సాక్షరతా ఉద్యమం అని పిలుస్తున్నారు.

(అ) ఇతర శాఖల నుండి తీసుకొన్న 21 మంది ఉద్యోగులను తిరిగి వారివారి శాఖలకు వాపసు పంపివేస్తూ 11–1–93 తేదీ విద్యా (సర్వీసులు–2) శాఖ ఎం.ఎస్.నెం. 10, జి.ఓలో ఉత్తర్వులను జారీ చేయడమయింది. మిగిలిన సిబ్బందికి సంబంధించిన విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

(ఇ) "సంపూర్ణ సాక్షరతా ఉద్యమాన్ని" ప్రవేశపెట్టడానికి ముందు రాష్ట్రంలో 52 ప్రాజెక్టులు ఉండేవి. ఈ 52 ప్రాజెక్టులలో 26 ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం పూర్తి నిధులను సమకూర్చేది. మిగిలిన 26 ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిధులను కెటాయించేది. అయితే, ప్రస్తుత సంపూర్ణ సాక్షరత ఉద్యమం క్రింద, జిల్లా సాక్షరతా సమితులకు అయ్యే వ్యయంలో 2/3 వ వంతును కేంద్ర ప్రభుత్వం, మిగిలిన 1/3 వ వంతు వ్యయాన్ని రాష్ట్రప్రభుత్వం భరిస్తున్నాయి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– నిన్నటి రోజున గౌరవ ముఖ్యమంత్రిగారు, స్పీకరుగారు 'అందరికి ప్రాథమిక విద్య' అన్న పుస్తకాన్ని అవిష్కరించినందుకు మా పార్టీ తరపున అభినందనలు తెలియచేస్తున్నాను. అయితే విద్యావిధానం మారుతోంది. ఈ వయోజన విద్యా విధానం అక్షరజ్యోతిగా మార్చారా? ఈ అక్షర జ్యోతి విద్యావిధానం వాలంటీర్ల ద్వారా నిర్వహించేవారు. ఎంత మంది వాలంటీర్లు పని చేస్తున్నారు? 52 ప్రాజెక్టులలో 26 ప్రాజెక్టులకు కేంద్రం నిధులు సమకూర్చేది అన్నారు. ఎంత మొత్తం కేంద్రం రాష్ట్రానికి ఇచ్చింది? రాష్ట్రప్రభుత్వం కూడా మూడవ వంతు నిధులు కేటాయించిందా? ఎంత ఖర్చు చేశారు? 1993–94 సంవత్సరానికి విద్యావిధానం మార్చి శాశ్వత నిరక్షరాస్య నిర్మూలనకు గారు సంపూర్ణసాక్షరతా కార్యక్రమం క్రింద ఎంత కేటాయించారు?

శ్రీ పి. రాజం:– అధ్యక్షా, ఇంతవరకు ప్రతి జిల్లాలో ఈ సాక్షరతా ఉద్యమం క్రింద జిల్లా కలెక్టర్ అధ్యక్షతన చైర్మన్ రిజిస్ట్రేషన్ చేసి ప్రతి జిల్లాకు వేరు వేరుగా ఈ అక్షర ఉద్యమ కార్యక్రమం చేపట్టబడింది. దీనిలో వాలంటీర్లు వుంటారు. వారికి జీతాలు వుండవు. దీనిని వందశాతం చేయాలనే ఉద్దేశ్యంలో ఈ కార్యక్రమం చేపట్టబడింది. ఉ. 9–0

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– కేంద్ర ప్రభుత్వం దీనికి ఎంత కేటాయించింది? రాష్ట్ర ప్రభుత్వం 1/3 క్రింద ఎంత డబ్బు ఇస్తుంది? ఎంత ఖర్చు పెట్టారు? 1993–94వ సంవత్సరం విద్యావిధానం క్రింద ఎంత ఖర్చు పెడుతున్నారంటే సమాధానం చెప్పరేమిటి?

శ్రీ పి. రాజం:– అ వివరాలు గౌరవ సభ్యులకు తరువాత అందజేస్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, రాష్ట్రంలో జరుగుతున్న ఈ సాక్షరతా ఉద్యమంలో పాల్గొంటున్న వాలంటీర్లు అప్పుడప్పుడు నిరుత్సాహపడి అది అగుతున్నది. అందుకని వాలంటీర్లకు ఏదయినా ఇన్సెంటివ్ యివ్వడానికి, అంటే డబ్బు యివ్వమని కాదు. ఇతర విధాల ఏదయినా ఇన్సెంటివ్ ఇవ్వడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందా? దాని వలన ఈ ఉద్యమం జయప్రదంగా నడిచే అవకాశం వున్నది. ఆ మాత్రం శ్రద్ధ తీసుకుంటారా? కేంద్ర ప్రభుత్వం కేటాయించిన డబ్బు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బు ఎంతని అడిగితే మంత్రిగారు సమాధానం చెప్పడానికి ఎందుకు వెనుకాడుతున్నారు.

శ్రీ పి. రాజం:– సిగర్స్ ప్రస్తుతం లేవు. వాలంటీర్లు మాత్రం పీరిగా చేస్తున్నారు. ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం రు. 36.80 కోట్లు, రాష్ట్రప్రభుత్వం రు. 8.68 కోట్లు వెచ్చించడం జరిగింది.

## మెదక్, నిజామాబాద్ జిల్లాలలోని 'చీకటి ప్రాంతాలు'

*7459–(సి)–సర్వశ్రీ సి. ముత్యం రెడ్డి(దొమ్మాట), ఎస్. అంజనేయులు (ఎల్లారెడ్డి), పి. నారాయణరెడ్డి(మెదక్), సి. విఠల్‌రెడ్డి, ఎ. విఠల్‌రెడ్డి(రామాయంపేట):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో మెదక్, నిజామాబాద్, జిల్లాలలోని కొన్ని మండలాలు 'చీకటి ప్రాంతాలు' (డార్క్ ఏరియాస్) గా గుర్తింపబడిన విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు మండలాలలో డి.ఆర్.డి.ఏ. ద్వారా గానీ, సహకారా సంస్థల ద్వారా గానీ, ఇతర బ్యాంకుల ద్వారా గానీ వ్యవసాయాభి వృద్ధి కొరకు ఋణాలతోపాటు, వ్యవసాయం పంపు సెట్లకు విద్యుత్ కనెక్షన్లను యిచ్చుటకు నిరాకరించుచున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ఆ ప్రాంతాలలోని సన్నకారు, చిన్నకారుల సంక్షేమంకొరకు, వ్యవసాయాభివృద్ధి కొరకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ పథకములు వేటిన్నైనా చెపట్టినదా;

(ఈ) అయినచో, అందుకు సంబంధించిన వివరములెవ్వి?

ముఖ్యమంత్రి తరపున చిన్నతరహా నీటిపారుదల శాఖ మంత్రి(డా. వి. శంకరరావు):–

(అ) అవునండీ. నిజామాబాదు జిల్లాలోని భీమగల్, కామారెడ్డి తాలుకాలు, మెదక్ జిల్లాలోని మెదక్, సిద్దిపేట్ తాలూకాలను, 1989లో జరిపిన భూగర్భజల వనరుల నిర్ధారణ ప్రకారం అట్టి వనరులు లభ్యంగా లేని ప్రాంతాలుగా వర్గీకరించడమయింది.

(ఆ) ఎలక్ట్రికల్ పంపుసెట్లను కొనుగోలు చేసే నిమిత్తం, ప్రస్తుతమున్న డిసెలు మార్చేందుకు ఈ వనరులు లభ్యంగాలేని ప్రాంతాలలో గ్రామీణ విద్యుదీకరణ అనుమతి నివ్వడం జరుగుతున్నది. అయితే కొత్త వ్యవసాయ ఎలక్ట్రికల్ పంపు ఋణాలను సహకార సంస్థలు లేదా ఇతర బ్యాంకుల నుంచి మంజూరు చేయడం ద్వారా జిల్లాగ్రామీణాభివృద్ధి ఏజెన్సీ క్రింద ఆర్థికసహాయం అందజేయడం జరుగుతుంది. ఈ ఆర్థిక సహాయాన్ని నాబార్డు రీఫైనాన్సు చేయవలసి ఉంది. కాని నాబార్డు విధాన ప్రకారం ఈ వనరులు లభ్యంగా లేని ప్రాంతంలలో నాబార్డు రీఫైనాన్సు అనుమతించడం జరగలేదు. అయితే సదరు వనరులు లభ్యంగా లేని తాలూకాలను ప్రాతిపదికగా చేసిన భూగర్భ జలవనరుల లభ్యతా శాఖ సిఫార్సు

ఆధారంగా, వాణిజ్య బ్యాంకులు అందచేసే ఆర్థిక సహాయ సాధ్యాసాధ్యతలపై ఆధారపడి అదనపు పంపుసెట్ల కోసం రీఫైనాన్సు చేసేవిషయాన్ని నాబార్డు పరిశీలిస్తుంది.

(ఇ) ఈ సదరు వనరులు లభ్యంగా లేని తాలుకాల కొరకు బేసిను ప్రాతిపదికపై భూగర్భ జల వనరుల అవకాశాలను తాజాగా నిర్ధారించడమయింది. మెదక్‌లోని పంపు సెట్లతో 2110 దిగుడుబావులు, సిద్ధిపేటలోని 3601 బావులు, కామారెడ్డిలోని 1161 బావులు, భీమగల్‌లోని 3424 బావులు అదనంగా వనరుల అవకాశాలు కలిగివున్నాయని బేసిన్ వారి మదింపులో వెల్లడి అయింది. ఈ తాలూకాలోని పై పరిమాణం మేరకు పంపుసెట్లతో దిగుడు బావులను అమలు పరచే నిమిత్తం అవసరమున్న రైతులకు అవసరమైన ఆర్థిక సహాయసౌకర్యాలను అందజేసేందుకు అన్ని ఆర్థిక సహాయ సంస్థలకు రీఫైనాన్సు చేయడానికి అంగీకరించే విషయాన్ని నాబార్డు పరిశీలిస్తుంది. దిగుడు బావులనిర్మాణం, ఎలక్ట్రిక్ మోటార్లు అమర్చడం కోసం రుణాలను మంజూరు చేయడానికి ఇది వీలు కలిగిస్తుంది. ఇది నాబార్డు రీ ఫైనాన్సును ఆకర్షిస్తుంది. పై నిర్ధారణ ఆధారంగా నిజామాబాదు జిల్లా, భీమగల్ తాలూకాలోని వైశ్యా బ్యాంకుకు 12 బోరు బావుల కోసం అనుమతి ఇవ్వడమయింది.

ప్రత్యేకంగా భూగర్భ జల వనరులు అధికంగా లేని ప్రాంతాలలో వ్యవసాయాభివృద్ధిని ప్రోత్సహించడానికి వేలుగా, భూగర్భ జలాల మట్టాలను మెరుగు పరచడానికి ఆర్టిఫిషియల్ రీచార్జి స్ట్రక్చర్లను కూడా ప్రభుత్వం చేపడుతున్నది.

శ్రీ సి. ముత్యం రెడ్డి:- అధ్యక్షా, ఇప్పటికయినా కనీసం పేరు వున్నందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. గత మూడు సంవత్సరాల నుంచి డార్క్ ఏరియాగా డిక్లేర్ చేయడానికి చిన్న నీటి వనరుల శాఖా మాత్యులు ఒప్పుకోవడం జరిగింది. మెదక్ జిల్లాలోని మెదక్, సిద్దిపేట, నిజామాబాదు జిల్లాలోని భీమగల్, కామారెడ్డి డార్క్ ఏరియాలో భూగర్భ జల వనరుల పథకాలు చేపట్టారా? ఇప్పటి వరకు దిగుడు బావులకు ఎలక్ట్రిసిటీ కనెక్షన్ నాబార్డు నుంచి ఇప్పించే విషయంలో తప్పుడు సమాధానం ఇవ్వడం జరిగింది. దిగుడు బావులకు ఆయిల్ ఇంజన్ల స్థానంలో కరెంటు మోటార్లు యివ్వడం లేదని చెప్పడం జరగింది. డార్క్ ఏరియాలో ఈ మూడు సంవత్సరాల నుంచి ఒక్క కనెక్షన్ కూడా ఇవ్వలేదు. ఇన్‌చార్జి మంత్రిగారు గౌరవనీయ శ్రీ రామచంద్రారెడ్డిగారు ప్లానింగ్ బోర్డు మంత్రిగారు ఇక్కడనే వున్నారు. వారికి కూడా తెలుసు. డార్క్ ఏరియాల విషయం ప్లానింగ్ బోర్డులో చెప్పారు. డార్క్ ఏరియా మండలాల్లో ఒక్క సింగిల్ కనెక్షన్ కూడా యివ్వడం లెదు. ఇవ్వమని చెప్పడం జరిగింది. ఎలక్ట్రిసిటీ కన్నెన్లు గాకుండా డి.ఆర్.డి.ఎ. నుంచి కానీ, వ్యవసాయ బ్యాంకు నుంచి కానీ మూడు సంవత్సరాల నుంచి ఒక్క రుణం కూడా యివ్వలేదు. ఈ మండలాలకు చాలా అన్యాయం జరిగింది. కనీసం న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. అంజనేయులు:— అధ్యక్షా, మూడున్నర సంవత్సరాల క్రితం డార్క్ ఏరియాగా ప్రకటించారు. మూడు సంవత్సరాల నుంచే రైతులు చాలా బాధలు పడ్డారు. ఇప్పుడు గ్రే, వైట్ ఏరియాలని వర్గీకరించారు. మరి ఈ వైట్, గ్రే వాళ్ళకు ప్రభుత్వం ఏ ప్రాతిపదికి మీద ఆర్థిక సహాయం చేస్తుందని అడుగుతున్నాను. అలాగే రిమోట్ ఏరియా ఫెన్సింగ్ ఏజెన్సీ ద్వారా సర్వే చేయడం జరిగింది. సర్వే నెంబరు వారీగా ఏ సర్వే నెంబర్ లోపల ఎంత వాటర్ వున్నదనే ప్రాతిపదిక తీసుకుని ఆ సర్వే నంబర్‌లకు ఫీజుబిలిటీ వున్న వాళ్ళకు డి.ఆర్.డి.ఎ. ద్వారా రుణాలు యిస్తారా? వైట్ గ్రే ప్రాంతాలలోపల వున్న వారికి కో ఆపరేటివ్ బ్యాంకుల ద్వారా రుణ సహాయం యివ్వడానికి, అలాగే ఎలక్ట్రిసిటీ వారికి ఖచ్చితమైన ఆదేశాలు ఇస్తారా? వైట్, గ్రే ప్రాంతాలలో వున్న వారి కోసం పూర్తిగా డార్క్ ఏరియా అనేది ఎత్తి వేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటిస్తుందా?

డాక్టర్ పి. శంకరరావు:— అధ్యక్షా, 1993వ సంవత్సరం మైనర్ ఇరిగేషన్ సంవత్సరంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దీనిని పురస్కరించుకుని ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంట్ వారు ప్రత్యేకంగా మైక్రో సర్వే చేయడం సుమారు 28 తాలూకాలను, 11 జిల్లాలను డార్క్ ఏరియాక్రింద గుర్తించడం మైక్రోసర్వే సుమారు 16 తాలూకాలను చేయడం జరిగింది. ఇప్పటి వరకు 16 తాలుకాలను మైక్రో సర్వే చేసిన తరువాత, 959 గ్రామాలు వైట్‌గా ప్రకటించడం జరిగింది. అదే విధంగా 226 గ్రామాలు గ్రేగా ప్రకటించడం జరిగింది. దీన వలన సుమారు
9–10 88.62 శాతం వైట్ అండ్ గ్రే అయింది. దీన్ని వల్ల సుమారు 88.92 శాతం వైట్ అండ్ గ్రే అయింది. దీని వల్ల నాబార్డ్ రీఫైనాన్స్ వచ్చే అవకాశం ఉంది. నాబార్డ్‌కు గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ తరపున, రాష్ట్రప్రభుత్వం తరపున వ్రాశాము. ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని నాబార్డ్‌తో మట్లాడారు. రేపు మేము ఎఫెక్ట్ అయిన 11 జిల్లాల ఎం.ఎల్.ఎలతో, నాబార్డ్ అధికారులతో, ఎలక్ట్రిసిటీ బోర్డు అధికారులతో, ఆప్‌కాబ్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నాము. 88 శాతం వైట్ అండ్ గ్రే అయింది కనుక వారికి లోన్స్ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నాము. మిగతా 12 శాతం డార్క్ ఏరియా క్రింద ఉన్న చోట రీచ్ ఆర్డర్ స్ట్రక్చర్‌ను, పర్కులేషన్ చెక్ డ్యామ్‌లను తీసుకోవాలనే విషయంలో నిపుణుల అభిప్రాయం తీసుకుని చర్యలు తీసుకుంటున్నాము. ఈ మధ్యనే మేము అందరి శాసనసభ్యుల అభిప్రాయాలను సేకరించాము. డార్క్ ఏరాయాస్ ఎఫెక్ట్ అయిన జిల్లాలలో రైతులను పిలిచి మాట్లాడాము. సైంటిష్టులతో, ఇరిగేషన్ నిపుణులతో, అధికారులతో మాట్లాడాము. వారి సలహాలు తీసుకుని చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ ఎ. విఠల్‌రెడ్డి:— గత నాలుగు సంవత్సరాల నుంచే తప్పుడు రిపోర్టు ఇచ్చారు కనుక బ్యాంకుల నుంచి కానీ డి.ఆర్.డి.ఎ. నుంచి కానీ ఎక్కడా సన్నకారు రైతులకు ఎటువంటి సౌకర్యమూ కలుగలేదు. ఎలక్ట్రిసిటీ కనెక్షన్స్ దొరకలేదు. లోన్స్ దొరకలేదు. ఎలక్ట్రిసిటీ కనెక్షన్స్ ఇవ్వడానికి కానీ, లోన్స్ ఇవ్వడానికి కానీ ఇప్పుడయినా ఆదేశాలిస్తారా.

డా. పి. శంకరరావు:- డీజిల్ పంప్‌సెట్స్ ఉన్న చోట ఎలక్ట్రికల్ పంప్‌సెట్స్‌ను జనవరి, 31 వ తేదీలోగా ఇచ్చాము. ఈ మధ్యనే ఎలక్ట్రిసిటీ బోర్డు చైర్మన్‌తో మాట్లాడాము. మిగతా వాటికి కూడా ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాము. ముత్యంరెడ్డిగారు చెప్పారు. వారి ప్రాంతంలో ఏ సౌకర్యాలు కల్పించలేదన్నారు. 1990-91, 1991-92, 1992-93లలో కొండపాక ఏరియాలో 168 డగ్ వెల్స్, దుబ్బాకలో 368 డగ్‌వెల్స్, మిరుతోటి ఏరియాలో 210 డగ్‌వెల్స్ తీసుకున్నారు. మొత్తం 746 డగ్‌వెల్స్ వారి నియోజక వర్గంలో తీసుకున్నారు. మెదక్ జిల్లాలో ఇప్పటి వరకూ 3,555 డగ్‌వెల్స్ తీసుకున్నారు. వాటికి 75 శాతం వరకు కరెంటు ఇవ్వడం జరిగింది. మిగతా 25 శాతానికి మార్చి 31 లోగా ఇస్తాము.

శ్రీ ఎ. విఠల్‌రెడ్డి:- ఒక పోల్, రెండు పోల్స్ కనెక్షన్స్ ఇవ్వమని ముఖ్యమంత్రి గారు ఆదేశించినా ఇవ్వడంలేదు. ఊట చెరువులు తీసుకున్నామన్నారు. ఈ ప్రాంతంలో ఎన్ని ఊట చెరువులు నిర్మించారు?

డా. పి. శంకరరావు:- మొత్తం 2060 పర్కొలేషన్ ట్యాంకులను ఇన్వెస్టిగేట్ చేశాము. 1546 ట్యాంకులు ఫీజిబుల్ అని వచ్చింది. కోస్టల్ ఆంధ్రలో 122 ట్యాంకులు ఫీజిబుల్ అని వచ్చింది. తెలంగాణాలో 562. రాయలసీమలో 862 ట్యాంకులు ఫీజిబుల్ అన్నారు. టోటల్ 1546 ఊట చెరువులు తీసుకోడానికి గ్రౌండ్ వాటర్ వారు సర్వే చేశారు. తక్షణమే తీసుకోబోతున్నాము.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:- భూగర్భ వనరులు లేని ప్రాంతాలు గుర్తించబడినట్లు చెప్పారు. కాని ఆ ప్రాంతాలకు వివిధ రంగాలలో నిధులు కేటాయించలేదు. ఆ వ్యత్యాసాన్ని భర్తీచేస్తారా? భూగర్భ వనరులు లేని ప్రాంతాలలో ప్రభుత్వం ఏమేమి చర్యలు తీసుకున్నది? అదనపు నిధులు కేటాయించడానికి ఏం చర్యలు తీసుకున్నారు?

డా. పి. శంకరరావు:- ఇంతకు ముందే చెప్పాను. రేపు 3 గంటలకు నేను నాబార్డ్ అధికారులతో, ఆప్కాబ్ అధికారులతో, ఎలక్ట్రిసిటీ బోర్డు అధికారులతో మాట్లాడుతాను. గౌరవ సభ్యులను కూడా ఆహ్వానించాము. వారి సలహాలు అక్కడ తెలియచేస్తే తగు చర్యలు తీసుకుంటాము.

## ఆసిఫాబాదు రక్షిత నీటి సరఫరా పథకం

135-

*8110-శ్రీ వి. పురుషోత్తమరావు(సిరిపూర్):- గ్రామీణ నీటిసరఫరా, చేనేత శాఖమంత్రి దయచేసి ఈ క్రింద విషయములు తెలిపెదరా:

(అ) అదిలాబాదు జిల్లా, ఆసిఫాబాదు మండలంలో పి. డబ్ల్యు. ఎస్., ఆర్. డబ్ల్యు. ఎస్. ల కొరకు మంజూరైన 40 లక్షల రూపాయలు గత ఐదు సంవత్సరాలుగా ఖర్చు కాకుండా మిగిలిపోయిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకుగల కారణము లెవ్వి, ఆ పథకములు ఎప్పటికి పూర్తి చెయబడగలవు?

గ్రామీణాభి వృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి (శ్రీ డి. శ్రీనివాస్) :–

(అ)(ఆ) 1992–93 సంవత్సరారంభంలో ఆసిఫాబాదు డివిజనులో సత్వర గ్రామీన నీటి సరఫరా పథకం క్రింద రూ. 29.36 లక్షల మొత్తం లభ్యంగా ఉంది. షెడ్యూలు కులాల వారి ప్రాంతాలకు మంచి నీటి సౌకర్యాలు ఏర్పాటు చెయడానిక్కె రూ. 13.61 లక్షల వ్యమంతో 13 పథకాలను చేపట్టడం జరిగింది. ఈ పథకాల పనులు చురుగ్గా కొనసాగు తున్నాయి. ఆసిఫాబాదు వెనుకబడిన ప్రాంతం కాబట్టి పనులు అప్పగించడంలో సమస్య లున్నందువల్ల, చాలినన్ని పనులను మంజూరు చెయలేదు. 109 ప్రాంతలకు వర్తించే విధంగా 28.5 లక్షల రూపాయల వ్యయంతో ఇప్పుడు కోత్త పథకాలకు మంజూరు ఇవ్వడం జరిగింది. 9 నెలల లోపుగా ఈ పథకాలను పూర్తిచేయడానిక్కె చర్యలు తీసుకోవడమవుతుంది.

శ్రీ సి. పురుషోత్తమరావు:– 1992–93 సంవత్సరం ప్రారంభంలో రు. 29.36 లక్షల మొత్తం లభ్యంగా ఉందన్నారు. గత 5 సంవత్సరాలనుంచి ఈ డబ్బు ఎస్సి.సి కాంపోనెంట్ క్రింద మంజూరయినది. ఖర్చు చెయ్యకుండా జిల్లా ప్రజాపరిషత్‌లో, మండల ప్రజాపరిషత్‌లలో డైవర్షన్ చేసి ఖర్చు చెసినట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? 109 స్కీములను మంజూరు చేశామన్నారు. అవి బోర్సా? మంచినీటి బావులా? స్కీములా? 5 సంవత్సరాల నుంచీ ఎస్.సి.. ప్రాంతాలలో డబ్బు ఖర్చు చెయలేదు. బోర్సుకు మంజూరు చేసినవి ఒక నెలలో ఖర్చు చేస్తారా?

శ్రీ డి. శ్రీనివాస్:– రు. 29.36 లక్షలు ఒక్క 1992–93 సంవత్సరానికే కాదు 1987–88 నుంచి క్యూములేటివ్‌గా జమ అయిన డబ్బు 6 సంవత్సరాల పీరియడ్‌ది. అది రిమోట్ ఏరియాలకు కనుక వర్క్స్ ఇవ్వడానికి ఇబ్బంది వల్ల జాప్యం జరిగిన మాట వాస్తవమే. అయితే డబ్బు మాత్రం డైవర్ట్ చెయ్యడానికి వీలులేదు. ఇది ఆర్ డబ్ల్యు. ఎస్. కు సంబంధించినది. అటువంటిదేమయినా ఉంటే మాదృష్టికి స్పెసిఫిక్‌గా తెస్తే, సంబంధిత అధికారుల మీద చర్య తీసుకోవడం జరుగుతుంది. 109 క్రొత్త స్కీములలో బోర్స్ కూడా ఉన్నాయి. సమ్మర్‌లోగా వీటిని మాత్రం పూర్తి చెయ్యాలని ఆదేశిస్తాము.

శ్రీ కె. సాయిరెడ్డి (హుజూరాబాద్) :- ఇది మంచినీటికి సంబంధించిన కార్యక్రమం, తమరి నియోజక వర్గంలో కూడా ఇటువంటి అసంపూర్తి స్కీములున్నాయి. ఇది కరువు కాలం. సగం జిల్లా అనావృష్టికి గురయింది. మంచినీటికి ఇబ్బంది ఉంది. నాలుగుయిదు సంవత్సరాల క్రితం ఎ.ఆర్. డబ్ల్యు.ఎస్ క్రింద మంజూరయిన వాటికి నిధులు లేక బ్యాన్ పెట్టారు. గత సారి శాసన సభలో రవీంద్రనాథరెడ్డిగారు, విద్యాసాగరరావుగారు, రేయిజ్ చేసినప్పుడు ఉమా వెంకట్రామిరెడ్డిగారు మంత్రిగా ఉండగా చర్చ జరిగింది. ఇప్పుడు క్రొత్త మంత్రిగారు వచ్చారు. అప్పుడు జరిగిన చర్చకు ప్రాధాన్యత లేకుండా పోయింది. కొన్ని పథకాలు నాలుగయిదు సంవత్సరాల క్రితం మంజూరయినాయి. స్పెసిఫిక్‌గా చెప్పాలంటే చెన్నారెడ్డిగారు వారు ఒక సంవత్సరం పాలన పూర్తి చేసిన సందర్భంగా మంజూరు చేసిన వాటికి శంఖుస్థాపన చేశారు. సోర్సెస్ సక్సెస్ అయినాయి. చేపట్టడం లేదు. సంవత్సరం అయింది కనుకు బ్యాన్ తొలగించి చెపడతారా? మంచి నీటి పథకాలు అమలు చెయ్యడంలో పాల అలవాటులో చెస్తున్నారు. మోటార్లు క్రొత్త టెక్నాలజీతో వస్తున్నాయి...

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్‌లో ప్రశ్న సూటిగా అడగాలి. ఎ.ఆర్.డబ్ల్యు.ఎస్, ఆర్. డబ్ల్యు. ఎస్ స్కీములు తీసుకుని, ఎక్కువ కేటాయించి గ్రామాలలో అన్నిటికి నీరు ఇస్తామన్నప్పుడు, పూర్తి చెయ్యడానికి ఎందుకు చర్య తీసుకోరు అనేది ప్రశ్న.

శ్రీ డి. శ్రీనివాస్:- అధ్యక్షా, సాయిరెడ్డిగారు చాల వివరంగా చెప్పారు. వారు 9-2: అన్న మాట వాస్తవమే. అందులో అబద్ధం ఏది లేదు. ఆన్-గోయింగ్ స్కీమ్స్ చాలా పెండింగ్‌లో ఉన్నాయి. అయితే 1:4 గ్రౌండ్ చేయడం జరిగింది. సాధారణంగా మనం ఏమి చేస్తామంటే, 25 శాతం అధిక అంచానాలతో గ్రౌండ్ చేయడం జరుగుతుంది. అడ్జస్ట్ చేస్తారన్న ఉద్దేశ్యంతో, అయితే 1:4 పద్ధతిలో ఆన్-గోయింగ్ స్కీమ్స్ జరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితులలో కొత్త వర్క్స్ టేక్అప్ చేసినట్లయితే ఆన్-గోయింగ్ స్కీమ్స్ పెండింగ్‌లో ఉండిపోతాయి అనే ఉద్దేశ్యంతో బ్యాన్ పెట్టడం జరిగింది. అయినా 100 శాతం బ్యాన్ లేదు. 50 శాతం కంట్రిబ్యూషన్ ఉన్న గ్రామాలలో వెంటనే టేక్ అప్‌చేస్తున్నాం. In addition to this compenent వాటికి మాత్రం తప్పకుండా చేస్తున్నాం. బ్యాన్ ఏమి లేదు. అయినప్పటికీ ఇటీవలనే నేను ఒక ఉత్తరం ద్వారా సభ్యులందరికి మనవి చేస్తాను- " మీకిస్తున్న 50 లక్షల రూపాయల్లో పార్ట్ ఆఫ్ టిట్ మీరు, పార్ట్ ఆఫ్ టిట్ ప్రజలు ఇచ్చినట్లయితే, మేము వెంటనే స్కీమ్స్ టేక్అఫ్ చేస్తామని" చెప్పడం జరిగింది. అధ్యక్షా, ఆన్-గోయింగ్ స్కీమ్స్ పూర్తి చేయాలంటే, ఏ.ఆర్.డబ్ల్యు. ఎస్. కి 131 కోట్ల రూపాయలు, ఎం.ఎం.వి.కి. సుమారు 50 కోట్లు రూపాయలు అవసరమవుతాయి. ఇటీవలనే ఈ విషయమై గౌరవ ముఖ్యమంత్రిగారు కేంద్రప్రభుత్వంతో చర్చలు జరిపారు. అక్కడ నుండి ఏమైనా డబ్బు వచ్చినట్లయితే ఈ బ్యాన్‌ను తొలగించి, మనం వర్క్స్ టెకప్ చేయడానికి అవకాశం ఉంటుంది.

మిస్టర్ స్పీకర్:- ఆన్-గోయింగ్ స్కీమ్స్ కాని స్పిల్-ఓవర్ స్కీమ్స్ కాని, పైపులు వేసిన లైన్స్ పగిలి పోతున్నాయి. కొన్ని చోట్ల ఓవర్‌హెడ్ ట్యాంక్స్ లేవు. నీరు ఇవ్వడం లేదు. ఉదాహరణకు వారు చెప్పినట్లుగా గుంటపాడు మొదలైన ప్రాంతాలలో స్పిల్-ఓవర్ వర్క్స్ జరగలేదు. లక్షల రూపాయలు పాడైపోతున్నాయి.

శ్రీ కె. సాయిరెడ్డి: - సార్, మంత్రిగారు పోయిన సంవత్సరం ఇచ్చిన సమాధానమే మళ్లీ ఈ సంవత్సరం చెప్తున్నారు. రైతులు, ప్రజలు మంచినీటికి ఇబ్బందిపడుతున్నారు. ప్రత్యేకంగా కొన్నిగ్రామాలకు పర్మిషన్ ఇవ్వండి. మంజూరు అయి, శంఖుస్థాపనలు జరిగిన వాటిని పూర్తి చెయించండి. సార్, మంత్రిగారు చెన్నారెడ్డిగారి శిష్యులు. చెన్నారెడ్డి గారు ఒక సంవత్సర పరిపాలన సందర్భంగా శంఖుస్థాపనలు చేసిన వాటిన్నైనా చెన్నారెడ్డి గారి శిష్యులుగా మంత్రిగారు పూర్తి చెయించవలసిందిగా కోరుతున్నాను. మండల కేంద్రమైన ఎలకతుర్తిలో సోర్సెస్ పూర్తి అయి, విజయవంతం అయి, శంఖుస్థాపనలు జరిగి 50 శాతం పూర్తి అయిన స్కీమ్‌లన్నీ అయినా పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను. అటువంటి గ్రామాలు ప్రతి నియోజకవర్గంలో 4,5, ఉన్నాయి సార్. గత సంవత్సరం కంటే పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్:- మీకు మైక్ ఇవ్వడమే పొరపాటు. మీరు కూర్చోండి.

శ్రీ డి. శ్రీనివాస్:- అధ్యక్షా, బ్యాన్ పెట్టడానికి కారణం ఏమిటి? రెగ్యులర్ బడ్జెట్ ఉంది, ఆన్-గోయింగ్ స్కీమ్స్ పూర్తి చెయాలన్న ఉద్దేశ్యంతో బ్యాన్ పెట్టడం జరిగింది. ఆన్-గోయింగ్ స్కీమ్స్ కానివ్వండి, స్పిల్-ఓవర్ వర్క్స్ కానివ్వండి, వాటిని టేక్‌అప్ చేసి పూర్తి చేయాలన్న భావంతోనే బ్యాన్ పెట్టడం జరిగింది. సాయిరెడ్డిగారి నియోజకవర్గం గురించి నాకు బాగా తెలుసు. వారు కూడ లక్ష్మీపుత్రులే. సస్యశ్యామలమైన నియోక వర్గం వారిది. 50 శాతం బ్రహ్మాండంగా వారు కంట్రిబ్యూషన్ ఇవ్వవచ్చు. ఆ విధంగా ఇచ్చినట్లయితే మేము తప్పకుండా వీటిని టేక్ అప్ చెస్తాము.

మిస్టర్ స్పీకర్:- ఆన్-గోయింగ్ స్కీమ్స్ పూర్తి చేయడానికి ప్రయత్నం చేయండి.

శ్రీ డి. శ్రీనివాస్:- 75 శాతం పూర్తి అయినస్కీమ్స్‌ను వెంటనే పూర్తి చేస్తాము.

మిస్టర్ స్పీకర్:- అటువంటి లిస్ట్ తెప్పించుకొన్నారా మీరు.

శ్రీ డి. శ్రీనివాస్:- తెప్పించుకున్నామండీ.

మిస్టర్ స్పీకర్:- మంథని, గుంజపాడు మొదలైన గ్రామాల నుండి తెప్పించు కోలేదు.

శ్రీ డి. శ్రీనివాస్:- వాటి అన్నింటిని తెప్పించుకున్నాం సార్

శ్రీ డి. చిన్నమల్లయ్య:- సార్, మీ నియోజకవర్గంలో మాదిరిగానే మా నియోజక వర్గంలో కూడా చాలా ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్:- ఈ 50 శాతం కంట్రిబ్యూషన్ మీద ఇంకొక ప్రశ్న ఉంది. దాంట్లో మీరు అడగండి.

## ఆర్.డి.ఎస్., కె.సి. కాలువల క్రింది ఆయకట్టు

136-

*8295-(ఇ)-శ్రీ బి. శేషశయన రెడ్డి:- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మహబూబ్‌నగర్ జిల్లాలో ఆర్.డి.ఎస్. క్రింది కర్నూలు జిల్లాలోని కె.సి. కాలువ క్రింద గల ఆయకట్టుదారుల మధ్యగల వివాదమును పరిష్కరించుటకై (1) ఐ.సి.ఏ.డి. నీటి పారుదల ( ) శాఖవారి 9-8-1990 తేదీ గల 355 వ నెం.; (2) ఐ. .సి.ఏ.డి. నీటి పారుదల ( ) శాఖవారి 18-8-1990 తేదీ గల 363 వ నెం.; (3) ఐ. .సి.ఏ.డి. నీటి పారుదల ( ) శాఖవారి 17-9-1990 తేది గల 433 వ నెం; జి.ఓ. ల క్రింద ఏర్పాటు చేసిన కమిటీ సిఫారసులపై ప్రభుత్వం తీసుకొన్న చర్యఏమి;

(ఆ) ఆర్.డి.ఎస్. ప్రాజెక్టు నివేదిక ప్రతిని సభకు అందజేస్తారా?

ముఖ్యమంత్రి తరపున వాణిజ్యపన్నుల శాఖ మంత్రి (శ్రీ కె. ప్రభాకరరావు).—
(అ) (ఆ) సమాధానం సభాసమక్షములో వుంచడమైనది.

(అ) రాజోలిబండ మళ్లింపు పథకం క్రింది ఆయకట్టుదారులకు, కె.సి. కాలువ క్రింది ఆయకట్టుదారులకు మధ్య ఏర్పడిన వివాదాన్ని గురించి పరిశీలన జరపడం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శాసనసభ సభ్యుల సంఘం ఒకదాన్ని ఏర్పాటు చేసింది. 9-8-90 తేది జి.ఓ.ఎం.ఎస్.నెం. 355, 18-8-90 తేదీ జి.ఓ.ఎం.ఎస్.నెం. 363 ల ద్వారా ఈ సంఘం ఏర్పాటు అయింది. మహబూబ్‌నగరు, కర్నూలు, కడప - ఈ ఒక్కొక్క జిల్లాల నుండి ముగ్గురు వంతున మొత్తం తొమ్మిది శాసనసభ సభ్యులు ఈ సంఘంలో సభ్యులు. ఈ సంఘం రాజోలిబండ మళ్లింపు పథకం ఆనకట్టను సందర్శించి, తమ సిఫారసులను చేస్తుంది. శాసన సభ్యులు ఈ సంఘానికి సమన్వయకర్తగా ఉండి సమావేశాలను ఏర్పాటు చేయడం వంటి వాటికోసం కర్నూలు ఇరిగేషన్ సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు కన్వీనరుగా ఉండాలని 17-9-90 తేదీ జి.ఓ.ఎస్.నెం. 433 లో ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. ఈ శాసనసభ్యుల సంఘం 10-4-91 తేదీన రాజోలిబండ మళ్లింపు పథకం ఆనకట్టను సందర్శించి, ఈ క్రింది సిఫారసులను చేసింది. కర్నాటక ప్రభుత్వంతో సంప్రదించి తదుపరి చర్య తీసుకునే నిమిత్తం ప్రభుత్వం ఆ సిఫారసులను పరిశీలించవలసివుంది.

(1) మూడు అడుగుల వ్యాసం గల 10 హ్యూమ్ పైపులను వెంటనే తెరవాలి. అదే సమయంలో నదీ స్లూయిసుల 5 తూములకు స్క్రీ-గేరింగుషట్టర్లను ఏర్పాటు చేయాలి. ఈ స్క్రీ-గేరింగ్ షట్టర్లు ఏర్పాటు చేయడానికి జాప్యం జరిగేటట్లయితే, తాత్కాలిక చర్యగా కొయ్య బల్లలను అమర్చాలి.

(2) కర్నాటక రాష్ట్రంలోని ఆయకట్టుకు నీటిని సరాఫరా చేస్తామనే హామీతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాగునీటి శాఖ రాజోలిబండ మళ్లింపు పథకం ప్రధాన పనుల నియంత్రణను, కాల్వ నిర్వహణను చేపట్టాలి.

(3) నదిలోకి వచ్చిచేరే జలాలు తగ్గిపోయే సందర్భంలో "బచావత్ అవార్డు" లో చేసిన కేటాయింపు దామాషాలో రాజోలిబండ మళ్లింపు పథకం క్రింది ఆయకట్టు దారుల ప్రయోజనాలను పరిరక్షించడానికి, నదిలోకి వచ్చిచేరే ప్రవాహాలను క్రమబద్ధీకరించాలి.

రాజోలిబండ మళ్లింపు పథకం పథానపనుల నియంత్రణను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టాలి అనే పై సిఫారసు కర్నాటక ప్రభుత్వానికి అంగీకారయోగ్యం కాక పోవచ్చునని ప్రభుత్వం అభిప్రాయ పడింది. అందుచేత ఈ ప్రధాన పనులను తుంగభద్రా బోర్డు నియంత్రణకు బదిలీచేయాలనే ప్రత్యామ్నాయ ప్రతిపాదనను పరిశీలించడమైనది. ఈ ప్రతి పాదనకు సంఘంలోని 6 గురు శాసనసభ సభ్యుల ఆమోదం పొందడం జరిగింది. ఇతర ముగ్గురు శాసనసభ సభ్యుల ఆమోదం పొందడానికి చర్య తీసుకోవడం జరుగుతున్నది.

(1) పూర్వపు హైదారాబాదు రాష్ట్రపు రాజోలిబండ మళ్లింపు పథకం నివేదిక.

(2) పూర్వపు హైదరాబాదు రాష్ట్రపు రాజోలిబండ మళ్లింపు పథకం నివేదికకు గల అనుబంధం. సభా సమక్షంలో ఉంచడమైనది.

Mr. Speaker:- When the matter is already placed on the Table of the House, why again this reading. The Members could have put supplementaries straight.

Sri K. Prabhakara Rao:- Only answer to 'b' was placed on the Table of the House. But for (a) I have to tell the reasons.

శ్రీ బి. శేషసయనరెడ్డి:- ఆర్.డి.ఎస్. కంట్రోలును కర్నాటక ప్రభుత్వం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బదలాయించాలని మా కమిటీ మీకు సిఫారసు చేసింది. కాని అటువంటి చర్య తీసుకోవడానికి కర్నాటక ప్రభుత్వం ఏదైనా అభ్యంతరం తెలుపుతుందేమోనని, దానిని తుంగభద్ర డామ్ కంట్రోలు క్రిందకు తీసుకొనివస్తే బాగుంటుందని, ఇటువంటి ప్రతిపాదనకు కమిటీలోని ఆరుగురు శాసనసభ్యులు ఆమోదం తెలిపారని, ఇంకా మిగతా ముగ్గురు శాసనసభ్యులు ఆమోదం పొందవలసి వుందని మంత్రిగారు తమ సమాధానంలో చెప్పుతున్నారు. మరి ఆ మిగతా ముగ్గురు శాసనసభ్యులెవరు? వారి ఆమోదం పొందడానికి ఎందుకు జాప్యం జరుగుతున్నది? ఆర్.డి.ఎస్.పై గల కంట్రోలును కర్నాటక ప్రభుత్వం నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి బదలాయించాలన్న సిఫారసు గురించే మంత్రిగారు చెప్పారు. మిగతాసిఫారసుల గురించి మంత్రిగారు చెప్పలేదు. ఆయకట్టు బాడీలో ఎంటిక్

వేసి, 1986లో 10 హ్యూమ్ పైపులకు కాంక్రీటులు వేస్తారు. ఈ విధమైన కాంక్రీటులను కొంత మంది రైతులు, ఇంజనీర్లు దౌర్జన్యంగా వేసారు. వాటిని వెంటనే తెరిపించవలసింది. ఆ విధంగా తెరిపించకపోతే, కే.సి.కెనాల్ ఆయకట్టు క్రింద ఉన్న భూములకు నీరు అందదు. అలాగే కర్నూలు, నంద్యాల పట్టణ ప్రజలకు మంచి నీరు అందదు. కాబట్టి వేసిన హ్యూమ్ పైపుల కాంక్రీటులను తొలగిస్తారా? ఎప్పటిలోగా వాటికి తొలగిస్తారు?

శ్రీ కే. ప్రభాకరరావు:– అధ్యక్షా, మొదటి సిఫారసు ప్రభుత్వ పరిశీలనలో ఉంది. మొదటి సిఫారసు ఏమిటంటే It is recomended that 10 numbers of 3.00 dia hume pipes to be opened immediately, at the same time providing screw gearing shutters to the 5 vents or river sluices. Should there be any delay in fixing screw gearing shutters, wooden plans should be inserted as a temporary measure. ఈ సిపారసు ప్రస్తుతం ప్రభుత్వం యొక్క పరిశీలనలో ఉంది. కర్నాటక ప్రభుత్వం ఆమోదం పొందవలసి ఉంది. అందువల్ల జాప్యం జరుగుతున్నది it is some what a sensitive issue. రెండవ సిపారసు కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఆర్.డి.ఎస్. హెడ్ వర్క్స్ పనులను తుంగభద్ర బోర్డుకి ట్రాన్స్‌ఫర్ చేయాలంటే, భారతప్రభుత్వం మరియు కర్నాటక ప్రభుత్వంయొక్క ఆమోదం పొందవలసి ఉంది. ఆ కారణంచేత కూడ ఇందులో జాప్యం జరుగుతున్నది. Sir, This is a sensitive issue...

Mr. SPEAKER:-There cannott be a supplementary after 9-30 - question Hour please...

Sri K. Prabhakara Rao:- Sir, the second suggestion i.e. the second recommentation is:- " The Committee further recommended to takeover the control of Rajoli Banda Head Works and maintenance of canal by Andhra Pradesh State Irrigation Department, with an assurance to supply water to the Ayacut of Karnataka State in the event of scarcity arising in the flow waters, the flows, may be regulated to safeguard the interest of Rajoli Banda Diversion Scheme Ayacutdars in the ratio of allocations made in the Award దానికి సమాధానం ఎస్.ఇ. కర్నూలు, ఎస్.ఇ. జూరాల ప్రాజెక్టు ఆర్.డి.ఎస్. అధీనంలో వున్నంతవరకు తగిన ఆదేశాలు యివ్వడం జరిగింది.

కే. 9-3

డా.ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి(అలంపూర్):– ఆర్.డి.ఎస్. ప్రాజెక్టు మహబూబునగర్ వెనుకబడిన జిల్లాగా గద్వాల, అలంపూరులకు ప్రాధాన్యతగా సేద్యపునీరు అందిస్తోంది. భాషాప్రయుక్త రాష్ట్రాల వల్ల మాకు జరిగిన మేలు యిది. ఎందుకంటే కర్నాటక రాష్ట్రంలో వుంటే మాకు లక్షా 10 వేల ఎకరాలు వచ్చేది. తెలుగు వాళ్ళం అందరం ఒక చోటనే వుండాలన్న ఆలోచన చేయడం వల్ల, భాషా ప్రయుక్త రాష్ట్రాల వల్ల యిది కుదించి

87,500 ఎకరాలకు ఏర్పాటు చేశారు. ఇది ఇంటర్‌స్టేట్ ప్రాజెక్టు. దీనికింద గద్వాల, ఆలంపూరు తాలూకాలకు 87,500 ఎకరాలకు నీరివ్వాలి. కాని 1958లో ప్రాజెక్టు తయారయితే యిప్పటివరకు 40వేల ఎకరాలకు మించి ఎప్పుడు సేద్యపు నీరు యివ్వలేదు. గత 1958 నుంచి యిప్పటివరకు 15.9 టి.ఎం.సి.ల నీరు దీనికి ఎలకేషను వుంటే, ట్రిబునల్ అవార్డు ప్రకారం ఎన్‌టైటిల్‌మెంటు వుంటే మాకు రిలీజైన నీళ్ళు 8 టి.ఎం.సి.ల కంటే మించిలేదు. దీనికి ప్రధాన కారణాలు దాని డిఫెక్టివ్ ప్రాజెక్టు సిస్టం అనండి. ఉపయోగించిన షట్టర్సు ప్రాజెక్టు పూర్తికాగానే తీసివేస్తారు. కాని యిక్కడ కనస్ట్రక్షను అయినా కాని వాటిని అలాగే వుంచేశారు. కారణం తెలియదు. 5 షట్టర్సు ఉడెన్‌వి యివ్వడం జరిగింది. సాధారణంగా ఐరన్ షట్టర్స్ వేస్తారు. వాటర్ క్రిందకు పోకుండా వీటిని వేస్తారు. కిందనున్న కే.సి. కెనాల్ ఆయకట్టు వాళ్ళు దౌర్జన్యం చేసి ఈ షట్టర్సు పగలకొట్టారు. మేము రిపోర్టు యివ్వడం జరిగింది. దానికి ప్రభుత్వం స్పందించి, ఒక జి.ఓ.జారీ చేశారు. ఇక్కడ వివాదం ఏమీ లేదు. ఆర్‌డిఎస్ కు ఎన్‌టైటిల్‌మెంటు ఎంత వుంది? ట్రిబునల్ ఎవార్డు ఎంత? 1958 సంవత్సరం నుంచి యిప్పటివరకు ప్రతి సంవత్సరం రిలీజు అయిన నీరు ఎంత? కె.సి. కెనాల్‌కు ఎలకేట్ అయిన వాటర్ ఎంత? అదేవిధంగా మా లెజిస్లేటర్సు అంతా కలిసి కొన్ని రికమెండేషన్సు చేశాం పొలిటికల్‌గా ఏమి చర్యలు తీసుకున్నారు? మేము రికమెండ్ చేసి 2 సంవత్సరాలయింది. 15.9 టి.ఎం.సి.లలో యింతవరకు 8 టి.ఎం.సి.ల కంటే ఎక్కువ నీరు రావడం లేదు. 15.9 టి.ఎం.సి.ల కొరకు ఏమి చర్యలు తీసుకుంటారు ?

Sri K. Prabhakara Rao:- Sir, the quantum of water for RajoliBanda Scheme to A.P. and Karnataka as per Krishna Water Dispute Tribunal Award 1973 is as follow:- "Total allocation to Rajoli Banda Diversion Schemes is 17.10 T.M.C. - Andhra Pradesh:- 15.90 T.M.C.- Karnataka 1.20 T.M.C. Out of the above 17-10 T.M.C.10.10 T.M.C. is for water flows and 7 T.M.C., as assitance from T.B. Dam - is to be shared by A.P. and Karnataka in the ratio of 15.9 : 1.20. Thus, the share of Andhra Pradesh is 6.51 T.M.C., and that of Karnataka is only 0.40 T.M.C., Sir.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:- రివర్ ఫ్లోస్ 10.10 టిఎంసి, డామ్ అసిస్టెన్సు 7 టిఎంసి. ఇది ఆర్‌డిఎస్‌కు ఎక్స్‌క్లూజివ్‌గా వుందా? కేసి కెనల్ షేరు ఎంత? కేసి కెనాల్ ఎన్‌టైటిల్‌మెంటు ఎంత, డ్రా చెస్తున్నదెంత? గత సంవత్సరం దాని రియలైజేషను ఎంత? పైగా యిది వివాదస్పద కెసి కెనాల్, ఆర్‌డిఎస్ అంటున్నారు. ఆర్‌డిఎస్‌కు వివాదం లేదు. రావలసిన వాటర్ రావడం లేదు. కాని కెసి కెనాల్‌కు రావలసిన వాటా వస్తోంది. వివాదమని ఎందు కంటున్నారు? కెసి కెనాల్ లెజిస్లేటర్సు, ఆర్‌డిఎస్ లెజిస్లేటర్సు కమిటీ పెట్టారు. ఎందుకు తగాదా సృష్టిస్తున్నారు?

శ్రీ కె. ప్రభాకరరావు:– వివాదంలోకి పోవడం . షార్టుఫాల్‌కు కారణాలు చెబుతాను. The main reasons for shortfall in the development of ayacutdar is a follows Sir:- The short realisation of water in Canal in A.P. Boarder is due to imadequate carrying capacity of canal in head reach in Karnataka State. The un-gated five vents of river sluices in the body-wall of anacut or outbank 10 venets of 3 feet diameter construction sluices in the body wall of the aanicut discharge water into Dam - into down stream without allowing to buildup Head in Upstream of Rajolibanda Diversion Scheme and for drawal of the required discharge into Rajoli Banda Diversion Scheme and for drawal of the required discharge into Rajoli Banda Diversion Scheme canals. Another thing is, prior to...

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:–వెంట్స్ పగల గొట్టడం చేశారు కొంతమంది మిస్‌క్రియెంట్స్. దానిని రిప్లేస్ చేయమన్నాం. దానివల్ల వాటర్ కిందికిపోతోంది. కెసి కెనాల్‌కు డ్రైవ్ ఇన్ హెడ్ రావడం లేదు. అందుకని షట్టర్స్ బిగించడానికి ఏమి చర్యలు తీసుకుంటారని అడుగుతున్నాను.

Sri K. Prabhakara Rao:- Sir, it is under consideration of the Government. All the recommendations of the Legislators and all those things are under consideration of the Government. It is, somewhat sensitive issue.

శ్రీ సి. నర్సిరెడ్డి(మక్తల్):– ఇది చాలా సింపుల్ విషయం అధ్యక్షా, కన్సిడరేషన్ ఆఫ్ ద గవర్నమెంట్ అనడానికి తావే లేదు. ఎందుకంటే ఆర్‌డిఎస్ [illegible] మనవి చేశారు. ఆర్‌డిఎస్ ఎస్యూర్డు వాటర్, డామ్ అసిస్టెన్సు ఫ్లో [illegible] కలిపి 15.93 టిఎంసి దీనికి ఎలకేషను వుంది. ఈ ప్రాజెక్టు కింద ఈ నీటితో 87 వేల ఎకరాలకు నీరు అందించాలని ప్లాను, ఒప్పందం జరిగింది. దీనిలో వేరే ఎవరికీ ఇంటర్‌ఫియర్ అయ్యే అధికారం లేదు. సూటిగా అడుగుతున్నాను. మీరు ఈ 15.93 టిఎంసిల నీరు అందిస్తారా? దీనిలో లోపాలు సరిచేస్తారా? 87 వేల ఎకరాలు సాగులోకి తెస్తారా లేదా? ఖచ్చితంగా చెప్పాలి.

శ్రీ కె. ప్రభాకరరావు:– షార్టుఫాల్‌కు గల ప్రధాన కారణం చెప్పాను. హెడ్ వర్క్స్ గురించి...

శ్రీ సి.నర్సిరెడ్డి:-హెడ్ వర్క్సు గురించి అడగటం లేదు. మాకు ఎలకేట్ చేసిన, చట్ట ప్రకారం రావాల్సిన నీరు అందిస్తారా? లేదా? ఈ ప్రాజెక్టు కింద 87 వేల ఎకరాలు సాగులోకి తేస్తారా లేదా? తికమకగా చెప్పవద్దు. ఆ కమిటీలో నేను వున్నాను. కమిటీ వారు సరిగా పిలవలేదు. నేను లేనపుడు ఒక రిజల్యూషను ఏదో రాసుకున్నారు. అది కూడా సమంజసంగా లేదు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం 15.93 టి.ఎం.సి. నీరు మాకు అందిస్తారా లేదా? 87 ఎకరాలు సాగులోకి తెస్తారా లేదా? వెరీ సింపుల్ క్వశ్చను.

మిస్టర్ స్పీకర్:- మీకు సింపులే, కాని వారికి కాంప్లికేటెడ్.

శ్రీ కె. ప్రభాకరరావు:- వారు చాలా సింపుల్‌గా అడిగారు. ప్రశాంతంగా వినమని చెబుతున్నాను. హెడ్ వర్క్సు కర్నాటకలో వున్నాయి. కర్నాటక ఏరియాలో

శ్రీ సి. నర్సిరెడ్డి:- అయాం సారీ అధ్యక్షా, ఈ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో అప్పుడు చేసిన నిర్ణయాలు అమలు చెస్తారా లేదా? వారికి కావలసిన నీరు వారికి ఇవ్వండి. మాకు అభ్యంతరం లేదు. మా హక్కు గురించి మేము అడుగుతున్నాము. 16 టియంసి 87 వేల ఎకరాలకు ఇస్తామని చెప్పండి. అసలే డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియా. మొదటి నుండి మహబూబ్‌నగర్ జిల్లాకు నీటిపారుదల విషయంలో చాలా అన్యాయం చేశారు. మాకు రావలసింది ఇస్తారా లేదా అని చెప్పేదానికి ఇదంతా ఎందుకు?

శ్రీ కె. ప్రభాకరరావు:- ప్రశ్న అదే. కర్నాటక నుండి వాటర్ రావాలంటే అది అప్పర్‌పోయి, ఎడ్జస్ అప్పర్కేపోయి మనకు రావలసిన పూర్తి వాటర్ రావడంలేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అవన్నీ సరిచేసి ఇప్పించండి. ఒకచోట 100 టి.యం.సి తీసుకోవలసి ఉంటే 150 టి.ఎం.సి తీసుకుంటున్నారు. మాకు ఇప్పించమంటే ఇబ్బంది పడుతున్నారు.

డా.జి. చిన్నారెడ్డి(వనపర్తి):- అధ్యక్షా, రాజోలిబండ మహబూబ్‌నగర్ వాసులకు ముఖ్యంగా గద్వాల్, అలంపూర్ ప్రాంతంలో ఉండే ప్రజలకు ఒక గుదిబండ అనేవిధంగా తయారయింది. ఈ ప్రాజెక్టు పూర్తి చేసి ఇప్పటికి 40 సంవత్సరాలు అయినప్పటికి, ఈ ప్రాజెక్టు క్రింద ఉండే ఆయకట్టు 87 వేల ఎకరాలు అన్నారు. ఈ ఆయకట్టు డెవలప్ చేయడానికి అక్కడవున్న రైతులు తమకు ఉండే ధనాన్ని, బంగారాన్నీ కుదువపెట్టి ఆయకట్టు డెవలప్ చేసినా 40 వేల ఎకరాలకు మాత్రమే నీరు అందించే పరిస్థితి ఉంది. బచావత్ అవార్డు ట్రిబ్యునల్ ప్రకారం 16 టి.ఎం.సి. వాటర్ ఆర్.డి.ఎస్. కెనాల్‌కు ఇవ్వాలని నిర్ణయం చేస్తే, ఈ సంవత్సరం ఈ ఆయకట్టుకు 8 టి.ఎం.సి. వాటర్ కూడా రాలేదు. డ్రయిన్స్ పరిస్థితి కూడా సక్రమంగా లేనందున, ఈ ప్రాజెక్టు క్యారీయింగ్....

Shri K. Prabhakar Rao:- The point is - the Head Works are within the Limits of Karnataka Government... నిజమే ఇది డ్రాట్ ఏరియానే. ఎవరికయినా ఇది కామన్ ప్రాబ్లం. కర్నాటక నుండి ఇక్కడకు నీరు రావడానికి ఆ ప్రదేశం ఎత్తు ఎక్కువ ఉంది కాబట్టి నీరు తక్కువగా వస్తోంది. అది క్లియర్ చేయ

వలసిన బాధ్యత వాళ్ళకు ఉంది· The average development of Ayacut is 22,430 hectares, i.e., 54,423 acres as against the localised Ayacut. i.e., 87,500 acres - the overall shortfall in the development of ayacut is 32,077 acres - which is - some 36.66 of the localised area. These are the practical problems and some sensitive issues are involved in these things. The Government is settling the issues and the Government is at it. అందు కని 16 టి·ఎం·సి·వాటర్ రావడంలేదు· ప్రభుత్వం 9 మంది శాసనసభ్యులతో ఒక కమిటీని వేయడం జరిగింది· దానిలో మేము నిర్ణయం చేశాము· ఈ మహబూబ్‌నగర్ ప్రాంతంలో ఆర్·డి·ఎస్ కెనాల్ క్యారియింగ్ కెపాసిటీని పెంచాలి· అట్లా జరిగితే 16 టి·యం·సి· పోతుంది· కానీ దీనిమీద ఏమిచర్య తీసుకున్నారో చెప్పలేదు· 1990 వ సంవత్సరంలో దీనిని పంపారు· పరిస్థితి చాలా గడ్డుగా ఉంది కాబట్టి అడుగుతున్నాము. 1990 సంవత్సరంలో కమిటీ ఏర్పాటు చేశారు· మనకు స్వాతంత్ర్యం అర్ధరాత్రి వచ్చినట్లుగా మేము కూడా 10-4-91 అర్ధరాత్రి సంతకాలు చేశాము· ఇంతవరకు ఏమీ చర్య తీసుకోలేదని మనవి చేస్తున్నాను· నాకు తెలిసినంతవరకు ఏ సభ్యుడు సంతకం పెట్టకుండా ఉండలేదు· దీనికి సంబంధించిన వర్క్స్ అన్నీ తుంగభద్ర బోర్డుకు ఇవ్వాలని అనుకున్నది వాస్తవం· కొంత మంది అధికారులు దీనిని పక్కదోవ పట్టించాలని చూస్తున్నారు·

మిస్టర్ స్పీకర్:- ఛాన్స్ యిస్తే సరిగా యుటిలైజ్ చేయండి· కావాలంటే డిమాండ్ మీద మాట్లాడండి·

డా· జి· చిన్నారెడ్డి:- ఈ ప్రాజెక్టు ఉంది· మాకు 16 టి·యం·సి· నీరు యిస్తారా లేదా? 87 వేల ఎకరాలకు ఇస్తారా? షట్టర్స్‌ను మార్పించుతారా? అక్కడ స్లూయిస్ గేట్లు పెట్టలేదు· వాటిపై ఎప్పుడు చర్య తీసుకుంటారని మంత్రిగారిని అడుగుతున్నాను·

శ్రీ కె· ప్రభాకర రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యుల ఆవేదన మనకందరికీ అర్థం అవుతోంది· ఎస్·డబ్ల్యు·ఎం·పి· స్కీమ్ ఉంది· కంప్లీట్ అయినట్లయితే ఈ మెయిన్ కెనాల్ కెనాల్స్ పర్‌ఫార్మెన్స్ ఇంప్రూవ్ అయ్యే అవకాశం ఉంది· అలేగే సప్లిమెంటేషన్ స్కీమ్ రాజోలి ఇరిగేషన్ స్కీమ్‌గానే, లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్స్ టేకప్ చేసిన తరువాత ప్రాజెక్టు గేట్లు బిల్డ్ చేయడానికి అవకాశం ఉంటుంది· అలాగే టోటల్ డ్రాచెసి రిపోర్టు చూస్తే 80-81 లో 13·13, 81-82 లో 12·95, 82-83 లో 12·01, 83 లో 11·25 ఇట్లా క్రమ క్రమంగా తగ్గుతూ వచ్చింది· 87-88 వచ్చేవరకు 7·47, 88-89 లో 8·15, 89-90 లో 8·25· దశాబ్దంలోపలనే దాదాపు 5 టి·యం·సి· తగ్గిందని ఈ స్టాటిస్టిక్స్ చూస్తే తెలుస్తుంది·

శ్రీ సి. నర్సిరెడ్డి:-మాకురావలసిన సమాధానం చెప్పడంలేదు. ప్రభుత్వం మాకు రావలసిన వాటా ప్రకారం, సెంట్రల్ గవర్నమెంట్‌తో సంప్రదించయినా సరే 16 టి.ఎం.సి. నీరు అందిస్తామనే, 87 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని వాగ్దానం చేసినదే దీనిని అమలుపరుస్తాము అని చెప్పడానికి మీరు సాహసించడంలేదు. దీనికి నిరసనగా నేను వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ సి. నర్సిరెడ్డి తమ స్థానం నుండి లేచి బయటకు వెళుతుండగా)

శ్రీ కె. ప్రభాకర రావు:- నర్సిరెడ్డిగారూ... ఒక్క నిముషం. మీరు సీనియర్ మెంబరు వాకౌట్ చేస్తే ఎట్లా? ఇది చాలా సెన్సిటివ్ ఇస్యూ.

శ్రీ సి. నర్సిరెడ్డి:- మాకు ఇస్తామన్నది 16 టి.ఎం.సి 87 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని చెప్పండి.

శ్రీ కె. ప్రభాకర రావు:- ఫాక్ట్స్ చెప్పాను. దయతో ఈ సమస్యను...

శ్రీ సి. నర్సిరెడ్డి:- గవర్నమెంటు నిర్ణయం అమలుచేస్తారా? గవర్నమెంట్ ఇంతకు పూర్వం తీసుకున్న నిర్ణయం ఇది. మేము అధికంగా అడగడంలేదు. మాహక్కు ఇది.

మిస్టర్ స్పీకర్:- మీరు వాకౌట్ చేశారా లేదా?

శ్రీ సి. నర్సిరెడ్డి:- వారు పిలిస్తే, మళ్లీ ఏదన్నా చెబుతారనే ఆశకలిగి వచ్చాను అధ్యక్షా.

Shri K. Prabhakara Rao:- Sir, let us pursue the matter. It is a sensitive issue -

మిస్టర్ స్పీకర్:- అసెంబ్లీ చరిత్రలోనే ఇది ఫస్ట్ టైం. మినిస్టరుగారు, నర్సిరెడ్డి గారు డైరెక్టుగా మాట్లాడుకోవడం.

శ్రీ కె. ప్రభాకర రావు:- తమద్వారానే అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్:- వాకౌట్ చేస్తే చేయండి, లేకుంటే కూర్చోండి.

శ్రీ సి. నర్సిరెడ్డి:- మంత్రిగారు చెబుతాను అంటే ఆశకలిగి వచ్చాను. మా హక్కు మాకు ఇవ్వాల్సిన 16 టి.యం.సి. వాటర్ ఇరిగేషన్‌కు 87 వేల ఎకరాలకు ఇస్తామన్నారు. చెప్పమనండి. మా హక్కు అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– ఇది సెన్సిటివ్ ఇస్యూ, మీరు కూర్చోండని మంత్రిగారు చెప్పారు గదా ఉ. 9.50

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఇది సెన్సిటివ్ ఇస్యూ ఎంతమాత్రంకానే కాదు.

(శ్రీ సి. నర్సిరెడ్డి వాకౌట్ చేశారు.)

శ్రీ బి. శేషశయనారెడ్డి:– అధ్యక్షా, కె.సి. కెనాల్ క్రింద ఉన్న ఆయకట్టు, ఆయకట్టుదారుల యొక్క రైట్స్ కాపాడుతూ ఆర్.డి.ఎస్ లో ... నిజమే, అనుకున్నట్లు నీళ్లు రావడంలేదు. స్ట్రక్చర్ డిఫెక్ట్స్ కొన్ని ఉన్నాయి. అదనంగా నీళ్లు ఎట్లా తీసుకు రావాలని మా కమిటీ అన్ని కోణాలనుంచి పరిశీలన చేసి, ప్రభుత్వానికి రికమెండ్ చేయడం జరిగింది. మేము చేసిన రికమండేషన్స్ అమలు పరిస్తే సమస్య పరిష్కారం అవుతుంది. కె.సి. కెనాల్ ఆయకట్టు దారుల యొక్క రైట్స్ కాపాడిన వారు అవుతారు. ఇప్పటికే రెండు సంవత్సరాలు జాప్యం జరిగింది. ఈ కమిటీ సిఫార్సు చేసిన సిఫార్సులను త్వరగా ప్రభుత్వం అమలు పరచాలి. ఎప్పుడు అమలు పరుస్తారో మంత్రిగారు చెప్పాలి.

శ్రీ కె. ప్రభాకరరావు:– వారు చేసిన సిఫార్సులలో మూడవ సిఫార్సు ఎస్.ఇ. కర్నూలు, ఎస్.ఇ. జూరాల ప్రాజక్టు వారికి తగిన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. మిగతా విషయాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. తప్పకుండా పర్స్యూ చేయడం జరుగు తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి.చిన్నారెడ్డి:– మూడు జిల్లాల శాసన సభ్యులతో మీటింగు పెట్టాలి.

మిస్టర్ స్పీకర్:–(శ్రీ కుడిపూడి ప్రభాకరరావు వైపు చూస్తూ) మీరు ఏమైనా మీటింగు పెడతారా?

శ్రీ కె. ప్రభాకరరావు:– దానికి ఏమీ అభ్యంతరం లేదు.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:– అధ్యక్షా, ఇది సెన్సిటివ్ ఇస్యూ, సెన్సిటివ్ ఇస్యూ అని పదేపదే మంత్రిగారు చెబుతున్నారు. ఇది సెన్సిటివ్ ఇస్యూకాదు. కె.సి. కెనాల్, ఆర్.డి.ఎస్. తగాదా కాదు. ఆర్.డి.ఎస్.కు ఉన్న ఎన్‌టైటిల్‌మెంట్ వస్తుందా? లేదా? కె.సి. కెనాల్‌కు ఎన్‌టైటిల్‌మెంట్ఎంత? ఆర్.డి.ఎస్.కుఎంత? రెండింటికిఎంతెంతో చెప్పండి. కె.సి. కెనాల్‌ది ఆర్.డి.ఎస్. తీసుకుంటోందా? ఆర్.డి.ఎస్. నుంచి కె.సి. కెనాల్ తీసుకుంటోందా? ఎవరిది ఎవరు లాక్కుంటున్నారు? ఆ విషయం పరిశీలిస్తే సెన్సిటివిటీ అయిపోతుంది కదా. ఆర్.డి.ఎస్.కు రావలసిన 15.93 టి.ఎం.సి.ల నీటికి బదులు 8 టి.ఎం.సి.ల కంటే ఎక్కువ రావడం లేదు. దీని వల్ల ఆర్.డి.ఎస్ నష్టపోతుందా? వేరే ఇంక ఏదైనా నష్టపోతుందా?

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారు సమాధానం చెప్పారు కదా? అంత కంటే ఎక్కువ సమాధానం రాదు.

శ్రీ కె. ప్రభాకరరావు:- మూడు జిల్లాల ఎం.ఎల్.ఎ.లు ఒకసారి మీట్ అవుతారు. For across the table discussion and we can discuss the issues threadbare.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:- మంత్రిగారు సంతృప్తికరంగా సమాధానం చెప్పలేదు. తరువాత ఆర్.డి.ఎస్. ఆయకట్టు దారులను నష్టపరిచే విధంగా ఈ ప్రభుత్వం అవలంభిస్తోంది కనుక దీనికి వ్యతిరేకంగా, నిరసనగా నేను వాకౌట్ చేస్తున్నాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి(నల్గొండ):- అధ్యక్షా, తుంగభద్ర పైన ఆర్.డి.ఎస్.కు లేకపోతే కె.సి.కెనాల్‌కు, ఇద్దరికి - కర్నూలుకు, మహబూబ్‌నగర్‌కు నీళ్ళు ఇవ్వవలసిన అవసరం ఉంది. కె.సి. కెనాల్ లోయర్ డెప్త్‌లో ఉంటుంది. ఇక్కడేమో కొంచం లిఫ్ట్ ద్వారా పైకి రావాలి. కాబట్టి ఇక్కడ ఉభయ జిల్లాలలో, ఆ ప్రాంతం రైతులలో పెద్ద అలజడి ఉంది. దయచేసి మీద్వారా మంత్రిగారిని కోరేదేమిటంటే, ఉభయ జిల్లాలకు సంబంధించిన శాసన సభ్యులను పిలిచి ఫ్లోర్ లీడర్లను కూడా పిలిచి, ఒక మీటింగ్ పెట్టి, ఈ సమస్యను పరిష్కరించడానికి ఈ హౌజ్ అయిపోయే లోపలే చర్యతీసుకుంటారా అని అడుగుతున్నాను. తొందరపడి ఏ నిర్ణయం తీసుకున్నా, ఎవరికి ఇబ్బంది కలిగినా, మంచిది కాదని అంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- చిన్నారెడ్డి గారు కూడా అదే మాట చెప్పారు.

Shri K. Prabhakara Rao:- Sir, it is not the question of floor leaders, ఆ జిల్లాలలోని ఎం.ఎల్.ఎ.లతో సమావేశం ఏర్పాటు చేస్తే సరిపోతుంది.

శ్రీ కె. విద్యాధరరావు(చింతలపూడి):- అధ్యక్షా, ఫ్లోర్ లీడర్స్ అని ఎందుకు అన్నామంటే, కొన్ని పార్టీలకు జిల్లాలో శాసనసభకు ప్రతినిధులు లేకపోవచ్చు. పార్టీల యొక్క అభిప్రాయాలు తెలుసుకోవాలి కదండి?

మిస్టర్ స్పీకర్:- శాసన సభ్యులను పిలిచి, ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి తెలుసుకుందాము.

శ్రీ కె. విద్యాధరరావు:- రైతుల సమస్యల గురించి మీ ముందు ఈనాడు ఆందోళన జరుగుతోంది. మీరు సంప్రదించకుండా ఈ నీటి సమస్యపై ఈనాడు తీసుకోబడే నిర్ణయాలకు ఆందోళన చెందుతున్నారు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ఫ్లోర్ లీడర్సును పిలవాలని మేము చెప్పాము.

మిస్టర్ స్పీకర్:– ఫ్లోర్ లీడర్స్ వచ్చేకన్నా, దానికి సంబంధించిన శాసన సభ్యులు మీటింగుకు వస్తే, సబ్జెక్టు స్ప్రింగ్‌గా ఉంటుంది.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– మహబూబ్‌నగర్ జిల్లాలో మా ప్రతినిధులు లేరు. మా పార్టీ అభిప్రాయం చెప్పడానికి. ఫ్లోర్ లీడర్స్‌ను పిలిస్తే, వారి అభిప్రాయం చెప్పడానకి వీలుంటుంది.

Shri K. Prabhakara Rao:- Sir, absolutely no objection for a democratic form of discussion.-

## CHITRANAIK COMMITTEE

137-

*6657-Q-Sarvasri P. Indra Reddy(Chevella), and A. Chandrasekhar(Vikarabad):- will the Minister for Primary and Secondary Education be pleased to state:

(a) whether it is fact that 'Chitranaik' Committee has been appointed in 1990 to bring the schools under diffeent managements under a single management;

(b) Whether the Committee has submitted its report; and

(c) if so, the action taken to implement the recommendations of the said Committee?

Minister for Secondary Education(Dr.P.V. Ranga Rao):-

(a) Yes,Sir, The Committee met on 22-12-1987, 27,28-3-1988 and 27,28-8-1988.

(b) No,Sir. The Committee did not submit its final report.

(c) Does not arise, because the time was not extended to the Committee to submit its report after 28-8-1988.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– అధ్యక్షా. తమకు తెలియనిది కాదు, నేటి పాఠశాల విద్య అనేక యాజమాన్యాల క్రింద, మండల వ్యవస్థ, జిల్లాపరిషత్ వ్యవస్థ, డి.ఇ.ఒ.వ్యవస్థ పురపాలక సంఘ వ్యవస్థ, గ్రాంట్–ఇన్–ఎయిడ్, నాన్ గ్రాంట్–ఇన్–ఎయిడ్ – ఈ విధంగా పాఠశాల విద్య అనేక యాజమాన్యాల క్రింద కొనసాగుతున్నందువల్ల ఇది రమారమి ఆంధ్ర ప్రదేశ్‌లో ఒకకోటి విద్యార్థుల భవితవ్యంతో కూడుకున్న విధానమనే విషయాన్ని గమనించ వలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. రంగారావుగారికి మనవి చేసేది, ఒక్క నిముషంలో మీరు తలచుకుంటే, చిత్రానాయక్ కమిటీ రిపోర్టు ఇవ్వకున్నా, రాష్ట్రస్థాయిలో గ్రామీణ విద్యార్థుల భవితవ్యాన్ని తీర్చిదిద్దడం కోసం, ఒకే గొడుగు క్రిందకు పాఠశాల విద్యను తీసుకు రావలసిన అవసరం ఉంది. దీనిని మంత్రిగారు పరిశీలించి, మళ్ళీ సమావేశం

ఏర్పాటు చేసి, చిత్రానాయక్ కమిటీ రిపోర్టు తెప్పించుకుని, ఒకే గొడుగు క్రిందకు పాఠశాల విద్యను తీసుకు రావాలని మంత్రిగారిని కోరుతున్నాను. వారు తలచుకుంటే ఇది కాని పని కాదు. రంగారావుగారి పట్ల నాకు విశ్వాసం ఉంది. పాఠశాల విద్యలో మంచి అనుభవం ఉన్న అధికారులు ఉన్నారు. సీనియర్ అఫీస్యల్స్ ఉన్నారు. వారితో చర్చించి, జి.ఓ.ఇచ్చేస్తే, అధ్యాపక సంఘాలు హర్షిస్తాయి; చరిత్రలో రంగారావు గారు నిలిచి పోతారు అని ఈ సందర్భంగా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. నాది ఆవేదనతో కూడిన కోరిక. పాఠశాల విద్యను ఒకే గొడుగు క్రిందకు తీసుకు రావడానికి మంత్రిగారు హామీ ఇస్తారు, మాట నిలుపుకుంటారని నేను ఆశిస్తున్నాను.

డా.పి.వి. రంగారావు:- అధ్యక్షా, నిజానికి 1987లో బహుళ యాజమాన్యల క్రింద అనేక యాజమాన్యల క్రింద, పాఠశాల వ్యవస్థ ఉన్నందువల్ల దీనికి చిత్రానాయక్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. అన్ని యాజమాన్యాల వ్యవస్థ నుంచి తీసేసి, ఒకే యాజమాన్యం కిందకు అన్ని పాఠశాలలను తీసుకువస్తే బాగుంటుందని ప్రయత్నం చేశారు. చాలా చక్కటి ప్రయత్నం అప్పటి ప్రభుత్వం చేసింది, నేను అభినందన అందజేస్తున్నాను. అయితే, ఆ తరువాత, 1986 జాతీయ విద్యా విధానానికి ప్రత్యేకంగా రిపోర్టు తయారు చేయమని రామమూర్తి కమిటి ఏర్పాటు చేశారు. ఆ కమిటీ రిపోర్టు సబ్మిట్ చేసింది. ఆరిపోర్టును పరిశీలించి ఎంతవరకు అది ఆచరణ యోగ్యమైనదో... అనేక ఆచరణయోగ్య మైనవి, కానివి కొన్ని అంశాలు అందులో ఉన్నాయని అనుకున్నారు. అందుచేత, జనార్ధన రెడ్డిగారు కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. పోయిన నెల ఫిబ్రవరి నెలలో కర్నాటక ముఖ్యమంత్రి వీరప్పమొయిలీగారి అధ్యక్షతన బహుళ యాజమాన్య విద్యా సంస్థలను ఒకే యజామాన్యం క్రిందకు తీసుకు రావడానికి ఒక కమిటీ ఏర్పాటు చేశారు. దాదాపు 30 రోజుల క్రిందనే ఆ రిపోర్టు రాగానే, తప్పకుండా రాష్ట్రంలో కూడా ఈకమిటీని యాక్సెప్ట్ చేసి, we will try to certainly act on the basis of the committee.

## సింగరేణి బొగ్గుగనుల కంపెనీలో నవీన గనితవ్వకపు సాంకేతిక విజ్ఞానం

138-

*1122- సర్వశ్రీ టి. జీవన్‌రెడ్డి(జిగిత్యాల), ఎం. నరసయ్య(మేడారం):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపేదరా:

(అ) సింగరేణి బొగ్గుగనుల కంపెనీ 'ఇన్‌పిట్ క్రషర్ కన్వేయర్' అనబడే నవీన గని త్రవ్వకపు సాంకేతిక విజ్ఞానాన్ని ప్రవేశపెట్టడానికి యోచిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు సంబందించిన వివరములెవ్వి?

(ఇ) గోదావరిలోయ బొగ్గు క్షేత్రం కోసం ఒక బృహత్ప్రణాళికను రూపొందించే ప్రతిపాదన ఏదైనా వున్నదా; అయినచో, అందుకు సంబంధించిన వివరములెవ్వి?

ముఖ్యమంత్రిగారి తరపున, ఆర్థికశాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య):- (అ) అవునండీ.

(ఆ) ఇన్‌పిట్ క్రషర్ కన్వేయరు విధానంలో, అధిక భారమయిన బొగ్గును రాళ్ల స్కైజు తగ్గింపు కోసం క్వారీ లోపలేవున్న సెమీ మొబైల్ క్రషర్ల ద్వారా పంపించి, బెల్టు కన్వేయర్ల వరుస ద్వారా డంప్‌యార్డు/బొగ్గు హ్యాండిలింగు ప్లాంటుకు రవాణా చేయడ్డ మవుతుంది. ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీవారి సహకారంతో ఏడాదికి రెండు మిలియను టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసేందుకు రామగుండంలోని 2వ ఓపెన్ కాస్ట్‌లో ఈ టెక్నాలజీని ప్రవేశపెట్టడం జరుగుతున్నది.

ఈ విధానంలో ముఖ్యమైన ప్రయోజనాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:-

(1) మైనింగులో నిరంతర విధానం ఇది.

(2) డంపర్ల అవసరాలను తక్కువలో తక్కువకు తగ్గించడమయింది.

(3) ఇంధనం, విదేశీ మారక ద్రవ్యంలో ఆదాను సాధించడానికి వీలవుతుంది.

(4) లోతైన నిక్షేపాలను త్రవ్వేపనికి వీలవుతుంది.

(ఇ) లేదండి.

శ్రీ యం. నరసయ్య:- అధ్యక్షా, సింగరేణి బొగ్గు గనుల్లో క్రొత్త మిషనరి వల్ల ఎంత ఖర్చు అవుతుంది? దీనిలో ఇప్పుడు మాన్ పవర్ ఉపయోగించడం వల్ల లాభాలు ఎంత వస్తాయి? దీని వల్ల ఎంత మందికి ఉద్యోగాలు దొరకకుండా పోతాయి? ఈ విషయాన్ని రెండవ ప్రశ్నలో అయినచో అందుకు సంబంధించి వివరాలు అడిగినాను. దానికి సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఇంతవరకూ అక్కడ చాలా మందికి ఉద్యోగాలు లేకుండా నిరుద్యోగులుగా ఉన్న సందర్భంలో ఇటువంటి మెషనరి పెట్టి వేరు వేరు సామాన్లు అంటే చిన్న చిన్న పార్ట్సు కొనాడానికి ఇప్పటికే సింగరేణి యాజమాన్యం చాలా నష్టానికి గురయింది. కేవలం మిషనరికి ఖర్చులే, అది కోట్లాది రూపాయలు చూపించి ఒక మెషనరి పాడయితే, దానికి ఒక పార్ట్ తీసుకురావడానికి బదులు వంద పార్ట్సు తీసుకువచ్చి, ఆ పార్ట్సు అక్కడ చేరకముందే, దానికి బిల్ పేమెంట్ చేపడం వచ్చినట్లు వ్రాసుకోవడం జరిగింది. కాబట్టి ఇలాంటి మెషీనరీ పెట్టడం చేత మ్యాన్ పవర్ ఉపయోగించుకోలేక ఎంత మంది నిరుద్యోగులుగా ఉంటున్నారు? ఇది పెట్టడం వల్ల ఎంత లాభం? ఎంత ఖర్చు అవుతోందో తెలపాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె· రోశయ్య:– ఈ సిస్టమ్ ఇన్‌ట్రొడ్యూస్ చేసినందువల్ల వచ్చిన లాభాలు, నష్టాలు అంటే కాదు, చాలా లోతైన ఖనిజ నిక్షేపాలు తీసుకురావడానికి ఇంప్రూవ్డ్ సిస్టమ్ ఆపరేషన్ పాత రోజులలో పావెల్ డంపర్ టెక్నాలజీ ఉండేది· దాని తరువాత కొంచెం ఇంప్రూవ్‌మెంట్ వచ్చి పావెల్ డంపర్ ప్లస్ డ్రాగ్ లైన్ టెక్నాలజీ వచ్చింది· దాని తరువాత ఇప్పుడు క్రషర్ కన్‌వేయర్ టెక్నాలజీ అమలులోకి వచ్చింది· ఇది లేటెస్ట్ ఇంప్రూవ్‌మెంట్‌కి· దీనికి వరకర్స్‌కి సంబంధం లేదు· బాగా లోతుగా ఉన్న నిక్షేపాలను ఈ లేటెస్ట్ టెక్నాలజీ ద్వారా బయటకు తీసుకురాగలదు· లేకపోతే తీసుకు రాకుండా వదిలివేయడం జరుగుతుంది· మ్యాన్‌పవర్‌కి వచ్చే నష్టం లేదు· ఈ నూతన టెక్నాలజీతో రు· 544 కోట్లు ఖర్చు అవుతుంది· 1995 చివర నాటికి పెర్‌ఫార్‌మెన్స్ టెస్ట్ కూడా ఫైనల్‌గా చేయాలనేదే లక్ష్యంగా పెట్టుకున్నారు·

## మండలాభివృద్ధి కార్యక్రమాల సమీక్ష

139–

*8070– శ్రీ డి· చినమల్లయ్య:– పంచాయతీరాజ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రత్యేకాధికారులను నియమించిన తర్వాత మండలాభివృద్ధి కార్యక్రమాల సమీక్షా సమావేశాలను జరిపినారా;

(ఆ) అట్టి సమావేశాలకు శాసన సభ్యులను ఆహ్వానించవద్దని ఏమైనా ఉత్తర్వులను జారీచేసినారా;

(ఇ) జిల్లా ప్రణాళికా ప్రజాపరిషత్తు సమీక్షా సమావేశాలను జరుపరాదని ప్రభుత్వం నిర్ణయించినదా?

పంచాయతీ రాజ్ శాఖ మంత్రి శ్రీ డి· కె· సమర సింహారెడ్డి :– (అ) 1986, ఆంధ్రప్రదేశ్ మండల ప్రజా పరిషత్తులు, జిల్లా ప్రజా పరిషత్తులు, జిల్లా ప్రణాళిక అభివృద్ధి సమీక్ష మండలుల చట్టంలోని 76(1) వ విభాగాన్ని అనుసరించి ప్రత్యేక అధికారి సందర్భాన్ని బట్టి, మండల ప్రజాపరిషత్తు లేదా దాని అధ్యక్షుని, లేదా ఉపాధ్యక్షుని లెదా జిల్లా ప్రజాపరిషత్తు దాని చైర్మను లేదా వైస్-చైర్మను యొక్క అధికారాలు వినియోగించాలి, విధులను నిర్వర్తించాలి· అందుచేత, ప్రత్యేక అధికారులు మండల ప్రజాపరిషత్తులు, జిల్లా ప్రజాపరిషత్తులు సమావేశాలను ఏర్పాటు చేసే ప్రశ్న ఉత్పన్నం కాదు· తదనుసారంగా ఆదేశాలను కూడా జారీ చేయడమయింది·

(అ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) జిల్లా ప్రణాళిక, అభివృద్ధి సమీక్షా మండలుల సమావేశాలు జరుగుతూనే ఉన్నాయి.

శ్రీ డి. చినమల్లయ్య:– అధ్యక్షా, అధికారాలన్ని కూడా స్పెషల్ ఆఫీసర్‌కి ఇచ్చారు. లేనిదల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సర్పంచ్, ఎమ్.ఎల్.ఏస్ సభ్యులుగా ఉన్నారు. అటువంటప్పుడు వాళ్లను పిలవకుండా ఉంచితే అది అప్రజాస్వామ్యం కాదా? అప్రజాస్వామ్యం అవ్వడమేకాకుండా అధ్యక్షుడు ఇప్పుడు చేసిన సెక్షన్ ఆఫీసర్స్ మూడు, నాలుగు మాసాల తరబడి ఆ మందలాలలో మొఖాలు చూపడం లేదు. ఎమ్.డి.వోలను వేశారు. వెటర్నరీ డాక్టర్స్‌ని వేసిన చోట్ల ఉన్నాయి. వారికి ఎమ్.డి.ఓ. పరిధులు తెలియదు. అగ్రికల్చర్స్ ఆఫీసర్స్‌ను వేయడం వెటర్నరీ డాక్టర్స్‌ను వేయడం, ఎమ్.డి. ఓస్ పరిదులు నిర్వహించడంలోను మొత్తం స్పెషల్ ఆఫీసర్స్‌వల్ల. ఎమ్.డి.వోస్‌వల్ల, మూడు, నాలుగు మండాలలో నిర్వహించడంవల్ల వస్తున్న ఇబ్బందుల్లో ప్రజాస్వామ్యం దెబ్బతిని ప్రజల ఉపయోగాలు పూర్తిగా నిర్దాక్షిణ్యంగా అభాసుపాలు అవుతూ ఉన్నాయి. అనేక అవకతవకలు జరుగుతున్నాయి వీటిని పునరాలోచించి తిరిగి ఆ కమిటీలు పిలిచే అవకాశం కలిగిస్తారా లేదా అనేది మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– పంచాయితీరాజ్ చట్టంలోగల లోపాలు కానివ్వండి, పంచాయితీరాజ్ వ్యవస్థలోఉన్న లాభనష్టాలను కానివ్వండి, వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టంలోపల ఒక సమగ్ర చట్టాన్ని తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్న సంగతి గౌరవసభ్యులకు తెలుసు. ఈ విషయాన్ని పురస్కరించుకొని అన్ని పార్టీలకు సంబంధించిన ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి క్యాబినేట్ సబ్–కమిటీ ముందు మాట్లాడడం జరిగిందనే విషయం గౌరవసభ్యుల దృష్టికి తెస్తున్నాను. ఈ విషయంలో సమగ్ర చట్టం తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా 75 రాజ్యాంగ సవరణ ఏదయితే ఈ మధ్య పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం జరిగిందో దానికి అనుగుణంగా ఇక్కడ మనం శాసనసభలో రాజ్యాంగ సవరణను అనుమతిస్తూ ఎన్‌డార్స్ చేయడం జరిగింది. అందుకోసం మండల ప్రజాపరిషత్తు, జిల్లా పరిషత్తు టర్మ్ అయిపోయింది కాబట్టి అక్కడ స్పెషల్ ఆఫీసర్స్‌ను పెట్టాము, వాళ్ళు అక్కడ చేయవలసిన డిపార్ట్‌మెంటల్ అడ్మినిస్ట్రేటివ్ వర్క్స్ ఏమీటో అవి చేస్తారే తప్ప, మీటింగ్ కన్‌వీన్‌చేసే అధికారం వాళ్లకు ఇవ్వడం జరగలేదు. అది ఇవ్వడం మంచి పద్ధతి కాదని ప్రభుత్వ, భావన, వీలయినంత త్వరలో దీని మీద తీసుకువచ్చే సమగ్ర చట్టానికి అనుగుణంగా ఎన్నికలు జరపాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తుందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను, ఎలక్ట్ అయిన జిల్లా అభివృద్ధి సమీక్షా మండలిలో శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులతో అవి ఉన్నాయి. వాటిని ఇంత వరకూ రిపీల్ చేయలేదు. మనం అక్కడ సమావేశంలో సంబంధించిన అంశాలను సీరియస్‌గా రెవ్యూ చేయడం జరుగుతుంది. తదనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందనే, అది డిపార్టుమెంటల్ అడ్మినిస్ట్రేటివ్ వర్క్స్ కాబట్టి దట్‌విల్ సఫైడ్ ఫర్‌ది సర్‌పస్‌అని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:– మంత్రిగారు సమాధానం చెబుతూ చాలా దురుద్దేశ పూరితంగా విషయాన్ని కప్పి పుచ్చి మాట్లాడారు. చట్ట ప్రకారం టర్మ్ అయిపోయింది కాబట్టి ఆ అవకాశం ఇవ్వలేదని స్పెషల్ ఆఫీసర్స్ నియామకం చేసామని అన్నారు. ఈనాడు పంచాయతీబోర్డ్ ప్రెసిడెంట్ టర్మ్ అయిపోయిన తరువాత వీళ్లకు టర్మ్ ఎక్స్‌టెండ్ చేయరా?

మిస్టర్ స్పీకర్:– దేర్ కెనాట్‌బీ సప్లిమెంటరీ. కావాలంటే డిమాండ్ మీద మాట్లాడండి. దీని మీదకాదు.

(అంతరాయం)

దీని మీద లేదు.

శ్రీ కె. విద్యాధరరావు:– పంచాయితీబోర్డ్ ప్రెసిడెంట్, సర్పంచ్‌తోబాటు మీటింగ్స్ పెట్టకపోతే ఎలా? ఉద్దేశ్యం లేదా?

**రాజమండ్రిలోని లాగింగ్ డివిజన్ తరలింపు**

140–

*6014– సర్వశ్రీ చిక్కాల రామచంద్రరావు(తాళ్లరేవు), జి. నాగిరెడ్డి(ధర్మవరం):– అటవీశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) తూర్పుగోదావరి జిల్లాలోని రాజమండ్రిలోగల అటవీ శాఖవారి లాగింగ్ డివిజను వేరే చోటికి తరలించే ప్రతిపాదన ఏదైనా వున్నదా;

(ఆ) అయినచో, దానిని తరలించుటకు కారణములెవ్వి, దానిని ఎప్పటికి తరలించ దలచినారు;

(ఇ) ఎర్రచందనం చెక్క విక్రయానిక్కై గ్లోబల్ టెండర్ పద్ధతిని తిరిగి ప్రవేశ పెట్టినారా;

అటవి శాఖ మంత్రి (శ్రీ కె.వి.సి.హెచ్. మోహనరావు):– (అ) అవునండీ,

(ఆ) తీవ్రవాదులు; రైతుకూలీ సంఘం మూలంగా, తూర్పుగోదావరి జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనివున్నాయి. అందువల్ల, లాగింగ్ పని, కలప రవాణా పథకం ప్రకారం నిర్వహించడానికి వీలుకావడంలేదు. ఆ పథకంలో లాగింగ్ డివిజనును ఏర్పాటు చేయడమయింది. లాగింగ్ డివిజనుకు చెందిన సిబ్బంది, అధికార్ల

సేవలను తూర్పుగోదావరి జిల్లాలోని గిరిజన అటవి ప్రాంతాలలో మామూలు పరిస్థితులు తిరిగి నెలకొనేంత వరకు, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో వినియోగించుకోవడానికి వీలవు తుంది. అంతే కాకుండా, అనంతపురం వంటి అనావృష్టి పీడిత జిల్లాలలోని వ్యవసాయ ప్రతికూల పరిస్థితుల దృష్ట్యా, ఆయా ప్రాంతాలలోని బలహీన వర్గాల స్థితి గతులను మెరుగు పరచడానికి ఉద్దేశించిన శాఖాపరమైన కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించ వలసిన అవసరముంది. ఈ శాఖ కార్యక్రమాలలో, భూసార, తేమ సంరక్షణ, అడవుల పెంపకం, వంట చెరకు, పశుగ్రాసం ఉత్పత్తి వంటివి చేరి ఉన్నాయి. కాబట్టి, రాజమండ్రి లోనే 1వ లాగింగ్ డివిజనులో పని లేకుండా వున్న సిబ్బందిని వినియోగించుకోవాలని నిర్ణయించి, వారిని అనంతపురం జిల్లాలో అభివృద్ధి పనులు చేపట్టడం కోసం ఆ జిల్లాలోనే పెనుగొండకు తరలించడమయింది. 2వ లాగింగ్ డివిజను రాజమండ్రిలోనే ఇంకా కొనసాగుతున్నది.

(ఇ) ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

శ్రీ జి. నాగిరెడ్డి:– ఒకటవ లాగింగ్ డివిజన్‌ని తరలించి నట్లు చెబుతున్నారు. ఉ. 10.10
రెండవ లాగింగ్ డివిజన్ ఇంకా రాజమండ్రిలో ఉంది అంటున్నారు. ఇంకా ఎంత కాలం ఖాళీగా ఉంటుంది. ఆ సిబ్బందికి ఏవిధమైన పని చూపించబోతున్నారు? రెండవది ఎర్ర చందనము ఎంత సి.ఎం.టి. చెక్క మీ వద్ద నిలువ ఉంది? మూడవది తూర్పు గోదావరి జిల్లా ఏజన్సీ ప్రాంతం నుండి బోడు టింబరు అనే పేరు మీద కలప రవాణా ఔతోందా? ఔతూ ఉంటే ఆ కలప ఏ విధంగా లభ్యం ఔతోంది. ఇవి చెప్పవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.వి.సిహెచ్. మోహనరావు:– అధ్యక్షా, లాగింగ్ డివిజన్ ఒకటి రాజమండ్రిలోనే ఉంది. రెండవ డివిజన్‌కి సరైన పని లేని కారణంగా అనంతపూర్ జిల్లాకి తరలించడం జరిగింది. 28 మంది పోస్టులు వేకెంట్‌గా ఉన్నాయి వారినే, ఆ సిబ్బందినేతరలించడమైనది తప్ప వేరే ఉద్దేశ్యం కాదు.

రెండవది ఎర్ర చందనము ఇప్పటికి మా వద్ద 700 మెట్రిక్ టన్నులు ఉంది. మూడవ ప్రశ్నకు వేరే ప్రశ్నగా సమాధానం వ్రాసి చెపుతాను.

## సమాధానాల కొరకు వాయిదా వేయబడిన ప్రశ్న

177–

### తీవ్రవాదులు ధ్వంసము చేసిన యిండ్లకు నష్టపరిహారము

6775–శ్రీ టి. రాజేశ్వర రావు(వర్ధన్నపేట):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా?

(అ) తీవ్రవాదులచే పేల్చివేసిన గృహాల బాధితులకు రాష్ట్రప్రభుత్వము రూ. 20,000/ వరకు నష్టపరిహారము చెల్లించు చున్నదా;

(ఆ) అయినచో, దానిని పెంచే ప్రతిపాదన ఏదైన ఉన్నదా;

(ఇ) ప్రభుత్వము బాధితులలో ఎవరికైనా రు. 20,000లకు మించి చెల్లించినదా; అయినచో, ఎవరికి?

డా. ఎం. వి. మైసూరారెడ్డి:– (అ) తీవ్రవాదులు ఇండ్లు పేల్చి వేసినందున నష్టపోయిన వారికి ప్రతి సందర్భంలోను రు. 20,000/–ల గరిష్ట పరిమితికి లోబడి, వాస్తవంగా జరిగిన నష్టం మేరకు ప్రభుత్వం సహాయ పరిహారం మంజూరు చేస్తున్నది.

(ఆ) లేదండి.

(ఇ) లేదండి.

శ్రీ టి. రాజేశ్వరరావు:– రాష్ట్రంలోని శ్రీ నరసింహారెడ్డి, జగన్నాయక్, శ్రీ భీమ్ రావు, ఈ ముగ్గురు మంత్రివర్యుల ఇండ్లు నక్సలేట్లు పేల్చివేశారు, మాజీమంత్రి శ్రీ లక్ష్మయగారి నివాసగృహం, మరియు పౌల్ట్రిఫాంకూడా మొత్తం మూడుసార్లు పేల్చి వేశారు. గౌరవ శాసన సభ్యులు శ్రీ చిన్నారెడ్డి, నర్సయ్య, రామచంద్రరావు, పురుషోత్తమరావు మంత్రి శ్రీ సంతోష్‌రెడ్డిగారి గృహాలనుకూడా పేల్చివేశారి, అంతకు ముందుమాజీ శాసనసభ్యులు శ్రీ వెంకటరావుగారిని చంపివేశారు, ఆతరువాత వరంగల్లు జిల్లాలోనేములుగు, రాయపర్తిలో ఎం.ఆర్.ఓ. ఆఫీసును, అదేరంకగా అనేకప్రాంతలలో ప్రభుత్వకార్యాయాలను ప్రయివేటువారు అద్దెకిచ్చి ఆస్థులనుధ్వంసంచేశారు. ఆ తరువాత ఎంతో మంది సర్పంచులను, హత్యచేశారు, ఎంతో మందిని కాళ్లు చేతులు నరికి వికలాంగులను చేశారు. నేను మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మనవి చేస్తున్నాను తీవ్రవాదుల చేత పేల్చి వేయబడిన ప్రభుత్వ ఆస్థులు అంటే ప్రయివేటు వ్యక్తులకు సంబంధించినవి ప్రభుత్వానికి ఇచ్చిన ఆస్థుల నష్టపరిహారం చెల్లించడంలో రూపాయలు 20 వేలు కాకుండా ఆర్.అండ్.బి డిపార్టుమెంటు వారు ఇచ్చిన సూచనల మేరకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లిస్తారా? అని అడుగుతున్నాను.

రెండవది ఎవరైతే తీవ్రవాదులు సర్పంచులను కానేయండి, వేరే వారిని కానేయండి పోలీసు ఇన్‌ఫార్మర్ల పేరుతో హత్య చేశారో వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లించుతారా?

ఎవరైతే నక్సలేట్ల చేతిలో పర్మినెంటుగా వికలాంగులుగా మారారో వారికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇస్తుందా? ఈ మూడు విషయాలలో ప్రభుత్వం క్లారిఫికేషన్ ఇవ్వాలని అడుగుతున్నాను.

అధ్యక్షా. ఇప్పుడు అనేక మండల కేంద్రాలలో ప్రభుత్వానికి ప్రయివేటు వ్యక్తులు

వారి బిల్డింగులను అద్దెకి ఇవ్వడానికి సిద్ధంగాలేరు కాబట్టి మీరువారి ఆస్తులకు భీమా చేయడానికి కాని, నష్ట పరిహారము ఇవ్వడానికి గాని ఒప్పుకోక పోతె, సరైన హామీ ఇవ్వని పక్షంలో ప్రభుత్వకార్యాలయాలకు వారు ఇచ్చే అవకాశం లేదు అప్పుడు ప్రభుత్వ కార్యాలయాలు పనిచేసే అవకాశం లేదు కాబట్టి ప్రభుత్వం మళ్ళీ ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ జి. చిన్నారెడ్డి:– అధ్యక్షా, నేను ఒక మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన వాడను, నేను సొంతంగా కట్టిన ఇల్లు కానీ, కొన్న పొలాలు కానీ లేవు. మాతల్లి తండ్రులు, తాతల నుంచి వచ్చిన ఇండ్లు ఆస్తులు ఉన్నాయి కొంత వరకు. 1989లో ఎం.ఎల్.ఎ.గా ఎన్నుకోబడినాక 1990 డిసెంబరు మాసంలో నా సొంత ఊరులో ఉన్న ఇల్లును నక్సలైట్లు పేల్చడం జరిగింది. వారు ఇంటి నలుమూలలా డైనమైట్లు పెట్టి, ఇంటిలోని సామాను బయట పడేసి పూర్తిగా కాల్చిన తరువాత ఇల్లుని నేల మట్టం చేశారు. ఆ రోజు మాఅమ్మ ఒక్కతే ఇంటిలో ఉంది. ఇల్లు పేలింది చూద్దాం అని నేను వెళితే మాఅమ్మకు మార్చుకోవడానికి బట్టలు కూడా లేవు. అటువంటి పరిస్థితిలో మమ్ములను వదిలి పెట్టారు. ఇల్లు పేల్చినప్పుడు వారు వ్రాసిన సందేశం ఏమంటే ఈ ఎం.ఎల్.ఎ. ప్రజలకు నష్టము చేశాడని కాదు, బాధ పెడుతున్నాడు అని చెప్పలేదు మహబూబ్ నగర్ జిల్లాలోని అచ్చంపేటలో ఆనాడు ఉన్న ముఖ్యమంత్రి శ్రీ ఎం. చెన్నారెడ్డిగారి ప్రభుత్వం నక్సలైట్లు మీటింగ్ పెట్టుకోవడానికి పర్మిషన్ ఇచ్చారు దానిని ఆఖరు నిమిషంలో క్యాన్సిల్ చేశారు. క్యాన్సిల్ చేసినా వచ్చినటువంటి గుంపును చెదరగొట్టడానికి కాల్పులు చేశారు దాంట్లో కొంత మంది చనిపోయారు ఆ చర్యను గర్హిస్తూ మేము ఈ ఎం.ఎల్.ఎ. ఇంటిని కాల్చాము అని వ్రాశారు. ఇతని మీద వ్యక్తి గతముగా ఎటువంటి కక్షలేదు, ఇతను రూలింగ్ పార్టీ ఎం.ఎల్.ఎ. ప్రభుత్వ పక్షాన ఉన్న ఎం.ఎల్.ఎ. ఈనాడు ఈ ప్రభుత్వం తీసుకొన్న కాల్పుల చర్యకు నిరసనగా ఎలాంటి ప్రకటన చేయలేదు కాబట్టి ఇల్లు పేల్చాం అని చెప్పడం జరిగింది. దాని తరువాత మేము శ్రీ ఎన్. జనార్ధన్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చినప్పుడు మా పరిస్థితి విన్నవించుకొన్నాము. ప్రభుత్వ పరంగా మీరు ఏమైనా సహాయం చేయాలని కోరాము. కొంతమంది శాసన సభ్యులు అది వరకే వారి ఇండ్లను, ప్రాపర్టీస్‌ని ఇన్సూర్‌చేసుకొన్నారు దురదృష్ట వశాత్తు మేము మారుమూల ప్రాంతంలో ఇటువంటిది జరుగదు అన్న ఉద్దేశ్యంతో చేయలేదు. మేము ఇన్స్యూరెన్స్ చెయించుకోని పరిస్థితి ఉంది ప్రభుత్వం ఏమైనా సహాయం చేయాలంటే ఆనాడు ముఖ్యమంత్రి శ్రీ జనార్ధన్ రెడ్డి గారు ఇదే హౌస్‌లో మేము ఆర్. అండ్.బి. ఎస్టిమేట్స్ తెప్పించి అందులో సగం శాసన సభ్యులకు చెల్లించుతామని చెప్పారు. వారు ఇచ్చిన హామీ ఇంత వరకూ అమలు కాలేదు. కేవలం 20 వేల రూపాయలు ఇంటికి పంపించితే మేము తిరిగి పంపించడం జరిగింది. ఇల్లుని కూలగొట్టారు. ఆ కూలగొట్టిన ఇంటిలో ఉండే డెబ్రీస్‌ని సాఫ్ చేయడానికి 20 వేలు ఇస్తున్నారా అని మనవి చేస్తున్నాను. ఆ మొన్న ముఖ్యమంత్రి చెప్పారు ఎం.ఎల్.ఎ. ఇండ్లు ఎవరివైతే ఇన్స్యూరెన్స్ కాలేదో ప్రభుత్వ పరంగా ఇన్స్యూర్ చెయిస్తామని చెప్పడం జరిగింది. వారు చెప్పిన విధంగా ఈ ఆర్ అండ్ బి ఎస్టిమేట్స్‌లో సగం కానీ, లేకపోతే ఇన్సూరెన్సు చేయించడం కానీ ఇంతవరకు జరగలేదు. మమ్ములను అవమాన పరిచే విధంగా ప్రచారం చేయడం జరిగింది. కేవలం 20 వేల రూపాయలు ఇస్తే ఎవరం తీసుకోలేదు. మేమందరం చేయనటువంటి తప్పుకు బలైపోయాం కాబట్టి ప్రభుత్వం మమ్ములను ఆదుకోవాలి. ఈనాడు నక్సలైట్లు ఎవరైతే సరెండర్ అవుతున్నారో వారికి ప్రభుత్వం అనేక రాయితీలు కల్పిస్తున్నారు ఈనాడు మేము చేయని తప్పుకు బాధపడుతున్నాము కాబట్టి ప్రభుత్వం మా రెస్క్యూకి రావాలని కోరుతున్నాను.

ఉ.
1.20 డా. యం. వి. మైసూరా రెడ్డి:- అధ్యక్షా, అన్ని ప్రశ్నలైతే నాకు కష్టం అవుతుందండి. యిప్పుడు అడిగిన వాటికి సమాధానం చెపుతున్నాను. ఎక్స్‌ట్రీమిష్టులు ఏదైనా ప్రైవేట్ ప్రాపర్టీస్‌కు నష్టం కల్పించినప్పుడు, వాటికి యిచ్చే ఎక్స్‌గ్రేసియాను గురించి నేను మొన్ననే చెప్పాను. ఏదైతే నష్టం వాటిల్లిందో అనష్టాన్ని ఆర్ అండ్ బి వాళ్ళు ఎస్టిమేట్ వేసి, అనష్టం 20 వేలకు మించి కాకుండా వుంటే అది ఎంతో అంత, 20 వేలకు మించి వుంటే, 20 వేలూ ఎక్స్‌గ్రేషియా చెల్లించడం జరుగుతుంది. ఎందుకంటే ప్రభుత్వం కాంపెన్‌జేషన్ యివ్వడానికి మాత్రం ఏవిధానాలను అవలంభించడం లేదు. నష్ట పరిహారం చెల్లించడం లేదు. చాలా చోట్ల రాయిట్స్, అల్లర్లు జరుగుతూ వుంటాయి. తరువాత స్కైక్లోన్, వరదలవల్ల నష్టం జరుగుతూ వుంటుంది. ఈ నష్ట పరిహారం చెల్లించాలంటే ప్రభుత్వానికి చాలా ఖర్చు అవుతుంది. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించ లేదు. కేవలం బాధలకు గురి అయిన వారికి, పేదలకు జరిగిన నష్టానికి కూడా, వారి బాధలలో పాలుపంచుకోవాలనే ఈ ఎక్స్‌గ్రేషియా చెల్లించే పద్ధతి వుంది. ఆ విధానం ప్రకారం గతంలో ముఖ్యమంత్రిగారు అసెంబ్లీలో చేసిన సూచన మేరకు ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. గత అసెంబ్లీలో గవర్నరు ప్రసంగం మీద అప్పటి ముఖ్యమంత్రి గారు సమాధానం చెపుతూ ఒక విషయం చెప్పారు. దానిని నేను యిక్కడ ఉటంకిస్తున్నాను. ఇక్కడ చిన్నారెడ్డిగారి యిళ్ళు, సంతోషరెడ్డిగారి యిళ్ళు, బ్లాస్టు చేశారని చెప్పారు. నక్సలైట్లకు బుద్ధిచెప్పాలని, నష్టపోయిన వారికి కాంపేన్‌జేషన్ యివ్వడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో వుంది. నష్టపడినవారిలో పేదవారున్నారు. వున్నవారున్నారు. అలాంటి వారందరికి ప్రభుత్వం సహాయం చేయడానికి, వారి బాధలు పంచుకోవడానికి తగు ఆస్కారం కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నదని మనవి చేస్తున్నట్లు అప్పుడు వారన్నారు. దానిని బేస్ చేసుకుని ప్రభుత్వం నష్టపరిహారం యివ్వాలంటే కష్టం. యింతవరకు ప్రభుత్వంలో నష్టపరిహారపు చెల్లింపు పద్ధతి లేదు. ఎక్స్‌గ్రేషియా పేమెంట్ యివ్వాలని నిర్ణయం చేసి ఈ బాధితులకు ఆర్. అండ్. బి వారి ఎస్టిమేట్ మేరకు 20 వేలకు మించకుండా వుంటే అసలు ఎంత వుందో అంత, 20 వేలకు మించితే 20 వేల రూపాయలకు నష్టాన్ని పూడ్చడానికి ప్రభుత్వం ఒక జి. ఓ. యిష్యూచేయడం జరిగింది ఆ విధంగా వారికి నష్టాన్నిపూడ్చడానికి ప్రభుత్వం ఒక జి. ఓ. యిష్యూచేయడం జరిగింది అవిధంగా వారికి నష్టపరిహారం యివ్వడం, వారికి సానుభూతి తెలుపడానికి మాత్రమే ఈ విధంగా యివ్వడం జరిగింది. 1990 లో జరిగిన ఇన్‌సిడెంట్స్‌లో 4 యిళ్ళు, 30 వాహనములు, ఏడు బిజినెస్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ దెబ్బతిన్నాయి. 1991లో 18 సంఘటనలు జరిగాయి. అందులో 3 యిళ్ళు, 36 వెహికిల్స్, 3 బిజినెస్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ ధ్వంసం అయ్యాయి, 1992లో 11 యిన్‌సిడెంట్స్ జరిగాయి. 46 యిళ్ళు, 17 వెహికల్స్, 10 బిజినెస్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ దెబ్బతినడం జరిగింది. 1993లో సోఫార్ 5 ఇన్‌సిడెంట్స్ జరిగాయి. అందులో ఒక యిల్లు 6 వెహికిల్స్, 4 బిజినెస్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ దెబ్బతిన్నాయి. మొత్తం మీద యింతవరకూ, 64 యిళ్ళు, 89 వాహనాలు, 24 బిజినెస్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ దెబ్బతినడం జరిగింది. వాటి మీద ఆర్ అండ్ బి. వారి ఎస్టిమేట్ దాదాపు 67 లక్షల 79 వేల 844 రూపాయలు, కానీ యిందులో 9 లక్షల 7600 రూపాయలు 46 ఇండివిడ్యువల్స్‌కు చెల్లించారు. అలాగే ఇన్‌ఫార్మర్లు చనిపోవడం గానీ, దెబ్బలు తినడం గానీ జరిగితే వారికి ఏమైనా ఎక్స్‌గ్రేషియా పే చేస్తారా అని ఒక సభ్యుడు ప్రశ్నించారు. అయితే వారిలో చనిపోయిన వారికి 25 వేల రూపాయలు చెల్లిస్తున్నారు. పర్సనల్ ఇన్‌కేపబిలిటీకి 10 వేల రూపాయలు, ఇంజ్యూరీకి 5 వేల రూపాయలు యిస్తున్నారు. అదే మాదిరిగా వారికి (ఇన్‌ఫార్మర్స్‌కు) చెల్లిస్తున్నాము.

(శ్రీ కె. ఎర్రనాయుడు అధ్యక్ష స్థానంలో వున్నారు.)

శ్రీ కె. సాయిరెడ్డి:- అధ్యక్షా, యిది చాలా సున్నితమైన సమస్య. శాసన సభలో సభ్యులు తమ యిబ్బందులు చెప్పాలంటే అది మంచి పద్ధతి కాదు. ఈ రాష్ట్రంలో చాలా ఉద్రిక్త పరిస్థితులు వున్నాః ఈ రాష్ట్రంలో కేవలం ఒక అధికార పార్టీకి చెందిన వారు, పదవిలో వున్న వారికన్నా ఎక్స్ట్రీమిస్టుల టార్గెట్ అయినప్పుడు దానిని స్వయంగా మంత్రిగారు, ప్రభుత్వం స్వయంగా ఉదారమైన నిర్ణయం తీసుకోవలసిన అవసరం వుంది. ఈ రోజు మన రాష్ట్రంలో ఎవరినైనా ఎక్స్ట్రీమిస్టులు చంపితే 25 వేల రూపాయలు యివ్వాలని నిర్ణయించడం, ఒక కేటగిరి ధరలా నిర్ణయించడం ఏమిటి? యిది నాకు అర్థం కావడం లేదు. సర్పంచులను చంపినా, మండల ప్రజాపరిషత్తు ఉపాధ్యక్షుడు, మండల కాంగ్రెసు అధ్యక్షుడు, శ్రీ రాజేంద్ర రెడ్డిని చంపినా అందరికీ యిచ్చినట్లుగానే 20 వేలు రూపాయలు యిచ్చారు. ఒక మండల ప్రెసిడెంటును చంపితే, యం.ఎల్.ఏ ను లక్షల విలువ చేసే యిళ్లను కోల్పోయినా యింతే యిస్తున్నారు. ఈ వేళ నర్సింహారెడ్డి మినిస్టర్ సంతోషరెడ్డి మినిస్టర్, చిన్నారెడ్డి, కొల్లాపూర్ రామచంద్రరావుగారు, పురుషోత్తమ రావు (ఇండిపెండెంట్) శాసన సభ్యుడు పొన్నాల లక్ష్మయ్య 3 సార్లు వారి పౌల్ట్రీషెడ్, యిళ్లు కూడా రూ. 20 వేలు అన్నది ఏ పద్ధతి మీద చెపుతున్నారు? ఈ వేళ ఆఫీసరులూ, పోలీసు అధికారులూ చనిపోతే కూడా మీరు ఎక్స్గ్రేషియా యిస్తున్నారు. వారి కుటుంబానికి ఈతడు సర్వీసులో వుండి రిటైరు అయ్యేవరకూ ఎంత కాలం వుంటుందో అంతవరకూ జీతం యిస్తున్నారు...

చైర్మన్:- సప్లిమెంటరీలో మీకు స్పీచ్కు టైము యివ్వలేదు.

శ్రీ కె. సాయిరెడ్డి:-స్పీచ్‌యివ్వను సార్, కొన్ని సూచనలు యిస్తాను, మాదగ్గర ఒక సి.ఐ.యస్.ఐ. జాన్ విల్సన్, యాదగిరి హుజూరాబాద్‌లో ఒక బస్ బ్లాస్ట్‌లో చనిపోతే ఎక్స్ గ్రేషియా యిచ్చారు. సి.యం. రిలీఫ్ ఫండు నుండి అనౌన్స్ చేశారు. అది యింతవరకు యివ్వలేదు. సంవత్సరీకం అయిపోయింది. ఒక 500 గజాలు ప్లాట్ యిస్తామన్నారు. అతని భార్య అప్లికేషను పట్టుకుని తిరుగుతూ వున్నది. నిన్ననే నేను ముఖ్యమంత్రిగారి పేసిలో యిచ్చాను. ఇది పోలీసాఫీసరు పరిస్థితి, శాసనసభ్యుల పరిస్థితి. మంత్రిగారు దయచేసి పరిశీలించి కన్సిడర్ చేయండి. మాదగ్గర ఒక విపరీతమైన సంఘటన జరిగింది. ఒక ప్రైవేటు కిరాయి జీపు హైదారాబాదుకు వస్తూ వుండగా రఘునాథపల్లి దగ్గర ఒక యస్ఐ బలవంతంగా జీపు ఆపి అందులో హైదారాబాదుకు తీసుకు వస్తున్న ఒక పేషంటునుదింపి జీపు తీసుకుని వెళుతూవుంటే నక్సలైట్లు దానిని కాల్చివేశారు. అందుకొసం ఒక నిరుద్యోగ యువకుడు తన రెండెకరాల పొలం అమ్మి, లక్ష రూపాయలతో ఒక జీపు కొనుక్కుని కిరాయికి నడుపుకుంటూ వుంటే, దానిని ఇలా నక్సలైట్లు పాల్చేసారు. లక్షరూపాల నష్టం కోసం ప్రభుత్వం దగ్గరకు ఒక సంవత్సరం పాటు తిరిగితే డామేజికిగాను వరంగల్ కల్టెరుకు పంపితే రెకమెండ్ చేస్తే అతనికి 20వేల రూపాయలు యివ్వడానికి మంచిది కాదని నేను మంత్రిగారిని కోరుతూ, ఈ విషయంలో ప్రభుత్వం పూర్తి నష్టపరిహారం యివ్వాలని చెపుతున్నాము. యిక నుంచీ ప్రజాప్రతినిధులకూ, శాసన సభ్యులకూ వారి వారి యిళ్లకు ప్రభుత్వమే ఇన్‌ష్యూర్

చేయించాలనీ, ఇటు వంటి సంఘటనలు జరిగితే ఫుల్ కాంపెన్‌జేషన యివ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యం. రఘుమా రెడ్డి:- అధ్యక్షా, నల్గొండ జిల్లాలో రంటాల, తిపత్తి, యం.ఆర్.ఓ. ఆఫీసులను ప్రయివేట్ బిల్డింగ్స్‌లో పెట్టారు. వాటిని కొందరు పేల్చివేయడం జరిగింది. ఆ ఓనర్ల్లు ఆవిషయం ఎన్నోసార్లు విన్నవించుకున్నారు, మొరపెట్టుకున్నారు. పాపం [illegible] వారు తమ ప్రైవేటు భవనాలను ఎం.ఆర్.ఓ. ఆఫీసులకు యిచ్చుకున్నారు. పాపం వాళ్ళకు 25 వేల రూపాయలు తప్ప యింకేమీ యివ్వడం. ఆర్. అండ్.బి. ఎస్టిమేట్ ప్రకారం అది వుంది. మరి అలాంటి కేసులు కన్‌సిడర్ చేస్తారా? అసలు ప్రభుత్వ పాలసీ ఏమిటి?

డా. యం.వి. మైసూరా రెడ్డి:- అధ్యక్షా, నాకు ఎక్కువ ప్రశ్నలకు జవాబివ్వడం కష్టమవుతుంది. యిక్కడ మొన్నను చేసిన విషయం చెప్పాను. ఇది గవర్నమెంటు పాలసీ, అధ్యక్షా, మొత్తం కాంపెన్‌జేషన్ పే చేయడం ప్రభుత్వ పాలసీ కాదు. విధానం కాదు. ఎందుకంటే ఈ కాంపేన్‌జేషన్ విధానాలు అమలు చేస్తే, ఎక్కడైతే సైక్లోన్, తదితర కారణాలు జరిగినపుడు యిదే యాక్టు అందరికీ అప్లై చేయవలసిన అవసరం వుంటుంది. అందువల్ల మాగవర్నమెంటు ఎక్స్‌గ్రేషియా చెల్లించడానికి ఒప్పుకుంది మళ్ళీ మళ్ళీ నేను చెప్పవలసిన అవసరం లేదు. ప్రభుత్వ విధానం ఎక్స్‌గ్రేషియా యివ్వాలనే గానీ ఆఫ్ కాంపెన్‌జేషన్ లేదు. తరువాత ప్రయివేటు బిల్డింగులలో యం.ఆర్.ఓ. ఆఫీసులు వుంటే కూడా, ఆ ఆఫీసులకు ఏదైనా నష్టం వాటిల్లినా, యితర ఆస్తులకు నష్టం వాటిల్లి నపుడు ఏవిధంగా ఎక్స్‌గ్రేషియా యిస్తున్నారో అలాగే ఈ బిల్డింగ్స్‌కు కూడా నష్టం వాటిల్లితే ప్రయివేటు వ్యక్తులకు కూడా ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తారు. యిదే విధానం అందరికి కూడా అమలు జరుపడం జరుగుతుంది. మరియు వారిని వారి, ఆస్తులను యిన్సూరెన్స్ చేసుకోమని కూడా అడ్వయిజ్ చేయడం జరుగుతుంది.

ప. ·30 శ్రీ పురుషోత్తమరావు:- అధ్యక్షా, మంత్రివర్యులు ప్రకృతి వైపరీత్యాలను ఎం.ఎల్.ఏ.ల ఇళ్ళు బ్లాస్టింగు చేయడం ఒకటే జమలో కలిపారు. తుఫానులు కరువు వస్తే ఆ పరిస్థితులు దానికి సంబంధం ఎక్కడనో ఎన్‌కౌంటరు అయితే నిషేధం విధిస్తే ప్రభుత్వం యాక్షన్ తీసుకొంటే దానికి వ్యతిరేకంగా ప్రభుత్వానికి సపోర్టు చేస్తున్న ఎం.ఎల్.ఏ.ల ప్రభుత్వంలోవున్న ఎం.ఎల్.ఏ.ల ఇళ్ళు బ్లాస్టుచేస్తే తపానుకు సంబంధం పెట్టి దానితో ముడిపెట్టి వీళ్ళకు ఇస్తే వాళ్ళకు ఇవ్వవలసి వస్తుందనీ, వాళ్ళకు ఇస్తే వీళ్ళకు ఇవ్వవలసి వస్తుందని చెప్పడం అసయ్యంగా ఉంటుంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, లక్షల రూపాయల ఆస్తి నష్టంవస్తే కేవలం 25వేల రూపాయలు నష్టపరిహారం అన్నారు. దరఖాస్తులు పెట్టుకొన్న తరువాత కూడ సంవత్సరాల తరబడి–ఒక ఉదహరణ భద్రాచలంలో శ్రీ శ్యామలవెంకటరెడ్డి ఇంటి మీద దాడిచేసి ఆయనను చంపడానికి ప్రయత్నంచేస్తే ఆయన దొరకనందున ఆయన అన్నను గొడ్డళ్లతో నరికారు. అతను దీర్ఘకాలం తరువాతకూడా కోలుకోలేదు. మళ్లీ అతనిఇళ్లపై దాడిచేసి శ్యామల వెంకటరెడ్డి అన్న ఇంటిపై దాడిచేసి దాదాపు 2 లక్షల రూపాయలు ఆస్తినష్టపరిచారు. 100 మంది మధ్యప్రదేశ నుంచి వచ్చారు. కనీసం వాళ్ళు అప్లికేషన్ పెట్టినా పట్టించుకొనే పరిస్థితిలేదు. మీరు ఇచ్చే ఎక్స్‌గ్రేషియా చాలా నామమాత్రం అయినటువంటిది. దానిని పెంచే విషయం ఆలోచిస్తారా? ట్రాక్టరు కూడా తగలపెట్టారు వాళ్ల ఇంటిలో. ముఖ్యమంత్రిగారు కాని కనీసం విచారించిన పాపానకూడా పోలేదు. పంచనామా చేశారు. రిపోర్టు పంపించారు. కనీసం ఏమి చేసింది కూడా తెలియదు. కావాలని కక్షకట్టి అదే పనిగా దాడిచేసి వాళ్ళ అస్తులు ధ్వంసం చేస్తూఉంటే మీరుఇచ్చే ఎక్స్‌గ్రేషియా చాలా తక్కువ ఎక్స్‌గ్రేషియా పెంచాలని కోరుతున్నాను.

డా. యం.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా! ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఎవరాకైతేనష్టం జరిగిందో నష్టపరిహారంగా ఎక్సిగ్రేషియా చెల్లించడానికి జాప్యం జరిగిఉంటే చూడగలను అని ఈ సభకు ఎస్యూరెన్సు ఇస్తున్నాను. ఎవరైతే ఆస్తులు నష్టం చేస్తున్నారో, విధ్వంసం చేస్తున్నారో ఈ ఉగ్రవాదుల చర్యలను మన అందరం తీవ్రంగా ఖండించాలి. టెంపరరీ మెజర్సు తీసుకొన్న దానివల్ల నిజంగా న్యాయం జరగదు. అది శాసన సభ్యుని ఇల్లేగాని సామాన్యుని ఇల్లేకాని ఇంకొకరి ఆస్తిని ధ్వంసం చేసే ఈ ఉగ్రవాదులను నిర్ద్వంద్వంగా ఖండించవలసిన అవసరం ఉంది. చట్టబద్ధమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది అని నేను మనవి చేస్తున్నాను. ఇవి ఎదుర్కోనేదానికి కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలి ఎందుకంటే ఇక్కడ ఉండే పరిస్థితిని బట్టి ఎవరి ఆస్తులకు అయితే నష్టం జరుగుతుందో వారికి పూర్తిగా కాంపన్‌జేషన్ ఇచ్చేదానికి కోసం ఇంతవరకు ఎలాంటి ఆలోచనలేదు. ఇదివరకు కూడా సైక్లోను కాని వరదలు కాని ఇంకా ఏమైనా కాని కల్లోలిత ప్రాంతాలలో అల్లర్లు జరగడం ఆస్తినష్టం జరగడం మీకు తెలుసు. ఆస్తులు నష్టం జరిగినటువంటి సమయంలోకూడా ఈ కాంపన్‌జేషన్ పూర్తిగా ఇమ్మని ప్రభుత్వం మీద ఒత్తడి పడినప్పటికి ప్రభుత్వం పూర్తిగా కాంపెన్‌జేషన్ ఇచ్చే ఆర్థిక సోమతను తట్టుకోలేని పరిస్థితి ఉంది. ఎవరికైతే ఆస్తినష్టం జరిగిందో వారి భాదలలో ప్రభుత్వం పాలుపంచుకొంటుందనే భావన కల్పించేలా ప్రభుత్వం కూడా చట్ట బద్ధమైన పౌరులకు ప్రభుత్వంకూడా ఆశక్తితో ఉన్నదని చెప్పడానికి వారి బాధలనుంచి మేము పాలు పంచుకోడానికి ఈ ఎక్సిగ్రేషియా చెల్లిస్తున్నామని మనవి చేస్తున్నాను. వారికి జరిగిన పూర్తి నష్టానికి మాత్రం వారికి సహాయం అందించలేని పరిస్థిలో ఉన్నామని మనవి చేస్తున్నాను. ప్రభుత్వ జి.ఒ. కు అనుగుణంగా వారికి రావలసిన ఎక్స్‌గ్రేషియా చెల్లించడంలో జాప్యం లేకుండా ఉండేందుకు అన్ని సకల చర్యలు తీసుకొంటామని హామీ ఇస్తున్నాను.

చైర్మన్:– వెంకటేశ్వరావుగారు ఇండ్యువిడ్యువల్ కేసులు ఇన్ఫాం చేయండి జాప్యం లేకుండా చేస్తారు.

శ్రీ టి. పురుషోత్తమరావు:– అధ్యక్షా! ఇంతకు పూర్వం మాదాటి నరశింహారెడ్డి గారి ఇల్లు పేల్చినప్పుడు అప్పటి ముఖ్యమంత్రిగారు ప్రకటించిన దానిని–అప్పుడు మీరు కూడా ఈ సభలో ఉన్నారు. ప్రకటించిన దానిని అమలులోకి ఇక్కడ ఇంప్రెషన్ మేము అర్థం చేసుకొన్నంత వరకు నక్సలైట్లు శాసన సభ్యుల ఇళ్ళు పేల్చినప్పుడు దానికి పూర్తిగా ఆర్.అండ్.బి. ఎస్టిమేట్సు ద్వారా న్యాయంగా వాళ్ళ నష్టానికి సరిపోయే విధంగా సగానికి తక్కువ కాకుండా ఇస్తామని చెప్పినటువంటి ఇంప్రెషన్ ఈ హౌస్ తీసుకొన్నది. మీరు ఇప్పుడు చెప్పినటువంటిది మాత్రం ఈ హౌస్ తీసుకోలేదు. రెండవది మీరు ప్రకృతి వైపరీత్యాలకు వచ్చే నష్టానికి ముడిపెట్టకుండా ఇప్పుడు మనం ల్యాండు కాంపెన్జేషన్ ఇచ్చి తీసుకొంటున్నాము ప్రాజెక్టులకు పూర్తి నష్టం ఇస్తున్నాము. అంతే కాకుండా దీంట్లో వివరాలను కోరుతున్నాను. ఇప్పటి వరకు కేవలం శాసన సభ్యులే కాకుండా ఇంతవరకు విక్టిమ్సు ఎవరైనా చచ్చిపోయినవారు కాని ఈ ఇతరత్రా కాని నక్సలేట్సు విక్టిమ్సు అయిన వాళ్ళు ఎంతవరకు మీరు కాంపన్జేషన్ ఇచ్చినదీ బ్రేక్అప్ ఇస్తారా? ఇప్పుడు దగ్గర వివరాలు లేకపోతే టేబుల్‌మీద పెట్టండి. దానికి సంబంధించినంతవరకు మీరు ఒక సమగ్రమైనటువంటి ఇంటిగ్రేటేడ్ పాలసీ ఆ కుటుంబాలలో బాధితులు ఎవరైనా వాళ్ళకు సర్వీస్ అస్యూరెన్సు ఇవ్వడం కానీ ఇతరత్రా వాళ్ళకి కావలసిన బెనిఫిట్సు సర్వీస్‌లో విషయంలో ఒక సమగ్రమైనటువంటి పాలసీ నిర్ణయం చేయడానికి లీడర్సు ఆఫ్ అపోజిషన్‌ను కాని, నష్టం జరిగినటువంటి ప్రాంతాల్లో ఉన్న ప్రాంతాలు శాసన సభ్యులను పిలిచి కూడా సమగ్రమైన విధానాన్ని నిర్ణయించడానికి మీరు దయచేసి ఆలోచన చేస్తారా అని కోరుతున్నాను.

శ్రీ కె. బొజ్జి (భద్రాచలం):– అధ్యక్షా! ఇప్పుడు ఈ నక్సలెట్లు ఘాతుకం నుంచి ఎన్ని కుటుంబాలు ఎంతమంది అనేది సప్లమెంటరీ చాలా సంతోషం. నానియోజక వర్గంలో పులి రామయ్య అను అతను సింగిల్ విండో ప్రెసిడెంటు అతను 1988 అగష్టు 24 వ తేదీన సంతకు వస్తూవుంటే దారి కాచి కాళ్ళు చేతులు నరికి అతన్ని చంపివేశారు. అతని కుటుంబానికి ఈ రకంగా ఆరోజుల్లో ఈ పాయింటు రాలేదు. ఇప్పుడు వచ్చింది. సందర్భం కాబట్టి తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. అలాగే లక్కవరం మరిమూరాయన్నను నరికి చంపివేశారు. అలాగే 1985 నవంబరు 5వ తారీకున బత్తుల బిస్మారావ్ బుడర చంద్రరావు నేను జీపులో వెళుతూ వుంటే నన్ను బాగా కొట్టి వాళ్ళను నరికేరు. అక్కడికక్కడే బత్తుల బిస్మారావే చనిపోయినాడు.

చైర్మన్:– బుజ్జిగారూ అది సపరేటు ఇస్యూ. కాంపన్జేషన్ మీద మీ తాలుకా అభిప్రాయం ఉంటే చెప్పండి.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా! మంత్రిగారు విచిత్రమైన మాట చెబుతున్నారు· ప్రకృతి వైపరీత్యాలు దీనితో పోల్చిందేచెబుతున్నారు· అసలు ప్రజల ధనమాన ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది· ఇవాళ మీరు కొన్ని చర్యలు తీసుకొంటే దాని రిప్లేకుట్ట వాళ్ళ మీద పడినప్పుడు ఇన్సూరెన్సు చేయడానికి ప్రభుత్వానికి డబ్బు ఖర్చు అని చెప్పి అది మాకు అక్కరలేదు అని చెబుతున్నారు· ఎవరిఆస్థి ఎట్లా అయినా పోని నేను చేసే పని చేస్తాను· అసలు సమస్య మీరు కంట్రోలు చేయకపోవడం ఇది జరుగుతుంది· అంతే కాకుండా మీరు తీసుకొంటున్న చర్యలవల్ల కొన్ని జరుగుతున్నాయి· మీరు ప్రైవేటు ఇళ్ళు ఆఫీసుకు తీసుకొంటారు· అది తగలపెడితే పారితోషికం ఇచ్చి పంపిస్తే ఎవరు మీకు ఆఫీసుకు ఇళ్ళు ఇస్తారు? ఇంటీరియర్ ప్రాంతాలలో కూడా ఇన్స్యూరెన్సు ప్రీమియం చెల్లించడానికి ప్రభుత్వానికి ఇబ్బంది· ప్రీమియం చెల్లిస్తే ఈ సమస్యరాదు కదా అని అడుగుతున్నాను·

శ్రీ కె· విద్యాధర రావు:– అధ్యక్షా, ఎక్కడైనా ప్రయివేట్ భవనాలను ప్రభుత్వ సంస్థ కొరకు అద్దెకు తీసుకుంటే వారే యిన్స్యూరెన్సు చేసుకోవాలని మంత్రిగారు చెబుతున్నారు· బ్లాస్ట్ చేస్తే ఎక్స్ గ్రేషియా తప్ప రియల్ వ్యాల్యూ యివ్వము అన్నారు· ప్రభుత్వం భవనాలు కట్టే పరిస్థితి లేదు· కల్లోలిత ప్రాంతాలలో ప్రభుత్వ సంస్థల కొరకు, యీ పరిస్థితులలో, ఏ ఒక్కరు కూడ తమ భవనాలను అద్దెకు యివ్వడానికి ముందుకు రారు· అందుకని దాని గురించి మంత్రిగారు పునరాలోచన చేయాలి· ఈ రోజు అరాచక శక్తులను అణచి వేసే బాధ్యత ప్రభుత్వం మీద వుంది, సమాజము మీద వుంది· దాని గురించి రెండో అభిప్రాయం లేదు· అందరం కలిసికట్టుగా తీసుకుందాము· Those who take law into their hands, have to be punished. కాని ప్రభుత్వం తీసుకున్న చర్యకు ప్రతీకార చర్యగా, ప్రజాప్రతినిధుల మీద ప్రభుత్వాన్ని బలపరుస్తున్న వారి మీద యిటువంటి విధ్వంసక చర్యలు తీసుకుంటున్నప్పుడు కేవలము ఎక్స్‌గ్రేషియా అని చెప్పి సమాలోచన చేయడం మంచిది కాదు· దయచేసి పునరాలోచన చేయండి· లేకపోతే ప్రభుత్వ సంస్థలకు భవనాలకు అద్దె యివ్వడానికి ఎవరు ముందుకురారు· అంతేగాకుండా యిదివరలో తెలుగు దేశము పార్టీ సభ్యుడు, కర్షక పరిషత్తు ఛైర్మన్‌గా వుండిన వెంకట్రావుగారు చనిపోయినప్పుడు కేవలం పదివేల రూపాయలు మాత్రమే యిచ్చారు· ఆ రోజు ముఖ్యమంత్రిగా వుండిన చెన్నారెడ్డిగారు వారి కొడుకుకు ఉపాధి కల్పిస్తామని చెప్పారు· అప్పుడు రోశయ్య గారు కూడా ఉన్నారు· కాని ఆయన కొడుకు యింకా ఎన్·యం·ఆర్·గా హోమియోపథి డాక్టరుగా పని చేస్తున్నాడు· ఆయనను రెగ్యులరైజ్ చేస్తామన్నారు· అప్పుడు, కాని యింతవరకు ఏమీ చేయలేదు· ప్రభుత్వం యిస్తున్న హామీలను మరిచి పోతే ప్రభుత్వం మీద వుండే విశ్వాసం పోతుంది· అటువంటప్పుడు ప్రభుత్వానికి ఏ విధంగా సహకరిస్తారు? ఇప్పుడు పురుషోత్తమ రావు గారు చెప్పారు· ఆ రోజున చెన్నారెడ్డిగారు స్టేటుమెంటు యిచ్చారు· You have gone back on that. The people are loosing confidence. దయచేసి విశ్వాసం క్రియేట్ చేయడానికి పునరాలోచన చేసి వారికి న్యాయం జరుపాలని మంత్రిగారిని కోరుతున్నాను·

ఉ· 10·40

డాక్టర్. యం.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా ప్రజలలో విశ్వాసం క్రియేట్ చేయడానికే యూనిఫార్మ్ పాలసీ లేడ్‌డౌన్ చేయబడింది. ఇప్పటివరకు ఎంత మందికి యిచ్చారని అడిగారు. 9 లక్షల 75 వేల 235 రూపాయల మొత్తం–యిన్స్యూరెన్స్ – ఎక్స్‌గ్రేషియా చెల్లించడం జరిగింది. ఆవివరాలు అన్నీ టేబులు మీద పెడుతాను. చాలా వున్నవి. చదువుమంటే చదువుతాను.

ఛైర్మన్:– సర్క్యులేట్ చేయండి.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:– ప్రభుత్వం జి.ఓ. కూడ యిష్యూ చేసింది. Basing on the assurance given by the then Chief Minister a G.O. was issued. The G.O. Ms.No. is 139 dated 13-3-1992, that the relief of ex-gratia to those whose buildings have been damaged by extremists shall be sanctioned to the extent of the actual damage, subject to the maximum of Rs.20,000 in each case. The matter was also placed before the Committee as Government assurance at its meeting held on 29-6-1992 and the assurance was also dropped while Assurance No. 775 dated 18-3-1991. తరువాత ఎవరైతే ప్రైవేటు వ్యక్తులు తమ బిల్డింగులను ప్రభుత్వ ఆఫీసులు ఏర్పాటు చేసుకోడానికి యిస్తారో, వారికి రెంట్ చెల్లించడమే గాకుండా వారిని, అది యిన్స్యూర్ చేయించుకోండి అని ఎడ్వయిజు చేయడం జరుగుతుంది. ఇన్స్యూర్ చేసుకుంటే పూర్తిమొత్తంవస్తుంది. అటువంటి యిబ్బంది ఏమీకల్పించడం లేదు. ప్రైవేటు బిల్డింగుల్లో ప్రభుత్వ ఆఫీసులు పెట్టుకోడానికి యిబ్బంది ఏమీ లేదు.

Chairman:- what about this Venkatarao garu?

డాక్టరు యం.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా ఇండివిడ్యువల్ కేసులు ఆన్సర్ చేయుమంటే ఎట్లా? ప్రత్యేకంగా నోటీసు యిస్తే కన్సిడరు చేస్తాము. ఈ ప్రశ్న– నక్సలైట్ల చేతుల్లో ప్రైవేటు ఆస్తులు ధ్వంసం అయిన విషయానికి సంబంధించినది– దానికి నేను జవాబు చెప్పాను. ఇండివిడ్యువల్ కేసులు చెప్పాలంటే ప్రత్యేకంగా నోటీసు యివ్వ మనండి.

శ్రీ కె. విద్యాధర రావు:– ఆనాడు దాని గురించి పోన్లర్ లేదన్న అందరు ముఖ్యమంత్రిగారిని కలిశారు.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:– వేరే క్వశ్చను వేయమనండి, సమాధానం చెబుతాను. అన్నింటికి ఒకె దానిలో సమాధానం చెప్పమంటే ఎట్లా? It is not relevant to this questicn.

శ్రీ కె· విద్యాధర రావు:– ఆనాడు వెంకట్రావు గారి విషయములో హామీ యిచ్చిన విషయం వాస్తవమా కాదా? ఇప్పుడు లీడరు ఆఫ్ ది హౌస్ రోశయ్యగారు ఇక్కడే వున్నారు, వారిని చెప్ప మనండి·

డాక్టర్· యం·వి· మైసూరారెడ్డి:– ఈ క్వశ్చన్ నక్సలైట్సు ధ్వంసం చేసిన ఆస్థులకు నష్టపరిహారం యిచ్చే విషయానికి సంబంధించింది· వారు చెప్పేది వేరే విషయం వేరే ప్రశ్న వేయుమనండి, సమాధానం చెబుతాను·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, ఇంతకు ముందు శాసన సభ్యులకు, సామాన్య ప్రజలకు రైతులకు విద్యార్థులకు, ప్రాణ నష్టం జరిగింది· ఒక విషయం నక్సలైట్సు కొంత మంది కాళ్ళు, చేతులు విరగగొడుతున్నారు, నరికివేస్తున్నారు· వారికి ఎక్సగ్రేషియా కాదు, ఏమి చేస్తున్నారు? వెంకట్రావు గారి కొడుకుకు వుద్యోగం యిస్తా మన్నారు·అలాగే వికలాంగులకు వారి జీవన భృతి కొరకు ఏమి చేస్తారు? నక్సలైట్సుగా వున్నవారు పశ్చాత్తాపపడి మేము మామూలు జీవన స్రవంతిలో కలుస్తామంటే, వారికి లక్ష రూపాయల చొప్పున యిస్తున్నారు వ్యాపారము చేసుకోడానికి – మరి కాళ్ళు, చేతులు పోయి నక్సలైట్సు వల్ల వికలాంగులు అయిన వారికి జీవనోపాధి కల్పించడానికి ప్రభుత్వం ఏమి యోచన చేస్తున్నది?

డాక్టర్: యం·వి· మైసూరారెడ్డి:– అధ్యక్షా ముందే చెప్పాను· It is a general policy of the Government – that those who died in the hands of extremists shall be paid Rs.20,000/- if the persons who has been incapacitated, shall be paid Rs. 10,000/- and for insured Rs. 5,000/- యిస్తామని చెప్పాము· ఇంకేమి చెప్పమంటారు·?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– వారికి ఏదైనా వుద్యోగం యివ్వమని అడుగుతున్నాము·

శ్రీ బి· వెంకటేశ్వర రావు:– ఇదివరలో శాసన సభ్యులు, కర్షక పరిషత్తు మాజీ అధ్యక్షులు అయిన వెంకట్రావు గారి కొడుకుకు కనీసం వుద్యోగం యిస్తాయని మేము అందరము వెళ్ళినప్పుడు డాక్టరు చెన్నారెడ్డిగారు చెప్పారు· ఆనాడు వాగ్దానం చేశారు హౌస్‌లో కూడా – హౌస్‌లో చేసిన వాగ్దానం నెరవేరలేదు·

డాక్టర్ యం·వి· మైసూరారెడ్డి:– అధ్యక్షా, this is not relevant to this question. మీరు ఒకసారి ప్రశ్న చదవండి, చదివిన తరువా ఎలా చేయండి, రిలవంటీగా వుంటే సమాధానం చెబుతాను·

చైర్మన్:– ఇన్ఫర్మేషను లేకపోతే తరువాత వారికి పాసాన్‌చేయండి·

డాక్టర్ యం.వి. మైసూరా రెడ్డి:- మిమ్మల్ని వేరే విధంగా అనడం కాదు. మీరు ఒకసారి ప్రశ్న చూడండి. ఆ ప్రశ్నకు వారు అడిగింది రిలవంట్ వుంటే సమాధానం చెబుతాను. లేని విషయాల గురించి తెలుసుకోవాలంటే వేరే ప్రశ్న వేయుమనండి.

శ్రీ కె. విద్యాధర రావు:- అధ్యక్షా, ప్రశ్నచూడండి (Victims who have been killed by the Extremists, అనే దానికి కాంపన్సేషను 20 వేల రూపాయలు పే చేస్తున్న సంగతి ప్రశ్నకు యిచ్చిన జవాబులోనే వుంది. దాని అనుబంధ ప్రశ్నగా to those whose houses have been blasted by the Extremists అని అని అడిగానే. హౌస్‌లో హోమ్ యిచ్చారు. అప్పుడు, మూడు నాలుగు రోజుల టైము యివ్వండి అని చెప్పారు. రోశయ్యగారు కూడ చెప్పారు. చెన్నారెడ్డి గారు చెప్పారు. - పోన్నర్ లేదర్సు అందరు కలిసి వెళ్లినప్పుడు - ఇప్పుడు యీ ప్రశ్నకు సంబంధం లేదంటున్నారు. here, those, who have been killed by the Extremists, compensation అని అడిగాము, కాంపన్సేషను గురించి అడుగుతున్నాము.

Dr. M.V. Mysoora Reddy:- Sir, those whose houses are blasted by the Extremists is different and those who are killed by the extremists is different - it is not the supplementary to this question. There is no relevancy to the extent of the question. Sir, you kindly see the question Sir, Whether the State Government is doing...

Chairman:- There is an Assurance Committee and we will refer it to the Committee for implementation. Now let us take Zero Hour please జీరోఅవర్-జీరో అవర్‌లో ఎవర్నైనా మొదలు పెట్టండి.

శ్రీ కె. విద్యాధర రావు:- ఈ ప్రభుత్వానికి ఎస్యూరెన్స్ కమిటీ ద్వారా గుంటలు తీయించుకోవాలని వుంటే చెప్పమనండి.

## సభా కార్యక్రమము

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్ మొదలుపెట్టినప్పటి నుండి రికార్డులోకి పోనియకండి అన్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఎన్నికలు డెమోక్రాటిక్‌గా, ప్రశాంతంగా జరగాలని కోరుతున్నాము. హౌస్‌లో చెప్పే అవకాశం వుండాలి. విజయభాస్కరరెడ్డిగారికి న్యాయం చేయాలి. అన్యాయం చేయవలసిన అవసరం లేదు.

(యింటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- సబ్జెక్టు నుండి డీవియేట్ కావద్దు.

Sri P. Nageswara Rao:- I will speak in my Zero Hour, Sir.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- All this will not go on record. The House is adjourned for Tea Break.

(The House then adjourned at 11.42 a.m.)

సభతిరిగి మధ్యాహ్నం 12-43 గం||లకు సమావేశమైనది

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు.)

ప్రకటన

Mr. Speaker:- All the papers are deemed to have been laid on the Table.

Notices under Rule 304 and 74 are postponed.

సభాసమక్షములో వుంచిన పత్రము

REPORT OF JUSTICE T.L.N. REDDY COMMISSION OF INQUIRY INTO THE OUTBREAK OF FIRE IN WARANGAL BOUND KAKATIYA FAST PASSENGER TRAIN

"A copy of the Report of Justice T.L.N. Reddy Commission of Inquiry to inquire into the matters concerning the outbreak of fire in Warangal bound Kakatiya Fast Passenger Train on the evening of 9-10-1990 to gether with Momorandum of action taken thereon, in accordance with sub-section(4) of Section 3 of the Commission of Inquiry Act, 1952."

شری ابراہیم بن عبداللہ مسقطی :- سید سجاد جو زخمی ہوئے ہیں وہ چیز ہاؤز کو معلوم ہوتا چاہیے ۔

مسٹر اسپیکر :- میں ۳۰۴ کو کل پوسٹ کیا ہوں ۔

شری ابراہیم بن عبداللہ مسقطی :- سجاد کی کیا حالت ہوگئی ہے آپ دیکھیے ۔

(At this stage Sri Mohd Virasath Rasool Kahn took the injured Mr. Sajjad to the podium and heralded him to the Speaker and later to the Home Minister(Dr. M.V. Mysoora Reddy) and to the House. Hon'ble Speaker asked them to resume seat.)

1993-94 సంవత్సరమునకు బడ్జెటు గ్రాంట్లకొరకు అభ్యర్థన.

(1) అభ్యర్థన నెం.- XXXVII -నీటి పారుదల

(2) అభ్యర్థన నెం.-XLV -విజ్ఞానశాస్త్రం, సాంకేతిక విజ్ఞానం, పర్యావరణ

(3) అభ్యర్థన నెం.-XXXIX -విద్యుచ్ఛక్తి అభివృద్ధి.

(4) అభ్యర్థన నెం.-XXXVIII -చిన్న తరహా నీటి పారుదల.

శ్రీ ఎస్. వెంకట రత్నం నాయుడు(రాంపూర్):- అధ్యక్షా, ముఖ్యంగా మైనర్ ఇరిగేషన్ గురించి చెప్పాలంటే మా వద్ద వర్షం పడినా కరువే. ఎండలు వచ్చినా కరువే. వర్షం వస్తే చెరువు కట్టలు తెగుతాయి. ఎండలు వస్తే పైర్లు వేసుకునే అవకాశం ఉండదు. వచ్చే సంవత్సరం మైనర్ ఇరిగేషన్ సంవత్సరంగా ప్రకటించారు. కానీ చాలినంత కేటాయింపులు మాత్రం జరగలేదని నాఉద్దేశం. ఇప్పుడు వచ్చిన పరిస్థితి చూస్తే క్రొత్తగా చెరువుల నిర్మాణానికి, మిగిలిన చెరువుల స్టాండర్డ్స్ పెంచడానికి కృషి చేసి, ఆ విధంగా రైతాంగనికి రక్షణ కల్పించకపోతే పైర్లకు కొంత స్థిరత్వం వచ్చే పరిస్థితి కూడా ఉండదు. మైనర్ ఇరిగేషన్‌కు నిధులను పెంచి, చెరువు కట్టలను బలిష్టం చెయ్యాలి. మైనర్ ఇరిగేషన్ ఇయర్ ప్రకటించారు కనుక మరింత నిధులు పెంచాలి. పాత చెరువు కట్టలను బలిష్టం చెయ్యాలి. బండ్స్‌ను స్ట్రెంగ్తెన్ చెయ్యాలి. మరమ్మతులు చెయ్యాలి. మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు ఒక్క కణుపూర్తుకాలువ ఉంది. ఇదివాలా కాలం క్రితం త్రవ్వారు. కేవలం పెన్నా నదిలో నుంచి వచ్చే వరద నీరు మళ్ళించి, ఆ కాలువ క్రింద కొన్ని చెరువులను నింపడానికి డిజైన్ చేశారు. అప్రకారంగా అప్పుడు ఆకాలుకను త్రవ్వారు. రు. 18 కోట్లు ఈ రొజున ఖర్చుచేస్తే, 86 చెరువుల క్రింద ఆయకట్టును అంతో, ఇంతో స్థిరీకరించడానికి ఉపయోగపడుతుంది. క్రొత్తగా ఒక్క సెంటు ఆయకట్టు కూడా పెరగలేదు. కాలువ సరైన స్థితిలో లేదు. గత సంవత్సరం వర్షం పడితే ఎక్కడికక్కడ కాలువ గట్టు తెగిపోయాయి. పైర్లు వేసుకునే అవకాశం లేదు. కాలువల రిపేర్స్ సకాలంలో చెయ్యలేదు కనుక ఈ సంవత్సరం కూడా సకాలంలో పంటలు వేసుకోలేక పోయారు.

(శ్రీ కె. ఎర్రన్నాయుడు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

ఏదోవిధంగా కాలువలోకి నీరు వచ్చి పైర్లు వేసుకున్నా, దైవాధీనంగా పైర్లు ఉన్నాయి. ఇప్పుడు డ్రైయినేజి పనులు జరుగుతున్నాయి. ఈ కణుపూరు కాలువను కొంత పెంచాలి. 50 విశాలం చెయ్యాలి. లోతు చెయ్యాలి. లోగడ అనుకున్న ఫ్లడ్ వాటర్ 21 రోజులు వచ్చే

ఆ నీటితో కాదు ఈ చెరువులు నింపబడుతోంది. సోమశిల ప్రాజెక్టు ఏర్పాటు అయితే తొలి దశ నుంచి ఈ కాలువకు నీళ్ళు వచ్చే అవకాశాలున్నాయి. దీనిని కూడా స్థిరీకరించితే దీనికి కూడా అవకాశాలు ఏర్పడతాయి. దానికి తగినట్లుగా ఆ కాలువను కూడా డిజైన్ చేయాలి. అందుచేత ఇక్కడ కాలువ వేరే విధంగా దారి తీసి స్థిరీకరణ పరిస్థితిలో మరమ్మతులు సాగించవలసిన అవసరం ఉంది. అక్కడక్కడ దానికి కూడా లైనింగ్ చేయవలసిన అవసరం ఉంది. నిధులు లేవు. మొన్న ప్రపంచ బ్యాంకు వాళ్ళు వచ్చినప్పుడు ఆ కాలువ గురించి కూడావారి దృష్టికి తీసుకో పోవడం వారు వచ్చి కాలువలు పరిశీలించి తనిఖీ చేసి దానికి నిధులు ఇవ్వవలసిన అవసరం గుర్తించడం జరిగింది. రు. 2 కోట్లు అంచనా వేశారు. వేసిన తరువాత కూడా అది ఇక్కడికి వచ్చేసరికి అనిధులు అయిపోయాయన్నారు. నిలిపివేయబడింది. ముఖ్యంగా రు. 2 కోట్లు ఖర్చు పెట్టి కాలువలు మరమత్తు చేస్తే పెద్దగా వచ్చే ఆయకట్టు లేదు. కాని ఇది స్థిరమయినది. కాకపోతే దీనికి డిజైన్ చేసిన పరిస్థితి, ఎస్టిమేట్స్ తయారు చేసిన పరిస్థితి. రు. 4 కోట్లు కనుపూరు కాలువ మీద ఖర్చు పెడితే 44వేల ఎకరాలకు అదనంగా ఆయకట్టు వచ్చేఅవకాశం ఉంది. ఇరిగేటెడ్ డ్రై కాని ఏదయినా కాని తీసుకు వచ్చే పరిస్థితి ఉంది. ఉపలోకాయుక్త నెల్లూరును సందర్శించినప్పుడు అక్కడి రైతాంగం రిప్రజెంట్ చేశారు. ఈ విధంగా రు. 4 కోట్లు ఖర్చు చేస్తే 44వేల ఎకరాలు అదనంగా ఆయకట్ వచ్చే అవకాశం ఉంది దీనిని పరిశీలించండని ప్రభుత్వానికి ఒక డైరెక్షన్ ఇవ్వండని వాళ్ళంతా కూడా ఆయనకు రిప్రజెంట్ చేశారు. మేము కూడా జిల్లా ప్రణాళికా అభివృద్ధి బోర్డు సమావేశంలో ఒక తీర్మానం పెట్టి రు. 4 కోట్లు కెటాయిస్తే 44 వేల ఎకరాలకు అదనంగా వస్తుందని, ప్రస్తుతం ఉన్న 18 వేల ఎకరాలను కూడా సరయిన స్థితిలో స్థిరీకరణ జరపవచ్చని చెప్పడం జరిగింది. అది ఒకవైపు ఆ కార్యక్రమం చేస్తే బాగుంటుందని దానికి నిధులు కేటాయించాలని సభాముఖంగా ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను. వారేదయినా చేస్తారని ఆశిస్తున్నాను. అంతేకాదు నా కానిస్టిట్యుయన్సీలో తెలుగు గంగ పనులు జరుగుతున్నాయి కళ్లేరు రిజర్వాయరు నా కాన్స్టిట్యుయన్సీలో కడుతున్నారు. మాగ్రామానికి 4 కి. మీ దూరంలో ఉంది. ఈ కళ్లేరు రిజర్వాయరులో ముంపు భూములకు సరయిన నిధులు కెటాయించలేదు. వారికి ఇప్పటి వరకూ సరయిన పంథాలో నష్ట పరిహారం అందించ లేదు. లోక్ అదాలత్ తీర్పులో దానిని చెప్పింది. లోక్ అదాలత్ తీర్పును శిరసావహించి పని చేస్తానని ఆనాడు ముఖ్యమంత్రి జనార్థన రెడ్డిగారు మాట ఇచ్చారు. కానీ అది కూడా జరగడం లేదు. అంతే కాదు పేదల భూములకు సరయిన పరిహారం రాలేదు. 1984-85 వరకూ ప్రక్కన ఉన్న భూముల రేటు వేసి పరిహారం ఇస్తామని అన్నారు. కానీ అది కూడా ఇవ్వడం లేదు. 1988 తరువాత ఏదయినా అభివృద్ధి చేసిన పొలాలకు ఆ ప్రైసులు ఇస్తామని అన్నారు. కానీ ఏ అభివృద్ధి చేసిన పొలాలో, ఏమి ప్రైసులో అవి ఎక్కడికి పోయాయో ఏమీ జరిగిన పరిస్థితి కనపడడం లేదు. పేదవారు ఈ రోజున కన్నీరు మున్నీరుగా ఏడుస్తున్నారు. ఎక్కడికయినా పోయి, ఎవరయినా పొలం ఇస్తే సాగు చేసుకోవడానికి దానికి కావలసిన పెట్టుబడి ఎక్కడి నుంచి తేవాలో ఏమీ తెలియని మీమాంసలో ఉన్నాడు. అది ఒక పక్షంగా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లుగా నాకు ఉత్తరం వచ్చింది. ఏపరిస్థితిలో ఆ సహాయం జరుగుతుందో అర్థం కావడం లేదు. ఏదయినా క్యాష్ కాంపెన్సేషన్ ఇచ్చే దానికి అవకాశం లేకపోతే ఎక్స్గ్రేషియా పేరుతో కాని, సాలేసియం పేరుతో కానీ వారికి

అంతో ఇంతో సహాయం అందితే తప్ప వారు పునరావాసం ఏర్పాటు చేసుకుని వాళ్ళ బ్రతుకులను స్థిర పెట్టుకునే పరిస్థితి వారికి ప్రఘాణం కల్పించుకునే స్థితి ఉండదు. అలాగే నిధుల కేటాయింపులు ఇక్కడ చూస్తే సోమశిల ప్రాజెక్టు రెండవ దశ నిర్మాణంలో ఉంది. రెండవ దశ పూర్తి అయితే కానీ తెలుగు గంగకు నీళ్ళు రావు. తెలుగు గంగకు నీళ్ళు రాకపోతే కళ్ళేరు రిజర్వాయరును నీరు నింపే అవకాశం ఉండదు. దీనికి నిధుల కెటాంయింపులు చాలా తక్కువగా ఉంది. ఇందాక 304 లో చూసాము. మా మిత్రులు పరిహారం గురించి ఒక్క సోమశిల ముంపు గ్రామాలకు దాదాపు రు. 68 కోట్లు నష్టపరిహారం ఇవ్వవలసిన పరిస్థితి ఉంది. బడ్జెటు కెటాయింపులు చూస్తే చిన్నప్పుడు అనేవాళ్ళు బెల్లం పందారం చేసినట్లు వాటి అన్నిటికి అంత ఇచ్చారు. ఆ పంచిన దానిలో పెంచి ఇచ్చినా బెలం పందారం చేసినట్లు వాటి అన్నిటికి అంత అంత ఇచ్చారు. ఆ పంచిన దానిలో పెంచి ఇచ్చినా గత సంవత్సరం ఫెడ్యూలాఫ్ రేట్లకు, ఇపుడు. షెడ్యూలాఫ్ రేట్లకు అప్పుడున్న జీత భత్యాలకు ఇప్పుడున్న జీత భత్యాలకు ఈ పెంపుదల సరిపోతుంది కానీ అంతకన్నా కొత్తగా పని జరిగే దానికి ప్రోగ్రెస్ఫ్ చూపించే ఈ పెంపుదల సరిపోతుంది కానీ అంతకన్నా కొత్తగా పని జరిగే దానికి ప్రోగ్రెస్వ్ చూపించే దానికి అవకాశాలు లేవన్నది. అందరికి విదితమే. అందుచేత ఈ ప్రాజెక్టులు మనకు ఏదో క్లియరెన్సు రాలేదు సెంటర్ నుంచి అక్కడ మన వారు ఉండి కూడా ఆంధ్రుడు ప్రధాన మంత్రిగా ఉండి కూడా, ఆయనప్పై ఎన్నో ఆశలు పెట్టుకున్నా కూడా జరగలేదని, ఒరగ లేదని ఇక్కడ వాపోతున్నాము కానీ ఉండే దానితో పూర్తి చేసుకోవడానికి ఏదయినా విధానం ఆలోచిస్తున్నామా అంటే అది కనపడడం లేదు. అందుచేత మైనర్ ఇరిగేషన్‌కు ఎక్కువ నిధులు కెటాయించాలని మేజర్ ఇరిగేషన్‌కు ఎక్కువ నిధులు కెటాయించి ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసుకోవాలని కొత్త వాటికి ఎగబడకుండా ఉండాలని మనవి చేస్తూ సెలవు తీసు కుంటున్నాను.

చైర్మన్:—మేజర్ ఇండస్ట్రీస్ మంత్రిగారు ఇప్పుడు ఒక స్టేట్‌మెంట్ చేస్తారు.

భారీ పరిశ్రమల శాఖమంత్రి ప్రకటన
పరిశ్రమలకు యిస్తున్న ప్రోత్సాహకాల గురించి.

Sri S. Santosh Reddy:- Hon'ble Members may recall that in the Governor's address to State Legislative Assembly a specific mention had been made that the package of incentives for industrial development in A.P. should be made more dynamic and that the procedures being followed should be streamlined to eliminate delays involved in the process to reap the full benefits from the liberalised industrial Policy.

2. In order to stimulate industrial activity in the State, the Government of Andhra Pradesh had announcecd the State Incentive Schemes consisting of Liberalised State Incentive Scheme and the S.C., S.T. Enterpreneurs Incentive Scheme upto the end of the VIII Plan Period. These schemes were originally valid till 2-10-1992. In the light of the response from the Industrial Associations and the feed back available from various agencies, the Government have re-examined the different components of these schemes and enlarged the scope to make them more dynamic and decided to extend the scheme upto 31-3-1997.

3. In respect of the identified thrust sectors, viz., agro-based industries including Horticulture, food processing and electronics software, new industries will be eligible for capital investment subsidy of 20% upto a maximum of Rs. 20 lakhs anywhere in the State. Equal emphasis is given to industries manufacturing non-conventional energy equipments and pollution control devices.

4. A recurring problem confronted by the State has been shortage of power, particularly in summer season on accounts of inadequate hydel power generation. In order to give relief, it has been decided to extend capital investment subsidy at 20% on fixed capital investment for captive power plants upto a capacity of 1500 KVA, subject to a maximum of Rs. 20 lakhs whichever is less anywhere in the State. Prospective enterpreneurs will be enabled to join hands together and share the power so generated by them. Energy conservation measures adopted by industries will receive recognition.

5. Industries undertaking expansion/modernisation/diversification with 25% of the fixed capital investment as well as capacity for the products of the same product line qill be eligible for proportionate sales tax deferral during the originally prescribed period. These additional incentives are expected to give a fillp to industrial activities in the State in the context of the liberlised environment.

6. With a view to encouraging small scale and tiny sector industries, the list of ineligible industries has been recast, Scarce raw materials and consumables has been ordered to be made available. In order to ensure that the benefits of the scheme percolate to SC & ST and women enterpreneurs, a concessional package has been devised. these measures will be dovetailed with other ongoing programmes for this target group.

7. It shall be the endeavour of the State Government to remove the rigous of the procedural formalities to be complied with by the prospective enterpreneurs. Streamlining of procedures in order to eliminate delays involved has been taken on hand.

8. The provisions of the Industries (Development and Regulation) Act, 1951 (Government of India Act) have been so amended so as to dispense with the need for securing an Industrial Licence except in respect of the specified categories of industries. The industries so delicensed can be set up after filling an Industrial Enterpreneus' Memoranda (I.E.M.) in the Ministry of Industry. The need for obrtaining a licence for the specified industrial sectors referred to has been retained for considerations like strategic consideration, environmet consideration, social reasons etc. In order to eliminate the delays observed in processing such cases at various levels, the Commissioner of Industries has been authorised to recommend and forward to Government of India all such proposals including applications for Industrial Licences in the 25 Kms. limits, after careful scrutiny.

9. Laws, Rules and Procedures to be followed by enter-preneurs proposing to start an industry, procedures and permissions before commencing commercial production, and rules and procedure in running an industry are being subjected to a close scrutiny. Needless to mention that this includes pollution control clearances as well.

10. The State Government is confident that these decisions will result in increased employment opportunitues and allround development of the State.

మ.
1-00 శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, చిన్న క్లారిఫికేన్.

చైర్మన్:- స్టేట్‌మెంట్ మీద క్లారిఫికేషన్ ఏమిటి? రూల్ లేకుండా అవకాశం యివ్వమంటే ఏలా? నేను దీని మీద ఫర్ దర్ డిస్కషన్‌కు అనుమతి యివ్వడం లేదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :- అధ్యక్షా, స్టేట్‌మెంట్ మీద కాదు. చిన్న క్లారిఫికేషన్. అనుమతించండి. వారు ఏది చెప్పినా వినాలా?

చైర్మన్:- ముద్దుకృష్ణమ నాయుడు గారూ, మీరు మంత్రిగా వుండగా స్టేట్‌మెంట్స్ చేశారు. స్టేట్‌మెంట్ మీద క్లారిఫికేషన్‌కు, ఫర్ దర్ డిస్కషన్‌కు అంగీకరించను. రవీంద్రనాథ్‌రెడ్డిగారూ, మీరు మాట్లాడండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- అధ్యక్షా, అది పాలసీ స్టేట్‌మెంట్.

చైర్మన్:- దీని మీద ఏమి మాట్లాడినా రికార్డులోకి పోదు. స్టేట్‌మెంట్ మీద క్లారిఫికేషన్ వుండదు. రూల్ పర్మిట్ చేయదు. రవీంద్రనాథ్ రెడ్డిగారూ, మీరు ప్రొసీడ్ కాండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- స్పీకర్ సర్,....

శ్రీ టి. సీతారాం:- స్పీకర్ సర్,...

చైర్మన్:- నేను ఎలౌచేయడం లేదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- ఇంత పెద్ద స్టేట్‌మెంట్ యిచ్చారు; చిన్న క్లారిఫికేషన్ కూడా అడగకూడదా? రూ. 30 కోట్లు సబ్సిడీ అన్నారు.

శ్రీ యస్. సంతోష్ రెడ్డి:- డిమాండ్‌వచ్చినప్పుడు మాట్లాడమనండి. అప్పుడు సమాధానం చెబుతాను.

చైర్మన్:- ఈ విషయం మీద ఏదయినా వుంటే యితర రూపకంగా అడగండి. ఇప్పుడు స్టేట్‌మెంట్ మీద నేను ఎలౌచేయడం లేదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- అధ్యక్షా, ఇంత పెద్ద స్టేట్‌మెంట్ యిచ్చినప్పుడు, క్లారిఫికేషన్‌కు అవకాశం యివ్వరా?

చైర్మన్:- రూల్స్ అలా వున్నాయి. స్టేట్‌మెంట్ మీద క్లారిఫికేషన్ వుండదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- ప్రభుత్వం ఏమి చెప్పినా వినవలసిందేనా? క్లారిఫికేషన్ అడగకడదా?

చైర్మన్:- రూల్స్ ఆఫ్ ప్రొసీజర్ అండ్ కోడ్ ఆఫ్ కండక్ట్ క్రింద అవకాశం వుండదు.

**1993–94 సంవత్సరమునకు బడ్జెటు గ్రాంట్ల కొరకు అభ్యర్థన:**

(1) అభ్యర్థన నెం· XXXVII నీటి పారుదల

(2) అభ్యర్థన నెం· XLV విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక విజ్ఞానం, పర్యావరణం·

(3) అభ్యర్థన నెం· XXXIX విద్యుచ్ఛక్తి అభివృద్ధి·

(4) అభ్యర్థన నెం· XXXVIII చిన్నతరహా నీటి పారుదల·

డాక్టర్ ఆర్· రవీంద్రనాథ్ రెడ్డి:– అధ్యక్షా, ఎంత టైమ్ కేటాయిస్తారో చెబితే, ఆ ప్రకారం మాట్లాడతాను·

చైర్మన్:– పది నిమిషాలు తీసుకోండి·

డాక్టర్ ఆర్· రవీంద్రనాథ్ రెడ్డి:– అధ్యక్షా, 1993 – 94 యిరిగేషన్ బడ్జెట్ మీద రూ· 537 కోట్లు కేటాయించి, మేము చాలా సంతోషపడి పోతున్నాము· ఇంత పెద్ద బడ్జెట్ ఎప్పుడూ కేటాయించలేదు", అని చెబుతున్నారు· దీని మీద కేటాయింపులు ఏవయితే వున్నాయో, అవి సరి అయిన పంథాలో రేషనల్‌గా, స్కైంటిఫిక్‌గా, ఎస్టిమేషన్ జరగలేదని మా పార్టీ తరఫున చెబుతున్నాను· మొట్టమొదటిగా యిరిగేషన్ పద్దు మీద చర్చ జరగడానికి అవకాశం లభించినందుకు, మొట్టమొదటిసారిగా నేను ఈ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను· 1989 నుండి యిప్పటివరకు యిరిగేషన్ పద్దు మీద చర్చలు ఎప్పుడూ జరగలేదు· 1989 నుండి ఫుల్ ఫ్లెడ్జ్‌డ్ మినిష్టర్ ఎవరూ యిరిగేషన్‌కు లేరు· ముఖ్యమంత్రిగారే నిర్వహించడంవల్ల, ముఖ్యమంత్రిగారు తన బిజినెస్‌లోపడి, దాన్ని పట్టించుకోక పోవడం వల్ల మేజర్ యిరిగేషన్‌ను నెగ్లెక్ట్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను· మీ అందరికీ తెలుసు "ఇరిగేషన్ ఈజ్ ది లైఫ్ లైన్ ఆఫ్ ఏకానమీ· వితవుట్ యిరిగేషన్, ఎకానమీ విల్‌నాట్ సర్‌వైవ్"· అందుకని దీనికి యింత ప్రాముఖ్యత వుంది·

శ్రీ జి· ముద్దుకృష్ణమ నాయుడు:– అధ్యక్షా, డిమాండ్‌ను మూవ్ చేయలేదు· ఎలా మాట్లాడతారు సర్?

చైర్మన్:– డిమాండ్ మూవ్ చేశారు· అజెండా చూడండి·

డాక్టర్ ఆర్· రవీంద్రనాథ్ రెడ్డి:– ఇప్పటివరకు 15 భారీ ప్రాజెక్టులు ఆంధ్ర రాష్ట్రంలో నిర్మాణం కొనసాగుతూ వున్నటువంటివి వున్నాయి· ఈ భారీ ప్రాజెక్టులు
మ అనుకున్న టైముకు పూర్తి కావాలంటే రూ· 4,200 కోట్లు కావలసిన అవసరం వున్నది·
10 ఈ 4,200 కోట్ల రూ· లకు తోడుగా ప్రతి సంవత్సరం 12 నుండి 15 శాతం ద్రవ్యోల్బణం రేటును కోంటూపోతే, ప్రతి సంవత్సరం 1000 కోట్ల రూ లు కేటాయింపులు చేయకపోతే, ఈ ప్రాజెక్టులన్నీ అనుకొన్న సమయానికి నిర్మాణం పూర్తి కాదు· అటువంటప్పుడు 537 కోట్ల రూ·లు ఇచ్చామని, అందులో 310 కోట్ల రూపాయిలు భారీ ప్రాజెక్టులకు ఇచ్చామని చెప్పి తెగ సంతోషపడి పోతున్నారు· ప్రాజెక్టులు పూర్తి·

అయిపోతాయను కొంటున్నారు. ఏ విధంగా మిమ్మల్ని మీరు మోసం చేసుకొంటున్నారో అర్థం చేసుకోండి.

క్రితంసారి, తెలంగాణా అభివృద్ధి మీద చర్చ జరిగినపుడు, నేను క్లియర్‌గా చెప్పడం జరిగింది. తెలంగాణా ప్రాంతంలో ప్రాజెక్టుల నుండి మాకు ఇచ్చింది ఏమిటి? ఓన్లీ బ్యాక్ వాటర్. పవర్ నుండి ఇచ్చింది ఏమిటి? బ్యాంక్ అవుట్‌లెస్. ఆంధ్రప్రదేశ్ అవతరణ తరువాత తెలంగాణకు ఏ విధంగా అన్యాయం జరిగిందో చెప్పుతాను హైదరాబాద్ రాష్ట్రం ఉన్నప్పుడు తుంగభద్ర నది వల్ల మహబూబ్‌నగర్-జిల్లాలోని 1,20,000 ఎకరాల భూమికి రావలసిన సేద్యపు నీరు ఆంధ్రప్రదేశ్ అవతరణ వల్ల పోయింది. ఎగువ కృష్ణా నుండి సుమారు లక్షా ఎనభై వేల ఎకరాలకు రావలసిన సేద్యపు నీరు పోయింది. అదే విధంగా భీమా ప్రాజెక్టు నిర్మాణం వల్ల నాలుగు లక్షల ఎకరాలకు రావలసిన నీరు రాకుండా పోయింది. అదే విధంగా నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా సాగు కావలసిన ఆయకట్టును మూడు లక్షల ఎకరాలకు కుదించడం జరిగింది. లెఫ్ట్ బ్యాంక్ కెనాలును నిర్మించేందుకు లిఫ్టు ద్వారానా లేక సొరంగం ద్వారానా అనే మీమాంసలో పడి 10 సంవత్సరాల ఆలస్యం చేశారు. అదే విధంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు 330 టి.ఎం.సి.లు అలొకేట్ చేస్తే దానిని 112 టి.ఎం.సి. లకు కుదించి, కేవలం 10 లక్షల ఎకరాలకు మాత్రమే నీరు ఇవ్వడం జరుగుతున్నది. అదే విధంగా నీటిపారుదల ప్రాజెక్టు అయిన సింగూరును జంటనగరాల మంచినీటి సరఫరాకు ఉద్దేశించడంతో ప్రాజెక్టు క్రింద ఉన్న ఆయకట్టుదారులకు అన్యాయం జరిగింది. ఈ విధంగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరుగుతూ వస్తున్నది. కనుక తెలంగాణా ప్రజలు ఇప్పుడు ఒక భావంలోకి వచ్చారు - కోస్తా జిల్లాల వారు ఒక బ్రెయిన్‌తో పనిచేస్తూంటే, రాయలసీమ వారు ఒక బ్రైన్‌తో పనిచేస్తున్నారు, కాని తెలంగాణ ప్రాంతం వారు మాత్రం బ్రెయిన్ - బ్రైన్ లేకుండా వీక్‌గా సబ్‌మిట్ అయిపోతున్నామని. అందుకే తెలంగాణా లెజిస్లేటర్లు కాని ప్రజలు కాని ఈ ప్రాంతీయ అసమానతల వల్ల ఉద్యమం తీయడానికి మీరు ఊపు కల్గిస్తున్నారని మీకు మనవి చేస్తున్నాను. తెలంగాణా ప్రాంత అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేస్తానని అప్పటి ముఖ్యమంత్రి జనార్ధన్‌రెడ్డిగారు చెప్పడం జరిగింది. కాని దాని విషయం ఇక్కడ చర్చల్లో కాని, బడ్జెట్‌లో కాని ఎక్కడా కనపడటం లేదు. దీనిని ఆలోచించవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా మీరు టైమ్ లేదంటున్నారు కాబట్టి, ఇప్పుడు నేను మహబూబ్‌నగర్ జిల్లాకు పరిమితమై మాట్లాడుతాను. జూరాల ప్రాజెక్టు మహబూబ్‌నగర్ జిల్లాకు వరప్రసాదమంటున్నారు. వాస్తవంగా ఈ ప్రాజెక్టు 17.84 టి.ఎం.సి.ల నీరు కెటాయిస్తే, దానిని 10.5 టి.ఎ.సి.లకు కుదించి నిర్మాణం చేస్తున్నారు. 76 కోట్ల రూ. లతో 1980లో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిపి, అయిదు సంవత్సరాలలో పూర్తి చేస్తామని ఈ ప్రభుత్వం హామీ ఇచ్చింది: గత ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ ప్రభుత్వం హామీ ఇచ్చింది. కాని ఇప్పటి వరకు సుమారు 123 కోట్ల రూపాయిలు ఖర్చు పెట్టినా, సగం ప్రాజెక్టు కూడ పూర్తి కాలేదు. 1993 జూన్ నెలకల్లా పాక్షికంగా సేద్యపు నీరు

ఇస్తామని చెప్పుతున్నారు కాని ఎంతవరకు ఇది సధ్యమో గ్రహించమని మనవి చేస్తున్నాను. 76 కోట్ల రూ.ల అంచనాతో ప్రారంభించిన ప్రాజెక్టు ఈ నాడు 330 కోట్ల రూ.లకు పెరిగిపోయింది.

ఇక ఆర్. డి. ఏస్. స్కీమ్ విషయానికి వస్తే, ఇది ఇంటర్–స్టేట్ ప్రాజెక్టు. 15.9 టి.ఎం.సి.ల సేద్యపు నీరు సామర్థ్యం గల ఈ ప్రాజెక్టును 1958లో నిర్మించారు. అయితే 1958 నుండి ఈనాటి వరకు ఈ ఆర్.డి.ఎస్.లో ఏనాడు 8,10 టి.ఎం.సి.ల ఎక్కువ ఎక్కువ నీరు ప్రవహించలేదు. మిగతా నీరు అంతా కన్‌స్ట్రక్షన్ స్లూయిస్‌ల ద్వారా కాని, వాంట్స్ ద్వారా కాని, నీరు ప్రవహించి కె.సి. కెనాల్ క్రింద ఉన్న ఆయకట్టుదారులకు ప్రయోజనకారిగామారింది. ఈ ఆర్.డి.ఎస్.లో చెక్కులతో స్లూయిస్‌లను ఏర్పాటు చేయడం వల్ల వాటిని కొంత మంది సంఘ విద్రోహశక్తులు, కే.సి. కెనాల్ ఆయకట్టు దారులు వాటిని పగులగొట్టడం జరిగింది. దాని వల్ల ఈనాడు ఈ ప్రాజెక్టు వల్ల రావలసిన 17 టి.ఎం.సి.ల నీరు రాకుండా కేవలం 5 టి.ఎం.సి.ల వస్తున్నది. దాని కారణంగా 87.500 ఎకరాలకు సేద్యపు నీరు అందించాలన్న లక్ష్యం 30 వేల ఎకరాలకు తగ్గిపోవడం జరిగింది. మంత్రిగారు ఈ ఉదయం ఈ విషయమై మాట్లాడుతూ ఇది చాల సున్నితమైన వ్యవహారమని అన్నారు. 15.9 టి.ఎం.సి.ల ఏన్‌టైటిల్‌మెంట్ ఉన్న ప్రాజెక్టును, ఆది 8 టి.ఎం.సి.లకు తగ్గిస్తే, కే.సి.కెనాల్ సామర్థ్యం 39.9 టి.ఎం.సి.ల నుండి 49 టి.ఎం.సి.లకు పెంచారు. మరి ఎవరు ఎవరికి అన్యాయం చేసారో మంత్రిగారిని అడుగుతున్నాను. షట్టర్స్ పగులగొట్టిన సంఘవిద్రోహశక్తుల మీద చర్య తీసుకోకుండా, వారికి సహోర్టు చేసి, ఈచెక్కులను బిగించడానికి అధికారులు, ఆర్.డి.ఎస్. క్రింద ఉన్న రైతులు, పోలీసులు చెక్కులు బిగించడానికి ప్రయత్నం చేశారు. అటువంటి ప్రయత్నాలు జరుగుతుంటే, మని ఆర్.డి.ఎస్. ఆయకట్టు సమస్య ఎలా సున్నితమో ఆలోచించవలసిందిగా మనవి చేస్తున్నాను.

ఇంతకుముందే భీమ ప్రాజెక్టు విషయం చెప్పాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడకుండా హైదరాబాద్ స్టేటే కనుక ఉంటే, ఈ ప్రాజెక్టు వల్ల మహబూబ్‌నగర్, జిల్లాలోని 4 లక్షల ఎకరాల భూమి ఆయకట్టు క్రిందికు వచ్చేది. కాని దురదృష్టవశాత్తు ఆంధ్ర రాష్ట్రంలో కలువడం వల్ల భీమా ప్రాజెక్టు పూర్తిగా వెనుక నెట్టబడింది భీమా ప్రాజెక్టును అంచలంచెలుగా భీమా–1, భీమా–2 క్రింద దశల వారీగా తీసుకోమని ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోవడం లేదు. ఈ ప్రాజెక్టు యొక్క డిటేల్డ్ సర్వే మరియు ఇన్వెస్టిగేషన్ జరిగింది. ప్రభుత్వం దగ్గర అంచనాలున్నాయి. ప్రతి సంవత్సరం 5, 10 లక్షల మాత్రమే కేటాయిస్తూ వస్తున్నారు, దాని వల్ల ఇంకా సర్వే దశలోనే ఉంది. ఒక నెపంతో దీనికి వెనుకకు నెట్టుతున్నారు. కేంద్రప్రభుత్వం క్లియరెన్స్ కావాలంటున్నారు. మరి కేంద్ర ప్రభుత్వం క్లియరెన్స్ లేకుండా ఎన్ని ప్రాజెక్టులు మొదలు పెట్టారు, ఎంత ఖర్చు పెట్టారో మీరు లిస్టు చూడండి. మాగునూరు వద్ద ఈ ప్రాజెక్టుపై ఒక ఆనకట్ట అక్కడ 40 వేల ఎకరాల వరకు నీటిని అందించే అవకాశం ఉంది. రాయలసీమ జిల్లా అయిన అనంతపురంలో ఇరిగేషన్ పర్సంటేజ్ 12 శాతం ఉంటే మిగతా

జిల్లాలైన కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాల్లో అనంతపురం కంటె కూడ ఎక్కువ వున్నది. మహబూబ్‌నగర్‌లో మాత్రం 14.9 శాతం మాత్రమే ఉంది. అయినా దీనికి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వడం లేదు. నదులన్నీ మా మీద నుండే వెళ్లిపోతుంటాయి. కాని మాకు మాత్రం దక్కడం లేదు. భీమ ప్రాజెక్టు సర్వే పూర్తి అయింది, రెడిగా ఉంది కాబట్టి దయచేసి ఈ ప్రాజెక్టును పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా మీకు తెలిసి ఉంటుందో లేదో, మా జిల్లాలో మూకశెట్టివాగు అనే వాగు 1962లో పూర్తి అయింది. దాని క్రింద ఉన్న ట్యాంక్‌ల ద్వారా నీటిని పంపినట్లయితే సుమారు 6 వేల ఎకరాల భూమికి నీరు అందుతుంది. కాని దురదృష్టవశాత్తు 2500 ఎకరాలకు మించి నీటి సదుపాయం లభించడం లేదు. కారణమేటంటే కెనాల్ పూర్తి చేయక పోవడమే. అదే విధంగా కెనాల్‌లో పడ్డ నీరు తిరిగి ప్రాజెక్టులోకి రివర్సల్ డైరక్షన్‌లో వస్తుంది. ఇది ఎంత అబ్‌సర్డ్‌గా ఉందో ఆలోచన చేయండి. ఎప్పుడైనా ప్రాజెక్టు నిర్మాణం చేసినపుడు అదే సమయంలో కెనాల్స్ నిర్మాణం చేయవలసి ఉంటుంది. ఫీల్డ్ ఛానల్స్ నిర్మించవలసి ఉంటుంది. దానికి భిన్నంగా ఒక ఆయకట్టు కట్టి అక్కడ నుండి కెనాల్ త్రవ్వి కెనాల్ కూడ సరిగా త్రవ్వకపోవడం వల్ల రివర్సల్ డైరక్షన్‌లో నీరు రిజర్వాయరులోకి వస్తున్నది. ప్రతి సంవత్సరం ఒక కోటి రూ.లు కనుక కేటాయిస్తే ఈ కెనాల్ పూర్తి అయి 6 వేల ఎకరాలకు సేద్యపు నీరు అందుతుందని ఎన్నిసార్లు మొత్తుకొన్నా ప్రభుత్వం నుండి ఎటువంటి కదలికలు లేవు. ఈ మూకసెట్టివాగు యొక్క ప్రాముఖ్యతను గ్రహించి ఒక కోటి రూపాయిలు ఖర్చు పెడితే, 6 వేల ఎకరాల భూమికి నీరు లభించి, ఆహారధాన్యాల ఉత్పత్తి ఎంత పెరుగుతుందో ఒకసారి ఆలోచించండి.

ఆదేవిధంగా కోయిల్‌సాగర్ ప్రాజెక్టు అని ఒక మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు ఉంది. కాని ఈ ప్రాజెక్టులో సిల్ట్ పడి, దాని కెపాసిటీ తగ్గిపోయి మహబూబ్‌నగర్ పట్టణానికి మంచి నీరు అందడం లేదు. ఇంత వరకు సర్వే మాత్రమే జరిగింది. గ్రౌడింగ్ కొరకు బడ్జెట్ కేటాయింపులు లేవు.

తరువాత అధ్యక్షా, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ క్రింద మంత్రిగారు చెప్పారు. ఆర్.డి.సి. ఆయకట్టును స్టెబిలైజ్ చేయడానికి మేము ఎన్నో చర్యలు తీసుకొంటున్నాం. మొట్టమొదటగా నేషనల్ వాటరు మేనేజ్‌మెంట్ యొక్క నిధులతో మేము కెనాల్స్ స్ట్రీమ్‌లైన్ చేస్తాం, స్ట్రెంతెనింగ్ చేస్తాం, లైనింగ్ చేయడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. అయితే ఇంతవరకు తీసుకొన్న మొత్తం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లెన్ని రాజోలు దగ్గర చేపట్టిన లిఫ్ట్ ఇరిగేషన్ ఇంతవరకు గ్రౌడింగ్ కాలేదు, స్టార్ట్ చేయలేదు. అదే విధంగా బుడమర్సు, ఉటుకూరు, గార్లపాడు మొదలైన ప్రాంతాలలో లిఫ్ట్ ఇరిగేషన్ కోసం డిటేల్డ్ సర్వే చేయడం జరిగింది, వాటి రిపోర్టులు మీకు ఇవ్వడం జరిగింది. ఆయకట్టును మ
స్టెబిలైజ్ చేయాలంటే లిఫ్ట్ ఇరిగేషన్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. గత్యంతరం లేదు. కనుక 1.2
లిఫ్టు యిరిగేషను పూర్తి చేయాడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? ఈ నాడు నాగార్జునసాగరు లెఫ్టు కెనాల్ మీద 197 లిఫ్టు యిరిగేషన్ స్కీము కోసం ప్రపోజలు చేశారు. 125 పూర్తయ్యాయి. స్టెబిలైజు చేయడానికి అది ఒక్కటే ఆధారం. తుంగభద్ర

బ్యాక్ వాటర్-ఫ్లోయింగ్ వాటర్ ఎస్క్టెటిల్స్ వుంది. వీటి నుంచి లిఫ్టు ఇరిగేషను ద్వారా ఆయకట్టు స్టెబిల్మైజు చేయడం అవసరం. మైనరు ఇరిగేషను కుంటలు, చెరువులు మాజిల్లాలోను, మిగతా తెలంగాణా జిల్లాలలోను చాలా వున్నాయి. అందులో 1100 ప్లైచిలుకు బ్రీచ్ అయ్యాయి. దాని కింద కనీసం 5 - 10 ఎకరాలు వేసుకున్నా 10 వేల ఎకరాల వరకు ఇరిగేషనులోకి వస్తాయి. మీరు మైనరు ఇరిగిషన్ ఇయర్ అనేకంటే ఈ డికేడ్‌ని దానికి ప్రకటిస్తే బాగుంటుంది. లేకపోతే కనీసం 5 సంవత్సరాలు హాఫ్ ఎ డికేడ్ మైనర్ ఇరిగేషనుగా డిక్లేరు చేసి తగినన్ని నిధులు కేటాయిస్తే అభివృద్ధి చెందుతుంది. ఈ అవకాశం యిచ్చినందుకు కృతతజజ్ఞలు.

శ్రీమతి పి.జె. అమృతకుమారి:- (పాలకొండ) అధ్యక్షా, ఈ ఇరిగేషను సబ్జెక్టు చాలా పెద్దది. దీనికి మీరు ఎన్ని రోజుల సమయం యిచ్చినప్పటికీ పూర్తికాని సబ్జెక్టు. అందుకే నేను నా ప్రజానీకానికి, నా జిల్లాకు మాత్రమే పరిమితం చేయదలచుకున్నాను. మా ఉత్తరాంధ్ర జిల్లాలు ఈనాడు కోస్టల్ ఆంధ్ర జిల్లాలలో భాగం అయిననప్పటికీ కూడా తెలంగాణా, రాయలసీమ జిల్లాలలో వలే మా జిల్లాలు కూడా చాలా వెనుకబడి వున్నాయి. మా జిల్లాలు యించుమించు 60 శాతం మెట్ట సేద్యం మీద ఆధారపడి జీవిస్తున్నాయి. వంశధార, నాగావళి మున్నగు జీవనదులు పారుతున్న జిల్లా మాది. అయినప్పటికి యింతవరకు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు. ప్రభుత్వాలు ఎన్ని మారినా మా జిల్లా స్వరూపం గాని, ప్రజల జీవన విధానం గాని ఏమాత్రం మారలేదు. అయితే మా జిల్లాలో నా నియోజకవర్గంలో మద్దివలస రిజర్వాయరు ప్రాజెక్టు 1977వ సంవత్సరంలో మా జిల్లా యిరిగేషను మంత్రి వాసిరెడ్డి కృష్ణమూర్తి గారి హయాంలో శంకుస్థాపన చేసుకుంది. ఇంతవరకు 17 సంవత్సరాలు గడిచిపోయినప్పటికీ ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు. వర్కుకూడా సరిగా జరగలేదు. మరి యిప్పుడు మాజిల్లా శాసనసభ్యులు మీడియం ఇరిగేషను మంత్రి అయినందున మద్దివలస రిజర్వాయరు ప్రాజెక్టుకు ఈనాడైన మోక్షం లభిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నాను. ఈ ప్రభుత్వానికి యిరిగేషను రంగంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పరచాలన్న ప్రగాఢమైన దీక్షవున్నందున నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ప్లాను ఎలకేషనులో 25 శాతం నిధులు మైనర్ ఇరిగేషనులో 100 కోట్లు కేటాయించడం చాలా హర్షనీయమైన విషయం. గత ప్రభుత్వం ఈ విధంగా యిరిగేషను రంగానికి ప్రాధాన్యత యిచ్చినట్లయితే ఈ రోజు యింత యిబ్బందికి గురి కాకపోయేవారం. ఇప్పుడైనా సరే మద్దువలస ప్రాజెక్టుకు అధికమైన నిధులు కేటాయించాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని, యిరిగేషను శాఖామంత్రిగారిని కోరుతున్నాను. అంతేకాకుండా మా నియోజకవర్గంలో చాలా గ్రామాలు నాగావళి నది ఒడ్డున వున్నాయి. ప్రతి 2 సంవత్సరాలకు వరదలువస్తున్నాయి. చాలా ధన నష్టం ప్రాణనష్టం సంభవిస్తోంది. అయితే కొన్ని గ్రామాలలో ఫ్లడ్ బ్యాంక్స్ యివ్వడం జరిగింది ఈ ఫ్లడ్ బ్యాంక్స్ అవసరం చాలా గ్రామాలలో వుంది. చిత్తారిపురం అనే గ్రామంలో ఫ్లడ్సు వస్తే గ్రామం అంతా మునిగిపోతుంది. ప్రభుత్వం సత్వర చర్య తీసుకుని యుద్ధ ప్రాతిపదికపై శాశ్వత చర్యలు తీసుకుని అక్కడి ప్రజలను కాపాడాలని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

పవర్ విషయానికి వస్తే గత ప్రభుత్వంలో చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు యింటింటికీ దీపం పథకం ప్రవేశపెట్టారు. ఈనాడు గ్రామాలలో హరిజన, గిరిజనులు ఎంతో బాధపడుతున్నారు, రూ. 500/- మీటరు రేటు కట్టలేకపోతున్నారు. ఇప్పుడు కూడ ఆ పథకాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వాని కోరుతూ ధన్యవాదాలతో సెలవు తీసుకుంటునాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, నేను డిమాండ్సు మీద మాట్లాడటం లేదు. మేజరు యిరిగేషను మంత్రిగారి దృష్టికి మా నియోజకవర్గంలో ఒక బర్నింగు యిష్యూ గురించి తేవాల్సివుంది. శ్రీశైలం ఎడమ కాలవ ప్రాజెక్టు ఎట్లా అయినా సమాధి చేసింది, ఈ ప్రభుత్వం. ఆ ప్రాజెక్టు వస్తుంతన్న నమ్మకం లేదు. ఆ ప్రాజెక్టు కొరకు కాల్వలు తవ్వినపుడు వ్యవసాయ రైతుల భూములు, బావులు మునిగిపోవడం జరిగింది. 1985 సంవత్సరం నుండి యింతవరకూ వారికి నష్టపరిహారం యివ్వలేదు. వట్టికోడు, సామలంబాయి, పిట్టలగూడెం అనే గ్రామాలలో వ్యవసాయ బావులన్నీ కాల్వలు త్రవ్వడం వల్ల మునిగిపోయాయి. కాంపెన్సేషను ఒక్క రూపాయి అయినా సరే యివ్వండి. బ్యూరోక్రసీ ఎలావుందంటే, 4 అంచెలుగా, సి.ఎల్.ఆర్. ఆఫీసు, స్పెషల్ కలెక్టరు ఆఫీసు, ఎస్.ఎల్.బి.సి. ఆఫీసు, మీ డిపార్టుమెంటు, అక్కడ వున్న ఎస్.ఇ. ఆఫీసు యిలా అమాయక ప్రజల 8 సంవత్సరాల నుంచి తిరిగినా ఒక్క రూపాయి కూడా యివ్వలేదు. ఒకరూపాయో, రెండు రూపాయలో యిచ్చినా అతి త్వరలో మార్చినెల లోపల అందించాలని కోరుతున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు:-రఘుమారెడ్డిగారు నిరాశవ్యక్తం చేశారు. ఒక్క విషయం. 1985వ సంవత్సరం నుంచి ఒక్క రూపాయి పే చేయలేదని అన్నారు. 1985వ సంవత్సరం నుంచి 1989వ సంవత్సరం వరకు వారి పార్టీయే ప్రభుత్వం నడిపింది. ఆ సంవత్సరాలలో వారు ఏమి చేశారు? అప్పుడు కూడా ఒక్క రూపాయి పే చేయలేదా? ఆ నాటి ఆర్థిక పరిస్థితి ఏ విధంగా వుండేది? అప్పటికి యిప్పటికి మెరుగుపడిందా? విమర్శ చేయాలనుకుంటే అది వేరు. ఈ ప్రభుత్వం 1989లోనే వచ్చింది.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- నేను ఆ మాటమీదనే నిలబడుతున్నాను. అప్పటినుండి యిప్పటి వరకూ భూమి సేకరించుకున్న పరిహారం శాఖ నుంచి రాలేదు. రైతులకు అన్యాయం జరిగింది. ప్రభుత్వాల గురించి మాట్లాడటం లేదు. మీరు శ్రద్ధ తీసుకుని యిప్పిస్తే రైతులు మీకు కృతజ్ఞులుగా వుంటారు.

ఛైర్మన్:- ప్రభాకరరావు గారు కాంపెన్సేషను గురించి కాదు చెప్పేది. మీరు ముందు ఏదో సమాధి అన్నారు. 1985 నుంచి మీ పార్టీలో ఏమి జరిగింది అని.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అప్పుడు వర్కు జరిగింది. కాంపెన్సేషను మాత్రమే రాలేదు.

శ్రీ వి. జగపతిరావు (కరీంనగర్) :- అధ్యక్షా, 11 గంటల నుంచి యిరిగేషను మీద మాట్లాడటానికి పర్మిషను యివ్వబడింది నాకు. కాని గం. 1.30 అయినా అవకాశం రాలేదు.

ఛైర్మన్ :- మీరు బాగా మాట్లాడగలరు 10 నిముషాలలో పూర్తి చేయండి. బి.జె.పి. వారిని కూడా అలాగే రిక్వెస్టు చేశాం.

శ్రీ వి. జగపతిరావు :- నాకు అర్ధగంట యివ్వండి దయచేసి. ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన యిరిగేషను ప్రాజెక్టుల విషయంలో జాతీయ స్థాయిలో ఒక పెద్ద జోక్ చెబుతారు. సెంట్రల్ వాటర్ కమీషను వాళ్ళు మినిస్ట్రీ ఆఫ్ ఆగ్రికల్చర్ వాళ్ళు, మినిస్ట్రీ ఆఫ్ ఇరిగేషను వాళ్ళు చెప్పేది, మనం కమ్యూనిటీ వెల్స్‌ను గ్రామస్థాయిలో ఎంత సులభతరంగా తీసకుంటామో వెయ్యి రూపాయల పనులు కూడా ఆంధ్రప్రదేశ్‌లో అంత సులభతరంగా చేపట్టగలుగుతామని. అంటే దాదాపు 30, 40 మేజర్ ప్రాజెక్టులను. ఎలాంటి కష్టం లేకుండా, ఊరికే కాగితాల మీద శాంక్షన్ చేస్తూ, ఫౌండేషన్స్ వేసినటువంటి ప్రతిష్ట మన ఆంధ్ర రాష్ట్రానికి వుంది. ఈ ప్రభుత్వం చేసిందా, ఆ ప్రభుత్వం చేసిందా అనేది కాదు. దాదాపు 40 మేజర్ ప్రాజెక్ట్సు, 1,000 కోట్లు నుండి 3,000 కోట్లు వరకు ఖర్చు అయేవి వున్నాయి. ప్రాజెక్టులు శాంక్షన్ చేయాలంటే చాలా కండిషన్స్ వున్న విషయం పార్లమెంట్‌లోను, అసెంబ్లీలోను చూస్తూనే వున్నాను. వాటర్ ఎవ్వైలబిలిటీ, టెక్నికల్ శాంక్షన్, హైడ్రాలాజికల్ క్లియరెన్స్, ఎగ్రికల్చర్, ఫైనాన్స్, యిరిగేషన్ మొదలగు డిపార్టుమెంట్స్ చుట్టూ తిరగడం, ఎంతో ప్రొసీజర్ జరుగుతే చివరకు ఎప్పటికో ప్రాజెక్టుకు శాంక్షన్ వస్తుందని చెబుతున్నాము. ప్రాజెక్టులకు క్లియరెన్సు యిచ్చే అవకాశం లేనప్పుడు ఈ విషయాలన్నీ చెబుతున్నాము. ప్రాజెక్టునుచేపట్టాలన కున్నప్పుడు వాటికి ఎలాంటి నియమ నిబంధనలతో నిమిత్తం లేకుండా శంకుస్థాపనలు చేసి, బడ్జెట్ కేటాయింపులు చేసి ఎక్స్‌టర్నల్ ఎయిడ్ ఎట్‌సెట్రా అని చెప్పి, స్టేట్‌బడ్జెట్ నుండి కూడా డబ్బు యిస్తున్నాము. తీరా చూస్తే అటువంటి ప్రాజెక్టులు లిస్టులో 29 వున్నాయి. పాత ప్రాజెక్టుల మోడర్నయిజేషన్, రినోవేషన్, డెవలప్‌మెంట్, యింప్రూవ్‌మెంట్, బేసిక్ ప్రాజెక్ట్సు, యివన్నీ కాకుండా యిప్పుడు చేపట్టదలచుకున్న ప్రాజెక్టులు 29 వున్నాయి. మధ్యతరహా ప్రాజెక్టులు వున్నాయి. ఈ రకంగా లార్జ్ నంబర్ ఆఫ్ ప్రాజెక్ట్సు విషయంలో అసెంబ్లీ బయట కూడా గొడవ చేస్తున్నాము. ప్రాంతీయ దురభిమానంతో కొన్ని ప్రాజెక్టుల విషయంలో ఒత్తిడి తేసుకురావడం, పరిపాటి అయింది. నెత్తి మీద రాళ్ళు రువ్వడం అలవాటు అయింది. ప్రభుత్వానికి ఒక సూచన చేయదలచుకున్నాను. ఎందుకంటే ప్రతిసారి బడ్జెట్ యొక్క మొదటి పేజీలో ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుందని. ఇంతవరకు టేకప్ చేసిన ప్రాజెక్టులను పూర్తి స్థాయికి తీసుకువచ్చి యిరిగేషన్‌ను డవలప్ చేయాలనే ఆశయం వున్నట్లుగా చిత్తశుద్ధి వున్నట్లుగా మొదటి పేజ్‌లో చెబుతారు. గత 20 సంవత్సరాల వార్షిక బడ్జెట్‌లను చూశారు. అన్నిటిలోను ఇదే చిత్తశుద్ధి కనబడుతుంది. గతంలో చేపట్టిన ప్రాజెక్టులను పూర్తి చేయడం. ఇప్పుడు చేపట్టిన ప్రాజెక్టుల విషయంలో

స్పిల్ వోవర్ ప్రాజెక్టులుగా తీసుకోవడం, మేజర్ ప్రాజెక్టులు, ప్రీవియస్‌గా తీసుకున్న ప్రయారిటీ ప్రాజెక్టులు, న్యూ ప్రాజెక్టులు, మేజర్ ప్రాజెక్టులు, ఈ రకంగా పది కేటగిరీల క్రింద చెబుతున్నాము, ఈ ప్రాజెక్టులన్నీ ఎప్పటికి పూర్తవుతాయనే అనుమానం అందరికి వుంది. బడ్జెట్ గురించి డిస్కస్ చేసే సందర్భంలో ఆర్థిక మంత్రి, ముఖ్యమంత్రి, కేబినెట్ సహచరులు కలిసికట్టుగా సమాలోచనలు చేయవలసిన అవసరం వుంది. రూ. 10 వేలకోట్ల రూపాయలు ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి కావలసివుంటుంది; ఇవి పూర్తయ్యేనాటికి రూ. 30 వేల కోట్లు అవుతుంది. రూ. 10 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టేప్పుడు, we have to consider serveral aspects. What is the first priority ? What is the logic ? What is the rationality ? What is the justification ? 3, 4 డికడ్స్‌లో పూర్తి చేయాలంటే రూ. 30 వేల కోట్ల రూపాయలు అవుతుంది. ఈ ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేసి, యిరిగేషన్ పొటెన్సియల్ డెవలప్‌మెంట్‌కు కృషిచేయడానికి గాను పాలసీ నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం వుంది. పాలసీ నిర్ణయాలు చేయడమే కాకుండా దానికి చేసే కేటాయింపుల విషయంలో కూడా రేషనాలిటీ వుండాలి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టును టేకప్ చేసి దాదాపు 20, 30 సంవత్సరాలయింది. ప్రాజెక్టులను మొదలు పెట్టినప్పుడు మూడేళ్లలో పూర్తి చేస్తామని అంటారు. అలా చెబుతూనే దాదాపు రెండు దశాబ్దాలు దాటిపోయింది. ప్రపంచ బ్యాంకు వారికి ఏడవ ప్రణాళికా కాలంలో పూర్తి చేస్తామని చెప్పారు. ఏడవ ప్రణాళిక పూర్తి కావడం మాత్రమే కాకుండా 8వ ప్రణాళిక కూడా మొదలు అయింది. దాని మీద యిప్పటికి రూ. 800 కోట్లు ఖర్చయింది.

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా, ఒంటిగంటన్నర అయింది. మాకు వ్పెండింగ్ అఫ్‌కు అరగంట అయినా సమయం కావాలి.

చైర్మన్:- సాయంత్రం సమావేశం లేకుండా, యిప్పుడే కూర్చుందాము. వ్పెండింగ్ అయినాక డిమాండ్స్ పాస్ చేసుకుందాము. సాయంత్రం లేకుండా సరిపోతుంది.

శ్రీ పి. జగపతిరావు:- అధ్యక్షా, యిప్పుడు యిందులో వున్న ప్రాజెక్టులను అన్నింటినీ పూర్తి చేయడానికి యిప్పటి అంచనాల ప్రకారం రూ. 10 వేల కోట్లు ఖర్చవుతుంది. కానీ వీటిని పూర్తి చేయడానికి కనీసం 20, 30 సంవత్సరాలు పడుతుంది. ఈ సంవత్సరాల్లో ఆంధ్రదేశంలో ఎకనమిక్ క్రైసిస్ డెవలప్ అవుతే ఈ ప్రాజెక్టులు నిర్మాణం కాని దుర్దశ కూడా ఏర్పడవచ్చు. నేను చెప్పేది ఏమంటే ఈ ప్రాజెక్టులకు ఆవశ్యకతా క్రమాన్ని నిర్ణయించండి. ఎకనమిక్ ఎక్స్‌పర్ట్స్, సెంట్రల్ వాటర్ కమిషన్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, సెంట్రల్ గవర్నమెంట్ కలిసి కూర్చొని ఒక పర్యవేక్షణ, డిసిప్లిన్‌తో, ఈ ప్రాజెక్టుల ప్రయారిటీస్‌ను గమనించి చేయాలని కోరుతున్నాను. మన రాష్ట్రంలో వుండే వనరులు, 8, 9వ ప్రణాళికా కాలాలలో, అంటే రాబోయే 15 సంవత్సరాల కాలంలో ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి ఎన్ని వేల కోట్ల రూపాయలు అంచనా వ్యయం అవుతుందో, వనరులు ఎంత, బడ్జెట్ కెపాసిటీ ఎంత అనేది కూడా చూడవలసిందిగా

కోరుతున్నాను. వేల కోట్ల రూపాయల పెట్టుబడి కావలసిన ప్రాజెక్టుల విషయంలో ఒత్తిడులకు లొంగకుండా ప్రాధాన్యతా క్రమం చూడవలసిన అవసరం ఎంతయినా వుంది. గతంలో చేపట్టిన ప్రాజెక్టులను పూర్తి చేయడానికి డబ్బు లేదు. ఈ ప్రాజెక్టుల విషయంలో విధాన నిర్ణయం చేయవలసిందిగా ముఖ్యమంత్రిగారిని, ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను. గత చరిత్రకు వస్తే, పోయిన అసెంబ్లీ సెషన్స్‌లో, తెలంగాణా, రాయలసీమ విషయాల మీద చర్చ జరిగినప్పుడు ముఖ్యమంత్రి శ్రీ జనార్ధనరెడ్డి సమాధానాలు చెబుతూ, కొన్ని హామీలను యిచ్చారు. వారు యిచ్చిన సమాధానంలో నిర్దుష్టమైన హామీలు 19 వున్నాయి. ఆ హామీలను క్రొత్త ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. ఆ 19 హామీలో యిరిగేషన్‌కు సంబంధించి 4, 5, హామీలు వున్నాయి. వారు చెప్పిన విషయం ఏమిటంటే శ్రీరాంసాగర్ సెకండ్ స్టేజ్‌కి అనుమతి దొరికిందని చెప్పారు. ఫ్లడ్ ఫ్లోకెనాల్స్ వున్న జిల్లాల కొరకు వాటర్ ఎవైలబిలిటి విషయం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ప్రధానమంత్రి చొరవతో కన్‌సెర్న్డ్ డిపార్ట్‌మెంట్స్ ద్వారా చెబితే పూర్తి స్థాయి అనుమతి దొరికింది. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ విషయంలో స్లూయిస్ నిర్మాణం, కెనాల్స్ నిర్మాణం, దానికి సంబంధించి టెక్నికల్ మ్యాటర్స్ ఎలాంటి అడ్డంకులు లేకుండా సఫిషియంట్ బడ్జెట్ ప్రొవిజన్ షుడ్ బీ క్రియేటెడ్ అని, స్ట్రక్చర్స్, కెనాల్స్, రిజర్వాయరుకు సంబంధించి ఎలాంటి అభ్యంతరం లేకుండా శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌కు డబ్బు కేటాయించడం జరుగుతుందని చెప్పడం జరిగింది. అలాగే జూరాల విషయం చెప్పారు, శ్రీరాంసాగర్ ఫ్లడ్ ఫ్లో కెనాల్ విషయంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా

4.40 ఎనౌన్స్ చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టు విషయంగా చెప్పాలంటే, గత దివంగత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీగారు ఉన్నప్పుడు, వారు వచ్చి ఫౌండేషన్ స్టోన్ వేశారు. దాని తరువాత ఎన్.టి. రామారావు గారు వచ్చారు, వారూ ఎనౌన్స్‌మెంట్ చేశారు. ఆ తరువాత వచ్చిన ముఖ్యమంత్రిగారు ఎనౌన్స్‌మెంట్ చేశారు. మరి జనార్ధనరెడ్డి గారు పెద్ద స్థాయిలో వారు ఆ జిల్లాకు వెళ్ళినపుడు ఒక ఎనౌన్స్‌మెంట్ చేశారు. ఈ హౌజ్‌కు హామీ ఇచ్చారు. కాబట్టి ఈ ప్రాజెక్టులకు దేశాన్ని పాలించిన ప్రధాన మంత్రులు, రాష్ట్రాన్ని పాలించిన ముఖ్యమంత్రులు హామీలు ఇచ్చారు.

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ కాని, శ్రీరాంసాగర్ ఫ్లడ్ ఫ్లో కెనాల్ కాని, శ్రీరాంసాగర్ సెకండ్ స్టేజ్ కాని, వీటన్నిటికి కూడా హౌజ్‌లో ఇచ్చిన హామీలతోపాటు అపోజిషన్ పార్టీలతో సమావేశం ఏర్పరచినపుడు కూడా వాళ్ళతో ఒప్పుకున్న విషయాలు ఉన్నాయి. కాబట్టి ఈ ప్రాజెక్టులకు సంబంధించిన విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం కూడా జరిగింది. ఏ హామీ అయితే గత ప్రభుత్వం ఇస్తుందో, వచ్చే ప్రభుత్వం దానిని అమలు పరచదు. ఎన్.టి. రామారావుగారు ఇచ్చిన కమిట్‌మెంట్స్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు పరచలేదు. కాంగ్రెస్ పార్టీలో మూడు ప్రభుత్వాలు మారినపుడు, మూడు ప్రభుత్వాలలో ఇచ్చిన హామీలు నాల్గవ ప్రభుత్వం వచ్చినపుడువాటిని అమలు పరచ లేదు. ఈ విధంగా ఉత్తుత్తి ప్రపోజల్స్ చేయడం, కమిట్‌మెంట్స్ చేయడం, అసెంబ్లీలో ఇచ్చిన అస్యూరెన్సులు, కమిట్‌మెంట్స్ కూడా అమలు కాకపోవడం, ఇది అలవాటు అయిపోయింది. కాబట్టి నేను దీనికి తీవ్ర అభ్యంతరం తెలుపుతున్నాను. ఏమైతే

కమిట్‌మెంట్స్ ఇచ్చారో, వాటిన్నీ ఈ రోజు రిప్లైలలో తప్పకుండా చెప్పాలి. ఏదైతే అసెంబ్లీలో ముఖ్యమంత్రి గారు మాట్లాడిన స్పీచ్ ఉందో, ఆ స్పీచ్‌లో ఉన్న విషయాలను ఇక్కడ తప్పకుండా రిప్లైలో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఇప్పుడు బడ్జెట్ విషయంగా – చాలా మంది ఈ బడ్జెట్ వివరాలు చదివే ఉంటారు. మరి చదివే వాళ్ళు కూడా చూశారో లేదో తెలియదు.

కొనసాగుతున్న భారీ సాగు నీటి ప్రాజక్టులు అని చెప్పి దీంట్లో ఒక 15 ప్రాజక్టులు చెప్పారు. ఈ 15 ప్రాజక్టుల్లో తెలంగాణాకు సంబంధించినవి...... నేను ప్రత్యేకంగా తెలంగాణా అని ఎందుకు చెబుతున్నానంటే, బాక్‌వర్డ్ తెలంగాణాకు సంబంధించిన కొన్ని ప్రత్యేక గ్యారంటీలు ఉన్నాయి. ఆ రోజు కూడా తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, రెండూ ఒక రాష్ట్రంగా ఏర్పరచినపుడు ఈ తెలంగాణా అనే ప్రాంతానికి ఒక ఐడెంటిటీ ఉంది. ఈ రోజు రాయలసీమ వెనుకబడ్డ ప్రాంతం కాబట్టి దాని విషయం ఆలోచించాల్సిందే. కాని తెలంగాణా ఒక ప్రత్యేకమైన విభాగం. అది సెపరేట్ స్టేట్. స్టేట్ రీ-ఆర్గనైజేషన్ కమిటీ వారు కొన్ని ప్రత్యేకమైన గ్యారంటీలు ఇవ్వడం కూడా జరిగింది పెద్ద మనుష్యుల ఒప్పందంకూడా ఉంది. ఈ ఐడెంటిటీని ఎవరూ కాదని అనడానికి వీలు లేదు. కాబట్టి, ఈ ఐడెంటిటీలలో ఉండే ప్రాజక్టులకు ప్రత్యేకమైన గ్యారంటీలు కూడా ఉన్నాయి. మరి ఇక్కడ తీరా చూస్తే, కొనసాగుతున్న భారీ సాగు నీటి ప్రాజక్టులు అనే హెడ్డింగ్‌లో శ్రీరాంసాగర్ ప్రాజక్టు స్టేజ్ -I కు రూ. 51 కోట్లు శ్రీశైలం ఎడమగట్టు కాలువకు రు. 6 కోట్లు, సింగూరుకు రు. 5, కోట్లు జూరాల ప్రాజక్టుకు రు. 30 కోట్లు. ఈ 15 మేజరు ప్రాజక్టులకు చేసిన కేటాయింపులు రు. 266 కోట్లు. కేవలం ఒక్క మేజర్ ప్రాజక్టు శ్రీరాంసాగర్ ప్రాజక్టు స్టేజ్ -I తప్ప, మిగిలినవి ఏమీ కూడా రియాలిటీ కాదనే విషయం ప్రభుత్వానికి కూడా తెలుసు. ఎందుకంటె, శ్రీశైలం ఎడమ గట్టు కాలువ విషయం కూడా గత 30 సంవత్సరాలుగా దానికి మీరు ఇచ్చిన కేటాయింపు ఎంత? దానికి టెక్నికల్ అప్రూవల్ ఏమిటి? వాటర్ అవెలబిలిటీ ఏమిటి? దానికి ఫీజిబిలిటీ ఏమిటి? దాని సోర్సెస్ ఏమిటి? రిజర్వాయర్ ఏమిటి అనేది ఏది మీరు నిర్ణయం చేయలేదు. అదే మాదిరిగా సింగూరు ప్రాజక్టు. నేను పదే పదే చెబుతున్నాను. అది ఇరిగేషనే ప్రాజక్టు కాదు. మీరు 4 టి.ఎం. సి.ల నీటి ద్వారా, 40 వేల ఎకరాలకు నీరు ఇవ్వాలి. కాని ఈ రోజు వరకు పాలసీ నిర్ణయం చేయలేదు. ప్రాజక్టు రూపొందించినపుడే ఇది ఇరిగేషన్ ప్రాజక్టుగా ఉండేది. దానిని మీరు వాటర్ సప్లై ప్రాజక్టుగా కన్వర్టు చేశారు. అటువంటప్పుడు దీని మీద పెట్టిన 99 శాతం బడ్జెట్ హైదరాబాదు డ్రింకింగ్ వాటర్ సరఫరా కొరకు ఉపయోగించ చేసిన ప్రాజక్టే. దీనికి మీరు ఇరిగేషన్ ప్రాజక్టులతో కలుపుతున్నారు. కాబట్టి 15 ప్రాజక్టులలో ఈ ప్రాజక్టు కూడా వట్టిదే. తరువాత నిజాం సాగర్ ఇది కూడా నిజాం కాలంలో 80 సంవత్సరాల క్రిందట నిర్మాణం చేసిన ప్రాజక్టు, దాని వట్టి రీ – మాడలింగ్‌కు రు. 15 లక్షలు, 20 లక్షల ఖర్చు చేయాల్సి వస్తే, దానిని తీసుకొచ్చి ప్రతి సంవత్సరం కూడా మేజర్ ప్రాజక్టులు,

అండర్ కన్‌స్ట్రక్షన్ ప్రాజక్టులలో కలుపుతున్నారు. అంటే, నిజాంసాగర్ వట్టి లిస్ట్‌కు, ఫిగర్ చూపించడానికి చూపించిందే కాని, నిజానికి ఇది చూపించవలసిన అవసరమే లేదు. కాబట్టి ఈ 15 ప్రాజక్టులలో నిజాంసాగర్ వట్టిది, సింగూరు వట్టిది, ఇక మిగిలిన దాంట్లో మీరు తెలంగాణాకు చూపించిన 4 ప్రాజక్టులలో 2 ప్రాజక్టులు వట్టివే, 13 ప్రాజక్టులు ఇతర ప్రాంతాల వారివి అయితే, దాంట్లో తెలంగాణాకు అవసరం ఉండే ఒకే ఒక్క శ్రీరాంసాగర్ స్టేజ్ -1 ప్రాజక్టు చూపిస్తూ, దానికి అక్కరలేని, సంబంధం లేని 4 ప్రాజక్టులు జత చేశారు.

ఇక, లిస్టులోని 15 ప్రాజక్టుల కథ ఇలా ఉంటే, క్రొత్త భారీ సాగు నీటి ప్రాజక్టుల విషయం చూద్దాం. దీంట్లో 11వ క్యాటగిరిలో చూపించారు. ఈ 11లో భీమా ప్రాజక్టు ఒకటి ఉంది. ఒకటి నుంచి 10 వరకు ఉన్న ప్రాజక్టుల పేర్లు చదవ వలసిన అవసరం లేదు. అందరూ కావాలని, కోరిక ప్రాజక్టులే, వీటి అవసరం అక్కడ ఉండవచ్చు. వాటికి డిమాండు ఉండవచ్చు. దీంట్లో శ్రీరాంసాగర్ రెండవ దశ ఒకటి, భీమా రెండవది. ఫస్ట్ క్యాటగిరీ 10 ప్రాజక్టులలో భీమా 30 సంవత్సరాల నుంచి ఫిగర్ అవుతూనే ఉంది. ఇది వస్తుందో లేదో తెలియదు. ఇది ప్రజలను మభ్య పెట్టడానికో, లెజిస్లేటర్లనైనా మమ్మల్ని మభ్యపెట్టడానికో తెలియదు శ్రీరాంసాగర్ రెండవ దశ మొదటి దశలోనే ఉండింది. ఇది ఎప్పుడో, మరొక 10 సంవత్సరాల క్రితం 5 సంవత్సరాల క్రితం రెండవ దశ అని పెట్టేశారు. కాబట్టి దీనిని కూడా ఇందులో ఊరికే చేర్చారు.

కాబట్టి, ఈ 10 ప్రాజక్టులలో ఇన్ ఎఫెక్ట్ ఒకటి కూడా తెలంగాణా ప్రాజక్టు లేదు. ఇంక 10వ నెంబరు క్రింద 11 ప్రాజక్టులు చూపించారు. నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్, గోదావరి బ్యారేజ్, ప్రకాశం బ్యారేజ్, కె.సి. కెనాల్, తుంగభద్ర దిగువ కాలువ, ఎగువ కాలువ, పెన్నా నది కాలువ, రాజోలి బండ అని చాలా చూపించారు. ఈ 11లో మాడర్నైజేషన్, డెవలప్‌మెంట్, ఇంప్రూవ్‌మెంట్, రీ-కన్‌స్ట్రక్షన్స్, డామేజ్డ్ పోర్షన్స్, వీటన్నిటికి కొన్ని వేల కోట్ల రూపాయల ఎక్స్‌పెండిచర్ ఇంతవరకు జరిగింది, గత ముప్పై సంవత్సరాలుగా, ఈ 11లో తెలంగాణా ప్రాజక్టు లేదు. ఇవి టోటల్ 29 ప్రాజక్టులు ఉన్నాయి. అందులో నాకు తెలిసినంతవరకు ఇరిగేషన్ మీద ఒక్క శ్రీరాంసాగర్ ప్రాజక్టు స్టేజ్ -1 ఇంక ఏదైనా ప్రాజక్టు రియల్‌గా తెలంగాణా ప్రాంతానికి ఉపయోగ పడేది ఉందా ? ఏదైనా చేయాలని చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉందా ? ఇది మభ్య పెట్టడానికి, ఊరికే ఫిగర్ కొరకు లిస్టులో పెట్టడం తప్పిస్తే, ఏ ప్రాజక్టు మీద అయినా నిజమైన కార్యక్రమం నడుస్తున్నదా ? విచారణ చేయించండి. ఇది క్రిమినల్ రెస్పాన్సిబిలిటీ. ఎందు కంటే, ఒకనెగ్లెక్టెడ్ ప్రాంతం, ఒక బ్యాక్‌వర్డ్ ఏరియా, ఒక ప్రత్యేక పరిస్థితులో మరి ఒక రాష్ట్రంగా రూపొందించినటువంటి గ్యారంటీలు ఉండే ప్రాంతానికి ఈ రకమైన ద్రోహం అన్యాయం చేయడం మంచిది కాదు. దీని విషయంగా ఇప్పటికే చాలా ఆందోళన జరుగుతున్నది. ఇంకా ఆందోళన జరిగే అవకాశం ఉన్నది. ఇప్పటికే ప్రజలలో టాక్సులు చెల్లించకూడదనే నినాదం వినబడుతున్నది. ఎందుకు టాక్సులు చెల్లించాలి మనం? ఎలక్ట్రిసిటీ ప్రాజక్టులు రావు, ఎలక్ట్రిసిటీ ఛార్జీలు ఎందుకు కట్టాలి ? నీటి ప్రాజక్టులు

రావు, వాటికి సంబంధించిన టాక్సులు ఎందుకు కట్టాలి. ఒక వేళ నిజంగానే ఈ మొత్తం తెలంగాణా ప్రాంతంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఎలాంటి ఉపయోగకరమైన కార్యక్రమాలూ, ప్రాజక్టులూ చేపట్టడం లేదు అనేటటువంటి నినాదం గ్రామాలలో గాని, ప్రజలలో గాని వ్యాపించినట్లు ఉంటే, ఈ ప్రభుత్వం ఒక్క నిముషం కూడా నడవడానికి వీలు లేదు.

ఇప్పుడు శ్రీరాంసాగర్ ప్రాజక్టుకు సంబంధించిన విషయాలు చెబుతున్నాను. గత అసెంబ్లీ సెషన్సులో ప్రభుత్వం శ్రీరాంసాగర్ ప్రాజక్టుకు సంబంధించిన కొన్ని ప్యాకేజీలు క్యాన్సిల్ చేస్తామన్న ఆలోచన ఉన్నప్పుడు ఇక్కడ ఉన్న ప్రతిపక్ష నాయకులు నాగేశ్వరరావుగారు, వెంకటేశ్వరరావుగారు, విద్యాసాగరరావుగారు, ఓంకార్‌గారు, ఒక్క అపోజిషన్ లీడర్‌కాదు అని అనకుండా కాంగ్రెస్‌నుంచి, మావైపు నుంచికూడా అందరమూ ఇది కాన్సిల్ చేయవద్దు అని ఈసభలోనే మాట్లాడాము. తీవ్రంగా అభ్యంతరం చెప్పాము. ఎందుకంటే, కాన్సిల్‌చేస్తే, టైం ఎక్కువ పడుతుంది. కాన్సిల్ చేస్తే, విలువలు ఎక్కువ అవుతాయి. అప్పుడు టెండర్ పర్సెంటేజీలు ఎక్కువ అవుతాయి. రివిజన్ చేయవలసి వస్తుంది. అన్ని టెండర్లుకూడా 80 శాతం ఎక్కువలో పోతున్నాయి. మరి ఈ ప్యాకేజీలు కాన్సిల్ చేయడంవల్ల ప్రభుత్వ ఖజానా పైన రు. 300 కోట్లు ఎక్కువ విలువ కట్టవలసి వస్తుంది. అని చెప్పడం జరిగింది. దానిపైన ముఖ్యమంత్రిగారు వారి చాంబర్‌లోకి పిలిపించుకుని, నేను హామీ ఇస్తున్నాను, ఈ టెండర్స్ కాన్సిల్ అయితే వీటిని మూడు మాసాలలోగా టెండర్లు పిలుస్తామని చెప్పారు. వారికి మేము అప్పుడు చెప్పాము, అయ్యా, ఇది మూడు మాసాలలో కాదు కదా, సంవత్సరంలో కూడా పిలువలేదు, ఇది అసలు తెగదు, అంతా కోర్టుకు పంపిస్తున్నారని చెప్పాము. అయినా ఆయన నా పర్సనల్ గ్యారంటీ అని చెప్పారు. ఇప్పటికి 14 మాసాలు అయింది. 14 మాసాలనుంచి 7 ప్యాకేజీలు ఏమైతే క్రూషియల్‌గా, క్రిటికల్‌గా, ఆయకట్టు డవలప్‌మెంట్ చేయడానికి నీరు మన బాగానికి తీసుకుపోవడానికి అవసరమో, వాటి విషయంగా ప్రభుత్వం ఇంతవరకూ లిటిగేషన్ తేల్చలేదు. కాంట్రాక్టర్స్ కోర్టుకువెళ్లారు, కోర్టులో తేలలేదు. గవర్నమెంట్ అర్బిట్రేషన్‌కు పోయారు. అక్కడ తేలలేదు. ఇంతవరకు అది కాన్సిల్ చెయ్యాలా? వద్దా? చేస్తే, వాటికి క్రొత్త ఎస్టిమేట్స్ చెయ్యాలా? వద్దా చేస్తే ఎంత ఎక్స్‌పెన్‌డిచర్ అవుతుందనే మీమాంస 14 మాసాలుగా ప్రభుత్వంలో నడుస్తున్నది. ఇంతవరకు ఆ టెండర్లు డిస్పోజ్ కాలేదు. ఇంకో మూడు టెండర్లు 8 మాసాల క్రిందట పిలిచారు. ఎలక్ట్రిసిటీ పాకేజీలు, మిగతా 21 పాకేజీలు ఉన్నాయి. నేను ఇంకొక మూడు పాకేజీల విషయం చెబుతున్నాను. ఏడు మాసాల క్రిందట టెండర్లు పిలిచారు. 240 శాతం ఎక్సెస్ వచ్చింది. అవి కూడా చాలా ఇంపార్టెంట్ పాకేజెస్. 240 వస్తే, చీఫ్ ఇంజనీర్ గారు ఇవ్వడానికి వీలు లేదని పంపించారు. టెండర్ కమీషన్‌రేట్ నుంచి గవర్నమెంటుకు వెళ్లిపోయాయి. ఈ మూడు పాకేజీలు గత 7 మాసాలుగా కాన్సిల్ చేయాలా, ఇవ్వాలా? వద్దా, ఇస్తే, ఏపర్సెంటేజీమీద ఇవ్వాలని నిర్ణయం ప్రభుత్వంలో జరుగలేదు. ఇంకొక పాకేజ్. గత 5 సంవత్సరాలుగా కాంట్రాక్టర్స్ రావడంలేదు. ఫారెస్టు ఏరియాలో ఉంది. నక్సలైట్ ఏరియాలో ఉంది అని ఎవరూ ముందుకు రావడంలేదు. 5 సంవత్సరాలుగా టెండర్లు పిలవడానికి కూడా ప్రభుత్వం సాహసించడంలేదు. ఇంతవరకు టెండర్లు రాలేదు. ఇంకొక పాకేజ్. గత 6 సంవత్సరాలుగా కోర్టుకు వెళితే,

6 మాసాలనుంచి ఎఫిడివిట్ ఫైల్ చేయక, సమాధానం చెప్పక, కోర్టులో పెండింగులో ఉంది ఇంకా, కనీసం ఒక 6, 7 పాకేజీల ఎస్టిమేట్స్ కాలేదు. అది పభుత్వందృష్టికి రాలేదు. ఈ రకంగా తెలంగాణాకు సంబంధించిన ఏక్కైక బహుళార్ధ సాధక ప్రాజెక్టు, దాదాపు అన్ని జిల్లాలకు నీరు వెళ్ళేపాజెక్టుమీద 7 పాకేజీలు గవర్నమెంట్‌లో లిటిగేషన్‌మీద..........

(బెల్)

సర్, మీరు ఎందుకు బెల్ కొడుతున్నారో నాకు అర్ధంకావడంలేదు. యు హావ్ గివెన్ మి టైం.

చైర్మన్:-ఇందులో ఒక నిబంధన ఏమీలేదు. ఆల్‌రెడీ 20 మినిట్స్ ఆర్ ఓవర్. మీరు సబ్జక్టు ఉందని చెప్పి 4 గంటలు, 6 గంటలు మాట్లాడతారు. మీరు వైండ్ అప్ చేయమని చెబుతున్నాను.

శ్రీ వి. జగపతి రావు:-నేను ఇంకా సబ్జక్టు మొదలు పెట్టలేదు.

చైర్మన్:-మీరు సబ్జక్టు మొదలు పెట్టకపోతే నేనేమి చెయ్యలేను. రవీంద్రారెడ్డి గారు కూడా 3 గంటలు మాట్లాడగలరు. ఆయనకు 10 నిమిషాలు ఇచ్చాము.

శ్రీ వి. జగపతిరావు:-నేను నాన్సెన్స్ మాట్లాడుతున్నానా?

చైర్మన్:-మీరు 4.30గం. తరువాత కంటిన్యూ చేద్దురుకాని, ఈరోజు ఈ సమావేశాన్ని మధ్యాహ్నం 4.30గం. కు వాయిదా వేస్తున్నాను.

(The House than adjuned at 1-50 p.m. to meet again at 4-30 p.m.)

సభ తిరిగి సాయంత్రం 4-30 గం|| లకు సమావేశమైనది.

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

1993-94 సంవత్సరమనకు బడ్జెటు గ్రాంట్ల కొరకు అభ్యర్థన

(1) అభ్యర్థన నెం. XXXVII- నీటి పారుదల
(2) అభ్యర్థన నెం. XLV- విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక విజ్ఞానం, పర్యావరణం
(3) అభ్యర్థన నెం. XXXIX- విద్యుచ్ఛక్తి అభివృద్ధి
(4) అభ్యర్థన నెం. XXXVIII- చిన్న తరహా నీటి పారుదల

శ్రీ జగపతిరావు:- అధ్యక్షా, ఉదయం కొన్ని విషయాలు తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాను· దానిలో శ్రీరాంసాగర్‌కి సంబంధించి చేరేవరకూ ప్యాకేజెస్ కొన్ని 14 మాసాలుగా, కొన్ని 7 మాసాలుగా····

(అంతరాయం)

కరీమ్‌నగర్ జిల్లాకు సంబంధించి చెబుతున్నాను, ఈ డిబేట్‌లో మీకూ చాలా సంబంధం ఉంది· ఎన్నో పాయింట్స్ రైజ్ చేశారు· ఈ విషయం తమరి దృష్టికి తీసుకువస్తున్నాను· ఉదయం చెప్పినట్లు ప్యాకేజ్ గత 6 సంవత్సరాలుగా టెండర్స్ కాంట్రాక్టర్స్ ఫేస్ చేయలేక పోతున్నారు· ఇప్పుడే అధికారంలోకి వచ్చిన నిన్నకాక మొన్న వచ్చిన విజయభాస్కరరెడ్డి ప్రభుత్వ విషయం మాట్లాడడం లేదు· కొన్ని సంవత్సరాల తరబడి అన్ని ప్రభుత్వాలు దృష్టిలో పెట్టుకొని, గత తెలుగుదేశ ప్రభుత్వం హయాంలో పెట్టుకొని మాట్లాడినా అంటే ఆ ప్రభుత్వాల ఫరంగావాటి విమర్శల గురించి మాట్లాడడం లేదని మనవి చేస్తున్నాను· 5 సంవత్సరాల నుంచి ఒకే ప్యాకేజ్‌కు టెండర్స్ డిమ్మాడ్ చెయడానికి అక్కడ ర్యాడికల్స్, నక్సలైట్స్ ఉన్నారని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోలేదు· ఎవరూ ఈ విషయం గురించి విమర్శించినట్లు నాకు కనబడలేదు· దాదాపు 5, 6, సంవత్సరాల నుంచి ఇది కోర్ట్‌లో ఉండేదానికి సంబంధంచిన వివరాలు ప్రభుత్వం సరయిన జవాబ్‌దారీ కావాలనేది చెప్పవలసి ఉంది· ముఖ్యంగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన విషయాలు ఏమయితే ఉన్నాయో, వాటికి అకౌంటబిలిటి అనేది లేదు· ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన క్రిటికల్ నిర్ణయాల విషయాలలో అకౌంటబిలిటీ లేదు· ఈ రోజున డిమాండ్ చేసింది ఏమంటే ప్రభుత్వానికి ఎవరయినా బాధ్యులు కానివ్వండి· అది బ్యూరోక్రసీ కానివ్వండి లేకపోతే కుచ్చిత రాజకీయ దురుద్దేశ్యతో క్షుద్ర భావాలతో, కానివ్వండి, చీఫ్ ఇంజనీర్, టెక్నికల్ పర్సన్స్ కానివ్వండి, ఎవరయితే ఈ ప్రాజెక్ట్ కుంటుపడడానికి ప్రయత్నం చేశారో, ఎవరయితే దుర్బుద్ధితో దీనికి సంబంధించిన నిర్ణయాలను ఏళ్ల తరబడి కొనసాగించారో, ఎవరయితే ప్రభుత్వ పాలసీకి వక్రమార్గం పట్టించి ఈ ప్రాజెక్ట్ కుంటుపరచారో వారి విషయమ్మై ఒక హౌస్ కమిటీ వేయించండి· This is a criminial conspiracy. This is an economic offenceఒక వెనకబడిన ప్రాంతానికి సంబంధించి కోట్లాది ప్రజలకు సంబంధించిన ఏక్కైక బృహత్తర బహుళార్థసాధక ప్రాజెక్ట్‌ను డెలిబరేట్‌గా, కావాలని ఎలా ఏళ్ల తరబడి కుంటుపరచి నిర్ణయాలు చేయకుండా బాధ్యత వహించనివారిపై కేసులు బుక్ చేయాలి అని ప్రభుత్వానికి మీ ద్వారా మనవిచేస్తున్నాను· This is a criminal conspiracy and this is an economic offence. Therefore, I plead with the Government that whoever is responsible, action should be taken against them. Responsibility should be fixed for their failure. How these people are failed to taken action ఈ రోజు అంటె 30 సంవత్సరాల క్రితం నిర్ణయం చేసిన ప్రాజెక్ట్ మీద రు· 300 కోట్లు పెడితే, నిన్నగాక మొన్న పెట్టిన ప్రాజెక్ట్‌లపై రు· 600 కోట్లు బడ్జెట్ కేటాయించబడింది· ఈ ప్రాజెక్ట్ 1992లో పూర్తి కావలసి ఉంది, వరల్డ్ బ్యాంక్ అగ్రిమెంట్ ప్రకారంగా·

1994 వరకూ వీరు టైమ్ అడిగారు, 94 పూర్తి కావస్తుంది. ఇంతవరకూ రు. 600 కోట్లు ఖర్చు పెట్టాలి. దురదృష్టవశాత్తు రు. 50 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. ఈ రు. 50 కోట్లు ఎలా ఖర్చు చూస్తారు అని మొన్ననే చీఫ్ ఇంజనీర్‌ను అడిగినప్పుడు దాదాపు రు. 20 కోట్లు వర్క్సుపై పడ్తుంది, మిగతాది రూ. 30 కోట్లు ఇతరత్రా పడ్తుందని చెప్పారు. రు. 600 కోట్లు ఖర్చు చేయవలసిన ప్రాజెక్ట్‌పై మూడు సంవత్సరాలలో ఎన్ని వందల కోట్లు అంటే ప్రతీ సంవత్సరం పెడితే ఆ ప్రాజెక్ట్ పూర్తి అవుతుందని నేను అడుగుతున్నాను. ఈ విషయం . సభలో ప్రస్తావించినప్పుడు దీనికి ఎంత డబ్బు అవసరమో, ఎంత ఇస్తాము అనేది చెప్పడం జరిగింది. తరువాత తీరా ఫీల్డ్ లెవెల్ మీద డబ్బు సరిపోవడంలేదు అంటే, రు. 50 కోట్లు కాదుకదా దానికి సంబంధించి ఇతరత్రా ఒక నయాపైసాకూడా ఈ రోజు వరల్డ్ బ్యాంక్‌కు సంబంధించి ఎయిడ్ 8 సంవత్సరాలూ మురిగిపోతుంటే ఒక్క దానికీ సంబంధించి ప్యాకేజ్ మీద నిర్ణయాలు జరగలేదు. దీనిలో ఉండే చిన్న చిన్న పనులు ఇంతకుముందు రాజేశ్వరరావుగారు చెప్పారు. దాని మీద 304 రైడ్ అయింది. మూడు ప్యాకేజ్‌లలో దాదాపు రు. 10, కోట్లు రు. 20 కోట్లు, రు. 50 కోట్లు ఖర్చు పెడితే ఒక లక్ష ఎకరాలకు సాగుచేసే అవకాశం ఉండే వాటిని కూడా ఆపివేశారు. ఒక్కటి కాదు, 1983 నుంచి నేటివరకూ ఒక్క ఎకరానికి కూడా ఆయకట్టు డెవలప్ కాలేదు. రు. 200 కోట్లు, రు. 300 కోట్లు ఈ ప్రాజెక్ట్‌కిచేసినా, ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేసి ఒక్క ఎకరం ఆయకట్టు డెవలప్ చేయకుండా అన్ని రంగాలలోనూ కుంటుపరచినా బాధ్యత ఎవరు వహించాలి? దీనికి సంబంధించి సమాచారం అడుగుతున్నాను. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి కొన్ని వివరాలు నేను అడగాలి. దీని మీద హౌస్ కమిటీ వేయమని అడిగాము. జనార్ధనరెడ్డిగారు తెలంగాణా చర్చ జరిగినప్పుడు చెప్పింది ఏమంటే మీ ప్రాంతానికి సంబంధించి ఇద్దరో, ముగ్గురితోనో హౌస్ కమిటీ వేసినట్లయితే నాకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. దానికి సంబంధించి మినిట్స్ తెచ్చాను. ఇంతకుముందు ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డిగారు చదివిన సారాంశం, 68 పేజీల రిపోర్ట్ వర్బ్ ఐటెమ్ కాపీ. ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్. దీని ప్రకారంగా ఈ ప్రాజెక్ట్‌కు

సా. సంబంధించింది కాకుండా తెలంగాణాకు సంబంధించిన ఇతర ప్రాజెక్ట్‌ల మీద కొన్ని

4.40 ప్రత్యేకమైన హామీలు ఇవ్వబడ్డాయి, కమిట్‌మెంట్స్ ఇవ్వబడ్డాయి. ఒక్క ప్రభుత్వం మారగానే కమిట్‌మెంట్స్ ఎలా మారతాయి? హౌస్‌లో యిచ్చిన ఎస్యూరెన్సులు ఎలా మారతాయి? ఈ రకంగా గత ఎన్నో సంవత్సరాలుగా ప్రతి ప్రభుత్వం కమిట్‌మెంట్సు యివ్వడం, దాటవేయడం జరుగుతూ వుంది. మీకు రెస్పాన్సిబిలిటీ వుందా అని అడుగుతున్నాను. ఈ ప్రాజెక్టుకు సపరేట్ ఎడ్మినిస్ట్రేటివ్ బోర్డ్ వుండాలని కోరుతున్నాను. ఈ ప్రాజెక్టుకే కాకుండా తెలంగాణాకు సంబంధించిన అన్ని ప్రాజెక్టులకు సపరేట్ తెలంగాణా ప్రాజెక్ట్ యింప్లిమెంటేషన్ బోర్డ్ అనేది సపరేట్‌గా వుండనంతవరకు తెలంగాణాకు న్యాయం జరగదు అని చెప్పడం జరిగింది. ఎందుకు చెప్పానంటే ఈ ప్రాజెక్టులు సగంకూడా పూర్తి కాకముందే కుంటుపడి, కూలిపోతున్నాయి. ఎప్పుడు పూర్తి చేస్తారు? ప్రత్యేకంగా ఈ ప్రాజెక్టు కొరకు యింప్లిమెంటేషన్ కమిటీని కాన్సిట్యూట్ చేయవలసిన అవసరం ఎంతయినా వుంది. దాని కొరకు ప్రత్యేకంగా టెక్నికల్, ఫైనాన్సియల్, అడ్మినిస్ట్రేటివ్ నిర్ణయాలు, కేంద్రప్రభుత్వానికి పంపించేసి కానివ్వండి.

యింటర్ స్టేట్స్‌కి సంబంధించినవి కానివ్వండి, వీటన్నింటికి సంబంధించి వీరిమీద ఏళ్ల తరబడి ఆధారపడవలసిన అవసరం వుండకూడదు. టెండర్స్ మొదలుపెట్టినప్పట్నించి నుండి ఎస్టిమేషన్స్ వరకు ఎవరు ఎక్కడ ఆపేదీ తెలియని పరిస్థితి ఏర్పడింది. ప్రపంచ బ్యాంకు వారు దీనికి ఎయిడ్ ఆపే అవకాశం వుందని నేను ప్రెస్‌కు చెప్పాను. అలా చెప్పినందుకు ఒక ముఖ్యమంత్రి బాగా రియాక్టు అయినారు. వారే మన్నారంటే, పచ్చి అబద్ధం, సత్యం ఏమాత్రం లేదు అని స్టేట్‌మెంట్ యిస్తూ వేశారు. మరొక అధికారి, అఫిషియల్ సీక్రెసీ యాక్టు క్రింద కేస్ బుక్ చేయవచ్చు, ఎవరు లీక్ చేశారో వీరి మీద కేస్ పెట్టవచ్చని చెప్పారు. ఏ ముఖ్యమంత్రి అయితే దాని మీద ప్రపంచబ్యాంక్ ఆర్డర్ వేయలేదని చెప్పారో, ఆ విధంగా చెప్పిన మూడు మాసాల తరువాత నేను ప్రెస్‌కు చెప్పిందే నిజమైంది. ప్రపంచబ్యాంక్ వారు ఎయిడ్‌ను ఆపివేశారు. టెండర్స్‌ను అప్రూవ్ చేయలేదు. వాళ్లకు కావలసిన ఫీల్డ్ ఎడ్మినిస్ట్రేషన్ యివ్వమంటే యివ్వలేదు. వాటర్ ఎవైలబిలిటీని చూపమంటే చూపలేదు. యుటిలైజేషన్స్ ఆఫ్ వాటర్ చూపలేదు. చిన్న సాకు మాత్రం చెప్పారు, కన్వర్సన్ విషయంలో ఆగిపోయింది అని. డ్రైగా కన్ వర్టు చేయడానికి ఒప్పుకుంటే ప్రపంచబ్యాంక్ తరపు నుంచి ఏమీ ప్రాబ్లం లేదు అని చెప్పారు. అసలు లోపలి రహస్యం ఏమిటంటే వాళ్లు అడిగినటువంటి టెక్నికల్ యిన్‌ఫర్మేషన్ గురించి ప్రభుత్వం జవాబు యివ్వలేదు. ప్రభుత్వం వెంటనే జవాబు యివ్వవలసిన అవసరం ఎంతయినా వున్నది. ఇవ్వడానికి వీలున్నది. సమస్య ఏమీ లేదు. వాటర్ ఎవైలబిలిటీని చూపవచ్చు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కన్‌స్ట్రక్ అయిన పది ఏళ్ల తరువాత ఎక్స్‌పెక్టేడ్ యిరిగేషన్ డివలప్ అయింది. ఈ విషయం ప్రపంచ బ్యాంకుకు, ఇక్కడి టెక్నికల్ ఆఫీసర్స్‌కు తెలుసు. ఈ రోజు ప్రాజెక్టు కడితే తెల్లారేసరికలా ఆయకట్టు డెవలప్ కాదు. ఈ ప్రాజెక్టుకు తూములు సరిగా లేకుండా, గేట్లు సరిగా లేకుండా, కట్టడం సరిగా లేకుండా విచ్చలవిడిగా బ్యాంక్స్‌కు నీరు వదిలివేస్తూ వుంటే, ఆయకట్టు వుందని అధికారులు ఎలా చెప్పగలరు అని అడుగుతున్నాను. చెప్పడం డిఫికల్టు ప్రాబ్లం కాదు. అయినా వాటర్ పొటెన్షియల్, యిరిగేషన్ డెవలప్‌మెంట్, అడ్మినిస్ట్రేషన్ మొదలైన విషయాలను గురించి అడిగినప్పుడు మన అధికారులు వాళ్లకు సరి అయిన సమాధానం చెప్పకుండా కుంటుపరచారు. ప్రాజెక్టు ఎయిడ్ ఎప్పుడయితే ఆపబడిందో, ప్రపంచబ్యాంకు చైర్మన్‌ను పిలిచి, ఈ ప్రాజెక్టు విషయంలో ఇలా చేయడం మంచిది కాదు. దీనిలో టెక్నికల ప్రాబ్లమ్స్, యింటర్ స్టేట్ ప్రాబ్లమ్స్ వున్నాయి అని స్పెసిఫిక్‌గా చెప్పినప్పుడు. వారు లెటర్ వ్రాసి రివైజ్ చేశారు. అదర్‌వైజ్ కుంటుపడేదే. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు విషయం నాలుగు మాటలు చెబుతూ, ఇతర ప్రాజెక్టుల విషయంలో కూడా హౌస్‌లో నిర్ణయాలను గత ముఖ్యమంత్రి చేశారు కాబట్టి వాటి విషయం కూడా ప్రస్తావించడం అవసరమని నేను భావిస్తున్నాను.

శ్రీశైలం లెఫ్టు బ్యాంక్ కెనాల్స్ హెడ్ రెగ్యులేటర్ కన్‌స్ట్రక్షన్ దోమలపెంట అనే ప్రాంతంలో మొదలు పెట్టడానికి ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారు. ఇదివరకు కట్టిన చోట రూ. 35 లక్షల ప్రభుత్వ పెట్టుబడి జరిగినప్పటికి అక్కడ క్లియరెన్సు రావడం ఆలశ్యం అవుతుంది కాబట్టి వేరేదగ్గర కట్టడానికి ఫారెస్టు మరియు ఎన్విరాన్‌మెంటల్ ఎక్స్‌పర్టు కమిటీ ఒప్పుకున్నదని చెప్పారు. కావలసిన నిధులు యిచ్చి మూడు కోట-

రూపాయలతో రెగ్యులేటర్ పని ప్రారంభం చేస్తామన్నారు. లిఫ్ట్ ద్వారా కాకుండా టన్నల్ ద్వారానే నీళ్ళు తీసుకురావడానికి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ సంవత్సరం డిసెంబర్ లోగా టన్నల్‌కు నిధులు సమకూర్చి పనులు ప్రారంభిస్తున్నారు. కాల్వల పనులకు కూడా నిధుల యిబ్బంది వుండదని చెప్పారు బడ్జెట్‌ను చూసినట్లయితే రూ. 6 కోట్లు మాత్రమే యిచ్చారు. This is the statement made by the Chief Minister in this House-- a positive commitment--that regulatory work will be started and canal work will not be stopped.

ఇదే రకంగా యస్ఆర్‌యస్‌పి హైలెవెల్ ఫ్లడ్ ఫ్లో కెనాల్ విషయం కూడా ప్రధానమంత్రితో మాట్లాడానని చెప్పారు. దానికి ప్రభుత్వం టెక్నికల్ శాంక్షన్ యిచ్చిందని చెప్పారు. దానిపై పెట్టిన రూ. 10 లక్షల బడ్జెట్ ప్రొవిజన్ సరిపోదు. కాబట్టి ఎక్స్‌టర్నల్ అసిస్టెన్స్ కొరకు ప్రధానమంత్రిని అడిగినట్లుగా చెప్పారు. ప్రధానమంత్రి కూడా చొరవ తీసుకొని కేంద్రప్రభుత్వ ఫైనాన్స్ సెక్రటరీతో యస్ ఆర్‌యస్‌పి ఫ్లడ్ ఫ్లో కెనాల్ మరియు యస్‌యల్‌బిసి రెండు ప్రాజెక్టులకు అంతర్జాతీయ నిధులు సమకూర్చడానికి ప్రయత్నించమని ఆదేశాలిచ్చారని చెప్పారు. ఇది ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్. యస్ ఆర్ యస్‌పి స్టేజ్ 2 విషయంలో హైడ్రాలాజికల్ క్లియరెన్సు కేంద్ర ప్రభుత్వం యిచ్చిందని దాని విషయంగా వారి సంతోషం సభలో వ్యక్తపరచారు. యస్ఆర్‌యస్‌పి ప్రాజెక్టు స్కోప్‌ను కూడా ఎక్కువ చేశామని చెప్పారు. యస్ఆర్‌యస్‌పి స్టేజ్ 2 ద్వారా అడిషనల్ ఆయకట్ డెవలప్ అవుతుందన్నారు. దానికి రూ. 10 లక్షలు కేటాయించారు. ప్రధానమంత్రి గారు ఎంతో ఓపికతో చాలా సమయం యిచ్చి వివిధ డిపార్ట్‌మెంట్స్ వారితో మాట్లాడి రాష్ట్రానికి సంబంధించిన ఎన్నో పెండింగు ప్రాజెక్టులను క్లియర్ చేయడానికి చొరవ తీసుకున్నారని చెప్పారు.

ఇచ్చంపల్లి గురించి సెంట్రల్ వాటర్ కమిషన్‌తో మాట్లాడి మూడు రాష్ట్రాల ప్రతినిధులతో ఒక సమావేశం ఏర్పరచి త్వరలోనే నిర్ణయం తీసుకోవడానికి ప్రధానితో మాట్లాడినట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టుతోబాటు పోలవరం కూడ ఆ చర్చలో వుందని చెప్పారు. ఈ ప్రాజెక్టు పని దశలవారీగా చేపట్టబడుతుందని చెప్పారు. ఇచ్చంపల్లి విషయంగా 14 సెప్టెంబరున ప్రధానమంత్రిగారు క్యాబినెట్ సెక్రటరీ రాజగోపాల్‌ను పిలిచి మూడు రాష్ట్రాల ప్రతినిధులతో హైపవర్ కమిటీని కాన్‌స్టిట్యూట్ చేసి తగు చర్య తీసుకోమని ఆజ్ఞాపించారని చెప్పారు.

(బెల్)

అధ్యక్షా, ఇవి చాలా ముఖ్యమైనటువంటి విషయాలు, ఎకనమిక్ కమిట్‌మెంట్స్ వున్నటువంటివి. సిటీకి త్రాగునీటి విషయంగా కృష్ణా జిలాల ప్రాజెక్టు చేపట్టడానికి రూ. 10 కోట్లు వార్షిక బడ్జెటులో పొందుపరచడమే కాకుండా ల్యాండ్ ఇక్విజిషన్, నోటిఫికేషన్స్ జారీ చేయబడ్డాయని చెప్పారు. ఈ పని జరిగి తీరుతుందని చెప్పారు. మంజీరా వాటర్ సప్లయ్

స్కీముకు ప్రపంచబ్యాంకు యిదివరకు మంజూరు చేసిన రూ. 80 కోట్ల స్కీములో కృష్ణా త్రాగు నీరు సప్లయి స్కీమును క్లబ్ చేసి, దానికి సరిపోయే నిధులు, అదే స్కీము క్రింద మంజూరు యివ్వవలసిందిగా ప్రపంచ బ్యాంకును కోరినట్లు చెప్పారు. మంజీరా నీళ్లను వ్యవసాయానికి ఉపయోగపడే విధంగా టాటా కన్‌సల్టెన్సీ సంస్థను ప్రాజెక్టు ఫార్ములేషన్ చేయడానికి అప్పగించామని, వ్యవసాయానికి మంజీరా నీరు యివ్వబడుతుందని చెప్పారు. కానీ వ్యవసాయానికి యివ్వడం జరగలేదు. ఇచ్చంపల్లి. యస్ఆర్‌యస్‌పి స్టేజ్ 2, ఫ్లడ్ ఫ్లో కెనాల్, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ యివన్నీ అమలుపరుస్తామని, పెద్ద తరహా ప్రాజెక్టుల విషయంలో హౌస్‌లో అడిగిన ; వాటికి ! ముఖ్యమంత్రి వాగ్దానంలో యిచ్చిన కమిట్‌మెంట్స్ ఇవి. వీటిని ప్రభుత్వ దృష్టికి తమ ద్వారా తీసుకువస్తున్నాను. కావాలంటే సభముందు వుంచుతాను. నేను ఎందుకు చెబుతున్నానంటే, 15వ కేటగిరీ ప్రాజెక్టులు అని పెట్టారు. అందులో రెండు లేక మూడు తెలంగాణా ప్రాజెక్టులు వున్నాయి. ఈ మూడింటిలో ఒకటి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు. ఇది యింప్లిమెంట్ చేసే ప్రాజెక్టు. శ్రీశైలం ఎడమగట్టు కాల్వ విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. సింగూరు ప్రాజెక్టు యిరిగేషన్ ప్రాజెక్టు కాదు. నిజాంసాగర్ ప్రాజెక్టు ఎన్నో ఏళ్ల క్రిందట పూర్తయినప్పటికీ, లెక్క కొరకు వ్రాస్తున్నారు. 15 ప్రాజెక్టులలో 3 అయినా తెలంగాణావి లేక పోతే ప్రజలు నవ్వి పోతారని లిస్టులో చేర్చారు. సెకండ్ కేటగిరీ లిస్టులో 24 ప్రాజెక్టులు వున్నాయి. అందులో ఒకటి భీమా ప్రాజెక్టు. ఇది ఆంధ్రప్రదేశ్‌లో పర్‌పెట్యువల్ ప్రాజెక్టు. రాష్ట్రం పుట్టినప్పటి నుండి భీమా పేరు యిన్‌క్లూడ్ చేయని రోజు లేదు. కంటి తుడుపు కోసం, ప్రజలను మోసపుచ్చడానికి చెస్తున్న ప్రయత్నం యిది. చిత్తశుద్ధితో చేసినవి కాదు.

ఆంధ్రప్రదేశ్‌లో వున్న పెండింగ్ ప్రాజెక్టుల విషయం తమకు తెలియనిది కాదు. ఎన్నోసార్లు తమరు ఈ సభలో మాట్లాడారు. మీ ప్రొసీడింగ్స్ చూశాను. శ్రీ పి.వి. నరసింహారావు గారు దేశానికి ప్రధానమంత్రిగా వున్న గొప్ప మనిషి, ఆయన తెలంగాణా రీజనల్ కమిటీలో మాట్లాడుతూ చాలా ఆందోళన వ్యక్తం చేశారు. నేను మినిట్స్ చదివాను. గత అసెంబ్లీ సెషన్‌లో 37 పెండింగ్ ప్రాజెక్టులను గురించి చెప్పాము. 8వ ప్రణాళికలో ఒక్కటి కూడా టేకప్ చేయలేదు. 8వ ప్రణాళిక ప్రారంభం కాకముందు నుండే, రెండు సంవత్సరాలనుండే నేను చెబుతున్నాను. 8వ ప్రణాళికను ఎప్రూవ్ చేస్తున్నారు. తెలంగాణాకు తీవ్ర అన్యాయం జరుగుతున్నట్లు తెలిసిందని, ఫిగర్స్‌ను యిదే హౌస్‌లో చదివాను. ఏ మేజర్, మీడియం ప్రాజెక్టులను యిన్‌క్లూడ్ చేయలేదు. అందువల్ల తీవ్ర ఆందోళన వస్తుందని చెప్పడం జరిగింది. 37 ప్రాజెక్టులలో ఒక్కటి కూడా యిన్‌క్లూడ్ చేయలేదు. 9 మేజర్ ప్రాజెక్టులలో ఒక్కదానికి కూడా బడ్జెట్ కేటాయింపు జరగలేదు. 5 మేజర్ ప్రాజెక్టులు అండర్ కన్ స్ట్రక్షన్, యిన్‌క్లూడింగ్ సింగూర్, జూరాల, శ్రీరాంసాగర్, వీటికి రూ. 1500 కోట్ల బడ్జెట్ అవసరమైతే, 8వ ప్రణాళికలో కేటాయింపు కేవలం రూ. 400 కోట్లు. అధ్యక్షా, ఈ విషయం గమనించవలసిందిగా కోరుతున్నారు. ఏమిటి ఈ ప్రభుత్వపు చిత్తశుద్ధి అని అడుగుతున్నాను. 5 మేజర్

ప్రాజెక్ట్సులు, 13 మీడియం ప్రాజెక్టులు వున్నాయి. తెలంగాణాలో దాదాపుగా 73 లక్షల 65 వేల ఎకరాల భూమి నీరు యివ్వవలసిన భూమి వున్నది. సాగులోకి రావలసిన భూమి యిది. దీనికి సంబంధించి కృష్ణా వాటర్ ట్రిబ్యునల్, గోదావరి వాటర్ ట్రిబ్యునల్, ఇతర నదుల ద్వారా లీగల్‌గా కేటాయింపులు చేయబడ్డాయి. ఈ కేటాయింపుల ద్వారా మా తెలంగాణాకు సంబంధించి, రావలసిన నీటినే తెలంగాణాలో వాడుతున్నాము తప్ప యితర ప్రాంతాల నీరు తెలంగాణాకు యివ్వండని మేము అడగడం లేదు. బయట వారు ఎవరైనా మా మాటలు వింటే కోపానికి వస్తారని చెప్పడం జరిగింది. ఆంధ్రదేశంలోని ప్రతి ప్రాంతానికి వెళ్ళి ఇదే విషయం చెబుతాను. అన్యాయం అని ఎవరైనా అంటే శాసనసభకు మాత్రమే కాదు, రాజకీయాల నుండి విరమించుకుంటాను. ఆ విషయంలో జరిగిన అన్యాయం ఆంధ్ర సోదరులకు కూడా చెబుతాను. అపోజిషన్ పార్టీలోని ఒక ఎం.ఎల్.ఏ. గారు మేము ప్రచురించిన పుస్తకం తీసుకువచ్చి వివరణ కావాలని అడిగారు. అయ్యా, ఇది సంగతి అని చెప్పాను. ఇంత అన్యాయం జరిగిందా అని అన్నారు. మీకు సిగ్గులేదు. చుల్లూభర్ పానీ మే డూబ్‌కర్ మరో అని అన్నారు. అంటే ఏమిటంటే" అరచేతిలో నీరు పోసుకొని, అందులో మునిగి చావండి' అని అన్నారు.

సా. 1972 నుంచి పూర్తికాని ప్రాజెక్టులు వున్నాయి. 64 నుంచి పూర్తికాని
.50 ప్రాజెక్టులు వున్నాయి ఈ విషయాలను చూసినట్లయితే నిజంగా మనం సిగ్గుపడి చావవలసిందేనని అదీ తెలంగాణా లెజిస్లేచర్స్ అందరూ అని యిక్కడ ఒక సభ్యుడు చెప్పడం జరిగింది. నేను యిక్కడ సిగ్గుతో తలవంచుకుంటున్నాను, మార్కెటులో తిరుగ లేక పోతున్నాను, ప్రజలకు నా ముఖం చూపలేకపోతున్నాను, మీ అందరికీ చేయెత్తి దణ్ణం పెడుతున్నాను. వారికి ఎవరికి అన్యాయం చేయమని నేను అడగడం లేదు. కోపానికి రాకండి. మా నీళ్ళు, మా ప్రాంతానికి యివ్వవలసిందిగా అడుగుతున్నాను. మరెన్నో తీవ్రమైన అన్యాయాలు జరిగాయి. రోశయ్యగారు సభలో లేరు వెళ్ళిపోయారు. ఎలక్ట్రిసిటీ ప్రాజెక్టు విషయం గురించి చెప్పాను. దాదాపు 15 ప్రాజెక్టులు 10 కోట్ల రూపాయలకు సంబంధించిన......

(అంతరాయం).

ప్రాజెక్టులు యిక్కడ టేకప్ చేస్తున్నారు. కాబట్టి మీరు తెలంగాణాలో కూడా ఎలక్ట్రిసిటీ ప్రాజెక్టు టేకప్ చేయడం మంచిది. వారి ఆందోళనను గుర్తించండి. టాక్స్ పేయర్స్‌పై బర్డన్ పడుతున్నది. వాళ్ళ ఆందోళనను గుర్తించండి. మేము సపరేట్ తెలంగాణాను అడగడం లేదు. ఆంధ్రరాష్ట్రానికి చిచ్చుపెట్టడానికి చూడడం లేదు నాకు తెలిసిన దానిని బట్టి విజయభాస్కరరెడ్డిగారు ప్రత్యేకంగా శ్రీరామసాగర్ ప్రాజెక్టు విషయం మాట్లాడి నప్పుడు తెలంగాణాలో వుండే ఈ ప్రాజెక్టుల విషయంగా ఏ నిర్ణయాలు తీసుకున్నా దానికి కట్టుబడి వుంటాము మీరు ఏ నిర్ణయం చేసినామేము ఒప్పుకుంటాము. రాయల సీమ, తెలంగాణా ప్రాజెక్టు ఒకటి కాదని కమిటీ వేయడం దీని మీద కాన్స్టిట్యూట్ చేయడం. నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. మీరు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. మీరు పెట్టిన

డిమాండ్స్‌కు టైము తీసుకుని సావధానంగా పూర్తి చేయడం జరిగింది. గతంలో చాలా మంది ముఖ్యమంత్రులు వాగ్దానాలు చేసి తప్పుకున్నారు. ఈ ముఖ్యమంత్రిగారు 72 సంవత్సరముల వయస్సులో వారి రాజకీయ చరిత్రలో తప్పకుండా తెలంగాణాకు న్యాయం చేయడానికి పూర్తి కృషి చేస్తారని మీ ద్వారా కోరుతూ మీ ఆజ్ఞను శిరసావహిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):– అధ్యక్షా, ఇరిగేషను, అదేవిధంగా పవర్ బడ్జెటు మీద నాకు అవకాశం.యిచ్చి కన్‌ఫర్మ్ చేసినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నాకంటే ముందు అనేక మంది యిరిగేషన్ పద్దుల మీద ఎక్కువగా మాట్లాడారు. నేను కూడా రైతు కుటుంబం నుంచి వచ్చిన వాడిని. కాబట్టి యిరిగేషన్ మీద కాన్‌సెంట్రేట్ చేయవలసిన అవసరం వుంది. అయినప్పటికి కూడా గత 3 సంవత్సరాల నుంచి శ్రీ రోశయ్యగారు ఈ పవర్ గురించి అనేకసార్లు ఈ శాసనసభలో తెలుగుదేశం వారు ఈ విషయంలో అశ్రద్ధ చేశారనే ఈ రాష్ట్రాన్ని చీకటి మయం చేశారని తెలియచేయడం జరిగింది. దాని గూర్చి దృష్టిలో పెట్టుకుని నేను యిరిగేషను గూర్చి తరువాత మాట్లాడుతాను. పవర్ గురించి రెండు విషయాలు ప్రస్తావిస్తాను. సాధారణంగా ఈ పవర్ ఇన్‌స్టలేషన్ కెపాసిటీ స్టేట్‌ని దృష్టిలో పెట్టుకున్నప్పుడు 1983కి ముందు ఈ రాష్ట్రంలో 2,606 మెగావాట్లు వుంటే మా ప్రభుత్వం వచ్చిన తరువాత 7 సంవత్సరాలలో 3 వేల 825 మెగావాట్లకు పెంచడం జరిగింది. 7 సంవత్సరాలలో మా ప్రభుత్వం సుమారు 1,219 మెగ వాట్లు పెంచాము. అంటే సాలీనా ఒక 174 మెగావాట్లు పెంచడం జరిగింది. అయితే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 1990–93లో మనం గమనిస్తే 403 మెగావాట్లు. అంటే సాలీనా 134 మెగావాట్లు . అంటే టి.డి.పి. ప్రభుత్వం పవర్ ఇన్‌స్టలేషన్ కెపాసిటీని పెంచడం గూర్చి చాలా శ్రద్ధ వహించింది. అందుకే 174 మెగావాట్లు పెంచడం జరిగింది. మీరు దీనిని 103 మెగావాట్ల యివ్వడం జరిగింది. యిది రోశయ్యగారు గమనించవలసింది. బడ్జెటులో 775 మెగావాట్స్ ఇన్‌సిలేషన్ కెపాసిటీ చేస్తామని అంటున్నారు. గతంలో 3 సంవత్సరాలలో 403 మెగావాట్లు చేస్తే, ఈ సంవత్సరంలో 775 మెగావాట్స్ ఇన్‌సిలేషన్ కెపాసిటీ అన్నది మీరు ప్రైవేటైజేషన్ ద్వారా చుస్తారని నేను అనుకుంటున్నాను. దానిపై ఆధారపడి మీరు ఈ కెపాసిటీని పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారనుకుంటాను. మన దేశంలో మిక్స్‌డ్ ఎకానమీ తీసుకు వద్దాం అని ప్రైవేటైజేషనలో కానీ, అదే విధంగా గవర్నమెంటు ద్వారా కానీ మనం ప్రాజెక్ట్‌లు నిర్మించడం జరిగింది. ఈ మిక్స్‌డ్ ఎకానమీ ప్రైవేటైజేషన్ గురించి ఒకసారి ఆలోచిస్తే ఆర్.టి.సి. బస్సులను పార్షియల్‌గా వుండి కొంతవరకూ ప్రైవేటైజ్ చేయాలని అనుకున్నా తరువాత ఆర్టీసి పూర్తిగా ప్రైవేట్‌టైజ్ చేయడం జరుగక పోవడంతో పూర్తిగా నేషనలైజ్ చేసాము. అదేవిధంగా దీన్ని ప్రైవేటైజ్ చేయడంతో మీరు ప్రారంభించినా... నేను ... రాష్ట్రాలకు వెళ్లినప్పుడు చూశాను ఈ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డుకు మంచి పేరు వుంది. ఎందుకంటే నేను చాలా రాష్ట్రాలకు వెళ్లినప్పుడు అక్కడి వారు దీనిని గురించి అనుకోవడం నేను విన్నాను.

మిష్టర్ స్పీకర్:- మీరు వైండింగు అడిగారు.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ:- అధ్యక్షా, ఈ మిక్స్‌డ్ ఎకానమీలో వున్నటు వంటివి కంప్లీట్ చేస్తే కన్స్యూమర్స్‌కు చాలా లాభం వుంటుందన్న ఆలోచన బాగుంది. ఈ ప్రైవేటైజేషనుకు ఏమాత్రం ఛాన్స్ యిచ్చినా ముందుముందు మన ఎలక్ట్రిసిటీబోర్డు కంప్లీట్‌గా పనిచేయదన్న విషయాన్ని మనం పూర్తిగా అవగాహన చేసుకోవలసిన అవసరం వుంది. అటువంటి పరిస్థితుల్లో ఈ ప్రైవేటైజేషను ప్రొడక్షను వరకేనా, లేకపోతే డిస్ట్రిబ్యూషన్‌కు కూడా పర్మిషను యిస్తారా అన్నది తేటతెల్లం చేయవలసిన అవసరం వుంది. ఈ ప్రైవేటైజేషనును కేవలం ప్రొడక్షను వరకు యిచ్చి, డిస్ట్రిబ్యూషను అంతా మన చేతుల్లోనే పెట్టు కుంటే కొంతవరకు లాభం వుంటుంది. కానీ లేకపోతే కంప్లీట్ ప్రైవేటైజేషన్ వల్ల ఎలక్ట్రిసిటీ బోర్డు చాలా వరకు దెబ్బతింటుందని మీద్వారా తెలియ చేస్తున్నాను. అదే విధంగా రైతుల కోసం శ్రీ యన్.టి. రామారావు సుమారు యింతకు ముందు 35 సంవత్సరాలలో 5 లక్షల కనెక్షన్లు యిస్తే, తెలుగుదేశం ప్రభుత్వంలో 5,80 వేలు ఈ అగ్రికల్చరల్‌కు యివ్వడం జరిగింది. 1987-88 సంవత్సరంలో లక్షా 10 వేల కనెక్షన్లు ఈ రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి యిచ్చారు. ఈ రోజు ఏ విధంగా యిస్తున్నారన్నది అవగాహన చేసుకుంటే, 1991-92లో 54,159, అదేవిధంగా 1992-93లో 51,609 యిస్తే, యిందులో చాలా వరకు అనాథరైజ్‌డ్ అగ్రికల్చెరిస్టులకు యిచ్చి రెగ్యులరైజ్ చేయడం వల్ల యిది వచ్చింది. లేకపోతే యింకా తక్కువగానే వుండేది. అదే విధంగా ట్రాన్స్‌ఫార్మర్లు గురించి 1983 ముందు 424 వుంటే, టి.డి.పి. ప్రభుత్వంలో 846 ట్రాన్స్‌ఫార్మర్లు వరకు పెంచారు. అలాగే కె.వి.యస్ అప్లయన్స్‌స్ 533 వుంటే, 1,093 వరకు టి.డి.పి. వచ్చిన తరువాతనే పెంచడం జరిగింది. యిప్పుడు మీరు ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్లు యిచ్చారు తెలియచేయవలసిందిగా మీద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను. కొత్త ప్రాజెక్టులకు టి.డి.పి. శ్రీకారం చుడితే మొట్టమొదటి సారిగా దక్షిణాదిలో ఈ గ్యాస్ బేస్‌డ్ ఎలక్ట్రిసిటీ తేయడం ఈ టి.డి.పి పెట్టడం వల్లే జరిగింది. అదే విధంగా నాగార్జునసాగర్‌లో కుడి, ఎడమలలో సుమారు 120 మెగావాట్స్ పెట్టడం జరిగింది. అదే విధంగా రాయలసీమ ముద్దనూరుకు ఆనాడు టి.డి.పి పార్టీ ఈ థర్మినల్ ప్లాంటును యివ్వడం జరిగింది. ఈనాడు ఈ కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన ఈ 3 సంవత్సరాలలో ఏదైనా ఒక ప్రాజెక్టును పెట్టారా? అని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇంకా రెండు సంవత్సరాలు ఉంది కాబట్టి ఏదన్నా ప్రాజెక్టు పెట్టడానికి అవకాశం ఉంటే ఉండవచ్చు కాని గత 3 సంవత్సరాలలో ఏమాత్రం కూడా శ్రద్ధ వహించలేదు. విద్యుత్ వినియోగం 12 శాతం పెరిగిపోతున్నది. అటువంటి పరిస్థితుల్లో మనం ఇవాళ విద్యుత్ మీద కాన్‌సెంట్రేషన్ చేయవలసిన అవసరం ఉంది. అయితే కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన తరువాత ఏమి చేసిందని ఆలోచన చేస్తే ఈ రాష్ట్రంలో మూడు సార్లు టారిఫ్ పెంచింది, ఎందుకంటే ముఖ్యమంత్రులు మారుతున్నారు కాబట్టి ఒక్కసారి అయినా టారిఫ్ పెంచకపోతే బాగుండదు అనే ఉద్దేశ్యంతో గతంలో శ్రీ చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న టైములో శ్రీ జనార్దన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న టైములో అదేవిధంగా శ్రీ విజయభాస్కరరెడ్డిగారు టైములో ఈ టారిఫ్ పెంచకపోతే మా ఉనికి ఉండదనిచెప్పి టారిఫ్ పెంచుతున్నది. ఈ రాష్ట్రంలో సమారు 750 కోట్ల రూపాయలు

అదనంగా ఈ టారిఫ్ ద్వారా ప్రజల మీద అదనపు భారం వేస్తే అదే విధంగా స్లాబ్ సిస్టములో ఇంతకు ముందు 5 శ్లాబ్‌లు ఉండేవి. ఇప్పుడు 7 శ్లాబ్‌లు చేశారు. శ్లాబ్ సిస్టములో గతంలో శ్లాబ్ కంటే తక్కువగా ఉన్నదానికి ఒక రేటు వేసి శ్లాబ్‌కు పైన ఎంతవరకు వినియోగించినా సర్‌ప్లస్ దానికి అధికంగా చార్జీ చేసేవారు. ఈనాడు ఏమాత్రం యూనిట్‌పైన పెరిగినా మొత్తం శ్లాబ్ అంత మీద వేస్తున్నారు. ఈ ప్రభుత్వం చేసిన విధానం అని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. విద్యుచ్ఛక్తికి సంబంధించినంత వరకు మనం కొంత ప్రొడూస్ చేసుకొంటున్నాము. సెంట్రల్ గవర్నమెంటు కొంత ఇస్తుంది. రాష్ట్రం సెంట్రల్ ప్రొపోషన్‌నేటులో ఏవిధంగా ఇస్తుంది అనేటువంటిది ఆలోచనచేసినప్పుడు మనకు రామగుండం నుంచి కేవలం 27 శాతం విద్యుచ్ఛక్తి వస్తుంది. ఈనాడు నైవేలీ కాని కల్పకం కాని అక్కడ వచ్చిన జనరేషన్ అంతా మద్రాసుకు ఇచ్చివేస్తున్న పరిస్థితులలో మనకు ఏమాత్రం ప్రొపోషనేటుగా ఇవ్వలేదు. ఇప్పుడు ఈ కెపాసిటీ పెంచిన తరువాత కొంత ఇవ్వడం జరుగుతున్నది. శ్రీ పి.వి. నరసింహారావుగారు మన రాష్ట్రం నుంచి వెళ్లారు కాబట్టి ప్రొపోషనేటుగా ఇచ్చి దీనిని అవలంబింప చేయాలని ఎందుకంటే రామగుండం నుంచి కేవలం 27 శాతం మాత్రం మే ఇస్తున్నారు. గోవాకుకూడా కరెంటు పోతున్నటువంటి పరిస్థితులలో ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదే విధంగా ఇవాళ జేగూరుపాడు అంటున్నారు. విశాఖపట్టణం అంటున్నారు. అదే విధంగా కాకినాడలో కృష్ణపట్టణం గురించి ఈ యొక్క స్టేషనులు పెడతామని చెప్పి తెలియచేయడం జరిగింది. అయితే జేగూరుపాడుకు ఎక్కడ నుంచి గ్యాస్ తీసుకువస్తున్నారు అనేటటువంటిది తెలియ చేయవలసిన అవసరం ఉంది. విశాఖపట్టణం ఒరిస్సాకోల్ఫీల్డ్ లింకుడు కాకినాడ విషయంలో కృష్ణపట్టణము విషయంలో ఇంతవరకు ఫైనలైజ్ చేయలేదు. ఈ విషయంలో కూడా బొగ్గు ఎక్కడ నుంచి తీసుకువస్తున్నారు? చెప్పాలి? నేను కోరుతున్నాను. అదే విధంగా బాంబే హైవే నుంచి ఒక లైను కావాలని చెప్పి, బొంబాయి హైవే లైను గురించి ఏదైనా చర్యలు తీసుకోవడం జరిగిందా? మనకు గ్యాస్ వస్తుందా? రాదా? కృష్ణా గోదావరి బేసిన్‌లో ఉన్న గ్యాస్ సరిపోతుందా సరైనటువంటి వివరణ రోశయ్యగారు తెలియచేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. మొదట నుంచి హైడల్ పవర్ ఎక్కువ ఇంపార్టెన్సు ఇచ్చాము. తరువాత థర్మల్‌కోసం ఇంపార్టెన్సు ఇస్తున్నాము. ఇవాళ ప్లాంటులోడు తగ్గిపోతున్నది అది ప్రతి ఒక్కరు గమనించవలసిన అవసరం ఉందనిచెప్పి మీద్వారా తెలియచేస్తున్నాను. 1987-88లో 72.6 ఉంటే ఈవేళ ప్లాంటులోడు కెపాసిటీ 658 తగ్గిపోయింది. లోడు తగ్గకుండా చర్యలు తీసుకోవడం ఎప్పటికపుడు మనకు అక్కడ ఏమైనా రిపేరు ఉన్నా సరే లేకపోతే ఎక్కడైనా సరైన రిపేర్లు చేయాలి మోడలనైజేషన్ చేయాలి అనేటటువంటిది విచారించి అక్కడ ఖచ్చితంగా చర్యలు తీసుకొని థర్మల్ ప్లాంటులోడు తగ్గకుండా ప్రయత్నాలు అవసరం అని చెప్పి మనవిచేస్తున్నాను. ఒక మెగావాటుకి ఇవాళ 3 కోట్ల రూపాయల వరకు ఖర్చు అవుతుందని తెలియచేసినారు. అటువంటి ఈ పరిస్థితులలో ఈ యొక్క విద్యుచ్ఛక్తి వాడకంలోకూడా సరైన చర్యలు తీసుకోవాలని ప్రాపగాండ చేయాలని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. విద్యుచ్ఛక్తి వాళ్లు నాకు తెలియచెప్పింది ఏమిటంటే- ఒక మెగావాటు ఆదాచేస్తే రెండు మెగావాట్లు ప్రొడ్యూస్ చేసినట్లు అవుతుందని తెలియచేసినారు. ఇవాళ రోశయ్యగారు 3 సంవత్సరాల

నుంచి మములను నమ్మించడానికి ప్రయత్నం చేశారు కాబట్టి మేము కొత్త వాళ్లం కాబట్టి అందుకోసం తెలుసకొనే ప్రయత్నం అని చెప్పి మీ ద్వారా తెలియచేస్తున్నాను. ఎక్కడైనా సరే నాకు అర్థమెటికల్ కాలిక్యులేషన్లో తప్పు ఉంటే చెపితే సరిచేసుకోడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పి మీద్వారా మనవిచేస్తున్నాను. మెగావాట్ ఇన్‌స్టాలేషన్ కెపాసిటీ తెలుగుదేశం ప్రభుత్వం ఎక్కువగా 173 మెగావాట్లు తీసుకొనివస్తే మీరు కేవలం 134 మెగావాట్లు విద్యుచ్ఛక్తి ఇన్‌స్టాలు చేసినారని అయొక్క విషయంలో తెలుగుదేశం ప్రభుత్వం మిన్న. మీకంటే డెమాక్రసీలో నాకు తెలిసినంతవరకు కంపారిటీవ్ గవర్నమెంటు తప్పిస్తే గవర్నమెంటు అని సాల్యు చేయలేదు కాబట్టి కంపారిటీవ్‌గా ఉన్నదాంట్లో బాగాచేసింది. అయితే రోశయ్యగారు ఒక విషయం చెబుతారు ఎలాటుమెంటు ఎక్కువ అని, ఈ ఎలాటుమెంటు ఏమిటంటే రూపాయి విలువ తగ్గిపోయింది. ఎలాటుమెంటు తప్పిస్తే ఇన్‌స్టాలేషన్ కెపాసిటీ కోసం కాదు అని చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఇవాళ మనం ఇరిగేషన్ గురించి ఆలోచన చేసినా మంత్రులు కనుక చాలా వరకు అలోచిద్దామనే టటువంటి ఆలోచన మీదృష్టికి తీసుకువస్తున్నాను. ముఖ్యంగా ముఖ్యమంత్రుల చేతులలో పోర్టుపోలియో ఉండడంవల్ల చాలా ఫైల్సు చూడవలసి ఉంటుంది కాబట్టి దీని మీద కాన్‌సెంట్రేషన్ చేయలేకపోతున్నారు. గత 3 సంవత్సరాలలో అదే అభిప్రాయాన్ని తెలియచెప్పడం, జరుగుతున్నది, ఈ రోజు ఇరిగేషన్ ప్రాజెక్టులు కంప్లీటు చేయడానికి డబ్బు సుమారు 6 వేల కోట్ల రూపాయలు స్పెచిలుకుకావాలి. ఆన్ గోయింగు ప్రాజెక్టుకు 3,123.60 మనం ఖర్చుచేస్తే ఇవాళ ఖర్చుచేయవలసింది 3,687 కోట్లు రూపాయలు ఉందని చెప్పి అదే విధంగా అనేకమైనటువంటి స్కీమ్స్ గురించి ఆలోచనచేసినప్పుడు సుమారు 6 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలి అటువంటి పరిస్థితులలో నాకు తెలిసినంతవరకు ముఖ్యంగా ఇరిగేషన్‌లో సుమారు 21 పథకాలకు 501 కోట్ల రూపాయలు అవసరం ఉంటే మనం ఇంతవరకు 217 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము 283 కోట్ల రూపాయలు ఇంకా ఖర్చు పెట్టాలి ఈ యొక్క మేజర్ ఇరిగేషన్‌కు 310 కోట్ల రూపాయలు అయితే మీడియం ఇరిగేషనకు 25 కోట్ల రూపాయలు అంటే సుమారు 10 శాతం కేటాయించారు. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచించాలి. ఈ ఆలోచన ఏమిటంటే గతంలో విద్యుచ్ఛక్తి బోర్డు దగ్గర ఫండ్సు లేనప్పుడు ఎలక్ట్రికల్ డిబెంచర్సు ఆ రోజు ఫ్లోట్‌చేసి చాలా వరకు డబ్బు కలెక్టుచేశారు. డబ్బుకలక్టు చేసినప్పుడు విద్యుచ్ఛక్తికి కావలసిన బాండ్సు కాని . వాళ్లు చాలా ప్రొక్యూర్ చేయడం జరిగింది. ఖర్చు పెట్టినదని అవగాహన చేసుకోడానికి ప్రయత్నంచేద్దాము. 1990-91లో ఎలాట్‌మెంటు 350 కోట్లు చేస్తే ఖర్చు చేసినది 297 కోట్లు, 1991-92లో 347 కోట్లు ఎలాట్‌చేస్తే 216 కోట్లు రూపాయలు ఖర్చు పెట్టాము. 1992-93లో 453 కోట్లు రూపాయలు ఎలాట్‌చేస్తే 300 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. ఇవాళ 537 కోట్లు రూపాయలు పెట్టినా సరే అది పూర్తిగా ఖర్చుపెట్టడం సత్యదూరం అని చెప్పి, మన లక్ష్యం ప్రతి సంవత్సరం ఇరిగేషన్‌కు ఇస్తామనే ఉద్దేశ్యంతో ప్రయత్నలు చేసినా కేవలం 15 వేలు 10 వేలు మాత్రమే మనం ఇరిగేషన్‌కు ఇవ్వడం జరుగుతున్నది. అందుకోసం నేను కోరేది ఏమిటంటే ఇవాళ ఇరిగేషన్ కోసం బాండ్సు ఇవ్వడమో లేకపోతే ఇరిగేషన్ ప్రాజెక్టులు అన్ని పెండింగులో ఉన్నాయి. వరల్డు బ్యాంకును అప్రోచ్ అయి అప్పుచేయవలసిన అవసరం ఈ పెండింగు ప్రాజెక్టులగురించి ఆలోచన చేయాలి, శ్రీ పి.వి. నరసింహారావు ప్రధానమంత్రి అయిన

తరువాత విశాఖపట్నంలో కూడా చెప్పినారు దీని గురించి నేను ప్రయత్నం చేస్తానని చెప్పి అదే విధంగా స్టేటు లెవెల్ టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ 21-3-92లో వేయడం జరిగింది కాని వివిధ పెండింగు ప్రాజెక్టులు గురించి మనం ఎటువంటి చర్యలుకూడా తీసుకోలేదు అందుకోసం ఈపెండింగు ప్రాజెక్టుగురించి వెనువెంటనే చర్యలు తీసుకోనే ప్రయత్నం చేస్తే తప్ప ఏమీ జరగదు అని చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. గతంలో శ్రీ జనార్ధనరెడ్డి గారు, నేను, మీడియం ఇరిగేషన్ మంత్రిగారు అనేక ఫంక్షన్లలో శ్రీకాకుళం జిల్లాలో జరిగినప్పుడు వెళ్ళాము. ఆయాన సాధారణంగా ఒక మాట చెప్పారు ఆ మాట ఏమిటంటే తమది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని చెప్పి, జనార్ధనరెడ్డిగారు చెప్పారు శ్రీ పి.వి. నరసింహారావుగారితో మాట్లాడాను ఈ పెండింగు ప్రాజెక్టు క్లియర్ అవుతాయి అనేటటువంటి విషయం కూడా తెలియచెప్పడం జరిగింది. సా. ఇన్ని సార్లు చెప్పినప్పటికీ క్లియరెన్సు రాలేదన్నప్పుడు, ముఖ్యమంత్రులు శ్రద్ధ 5.10 తీసుకున్నప్పటికీ, ప్రధాన మంత్రి గారు శ్రద్ధ తీసుకోకపోవడం వల్ల యీపెండింగ్ ప్రాజెక్టులకు క్లియరెన్సు రావడం లేదనే అనుమానం తెలుగు ప్రజానీకములో కలుగుతున్నది. అందుకని ముఖ్యమంత్రిగారు పెండింగ్ ప్రాజెక్టుల గురించి స్పీడప్ చేయాలి. గట్టిగా ప్రయత్నం చేసినప్పుడు అక్కడి నుండి క్లియరెన్సు రాలేదని చెబితే ఖచ్చితముగా ముఖ్యమంత్రిగారికి ఆసక్తి వుంది, గాని ప్రధాన మంత్రి గారికి ఆసక్తి లేదనే అభిప్రాయం కలుగుతుంది. అటువంటి అభిప్రాయం కలగకుండా పెండింగ్ ప్రాజెక్టుల గురించి చర్య తీసుకుంటే వరల్డ్ బ్యాంకు నుండి నిదులు తెచ్చుకోడానికి అవకాశం వుంటుంది.

ముఖ్యంగా నేను మూడు ప్రాజెక్టుల గురించి మాట్లాడాలనుకుంటున్నాను. మనము నాగార్జునసాగరు ప్రాజెక్టును 1955లో ప్రారంభించాము. సుమారు 40 ఏండ్లు అవుతున్నది. ఈ నాటికి కూడ ఇంకా 4 వేల 700 హెక్టార్లకు నీరు యివ్వవలసి వుంది. 40 ఏండ్లు అయినా ఎందుకు ఇంకా నీరు యివ్వలేక పోతున్నామనేది ఆలోచించుకోవాలి. అక్కడక్కడ గండ్లు పడడం వల్ల, లీకేజెస్ వుండడం వల్ల అనుకున్నంత ఆయకట్టుకు నీరు యిచ్చే పరిస్థితి లేదు. అందుకని ఖచ్చితంగా ప్రాజెక్టులను పూర్తి చేయడానికి సైంటిఫిక్ ఎప్రోచ్ ఏమిటీ అనేది ఆలోచన చేయాలి. ఏ విధంగా ప్రజానీకానికి అందించాలనే శ్రద్ధాసక్తులతో ప్రభుత్వం వ్యవహరించవలసిన అవసరం వుంది. ఎందుకంటే యీనాడు అనేక ప్రాజెక్టులు అనుకున్న విధంగా రావడం లేదు, వచ్చినా అనుకున్న విధంగా ఆయకట్టుకు నీటిని సప్లయి చేయడం లేదు. ఉదాహరణకు నిజంసాగరు ప్రాజెక్టు తీసుకోండి. దాని లైఫ్ వంద సంవత్సరాలు వుంటుందనుకున్నాము. కాని 40, 50 సంవత్సరాలకే రిపేర్లు వచ్చాయి, దానిని సరైన విధంగా ఎటెండు కానందున ఆయకట్టు దెబ్బ తినిపోయింది. అందుకని ప్రాజెక్టుల విషయములో ఎటువంటి శ్రద్ధ తీసుకోవాలనే దాని గురించి ప్రభుత్వం ఆలోచన చేయాలి పోతే పోలవరము ప్రాజెక్టు చాలా ముఖ్యమైనది. ఎందుకంటే, శ్రీశైలం రైటు, లెఫ్టు కెనాల్స్, నాగార్జునసాగర్, తెలుగు గంగ, గాలేరు, భీమా లాంటివి అన్ని కృష్ణా జలాల మీద ఆధారపడి వున్నవి. 20వ శతాబ్దం ఆఖరుకు వస్తే, తెలుగు గంగ విషయములో కర్నాటకతో వివాదం వచ్చే ప్రమాదం వుంది. అందుకని యివాళ కృష్ణా జలాలను స్టెబిలైజ్ చేసుకోవలసిన అవసరం వుంది. దాని కొరకు

గోదావరి నుండి నీరు తెచ్చుకోవలసిన అవసరం వుంది. గోదావరి నీరు కృష్ణా నదిలోకి రావాలంటే పోలవరం ప్రాజక్టు పూర్తి కావాలి. అందుకని దాని కొరకు శ్రద్ధ వహించాలి. అక్కడ నుండి నీరువచ్చి కృష్ణా జలాలు స్టబిలైజ్ కావాలంటే దానిని పూర్తి చేయడానికి మూడు వేల కోట్ల రూపాయలు కావాలి. ప్రధానమంత్రిగారు యీ రాష్ట్రానికి చెందిన వారు. దీనిని వారు జాతీయ ప్రాజక్టుగా డిక్లేరు చేసి – ఆ ప్రాజక్టును – పూర్తిచేయడానికి ప్రయత్నం చేసినప్పుడే కృష్ణా జలాల స్టబిలైజేషను జరుగుతుంది. 2 లక్షల 90 వేల హెక్టార్ల భూమిని సాగులోకి తేసుకురావడానికి కూడ యీ పోలవరం ప్రాజక్టు వుపయోగపడుతుంది. మా కోస్టల్ ప్రాంతానికి చెందిన శాసన సభ్యులందరు ముఖ్యమంత్రిగారిని కలిసి చెప్పడం జరిగింది. ఖచ్చితమైన చర్చ తీసుకొని జాతీయ ప్రాజక్టుగా తేసుకోడానికి ప్రయత్నం చేయాలని మంత్రిగారికి తెలియజేసుకుంటున్నాను. దానివల్ల 720 మె.వా. విద్యుచ్ఛక్తి రావడానికి కూడ వీలుంది.

ఇకపోతే మాకు సంబంధించినంతవరకు వంశధార ప్రాజక్టుకు కేవలం 3 కోట్ల రూపాయలను ఫస్ట స్టేజిలో ఎలాట్ చేశారు. సెకండ్ ఫేజులో 78.60 లక్షలు ఎలాట్ చేశారు. పిటిషన్ కమిటీకి వచ్చిన ఒక సీనియర్ ఆఫీసరుకు నేను చెప్పాను – వంశధార ప్రాజక్టుకు మూడు కోట్లు యిచ్చినప్పుడు 150 లక్షలు అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్ క్రింద పోతుందని చెప్పాను. నిజంగా అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్ క్రింద 50 పర్సంటు పోతుందన్నారు. అందుకని నేను గట్టిగా చెబుతున్నాను. ఇవాళ మీరు యిచ్చే మూడు కోట్ల రూపాయాలలో కోటిన్నర అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్ అవుతుందని చెబుతున్నాను. పోతే ఓవర్‌హెడ్ ఛానల్‌కు కొంత ఎలాట్‌మెంటు యిస్తామని అప్పటి ముఖ్యమంత్రి అయిన శ్రీ జనార్ధనరెడ్డిగారు శ్రీకాకుళం వచ్చినప్పుడు చెప్పారు. లింక్ కెనాల్‌కు యిస్తామని చెప్పారు. ఆ లింక్ కెనాల్ గురించి జిల్లా పరిషత్తు మీటింగులో చెప్పినప్పుడు, ఆఫీసర్సు దానిని ఎగ్జిక్యూట్ చేయలేదంటే, ముఖ్యమంత్రిగారు ఆర్డరు వేయలేదు ఆఫీసర్సు చేయ లేదు అని చెప్పాలి. వంశధార సెకండ్ ఫజ్ క్రింద 78.60 లక్షలు కెటాయించారు. ఈ మొత్తం చాలా తక్కువ. దాని గురించి ఎన్.టి. రామారావు గారు ఆనాడు రాజీవ్ గాంధీగారు క్లియరెన్సు యిస్తామని అన్నారని చెప్పారు. మళ్లీ లేదని తెలిసింది. 10-6-92 నాడు భువనేశ్వర్‌లో ఒరిస్సా ముఖ్యమంత్రి గారితో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారు మాట్లాడడం జరిగింది. ఇంతవరకు క్లియరెన్సు యివ్వలేదని తెలియజేశారు, శ్రీకాకుళములో చాలా మంది క్లియరెన్సు వచ్చిందనుకున్నారు. కాని ఇరిగేషను మినిస్టరు గారు క్లియరెన్సు యివ్వలేదని చెప్పారు. దాని గురించి శ్రద్ధ తీసుకోవాలి. ముఖ్యంగా యీనాడు పులిచింతల ప్రాజక్టును కూడ ప్రభుత్వం చేపట్టాలి. దాని గురించి చాలా మంది డిమాండు చేస్తున్నారు, అందుకని ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ వహించాలి. ముఖ్యంగా నేను ఇరిగేషను డిపార్టుమెంటుకు సంబంధించి కొన్ని సలహాలు ఇవ్వదలచు కున్నాను. బడ్జెటులో ఫలానా ప్రాజెక్టుకు యింత అని ఎలాట్‌మెంటు యిస్తున్నారు. కాని యాక్చువల్‌గా ప్రాజక్టుపైన ఎంత ఖర్చు పెడుతారనేది చెప్పడం లేదు. అందుకని బడ్జెటులో; అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్ యింత అవుతుందని స్పష్టంగా సెపరేట్‌గా ఫిగర్సు యివ్వాలని కోరుతున్నాను. ఎందుకంటే వంశదారకు మూడు కోట్లు అని చూపించి

అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్ క్రింద కోట్లిన్నర ఖర్చు పెడితే ప్రయోజనం వుండదు. పని కొరకు యిచ్చిన ఎలాట్‌మెంటు యింత అని చూపిస్తే ఒక అవగాహన వుండి ఫండ్సు ఖర్చు పెట్టే విధానములో మార్పు వస్తుంది. ఈ విధానము కొన్ని రాష్ట్రాలలో వుంది. వారి బడ్జెటులో అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్‌ను వేరుగా చూపిస్తున్నారు. మన ప్రభుత్వం కూడ అదే విధానం పాటించాలని కోరుతున్నాను.

ఇకపోతే మైనరు యిరిగేషను డిపార్టుమెంటుకు యివాళ వంద కోట్లు యిచ్చారు. గత మూడు సంవత్సరాలలో 11020 చెరువులు దెబ్బ తిన్నవి. వాటి రిపేర్సు గురించి శ్రద్ధ తీసుకోవాలి. పంచాయతీ రాజ్ క్రింద కొన్ని చెరువులు వున్నవి, ఇరిగేషను డిపార్టుమెంటు క్రింద కొన్ని చెరువులు వున్నవి. ఈ చెరువులు త్రవ్వే దానిలో చాలా అక్రమాలు జరుగుతున్నాయి. అందుకని మైనర్ యిరిగేషను మినిస్టరు గారు శ్రద్ధ తీసుకొని అవి సక్రమంగా జరిగేట్లు చేయాలని కోరుతున్నాను.

పోతే ఎ.పి.ఎస్.ఐ.డి.సి. స్కీమ్సును గతములో ప్రభుత్వమే భరించేది; తరువాత రైతుల నుండి కంట్రిబ్యూషను కావాలనేది పెట్టారు. మొత్తం ఎక్స్‌పెండిచరు ప్రభుత్వం భరించిన తరువాత రైతుల నుండి వారు పెట్టుకున్న హార్స్ పవర్ పంపుసెట్‌ను బట్టి ఎకరాకు యింత అని కలక్టుచేస్తే బాగుంటుంది. రైతుల నుండి కంట్రిబ్యూషను అంటే కష్టంగా వుంటుంది. అందుకని ఎకరాకు యింత అని మార్పు చేయాలి – ప్రభుత్వం మొత్తం భరించిన తరువాత వారి నుండి వసూలు చేయాలి.

ఇక గ్రౌండు వాటరు చాలా ముఖ్యమైనది. ప్రతిభా భారతి గారి నియోజకవర్గంలో గ్రౌండు వాటరు ఎక్కువగా వుంది. ఆ డిపార్టుమెంటు వచ్చిన తరువాత పని బాగానే జరుగుతున్నది. అయితే యింకా సాఫిస్టికేటెడ్ మిషనరీని పెట్టి గ్రౌండు వాటరును బయటకు తీసుకురావడానికి ప్రయత్నం చేయాలి. మాకు కూడ ఒక రీజినల్ డైరక్టరు ఆఫీసును యివ్వాలని కోరుతున్నాను. మైనరు యిరిగేషను కొరకు ఏ విధంగా అయితే వంద కోట్లు యిస్తున్నారో, అదే విధంగా మీడియం ఇరిగేషన్ కొరకు ఇవ్వాలి, మీడియం యిరిగేషనుకు సంబంధించి నంతవరకు 283 కోట్లు అయితే సరిపోతాయి కాబట్టి సంవత్సరానికి వంద కోట్లు యిస్తే మూడు సంవత్సరాలలో పూర్తి చేయడానికి వీలుంటుంది. అట్లా చేస్తే బాగుటుంది. అవి మెట్ట ప్రాంతాలకు చాలా వుపయోగపడుతాయి.

అధ్యక్షా, మీరు యిచ్చిన టైములో నా ఉపన్యాసాన్ని పూర్తి చేయాలన్నారు గాబట్టి అదే విధంగా మీరు యిచ్చిన టైములోనే పూర్తి చేశాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టరు స్పీకరు:– ఇచ్చిన టైములో పూర్తి చేసినందుకు మీకు థ్యాంక్స్.

—. శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, మాట్లాడినటువంటి అనేకమంది గౌరవనీయులైన
20 సభ్యులు ఎక్కువగా ఇరిగేషను మీద మాట్లాడుతూ ఉంటే మధ్యలో నాకు విచారం కలుగుతూ ఉండేది. పవర్‌ను గురించి ఏమైనా సలహాలు వారు చెప్పలేదే అని అనుకున్నాను కానీ ఇద్దరు ముగ్గురు సభ్యులు చెప్పారు. వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మిగిలినవారికి కూడా కృతజ్ఞతలు చెబుతున్నాను. వారు చెప్పకపోవడాన్ని బట్టి అర్థం ఏమి అవుతున్నదంటే – పవర్ పరిస్థితిని గురించి వారు చెప్పవలసిన సలహా ఏమీ లేదు, ఎలక్ట్రిసిటీ బోర్డు సవ్యంగా పని చేస్తున్నదనే మాట వారు చెప్పకుండానే అర్థం అవుతున్నది. వీటిలో ప్రధానమైనటువంటివి – విద్యుదుత్పాదన, విద్యుత్ సరఫరా అనేది ఏ సమాజానికి అయినా చాలా అవసరం. మన రాష్ట్ర ప్రగతి, మన దేశ ప్రగతి విద్యుదుత్పాదన మీద, సరఫరా మీద ఆధారపడి ఉందని అంటే ఏమాత్రం తప్పు లేదు. విద్యుదుత్పాదన పట్ల, కావలసినటు వంటి వారికి సరఫరా చేసే సందర్భంలో అలక్ష్యం చేస్తే రాష్ట్ర ప్రగతి చక్రాలు వెనుకకు తిరుగుతాయని నమ్మేవారిలో నేను కూడా ఒకడిని. శ్రీ అప్పల సూర్యనారాయణగారు చాలా చక్కగా చెప్పారు. బాగా చేయాలని చెప్పారు, సంతోషం. వారు ఒక మాట అన్నారు. తెలుగు దేశం ప్రభుత్వం హయాములో చాలా అభివృద్ధి జరిగింది కాని మీరు వచ్చి 3 సంవత్సరాలు అయింది కదా ఏమి జరిగిందనే మాట అన్నారు. వారు ఒక మాట మరచిపోతే కష్టం. వాదనకోసం నేను ప్రతివాదన చెప్పడం లేదు. ఒక భవనం కట్టడానికి పునాదులు త్రవ్వడం దగ్గరనుంచి కాంక్రీటు వేయడం దగ్గరనుంచి నిర్మాణం పని అవుతుంది. పైన టాప్ వేసిన తరువాత ఏ కారణంవల్ల అయినా ఆ భవనాన్ని పూర్తి చేసే పని సూర్యనారాయణ గారికో, తెలుగు దేశానికో వస్తే దానికి సున్నం కొట్టి మేము ఈ భవనాన్ని వేశామని అంటే ఎంత సబబుగా ఉంటుందో చెప్పండి. దయచేసి ఆలోచన చేయండి మీ హయాములో ఏ నూతనమైనటువంటి ప్రాజెక్టును గురించి పట్టుమని మీరు ప్రయత్నం చేసి సాధించారో చెప్పండి.

శ్రీ కె. విద్యాధర రావు:– వారి ప్రభుత్వం కేంద్రంలో ఉండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పవర్ ప్రాజెక్టులను ఎన్ని క్లియర్ చేసారు ? అవి రాకుండా చేయడానికి వీరు ఎంత కృషి చేసారు అనేది కూడా చెబితే బాగుంటుంది ఈ వేళ మీరు ఏమైనా కొత్త ప్రాజెక్టులు ప్రతిపాదించారా ? మేము ప్రతిపాదించినవి మినహా.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, వీరికి బ్రహ్మాండమైన ఎలిబి ఒకటి దొరికింది. మాట్లాడితే ఢిల్లీలో మీ ప్రభుత్వం ఉంది. మాకు అడ్డం వచ్చారు, మాకు ఇవ్వలేదు అని అంటారు. మీరు ఏమైనా సరైన ప్రతిపాదన చేస్తే – నేను ఒక మాట చెబుతున్నాను. 1978లో ఈ రాష్ట్రంలో కాంగ్రెస్–ఐ ప్రభుత్వం ఏర్పడినప్పుడు దయచేసి కేంద్రంలో ఎవరు ఉన్నారో గుర్తు ఉంచుకోండి. కాంగ్రెసేతర ప్రభుత్వం ఉంది, వారితో ఒక్కసారి కూడా వివాద పడలేదు, మేము వారిపైన ఆరోపణ చేయలేదు.

శ్రీ కె. విద్యాధర రావు:– అదే మేడం గాంధీగారికి, రాజీవ్ గాంధీగారికి, జనతాపార్టీ గవర్నమెంటుకు తేడా. అది రైతుల పార్టీ.

శ్రీ కె. రోశయ్య:– మాది అంతా ఒక సంస్కృతి. తెలుగు దేశం సంస్కృతి ఏమిటంటే అడటం చేతకాక మద్దెల ఓడ అని రోజూ కేకలు వేయడం తప్ప....

శ్రీ కె. విద్యాధర రావు:– అధ్యక్షా, వారికి వాక్ స్వాతంత్ర్యం ఉంది. కనుక చెప్పమనండి ఏ ప్రాజక్టులు క్లియర్ చేసారో?

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:– తెలుగు దేశం సంస్కృతి, కాంగ్రెస్ సంస్కృతి మధ్యలో కరంటు కొట్టుకొనిపోయే ప్రమాదం ఉంది. కనుక దయచేసి అది చెప్పండి.

శ్రీ కె. రోశయ్య:– శ్రీ రాఘవ రెడ్డిగారూ, మేమిద్దరం ఏమి వివాద పడ్డా మేపట్ల మర్యాదగా ఉంటాము, మీ చేతిలోని కర్ర లాగివేయం. అధ్యక్షా, పవర్‌కు తగినటువంటి ప్రాధాన్యత ఇవ్వాలనే మాట నేను మనవిచేస్తున్నాను. కేటాయింపులు సరిగా ఉండాలి, కేటాయించిన మొత్తాలు ఖర్చు పెట్టాలనే మాట నేను పదేపదే వారికి గుర్తు చేస్తున్నాను. 1983 నుంచి 1990 వరకు వారు కెటాయించిన కేటాయింపులు చూడండి. నేను వారి అంకెలు వారికి చదివి వినిపించడానికి ప్రయత్నం చేస్తున్నాను. 1983–84లో స్టేట్ బడ్జెటరీ సపోర్టు కాని ఇంటర్నల్ రిసోర్సెస్ కాని అన్నీ కలిపి వారు ప్రపోజు చేసింది 176 కోట్లు. కాని సంవత్సరాంతానికి 169 కోట్లు ఖర్చు పెట్టారు అంటే 7 కోట్లు ఖర్చు చేయడంలో తగ్గింది. మీ శ్రద్ధ గురించి చెబుతున్నాను. పవర్ సెక్టారులో మనం చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నాము. కనుక ప్లాన్ ఎలొకేషను ఆ సంవత్సరం ప్రారంభంలో మనం ఉద్దేశించిన దానికన్నా హెచ్చు మొత్తాలు పెట్టాలనేదానిలో నా ఆకాంక్ష. 1984–85లో మూస్తే 245 కోట్లు ఖర్చు చేయాలని ఆదేశించారు ఒక సంవత్సరం పెరిగింది కనుక ఖర్చుకు వచ్చెసరికి 193 కోట్లు ఖర్చు చేసారు. అనాడు 1985–86లో 256 కోట్లు ఖర్చు పెట్టాలని అనుకున్నారు కాని 212 కోట్లు ఖర్చు పెట్టారు. దీనిలో మీకు పట్టుదల లేదు, శ్రద్ధ లేదనె మాట మనవిచేస్తున్నాను. మీకు ఇష్టం లేదని చెప్పడం లేదు. ఒకరికి తీపి మీద, ఇంకొకరికి కారంమీద, ఇంకొకరికి పులుపు మీద రుచి ఉంటుంది. జిహ్వాకు ఒక రుచి ఉంటుంది. అలాగే ప్రభుత్వాలకు – కాంగ్రెస్ ప్రభుత్వాలకు ఉన్నటువంటి శ్రద్ధ ఏ కార్యక్రమాల పట్ల ఏమిటి అనేది ఒక రకంగా ఉంటుంది. మీకు ఉన్నటువంటి శ్రద్ధ, మీకు ఉన్నటువంటి కార్యక్రమాలు రకరకాలుగా ఉంటాయి. మా రోజులలో అయితే ఏ నెహ్రూ పార్కు అనో, గాంధీ పార్కు అనో అనే వారం వారు అట్లాగ కాదు. వారి స్టయిలే వేరు. శ్రీ నందమూరి తారక రామ సముద్రతీర జలచర ఫల పుష్ప విహారి. – ఏమిటో పెట్టారు. గోడవాల లేదు. అది వారి మోజు. (ఇంటరప్షన్) అధ్యక్షా, ఇదేమే ధర్మమండి. అంతా మాట్లాడుతున్నప్పుడు నేను సయిలెంటుగా కూర్చున్నాను. నేను అసలు ప్రారంభించకుండానే [illegible] ఉదాహరణకే ఇలాగ లేస్తే రెండవ ఉదహారణ చెబితే ఏమి అవుతారు? అధ్యక్షా, ఒక్కొక్కరికి ఒ[illegible]నటు వంటి ఆలోచన

ఉంటుంది, శ్రద్ధ ఉంటుంది. అంతకన్నా నేనుఏమీ చెప్పడం లేదు. 1990-91లో తమరు చూడండి. 1990-91 దగ్గరనుంచి ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యుదుత్పాదన కోసం తగు శ్రద్ధతో కార్యక్రమాలు తీసుకొంటున్నదని మరీమరీ మనవి చేస్తున్నాను. 1990-91లో 530 కోట్ల రూపాయలు ప్రొవైడ్ చెయడం జరిగింది. 1991-92లో 648 కోట్ల 69 లక్షలు ప్రొవైడ్ చెయడం జరిగింది. ఎలక్ట్రిసిటీ బోర్డు ప్లస్ బడ్జెటరీ సపోర్టు అంతా కలిసి 1992-93లో 839 కోట్ల 61 లక్షలు ప్రొవైడ్ చెయడం జరిగింది. 1993-94 వచ్చేసరికి నేను మొన్న కూడా చెప్పాను. ఎలక్ట్రిసిటీ బోర్డు ఇంటర్నల్ రిసోర్సెస్ కాని ఇతరత్రా తీసుకొని వచ్చింది కాని బడ్జెటరీ సపోర్టు కాని - 917 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడానికి ప్రతిపాదిస్తున్నాము. దీనిని బట్టి నేను మనవిచేయాలని ప్రయత్నం చేస్తున్నది వక్కటే. ఎలక్ట్రిసిటీకి హెచ్చు మొత్తం కేటాయించాలి. అది అవసరం. నోటి మాటలలో కాకుండా అలోచనకూడ తగు మొత్తాల డబ్బు ఇచ్చేదానికి ప్రయత్నం చేస్తున్నామనే మాట మనవిచేస్తున్నాను. 1993-94లో నేను డిమాండ్సు ప్రతిపాదించేప్పుడు చెప్పాను. 820 మెగావాట్లను ఈ వార్షిక సంవత్సరంలో అదనంగా మన జనరేషనుకు కలుపుకుంటామనే మాట చెప్పాను. 1992-93లో యాజ్ ఆన్ డేట్ లెక్కవేస్తే 5080 మెగావాట్లు ఉంది. స్టేట్ సెక్టారులో 4228 మెగావాట్లు, సెంటర్‌నుంచి మనకు వస్తున్నటువంటి షేరు 852 మెగావాట్లు కలిపితే మొత్తం 5080 మెగావాట్లు వస్తున్నది. ఇది కాకుండా 1993-94లో 820 మెగావాట్లు అదనంగా జనరేషనుకు తోడు అవుతుంది అనే మాట మనవిచేస్తున్నాను. రాయలసీమ స్టేజ్ 1లో రెండు జనరేటింగు సెట్సు ఉన్నాయి. ఒక్కొక్కదాని కెపాసిటి 210 అంటే 420 మెగావాట్లు 1993-94 వార్షిక సంవత్సరంలో మన జనరేషనుకు కలుస్తాయనే మాట మనవిచేస్తున్నాను. విజయవాడ థర్మల్ పవర్ స్టేషను స్టేజ్ 3లో ఒక సెట్ మాత్రమే 1993-94లో వస్తుంది.రెండవ సెట్ తర్వుస్టేజ్‌లో 1994-95లో వస్తుంది. ఈ ఒక్క సెట్ 210 మెగావాట్లు ఇస్తుంది. అప్పర్ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీములో ఫేజ్ 2 లో రెండు జనరెటింగు సెట్సు ఉన్నాయి. అవి 60 మెగావాట్లు కెపాసిటీ కలిగినవి. అంటే 120 మెగావాట్లు మొత్తంగా కలుస్తుంది. పెన్నా అహోబిలం హైడ్రో ఎలక్ట్రిక్ స్టేషనులో 2 × 10 = 20 మెగావాట్లు వస్తుంది. మిని హైడల్ ఒక మూడు, విండ్ ఫారం ఎట్ రామగిరి 2 కలిపితే 275, అదీకాకుండా సెంట్రల్ సెక్టారునుంచి నైవేళి స్టేజి 6లో వచ్చే వేరు 45 మెగావాట్లు కలుస్తుంది. 1993-94లో 820 మెగావాట్లు అదనంగా మనకు కలుస్తుందనే మాట నేను మనవిచేస్తున్నాను. అయితే 820 మెగావాట్స్ చాలదని తెలుసు. కాంట్లవేటింగు ఆఫ్ ప్రాజెక్టుల్సు, అనేకమైన ఆలోచనలు చేస్తున్నాము. ఆలోచన చేస్తే - తెల్లవారేసరికి వస్తుందనో, జనవరిలో వస్తుందనో చెప్పడానికి నేను సిద్ధంగా లేను, పట్టుదలతో, ప్రభుత్వము, ప్రభుత్వముతో పాటు మీ అందరు కూడా రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అందరూ సహకరించిననాడు మనం చేయగలుగుతాము వైజాగులో 1000 మెగావాట్స్ దాని గురించి ప్లాను చేస్తున్నాను. దీని విషయంలో ఎగ్రిమెంటు ...ం, అది ఫైనల్ స్టేజెస్‌లో ఉన్నవి. చిటికెలు వేసి చెప్పేదానికి చిటికలో అయిపోతు... చెప్పేదానికి సిద్ధముగా లేను. తెలుగుదేశం ప్రభుత్వము హయాములో నాగ... ఆలోచన చేశారు. వారి ఆలోచన కూడా ఉంది. ఈ మూడు ఏండ్లలో దీనికి ... యిచ్చి సాధ్యమైనంత త్వరలో పరిష్కారము కనుగొని కోల్ లింకేజ్ కూడా తీసుకుని రావడం జరిగింది.

శ్రీ సి. నర్సిరెడ్డి:- మీరు విద్యుత్ ఉత్పత్తి పెంచడానికి దాని సామర్థ్యము పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారు - బాగానే ఉంది. మన రాష్ట్ర అవసరాలకు తగినంతగా కావలసినటువంటి యూనిట్స్‌ను సంపాదించడానికి, అవసరములు తీర్చడానికి మీరు ఎప్పటికి నేరుకోగలుగుతారు. అవసరాలను తీర్చ గలిగినటువంటి సామర్ధ్యానికి ఎప్పుడు నేరుకోగలుగుతారు ? అది ఏమైనా చెబుతారా ?

శ్రీ కె. రోశయ్య:- కొంచము ఓపిక పట్టండి. కొత్తగూడెంలో పురాతనమైన యూనిట్స్ ఉన్నాయి. తెలంగాణాలో చాలా కాలం నుంచి పని చేస్తున్నాయి. 4 స్టేజెస్‌లో ఉన్నాయి. లైఫ్ ఎక్స్‌టెన్షను గురించి కేంద్ర ప్రభుత్వము ద్వారా జపనీస్ టెక్నికల్స్‌కు పంపాము. జపాన్ రిప్రజెంటేటివ్స్‌తో మాట్లాడుతున్నాము. అతి త్వరలో ఫైనలైజ్ అవుతుంది. 90 కోట్ల రూపాయంలో అక్కడ యూనిట్స్‌ను లైఫ్ ఎక్స్‌టెన్షన్ చేస్తాము. జనరేషను బాగా ఉంటుంది. కొత్తగూడెంలో ఉన్న 5 యూనిట్స్‌కు 500 మెగావాట్స్ గురించి ప్రయత్నం చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వము బొగ్గు సరఫరా విషయంలో సూత్రప్రాయంగా అంగీకరించింది. దీనికి రిటన్‌గా త్వరలో వస్తుంది. యిటీవల కేంద్ర ప్రభుత్వ స్థాయిలో సమావేశం జరిగితే ఎలక్ట్రిసిటీ బోర్డు ఛైర్మను, ప్రిన్సిపల్ శక్రటరి, తదితర అధికారులు పార్టిసిపేట్ చేశారు. బొగ్గు సరఫరా విషయంలో అంగీకరించారని చెప్పారు. బహాశా అతిత్వరలోనే వస్తుందనే ఆలోచన చేస్తున్నాము. రామగుండం వద్ద 250 మెగావాట్స్ యూనిట్స్ రెండు మొత్తం 500 మెగావాట్స్ విస్తరణ ప్రాజెక్టు తీసుకోబోతున్నాము. ఆ ప్రాంతములోనే బొగ్గు లభ్యమవుతుంది. యిప్పుడు 60 మెగావాట్స్ వస్తున్నది. దీని గురించి బొగ్గు అడగడం జరిగింది. లింకేజ్‌వస్తే అతి త్వరలోనే నిర్ణయం తీసుకుని పని చేస్తుంది. కృష్ణపట్నం విషయంలో—

శ్రీ కె. విద్యాధరరావు:- ఎలక్ట్రిసిటీ బోర్డుకు సంబంధించా ? ....

శ్రీ కె. రోశయ్య:- స్టేట్ సెక్టారు గురించి చెబుతున్నాను. నెల్లూరులోని కృష్ణపట్నంవద్ద 1000 మెగావాట్స్‌తో యూనిటీగురించి చాలాకాలం నుంచి ఆలోచనచేస్తూ ఉన్నాము. దీనితో పాటుగా పోర్టు డెవలప్ కావాలన్నారు. పోర్టు డెవలప్ చేసే విషయంలోనూ, దీని విషయంలోనూ గట్టి ఆలోచన చేస్తున్నాము. కొన్ని రక రకాలుగా చెబుతున్నారు, నిపుణులైన శాస్త్రజ్ఞులు. అమెరికాలాంటి సంపన్న దేశములో బొగ్గు నిక్షేపాలు బాగా ఉన్నప్పటికీ— వారు యితర దేశాల నుంచి దిగుమతి చేసుకోవడం జరుగుతున్నది. ఈ విషయం విజ్ఞులకు తెలుసు. బొగ్గు గాని, గ్యాస్ గాని పరిమితమైన ఖనిజ సంపద విషయంలో భవిష్యత్తులో యితరుల మీద ఆధారపడకుండా కొంత వాడుకుంటు కొంత యితర దేశాల నుంచి తెప్పించుకుంటే సక్రమంగా ఉంటుందేమోనని సూత్రప్రాయంగా పరశీలన జరుగుతూందని మనవిచేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వము ప్రవేశ పెట్టిన 1993-94 సంవత్సరానికి గాను బడ్జెట్‌లో ఎలక్ట్రిసిటీ రంగానికి ఆదరమైన కేటాయింపులు పెట్టడం, ప్రయివేటుపరంగా పెట్టడానికి అనేక సంస్థలకు యివ్వడం జరిగింది. బొగ్గు

విషయంలో కన్సమ్స్ డ్యూటీ కేంద్ర ప్రభుత్వము తగ్గించడం జరిగింది. కృష్ణపట్టణం విషయంలో దిగుమతి చేసుకున్న బొగ్గుతోనా, భారతదేశంలో ఉన్న బొగ్గుతోనా అనే ఏ రకంగా నడిపామా అని అనుకుంటున్నాము. ముద్దనూరు స్టేజ్ 2 విషయంలో సెంట్రల్ అథారిటీ వారికి క్లియరెన్సు, బొగ్గును యివ్వమని అడుగుతున్నాము. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్ మీద 6 సెట్స్ అంటే 150 యూనిట్స్ చొప్పున 900 మెగావాట్స్ గురించి ఆలోచన చేస్తున్నాము. 1996, 1997 సంవత్సరాలకు 300 మెగావాట్స్ గల రెండు యూనిట్స్ జనరేట్ అయ్యే అవకాశం ఉంది. ఈ రోటున చాలా విస్తృతంగా– బహుశా పెద్ద ఆశతో, పేరాశతో ఉన్నామనీ మీరు అన్నా నాకేమీ అభ్యంతరం లేదు. యింతాక నర్సారెడ్డి గారు అడిగినటుగా– భవిష్యత్తులో రాష్ట్ర అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి సంవత్సరము కొరత లేకుండా ఉండాలంటే 500 మెగావాట్స్ వరకు మనం ఉత్పత్తి చేసుకోవలసి ఉంటుంది. పెద్ద తప్పు –– ఉన్న దానిని పంపిణీ చేస్తే చాలదని, యింకా పెంచాలని చెప్పారు చాలామంది. గౌరవసభ్యులైన రాఘవరెడ్డి గారు, మరికొంత మంది సభ్యులు అసంతృప్తిగా చెప్పారు. 1992–93 సంవత్సరానికి ఎగ్రికల్చరల్ కనెక్షన్సు 50 వేలు కొంటా లక్ష యిస్తామన్నారు, ఆ విధంగా యివ్వలేదు. అది తృప్తిగా లేదు వ్యవసాయ కనెక్షన్సు విషయంలో అని చెప్పారు. ఎలక్ట్రిసిటీ బోర్డు నుంచి నాకు అందిన సమాచారం ప్రకారం మనవి చేస్తున్నాను. ఫిబ్రవరి వరకు 76,420 వ్యవసాయ కనెక్షన్సు యివ్వడం జరిగింది. మార్చి నెలాఖరుకు యివ్వడంజరుగుతుంది. 1993–94 సంవత్సరానికి పంపు సెట్స్ విషయంలో యస్ సి, యస్ టీలకు సంబధించి 27 వేల ఎప్లికేషన్సు పెండింగులో ఉన్నాయి, వాటిని నెక్స్ట్ ఇయరులో పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. శ్రీ జనార్దనరెడ్డి గారు మాట్లాడుతూ ఒకటి, రెండు పోల్స్ గురించి చార్జి చేయడం జరుగుతున్నదని చెప్పారు. నిన్ననే ఎలక్ట్రిసిటీ అధికారులతో మీటింగు జరిగినప్పుడు సభాంగారు యం. యల్. ఏలు ఈ విషయం తెచ్చినప్పుడు అక్కడికక్కడే ఫోన్ మీద దీని విషయంలో బోర్డు చైర్మనుతో మాట్లాడడం దీని విషయంలో వివరణ అడగడం జరిగింది. రెండు పోల్స్‌కు చార్జి ఉందా? లేదా అనే విషయంలో—

శ్రీ కె. రత్నాకర రావు:– రెండు పోల్స్ చార్జి విషయంలో –

శ్రీ కె. రోశయ్య:– ఎంటిగ్యుటీ ఉన్నప్పుడు దానిని క్లారిఫై చేయమనండి అని అన్నాము RESCO 11 వరకు ఉన్నాయి. యివన్నీ కూడా — ఒకటి రెండు తప్ప తతిమావి సరిగా పని చేయడం లేదని చెప్పడానికి చాలా విచారిస్తున్నాను. ఉన్న స్టాఫ్ కంటె అదనంగా వెయడం, బకాయిలు వసూలుచేయకపోవడం, వసూలు చేసిన బకాయిలు సరిగా రెమిట్ చేయకపోవడం, నేను యిదివరలో చెప్పాను కూడాను— 29 కోట్లు 30 కోట్ల రూపాయల వరకు బకాయిలు ఉన్నాయని చెప్పాను. చైర్మన్సుగాని, ఈ సంస్థలలోని పెద్దలు పదే పదే చెబుతున్నారు. దీని గురించి ఒక పరిశీలన చేసి ఒక నిర్ణయం తీసుకోనకపోతే ఎట్లాగు అనే మాట చెబుతున్నారు. బోర్డు అధికారులతో చెబుతున్నాము, ప్రభుత్వం ఏవిధంగా చేయాలి దీని గరించి అని. కోట్ల రూపాయలు బకాయిలు పెట్టడమే కాకుండా కన్స్యూమర్‌కు ప్రాపర్‌గా సర్వీసు రెండరు చేయలేకపోతున్నారనే మాట నేను

అంగీకరిస్తున్నాము. ఏమీ చేయాలనేది ఆలోచన చేస్తున్నాము. కొంత మంది బాహాటముగా ఆర్ ఇ సి సి తేసివేయండి, ఎలక్ట్రిసిటీబోర్డులో కలిపివేయమని మాట నా చెబుతున్నారు. కాని కలుపు కోవాలంటే నేను మనవి చేశాను. దానిలో ఉండవలసినటువంటి 5.4
యార్డ్‌స్టిక్ కంటె చాలా హెచ్చుగా ఎంప్లాయీస్‌ని తీసుకోవడం జరిగింది. ఎంప్లాయీస్‌ని తీసుకోవడములో చాలా లిబరల్‌గా తీసుకున్నారు. సరియైనటువంటి ప్రొసీజర్స్ కాని రిజర్వేషన్స్ జాగ్రత్తలు, క్వాలిఫికేషన్స్ కొన్ని చోట్ల పరిగణించకుండానే రిక్రూట్‌మెంట్ చేయడం జరిగింది. వారిని అందరిని ఏమి చేయాలి, వారిని పంపించాలి అంటే మరి కొంచెము ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది. లేదూ, వారినందరిని ఎబ్సార్బ్ చేస్తే ఎలక్ట్రిసిటీ బోర్డు కూడా ఇబ్బందులు పడితే ఆశ్చర్యం లేదనే మాట మనవి చేస్తున్నాను. అందువల్లే ఈ సమస్యను చాలా లోతుగా అన్ని కోణాలనుంచి పరిశీలించి, జాగ్రత్తగా పరిశీలించి ఆచరణసాధ్యమైనటువంటి, అనుగుణమైనటువంటి ఒక పద్ధతిలో త్వరలోనే నిర్ణయం చేయాలని ఆలోచన చేస్తున్నాము. బిల్లింగ్ - ఎలక్ట్రిసిటీ బిల్స్‌కు సంభందించినటువంటి అనేకమైనటువంటి కంప్లయింట్స్ వస్తున్నాయి. ప్రతి నిత్యం పుంఖానుపుంఖాలుగా కంప్లయింట్స్ వస్తున్నాయి. డొమెస్టిక్ కన్స్యూమర్స్ చాలా మంది. అయ్యా, మేము మామూలుగా చాలా తక్కువ వాడుకొనేటటువంటివారం, మాకు వేల రూపాయల బిల్లులు వస్తున్నాయి. ఏడాదికి ఒకసారి వస్తున్నాయి, ఇవన్నీ ఇబ్బందికరంగా ఉన్నాయి అనే మాట, అనేకమైనటువంటి అనుభవాలు నేను వింటున్నాను. తమకు కూడా తెలుసు. వచ్చిన అన్నిటిని దృష్టిలో పెట్టుకొని ప్రెజెంట్ సిస్టమ్ ఏదయితే ఉందో ఆ సిస్టమ్‌ను గ్రాడ్యుయల్‌గా మార్చివేయాలనే ఆలోచన చేస్తూ ఉన్నది ఎలక్ట్రిసిటీబోర్డు. ఇప్పుడు ఉన్నటువంటి మున్సిపల్ టౌన్స్ అన్నిటిలోకూడా బైమంత్లీ సిస్టమ్ ఇంట్రడ్యూస్ చేయడం జరుగుతూ ఉంది. ఇదివరకు ఏడాదికి ఒకసారి, కొన్ని సందర్భాలలో రెండేళ్ళకు ఒకసారి కూడా బిల్లులు యిచ్చేవారు, అలాకాకుండా ప్రతి ఆల్టర్‌నేటివ్ మంత్‌లో బిల్లులు ఇచ్చి ఆ డబ్బును వసూలు చేసే దానికి ప్రయత్నిస్తున్నాము; దీనిని కొంచెము స్టెబిలైజ్ చేసుకొని దీనిని రూరల్ ఏరియాస్‌కి ఈ పద్ధతికి ఎక్స్‌టెండ్ చేయాలనే ఆలోచన కూడా చేస్తున్నామని మనవి చేస్తున్నాను;

ఇందాక అప్పలసూర్య నారాయణగారు ఒక మాట చెప్పారు energy saved is energy generated. ఇది వాస్తవం. మన ఎలక్ట్రిసిటీ బోర్డు, ప్రభుత్వాలు మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరం కూడా సేవ్ చేసే దానికి మనము ఆలోచన చేయాలి. కొన్ని సందర్భాలలో మనలాంటి వారం కూడా గదిలో కూర్చునప్పుడు ఫ్యాన్‌వేసుకుంటాం, వేరే అవసకం లేకుండానే మనము బయటకు వెళ్ళేటప్పుడు ఫ్యాన్ఆఫ్ చేసి వెళ్ళేటటువంటి సాంప్రదాయం కాని పద్ధతి కాని అలవాటు చేసుకోవాలి. దీనిని కేవలం కుటుంబానికి నష్టం లేకపోతే ఇబ్బందికరమైనటువంటి మాట కాదు. సమాజ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని - విద్యుత్ కొరత చాలా తీవ్రంగా ఉంది కాబట్టి మనము కూడా ఇది ఒక అలవాటు లాగ ప్రతి ఒక్కరం కావలసినప్పుడు లైట్ కాని, ఫ్యాన్‌కాని, మరొక ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంట్ కాని ఉపయోగించుకుంటూ అవసరం లేనప్పుడు మనము స్విచ్ ఆఫ్ చేసే ఒక పద్ధతిని అలవాటు చేసుకొనే దానికి ప్రయత్నం చేస్తే దీని వల్ల ఎనర్జీ చాలా సేవ్ అవుతుందనే మాట మనవి చేస్తున్నాను. ట్రాన్స్‌మిషన్ లైన్స్ కానివ్వండి, మిగిలినటువంటి

వాటిని, లేదూ మరి ప్లాంట్ లోడ్ ఫాక్టర్‌ని గురించి లాస్ట్ టైమ్ విద్యాధరరావుగారు చెప్పారు. నేను వారికి ప్రామిస్ చేసినట్లుగా లాస్ట్ సెషన్‌లోనే ఆ డిటెయిల్స్ కూడా ఇవ్వడం జరిగింది. జనరేషన్ మాత్రమే కాకుండా డిస్ట్రిబ్యూషన్ విషయములో కూడా ఎలక్ట్రిసిటీ బోర్డు పెద్ద కార్యక్రమాలు తీసుకున్నది. చాలా కాలం క్రితం జనరేషన్ వైపున శ్రద్ధ వహించి డిస్ట్రిబ్యూషన్‌లో కొంత ఏమరుపాటు చేసిన మాట నిజం. ఈ మధ్య కాలములో డిస్ట్రిబ్యూషన్, జనరేషన్ రెండూ కూడా ఏమరుపాటు అయిపోయాయి. మరల తిరిగి ఈ వేళ జనరేషన్‌కు తగినటువంటి శ్రద్ధ తీసుకుంటూ దానికి తోడుగా డిస్ట్రిబ్యూషన్‌కి కావలసినటువంటి పక్కా వ్యూహాన్ని తయారుచేసుకొని ఆ పద్ధతిలో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందనే మాట నేను మనవి చేస్తున్నాను. 1992-93లో హైదరాబాదులో ఫేజ్-I క్రింద రు. 23.98 కోట్లు ఖర్చు పెట్టి సబ్‌స్టేషన్స్ కానివ్వండి, లైన్స్ రెక్టిఫికేషన్ కానివ్వండి, లైన్స్ స్ట్రెంగ్తనింగ్ చేయడం జరుగుతూ ఉంది. ఇదే సమయములో 1992-93, మార్చి ఎండింగ్ లోపల ఇంకా పూర్తి అయ్యే హైదరాబాదు స్టేజ్-2లో కూడా రు. 15.64 కోట్లతో ఇది ఒక కార్యక్రమం జరుగుతూ ఉంది. విజయవాడ టౌన్‌లో, రాష్ట్రములోని అన్ని ప్రముఖమైనటువంటి టౌన్స్, డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్ అన్నిటికి కూడా మాస్టర్ ప్లాన్స్ తయారుచేసి డిస్ట్రిబ్యూషన్‌ను బాగా మనము జాగ్రత్తగా చేసి దానికి లైన్స్ కానివ్వండి కొత్త సబ్‌స్టేషన్స్ కాని చేపట్టే దానికి మన అన్ని టౌన్స్‌లో మాస్టర్ ప్లాన్స్ చేపట్టడం జరిగింది. విజయవాడకు సంబంధించినంతవరకు రు. 4.97 కోట్లు వ్యయం అయ్యే పథకం ఇప్పుడు అమలు జరుగుతూ ఉన్నది ఈ ఆర్థిక సంవత్సరములో అనే మాట మనవి చేస్తున్నాను. అలాగే, గుంటూరులో రు. 4.95 కోట్లతో, ఏలూరులో రు. 2.99 కోట్లతో, భీమునిపట్నంలో రు. 2.25 కోట్లతో, విజయనగరములో రు. 2.16 కోట్లతో 1992-93లో వర్క్స్ టేకప్ చేసి ఎగ్జిక్యూషన్‌లో ఉండి పూర్తి కాబోతున్నటువంటివి మొత్తం రు. 56.94 కోట్లతో టేకప్ చేశారనే మాట మనవి చేస్తున్నాను. ఇవే కాకుండా 1993-94లో, వచ్చే వార్షిక సంవత్సరములో ఇంకా పెద్ద ఎత్తున డిస్ట్రిబ్యూషన్ మెరుగుపరిచే దానికి స్టెబిలైజ్ చేసే దానికి కార్యక్రమాలు తీసుకున్నాము. వరంగల్లు డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు ఓ.ఇ.సి.ఎఫ్ లోను అసిస్టెన్స్‌తోవరంగల్లు టౌన్ కానివ్వండి, జిల్లా కానివ్వండి రు. 38.75 కోట్ల విలువైనటువంటి కార్యక్రమాలు 93-94లో చేపట్టడం జరుతుందనే మాట మనవి చేస్తున్నాను. కర్నూలు డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు ఎ.డి.బి. అసిస్టెన్స్‌తో రూ. 59 కోట్లతో టేకప్ చేస్తున్నాము. మహబూబ్‌నగర్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు ఓ.ఇ.సి.ఎఫ్ అసిస్టెన్స్‌తో రూ. 72 కోట్లు - ఇవన్నీ కలిపితే, పైవి, ఇవే కూడా కలిపితే రూ. 169.75 కోట్లు. ఇవి మాత్రమే కాకుండా అర్బన్ డిస్ట్రిబ్యూషన్ ప్రాజెక్ట్‌కి కూడా 1993-94లో ఎగ్జిక్యూట్ చేసేవి కూడా చాలా కార్యక్రమాలు చేపట్టాము. రమారమి రు. 162.81 కోట్లు ఖర్చు కాగల కార్యర్కమాలను నేను ఇందాక మనవి చేశాను. కొన్ని జిల్లాలు చెప్పాను. అన్ని జిల్లాలలో కూడా జిల్లా హెడ్‌క్వార్టర్స్ కానివ్వండి, జిల్లాలలో కూడా డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ను మనము ఇంప్రూవ్ చేసుకొనేటటువంటి ఆలోచన చేస్తున్నాము. ఇంకా సాంక్షన్ కోసం కూడా అనేకమైనటువంటి ప్రాజెక్టులు పంపించాము. ఉదాహరణకు అందులో అదిలాబాదు, అదోని, అనంతపురం, హైదరాబాదు కంటోన్‌మెంట్ - ఇవన్నీ కూడా రు. 37 కోట్లువిలువైనటువంటివి, అంటే లోన్ అసిస్టెన్స్

కోసం, ఈ సాంక్షన్ కోసం పెండింగులో ఉన్నటువంటి కార్యక్రమాలు ఉన్నాయి. నేను మనవి చేసేది ఒక్కటే. విద్యుచ్ఛక్తి రంగములో జనరేషన్, డిస్ట్రిబ్యూషన్ కూడా, రెంటిని సమానమైనటువంటి శ్రద్ధతో, అసక్తితో చూచుకుంటూ విద్యుచ్ఛక్తిని, జనరేషన పెంచుకుంటూ డిస్ట్రిబ్యూషన్ కూడా సవ్యముగా చేసుకొనే దానికి ప్రయత్నం చేస్తూ రైతాంగము అవసరాలను ప్రత్యేకంగా చూస్తామనే మాట నేను పదేపదే చెప్పనక్కరలేదు. ఎవరు ఏమి చెప్పినా మిత్రులు ఒక మాట అన్నారు. మీరు ముగ్గురు ముఖ్యమంత్రులు అయ్యారు, ముగ్గురూ కూడా మూడు సార్లు పెంచారనటువంటి మాట అన్నారు. మాకు వారికి అదే తేడా, ముగ్గురు మూడు సార్లు వస్తే ఒక్కొక్కరు ఒకోసారి పెంచారు. పాపం వారి ప్రభుత్వం అట్లా కాదు. ఒకాయనే మూడు సార్లు పెంచేశాడు. పెంచాడా, పెంచలేదా? పెంచకుండా ఉంటే ఎలా జరుగుతుంది, మేము కాని మీరు కాని, మేము పెంచాము, మీరు కూడా పెంచారు....

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:– స్లాబ్ సిస్టమ్‌లో ఈనాడు భారత దేశములో తక్కువ ఛార్జి చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ అథారిటీ ద్వారా ఒత్తిడి తీసుకువచ్చిన మాట వాస్తవం కాదా, చెప్పమనండి, మూడు సార్లు పెంచామని చెపుతారు. స్లాబ్ సిస్టమ్‌కి అగ్రికల్చర్ సెక్టర్‌లో లోయెస్ట్ ఛార్జెస్ వసూలు చేసే స్టేట్ ఆంధ్రప్రదేశ్ అని చెప్పేసి ఎలక్ట్రిసిటీ అథారిటీ ద్వారా, కేంద్ర ప్రభుత్వం ద్వారా ఒత్తిడి తీసుకు వచ్చారు పెంచమని వాస్తవం కాదా?

శ్రీ కె. రోశయ్య:– ఇంత కంటె దారుణమైనటువంటి, నిర్హేతుకమైన నింద మామీద మరొకటి లేదు. ఇది ఎంత అవసవ్యం అయినటువంటి ఆరోపణ అంటే మీరు ప్రభుత్వములో ఉంటే రైతుల మీద ఛార్జీలు పెంచండని మేము కేంద్ర ప్రభుత్వానికి చెప్పామా? మీకు ఆ కారణం చెపుతాను. నేను మొన్న మనవి చేసాను.

శ్రీ కె. విద్యాధరరావు:– కేంద్ర ప్రభుత్వం, మీరు కాదు.

శ్రీ కె. రోశయ్య:– అనేక సందర్భాలలో చెప్పాను. తమరు రికార్డు తిరగేయండి. కేంద్ర ప్రభుత్వం కాని, ప్లానింగ్ కమిషన్ కాని పదేపదే ఈ రష్ట్రానికి, రైతులకు మీరు విద్యుచ్ఛక్తి సరఫరా చేసేటప్పుడు ఉరికే ఇస్తున్నారు, సబ్సిడైజ్ చేస్తున్నారు – మనకు ఒక్కరికే కాదు దేశం మొత్తం మీద అన్ని రాష్ట్రాలకు కూడా విద్యుత్ ఛార్జీలు పెంచండని చెప్పిన మాట, నేను మొన్నటి సమావేశములో కూడా చెప్పాను. వారు ఇట్లా మాట్లాడితే ఎట్లాగ – ఈ సమావేశములో కూడా చెప్పాను కనుక మేము ఒత్తిడి తీసుకువచ్చి చేయించ లేదు. కేంద్ర ప్రభుత్వం, ప్లానింగ్ కమిషన్ ఎవరు ఉన్నా కూడా వారి పద్ధతిలో వారు చెప్పారు. రైతుల పట్ల మాకు ప్రేమ ఉంది, శ్రద్ధ ఉంది కాబట్టి నేను ఈ జనవరిలో

జరిగినటువంటి విద్యుచ్ఛక్తి శాఖ మంత్రుల సమావేశములో మన రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతినిధిగా వెళ్ళి స్పష్టముగా ఆ సమావేశములో చెప్పాను. అయ్యా, మీరు ఏమైనా చెప్పండి మాది అగ్రికల్చరల్ స్టేట్, మా రైతాంగము పండిస్తే తప్ప దేశములో ప్రజలందరికి కూడా తిండి గింజలు దొరకవు, మాకు తోడుగా కొన్ని రాష్ట్రాలు కూడా ఉండవచ్చు, కాని రైతుకు సముచితమైన ధర ఇవ్వకుండా ఎకనామిక్ ప్రయిస్ ఇవ్వకుండా కన్స్యూమర్‌కి దెబ్బతగులుతుందని చెప్పేటటువంటి మీరందరూ కూడా కలసి మమ్మలను ఛార్జెస్ పెంచమంటే మా వల్ల కాని పని, మా ఎలక్ట్రిసిటీ బోర్డు సవ్యముగా నడుస్తూ ఉన్నది, మేము ఈ రకమైనటువంటి అగ్రికల్చరల్ సెక్టర్‌కి సబ్సిడైజ్ చేస్తూ కూడా మా పద్ధతులలో నడుపుతూ ఉన్నాము. రిటరన్స్ విషయములో కూడా భారత దేశములో అన్ని ఎలక్ట్రిసిటీ బోర్డుల కంటే కూడా ఎ.పి. ఎలక్ట్రిసిటీ బోర్డుకి ఒక గౌరవం, ప్రతిపత్తి, మన్నన ఉంది. ఈవేళ అనేకమంది ఫారినర్స్ ఇక్కడ ఇన్‌వెస్ట్‌మెంటు పెట్టే దానికి వచ్చేటప్పుడు ఢిల్లీలో దిగినా, లేదూ, వరల్డ్ బ్యాంకు దగ్గరకు వెళ్ళి ఏ రాష్ట్రములో పెట్టాలని అడిగితే వారికి ఒక మాట చెప్పారట – నెంబర్ వన్ ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డు, అక్కడికి వెళ్ళండి, వారు ప్రొమ్ట్‌గా చేస్తారు అనేటటువంటి మాట చెప్పారు. ఇది నా ఒక్కడికే కాదు, మీకూ గౌరవం. ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికి గౌరవం కనుక మనము ఎప్పుడు ఏది చేసినప్పటికి కూడా కేంద్ర ప్రభుత్వం సలహాలు ఎలా ఉన్నా మనం కూడా తగట్టుగా నడుచుకొనే దానికి ప్రయత్నం చేయాలి. మీరు ఉన్నప్పుడు మేము ఎవరి మీద ఒత్తిడి తేలేదు. అది మీరు ఆరోపణ చేయడం న్యాయం కాదు. నేను మనవి చేసేది ఒక్కటే, విద్యుత్ జనరేషన్, డిస్ట్రిబ్యూషన్ సందర్భములో నేను మొన్న కూడా చెప్పాను. సబ్‌స్టేషన్ వైజ్‌గా ఇదివరకు ఎడ్వయిజరీ కమిటీలు ఉండేవి. వాటిని కాన్‌స్టిట్యుయన్సీ కమిటీస్‌గా మార్చారు. నేను ఛైర్మన్‌గారికి మొన్న చెప్పాను, క్లియర్ ఇనస్ట్రక్షన్స్ ఇవమన్నాను. ఎక్కడయితే కానిస్ట్యూట్ కాకుండా ఉన్నాయో అక్కడ ఇమ్మీడియెట్‌గా కానిస్ట్యూట్ కావాలీజ ఎక్కడయితే కానిస్ట్యూట్ అయి డీఫంక్ట్‌గా ఉన్నాయో అవన్నీ కూడా ఫంక్షన్ చేయాలి. గౌరవనీయులైనటువంటి ప్రజా ప్రతినిధులందరు, ఇతర స్నేహితుల సలహాలు కూడా తీసుకొని మనము ఈ రంగాన్ని కొంచెము జాగ్రత్తగా నడిపించే దానికి ప్రజలకు ఇతోధికంగా సేవ చేసే దానికి ప్రయత్నం చేద్దామని చెప్పాను. ఆ ఉద్దేశంతోనే ఈ డిమాండ్స్‌ను సభకు ప్రజంట్ చేయడం జరిగింది. ఈ డిమాండ్స్‌ను అమోదించవలసిందిగా కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

సా.

.50 శ్రీ కె. విద్యాధర్‌రావు :– అధ్యక్షా, చాలా వాగ్ధాటిగా సుదీర్ఘమైన ఉపన్యాసం ఇచ్చారు ఏదో కృషిచేస్తున్నట్టు; సంతోషం. మీరు కృషిచేసి ఈ రాష్ట్రంతో చీకటి రోజులు, అమావాస్యరాత్రులు లేకుండా పున్నమి రాత్రులు, వెన్నెలరాత్రులువుండేట్టు చేస్తే సంతోషిస్తాం. కాని నేను రెండు, మూడుప్రశ్నలు అడుగుతాను, వాటికిపూర్తిగాసమాధానం చెప్పండి. ప్లాంట్‌లోడ్ ఫ్యాక్టర్‌గురించి మొన్ననే నేనుహామీ ఇచ్చానని చెప్పారు కానిలెక్కలు మాత్రం చెప్పలేదు. ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ ఎంత సమర్థవంతంగా ఉందో చెపుతాను. 57 పర్సెంట్ వున్నదానిని మీరు మాకు హాండోవర్ చేస్తే తెలుగుదేశం ప్రభుత్వ హాయాములో దానిని 72 పర్సెంట్‌కు తీసుకువస్తే ఈనాడు 67 పర్సెంట్‌కు పడిపోయిన మాట వాస్తవం

కాదా ? 5 పరసెంట్ ఫాల్‌వల్ల పవర్ లాస్ అవుతోంది. ఎప్పుడైతే ఎఫిషియన్సీ చెడిపోయిందో అది పవర్ జనరేషన్‌కు నష్టం. దీనికి కారణం ఏమిటో దయచేసి చెప్పాలి. రెండవది మీరు రామగుండంలో 500 మెగావాట్లు, కొత్తగూడెంలో 500 మెగావాట్లు కోల్ లింకేజీకోసం ప్రయత్నాలు చేస్తామన్నారు, సంతోషం. కాని ఒకటి అడుగుతున్నా, 7వ ప్లాన్‌లో అప్రూవ్ అయిన మణుగూరు వెయ్యి మెగావాట్ల ప్లాంటును ఫిట్‌హెడ్ అన్నారు.. కొత్తగూడెం, రామగుండం ఫిట్‌హెడ్ అన్నారు. మణుగూరు అల్సో ఫిట్‌హెడ్ దానిని 8వ ప్లాన్‌లో తీసివేసి మీరుచేస్తున్న కృషి ఏమిటి? మీరు ఎందుకు ఊరుకోవలసివచ్చింది ? దీనిగురించి మీ ఆలోచన ఏమిటి ?....

శ్రీ కె. రోశయ్య:- రెండు చాలు...

శ్రీ కె. విద్యాధరరావు :- బలిమెల విషయం రోశయ్యగారు పవర్‌మినిస్టరు అయిన తరువాత వారిని స్నేహపూర్వకంగా కలిసినప్పుడల్లా వారి దృష్టికి తీసుకువస్తుంటాను. ఇది ఇంటర్‌స్టేట్ ప్రాజెక్టు. దీనిక్రింద మనకు 1500 క్యూసెక్స్ రావాలి. అక్కడ 64 మెగావాట్లను జనరేట్ చేయవలసి వుంది. అయితే కేవలం ఒరిస్సాలోని కోరావత్ జిల్లా కలక్టరు అనుమతి ఇవ్వని కారణంగా అది నిలిచిపోయింది. జనరేటర్స్ వచ్చాయి, ట్రాన్స్‌ఫార్మర్స్ వచ్చాయి, మిషనరీ అంతా ఉంది. అయితే సివిల్ కన్‌స్ట్రక్షన్స్ అవ్వని కారణంగా మనం రోజుకు 64 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని 1978 నుంచి నష్టపోతున్నాం. రీసెంట్‌గా మాకు తెలిసింది ఏమిటంటే పవర్ హౌస్ ఒరిస్సాలో వుంటుంది కాబట్టి వారు కొంత విద్యుత్తును కొనుగోలు చేయదలచుకొన్నారు. దానిని మీరు ఎందుకు క్లించ్ చేయలేకపోతున్నారు ? ఈనాడు మిషనరీ అంతా ఉంది. కేవలం సివిల్ వర్క్సు అంటే బిల్డింగ్ మాత్రం నిర్మించవలసి ఉంది. దీనిగురించి ఏమీ ఫైనలైజ్ చేశారు. ఇక మరొక ప్రశ్న ఏమిటంటే రీజనల్ పవర్ గ్రిడ్ కాదు. నేషనల్ పవర్ గ్రిడ్ గురించి మనం [illegible] చేద్దామని మీరు కూడా అంగీకరించారు. సంతోషం. మీ ఉపన్యాసంలో కూడా చెప్పారు. అయితే ఎన్.టి.పి.సి., సదరన్ గ్రిడ్‌నుంచి మన రాష్ట్రానికి రావలసిన వాటా వస్తుందా అని సూటిగా అడుగుతున్నాను. ఆనాడు వున్న తెలుగుదేశం ప్రభుత్వం కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి భిన్నంగా ఉండింది కాబట్టి రాష్ట్రానికి క్షవరం చేశారు, కాని ఇప్పుడు రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నాయి. ఇలాంటప్పుడు ఎన్.టి.పి.సి.కి రావలసిన శేర్‌గురించి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి ఏమిటి ? పంచవర్ష ప్రణాళిక క్రింద ఆర్.ఇ.సి. డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ను స్ట్రెంథెన్ చెయడానికి ప్రతి సంవత్సరం రాష్ట్రంలో సబ్-స్టేషన్స్ నిర్మించడానికి ఫైనాన్సియల్ అసిస్టెన్స్ ఇచ్చినా ఈ సంవత్సరం విత్‌డ్రా చేశారట, నిజమేనా ? లేక సబ్‌స్టేషన్స్ నిర్మించడానికి ఈ రాష్ట్రానికి ఫైనాన్సియల్ అసిస్టెన్స్ వస్తుందా ?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, చివరినుంచి మొదలుపెడతాను. .ఇ.సి. ఇస్తున్న లోన్‌ను విత్‌డ్రా చేసిన మాట కరెక్టు కాదు. నాబార్డు అంగీకరించింది, సబ్‌స్టేషన్స్

నిర్మాణానికి కూడా ఇస్తుంది. అయితే బ్యాంక్స్ ఇవ్వడం లేదు. మొన్ననే రిజర్వ్ బ్యాంక్ గవర్నరుగారువచ్చినప్పుడు చీఫ్‌మినిస్టరుగారు, నేనూ ఎనర్జీడిపార్ట్‌మెంట్‌నుంచి రిప్రజెంట్ చేశాం. నాబార్డ్ అంగీకరించినా బ్యాంక్స్ అంగీకరించడం లేదు. విత్‌డ్రాయల్ కాదు. బట్ వి ఆర్ హోప్‌ఫుల్. కేంద్రంలో వున్నటువంటి వారితో నేను మాట్లాడుతున్నాను. ఇప్పుడు ఎడిషనల్‌గా ఉన్నటువంటి 50 వేలు కూడా కావాలని అడుగుతున్నాం, వస్తుందని మనవిచేస్తున్నాను. ఇక ఎన్.టి.పి.సి. గురించి అడిగారు. I want to place on record my appreciation. ఎన్.టి.పి.సి. ఈ సంవత్సరం మనకు చాలా సహాయపడుతున్నారు. దానికి రెండు ఫ్యాక్టర్స్ ఉన్నాయి. ఎన్.టి.పి.సి.కి కావలసిన బొగ్గు డిపాజిట్స్ సరిగా లేక పోవడంవల్ల జనరేషన్ కొంత పడిపోతున్నది. అప్పుడు మనకు కూడా కొంత పవర్ తగ్గిపోతున్నది. కాని ఈ సారి ఎన్.టి.పి.సి. వారితో ఎలక్ట్రిసిటీ బోర్డు చైర్మన్, ముఖ్యమంత్రిగారు, నేనూ వారితో ఏమని మాట్లాడామంటే మీ జనరేషన్ తగ్గినప్పుడు రాష్ట్రాలకు కూడా తక్కువ పంచుతున్నారు, మేము కూడా శ్రద్ధ తీసుకొని మీకు కావలసిన కోల్ సప్లయికి ప్రయత్నిస్తాము, మీరు కోల్ రిజర్వ్‌ను పెంచుకొని జనరేషన్‌ను కూడా పెంచండి. జనరేషన్ పెరిగితే మాకు కూడా ఎందుకు సహాయం చేయరని అన్నాం. అందుకు వారు అంగీకరించారు. మేం కూడా సింగరేణి వారితో చెప్పి, కేంద్రంలో మాకు వున్న పలుకుబడిని ఉపయోగించి మన పవర్ ప్రాజెక్టులకు కావలసిన బొగ్గునేకాకుండా ఎన్.టి.పి.సి. యూనిట్స్‌కు కూడా బొగ్గు సరఫరాను బాగా మెరుగుపరిచేందుకు ప్రయత్నిస్తే వారు తృప్తిగా ఉండి మన షేర్‌కు కొంచెం అదనంగా ఇస్తున్నారు. అయితే మిగతా వారు మాకు తగ్గిందని గోల పెడతారు కాబట్టి నేను అంకెలు చెప్పడం లేదు. ఇక వారు బలిమెలకు సంబంధించి చెప్పారు. అక్కడి ముఖ్యమంత్రితో నేను అనేక సార్లు పర్సనల్‌గా మాట్లాడిన సందర్భాలు కూడా ఉన్నాయి. జనార్ధన్‌రెడ్డిగారు ప్రత్యేకంగా వెళ్లి డిస్కస్ చేసి వచ్చారు. అయితే అక్కడివాళ్లు ఇదిగో అయిపోయింది అంటారు. ఈ మధ్యన వారిని అడుగుతున్నాం. మన చీఫ్ సెక్రటరీగారు అక్కడికి వెళ్లడానికి ప్రయత్నిస్తుంటే మీరు రానక్కరలేదు, మేమువస్తున్నాము అంటారు. ఇలా ప్రతి 15 రోజులకు ఒకసారి మేము వస్తున్నాము అంటారు. It is an inter-state issue. We are trying to sort it out to the best of lur ability.

శ్రీ కె. విద్యాధరరావు:- రాష్ట్ర ప్రభుత్వం, ఎలక్ట్రిసిటీ బోర్డు రిలయబుల్ సోర్సెస్ ద్వారా తెలిసింది ఏమిటంటే The file is pending in the Government to decide how much of power we should have tie back with Orissa. ఎందుకంటే పవర్ హౌస్ ఒరిస్సాలో ఉంది కాబట్టి తిరిగి వాళ్లు మన దగ్గర కొనుగోలు చేయడానికి వారికి ఎంత వాటా ఇవ్వాలి, ఎన్ని మిలియన్ యూనిట్స్ వారికి ఇవ్వాలి అన్నదానిపై డిసిషన్ పెండింగులో ఉందని మీ ఎలక్ట్రిసిటీ బోర్డు అథారిటీస్ మాకు చెప్పారు. కాబట్టి దీనిని క్లారిఫై చేయాలని మనవిచేస్తున్నాను. I am requesting you..

Sri K. Rosaiah:- I am sorry the information is not correct. కావాలంటే వారిలో కూడా కూర్చుని రేపు పొద్దున డిస్కస్ చేయడానికి తయారుగా ఉన్నాయి. మన రాష్ట్ర ప్రభుత్వం దగ్గరే పెండింగు వుండడకాని, మనం అలస్యం చేయడంగాని, నిర్లక్ష్యం చేయడంగాని కాదు. అయితే వారు సార్వపుట్ చేయవలసి ఉందనే మాట మనవిచేస్తున్నాను. వారు ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్‌గురించి చెప్పారు. నేను ఈ అంకెల్ని మరలా చదివి వినిపిస్తే ఆ అంకెలు కరెక్టుకాదని అనుకోకండి. 1988-89 6 కొత్తగూడెంలో 60.53, 1989-90లో 58.19, 1990-91లో 50.00, 1991-92లో 50.66......

(అంతరాయము)

అంకలు మారేది కాదు. అంకల్ని మార్చడం మనవల్ల, నావల్ల అయ్యేది కాదు. They are facts.. Nobody can hide them. The reason for comparitively low plant load factor from 1988-89 is due to bogging down of thermal generation during monsoon periods on account of an increased hydel generation of Nagarjuna Sagar పో. due to spilling of water at Nagarjuna Sagar. అధ్యక్షా, వారికి కూడా ఇం తెలుసు, దురదృష్టవశాత్తూ నవంబరులో వార్షాలుపడి, బహుశ: గత 20 సంవత్సరాలలో ఎప్పుడు కూడా నాగార్జునసాగర్ రిజర్వాయర్ ఆ లెవెల్‌కు రాలేదు. అలాంటిది వచ్చింది. ఆ వచ్చిన దాన్ని ఉపయోగించుకుని మనం జనరేషన్ చుస్తున్నటువంటి - టుదట్ ఎక్స్‌టెంటు థర్మల్ స్టేషన్స్ అన్ని మనం కొంచెం తక్కువగాపని చెయిస్తున్నాము తప్ప డిఫెక్ట్స్. బాడ్‌మేనేజ్‌మెంటు గాని ఏమీ కాదు. కొత్తగూడెం, టి.ఎస్, రామగుండం ఏమైనా కూడా దీనికి కారణం ఇది. మణుగూరు ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికలో డ్రాప్‌చేశారు. సెవెంత్ ఫైవ్ ఇయర్ ప్లానులో వున్నా, ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికలో లేకపోయినా దానికి కారణం కూడా మణుగూరు ఓపెన్ కాస్టు మైన్, దానికి ఫారెస్టు క్లియరెన్సు రావాలి. ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్సు రాకుండా వున్నది. గవర్నమెంటు ఆఫ్ ఇండియాతో రాపిడిటిగా ప్రయత్నం చేస్తున్నాము. ఎందుకంటే, దానికి ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్సు యివ్వనప్పుడు దానికోసం, డిలె చేయకుండా దాని ప్లేస్‌లోనే రామగుండాన్ని ఆలోచిస్తున్నాము. కొత్తగూడెం స్టేజి 5 మనకు కలిసి వస్తుంది. అంటే, దానే అడ్డం మణుగూరు వదిలి పెడుతున్నాము. పట్టించుకోమని కాదు. వాటికి కావలసిన ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్సు రానందువల్ల ఎనిమిదవ పంచవర్షప్రణాళికలో చేర్చలేదు. మళ్ళీ చేర్చించి దాన్ని కూడా టేకప్ చేయడానికి మనం ప్రయత్నం చేస్తామని చెప్పుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, హైడ్రో పవర్ జనరేషన్‌లో శ్రీశైలం ప్రాజెక్టు కింద వుండె సెట్సు వున్నాయో అవి రివర్సబుల్ పంప్‌సెట్స్‌తో సహా వున్నాయి. వాటి

ఉద్దేశ్యం ఏమిటంటె వున్ననీరును ఉపయోగించి, మళ్లీ ఆనీరును తిరిగితోడి ఎప్పుడుకూడా హైడల్ పవర జనరేషన్ చేయాలని చూస్తే అందుకు రివర్సబుల్ పంపు సెట్స్‌తో జనరేటర్స్‌ను ఫిక్సు చేయడం జరిగింది. అది పనిచేయడంలేదు; నీటిని ఉపయోగించడంలేదు. నేటికి కూడా పని చేయకపోవడం జరుగుతున్నది. ప్రభుత్వానికి ఎంత వస్తుందో, అంతకంటె ఎక్కువ నీరు లేనప్పుడు ఏ పవర్ అవసరం వుందో దాన్ని జనరేట్ చేసుకోలేనటు వంటి పరిస్థితిలో దాని గురించి ప్రభుత్వం ఎప్పుడుకూడా ఆలోచించినట్లు లేదు. ఎందుకు ఆలోచించడంలేదు అని మీ ద్వారా అడుగుతున్నాను. రెండవది – బకాయీల వసూలు గురించి – యీ బకాయీలు ఎక్కువ మొత్తంలో – 80 శాతం వరకు పెద్ద పెద్ద ఇండస్ట్రియలిస్టులు, క్యాపిటలిస్టుల దగ్గర బకాయీలు వున్నాయి. వారి దగ్గర ఎందుకు వసూలు చేయలేకుండా వున్నారు. రైతుల దగ్గర వుండె మొత్తం చాలా తక్కువ. పెద్దపెద్ద ఇండస్ట్రిలిస్టుల దగ్గర డబ్బులు వున్నాయి; ఇండస్ట్రీస్ అన్ని వున్నాయి; కష్టపేయవచ్చు; వసూలు చేయవచ్చు; ఎందుకు వసూలు చేయలేకపోతున్నారు ? దానికి క్లారిఫై చేయాలని మనవి చేస్తున్నాను. ఇంకొకటి, డిస్ట్రిబూషన్‌లో లైన్ లాసెస్ 22 పర్సెంటు మన రాష్ట్రంలో వున్నాయి. నిజమైన లైన్ లాసెస్సేనా ? లేక పవర్ బేస్డ్ ఇండస్ట్రీస్, లోకలగా వుండె ఆఫీసర్సుతో కుమ్మక్కు అయి మీటర్సు పెట్టకుండా, ఛార్జి చేయకుండా దొంగతనంచేసి, కరెంటు మిస్‌యూజ్ చేయడం వల్ల లైన్ లాసెస్ కింద చూపిస్తున్నది వాస్తవమా ? దీన్ని అరికట్టె పరిస్థితి చేస్తారా ?

శ్రీ కె. రోశయ్య:– మూడింటికి ఒకేసారి కాకుండా, ఒక్కొక్కదానికి చెప్పడానికి ప్రయత్నంచేస్తాను. యీ రివర్సబుల్ టర్బయిన్స్‌కు సంబంధించి శ్రీశైలం అన్నట్లు సెప్పింది – కరెక్టు కాదు; నాగార్జునసాగర్ పెట్టడానికి అవకాశం వున్నది. దానికి కూడా దాన్ స్ట్రీమ్‌లో మరల స్టోరేజ్ కోసం అవసరం. యివన్నీ 130 కోట్లు పెట్టి శాశ్వత తిరుగోడ కట్టి యీ వాటర్‌ను ప్రిజర్వు చేసుకుని మరల పంపు చేసుకోవలసి వుంటుంది. అది ఆలోచనలో వున్న మాట నిజం. చాలాకాలంగా వున్నది. దానికి కావలసిన ఇన్వెస్టుమెంట్ డబ్బు పెట్టాలి. బకాయీలు వసూలు గురించి మొన్న కూగా చెప్పాను. వసూలు చేయడానికి అనేకమైన ప్రాబలమ్స్ ఉన్నాయి. కొన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థలున్నాయి; వాటి దగ్గర రాబట్టే పరిస్థితి చెప్పాను. పెద్దపెద్ద ఇండస్ట్రియిస్టులు ఒక ప్లీ పెట్టుకుని, హైకోర్టు, సుప్రింకోర్టులలో స్టేలు తీసుకోవడం వల్ల వసూలు చేయడానికి వీలు లేకుండా పోతున్నది. ఉదారతగానీ, ప్రయత్నలోపంగాని, వారిపట్ల ఉదాసీనవైఖరి కాదనే మాట మనవి చేస్తున్నాను. లైన్ లాసెస్‌కు సంబంధినంతవరకు నిజమే వున్నాయి; వాటికి రెక్టిఫై చేయడానికి యీ డిస్ట్రిబ్యూషన్‌లో లాసెస్‌గాని, యిప్పుడు మీరు అనుకుంటున్నట్లు 21 పర్సెంటు కమ్ డౌన్‌లు 19 పర్సెంటు. అయితే చాలు అని తృప్తి పడడానికి తయారుగా లేము. ఇంకా చేయవలసిన అవసరం వున్నది – చేస్తాము.

శ్రీ సి. నర్సిరెడ్డి:– హైకోర్టుల్లో పెండింగులో వున్నవి చాలా తక్కువ.

శ్రీ కె. రోశయ్య:– క్యాటగిరీలు అన్నివదివి వినిపించాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- శ్రీశైలంలో వున్నాయని చెప్పుతున్నారు. లెప్ట్ బ్యాంకు ఎరిక్షన్ జరుగుతా వున్నది. సబ్జెక్టు టు కనెక్షన్.

శ్రీ కె. రోశయ్య:- అది యింకా జరగబోయే కార్యక్రమం.

శ్రీ టి. రాజేశ్వరరావు:- ఒ.ఇ.సి.ఎఫ్. జపాన్ స్కీమ్ వున్నది. వరంగల్లులో సబ్‌స్టేషన్స్‌గాని, అదర్ సిస్టమ్స్, ఎక్టివిటీస్‌గాని చేపట్టాలని గత మూడు సంవత్సరాల నుంచి చెప్పుతున్నాను. ఇప్పటివరకు అది చేయలేదు. అక్కడ లో ఓల్టేజీ ప్రాబలమ్ వచ్చింది. అటువంటి దానికి ఒ ఇ సి ఎఫ్ ఏడ్ (జపాన్) కింద ఏదైనా కాని సక్రంలో రాష్ట్ర ప్రభుత్వం బోర్డు నిధుల నుంచి ప్రధానమైన స్కీమ్స్‌కు అప్లయి చేయడానికి తగిన చర్య తీసుకుంటారా ? రెండవది – కరీంనగర్, వరంగల్లు జిల్లాలో వున్న పెండింగు కనెక్షన్లు మొత్తం రాష్ట్రంలో వున్న పెండింగుతో సమానంగా వున్నది. కాబట్టి పెండెన్సీని తీర్చడానికి యీ రెండు జిల్లాలలో కనెక్షన్లు యివ్వడానికి ప్రయత్నం చేస్తార ?

శ్రీ సిహెచ్. జయరాం బాబు:- అధ్యక్షా, గతంలో మీటింగు కన్వీనర్‌గా డి.ఇ. వుండువారు. ఇప్పుడు ఎ.ఇ.ని పెట్టారు. ఎంఎల్ఏ ప్రెసైడింగు చేసే మీటింగుకు డి.ఇ. వుంటే బాగుంటుంది. దాన్ని ఎందుకు కన్వర్టు చేశారు ? కాన్‌స్టిట్యూయెన్సీ అభివృద్ధి యొక్క మీటింగులో ఆర్‌డివో వుంటారు. అలాగే, డి.ఇ. ఒక కీలకమైన వ్యక్తిని పెడితే బాగుంటుంది. మంత్రిగారు దీని మీద అదేశాలు యిస్తారా ?

శ్రీ కె. రోశయ్య:- డి.ఇ. వుండవలసిన అవసరం వున్నది. నేను కూడా అంగీకరిస్తున్నాను. ఎక్కడైనా పెడితే దాన్ని రెక్టిఫైచేసి డి.ఇ. వుండేటట్లు చూస్తాము. రాజేశ్వరరావుగారు చెప్పారు – లోన్ ఎంగేజ్‌చేయడం కాస్త డిలె జరిగిన మాట వాస్తవం. ఇనిసెటివ్ తీసుకుని ఎక్స్‌పిడైట్ చేస్తున్నాము. జపాన్ నుంచి రిప్రజెంటేటివ్ కూడా వస్తారు.

శ్రీ టి. రాజేశ్వరరావు:- పెండింగు కనెక్షన్స్ ఎప్పుడు క్లియర్‌చేస్తారు ?

శ్రీ కె. రోశయ్య:- ఇప్పుడు నిన్నకూడా నిజామాబాదు స్నేహితులతో కలిసి మాట్లాడినప్పుడు వెంకటేశ్వరరావుగారు ఒక మాటచెప్పారు. జిల్లాలోమీరు జిల్లాకు యిస్తే అని యిస్తున్నారు – ఎలాట్‌మెంటు. ఆ జిల్లాకు యిచ్చినప్పుడు కాన్‌స్టిట్యూయెన్సీలో లేకపోతే, ఏ మండలంలో లేకపోతే, ఎక్కువ పెండింగు అప్లికేషన్స్ వున్నాయో ఆ రకంగా యివ్వండని అన్నారు. సరె, మిగిలిన వారు కాదు అంటే, మామూలుగా-యిట్ యీజ్ ఎ మ్యాటర్ ఆఫ్ ప్రిన్సిపల్. వాట్ ఎవర్ యిట్ యీజ్. చాలా తృప్తిగా వుందని చెప్పాను. కొన్ని పెండింగులో వున్నాయి – అన్ని జిల్లాలలో సమానంగా చూడవలసి వుంటుంది.

సా.
6.10 శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, నర్సిరెడ్డి గారు ఒక పాయింటు అడిగారు దానిసే నేను కూడా స్ట్రెస్ చేస్తున్నాను. ఈ రోజు గౌరవ మంత్రివర్యులు 19 పర్సెంటు లాస్‌లు అన్నారు లిబియా దేశంలో మూడు పర్సెంటు లాస్‌లు ఉన్నాయి, మన దగ్గర 19 పర్సెంటు అంటే తప్పకుండా పిల్ఫరేజ్, తెఫ్ట్ జరుగుతోంది అన్నది వాస్తవం. దీనిని అరికడితే బోర్డు తాలుకు ఇన్‌కం పెరుగుతుంది. ఈ రోజు బోర్డు ఏమంటోంది అంటే లాస్‌లు ఉండేప్పుడు కన్స్యూమర్ మీద వేయవలసిన అవసరం వస్తుంది. కాబట్టి పటిష్టమైన యంత్రాంగం ఎలక్ట్రిసిటీ బోర్డులో ఉండవలసిన అవసరం ఉంది. దీనిని కంట్రోల్ చేయడానికి ఏమైన ప్రజా ప్రజా ప్రతినిధుల పాత్ర ఉంటే చెప్పండి. వి మస్ట్ ఎరాడికేట్ పిల్ఫరేజ్ అండ్ తెఫ్ట్, అదర్‌వైజ్ బోర్డుకు ఎప్పుడూ లాస్‌లు వస్తున్నాయి. కాబట్టి మీరు ఏమి చేయబోతున్నారు.

రెండవది 1976లో చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వీకర్ సెక్షన్స్ కు చెందిన హరిజనుల గురించి ఇంటింట దీపము పథకం పెట్టారు, ఆ తరువాత దానిని ఎత్తివేశారు, ఒక హరిజన కుటుంబం ఒకచిన్న ఇల్లుకట్టుకొని 500 రూపాయలు మీటరు పెట్టుకోవాలంటే జరిగేది కాదు, కాబట్టి ఆ పథకాన్ని తిరిగి ప్రవేశ పెడతారా ?

మూడవది ఈ రోజు మన రెవెన్యూ విలేజర్ స్టేట్‌లో 100 పర్సెంట్ ఎలక్ట్రిఫై చేశాము చాలా సంతోషం, కాని, ఈ రోజు చిత్తూరు, అదిలాబాదు, శ్రీకాకుళంలో ఈ రోజు కూడా ఒక్క జిల్లాలో హామ్‌లెట్ ఎలక్ట్రిఫై చేయలేదు చేయవలసి ఉంది. హామ్‌లెట్స్ ఆర్ బిగ్గర్ దాన్ విలేజస్. మీరు ఇచ్చిన బడ్జెట్‌లో ప్రతి సంవత్సరం 40 గ్రామాలు చేయడానికి మీరు హామ్‌లెట్స్ ఇస్తున్నారు. గ్రామం ఎలక్ట్రిఫై కావాలంటే 20 సంవత్సరాలు పడుతోంది కాబట్టి ఎలక్ట్రిసిటీ బోర్డు కాకుండా గవర్నమెంటు ఏమైనా స్టెప్స్ తీసుకొబోతున్నారా ? జిల్లాలలో ఎక్కువ హామ్‌లెట్స్ ఉన్న వాటికి మీరు ఏమి చేయబోతున్నారు.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, నెంబర్ ఎక్కువ అయ్యే కొద్ది హామ్‌లెట్స్ కొంచము కష్టంది అవుతోంది. ఉదాహరణకు శ్రీకాకుళం చూస్తే ఇన్‌హాబిటేషన్ చాలా తక్కువగా ఉండి డిస్టాంట్ ప్లేస్‌లో ఒక 10. కుటుంబాలు, 15 కుటుంబాలు ఉన్న ప్రాంతంలో కూడా ఉన్నాయి, వారి సజెషన్ తీసుకొని ఎగ్జామిన్ చేయిస్తాను.

ఇక ఇంటింటి దీపము పథకం గురించి చెప్పారు ఐ విల్ లుక్ ఇంటు ఇట్, నేను డిస్కస్ చేసి పరిశీలిస్తాను.

అధ్యక్షా, పిల్ఫరేజ్‌కి సంబంధించినంత వరకూ 19 పర్సెంట్ మన రాష్ట్రంలో ఉన్నదన్న మాట వాస్తవమే లిబియాతో కంపేర్ చేసి చెప్పడం సాధ్యం కాదు, ఈ రాష్ట్రములో కొన్ని వేల అగ్రికల్చర్ పంప్‌సెట్లు అన్ ఆథరైజ్డ్ గా ఉంటే నేను గత

డిసెంబరులో ప్రతిపక్ష నాయకులను పిలిచి మాట్లాడి దీనికి ఒక పద్ధతి పెట్టాలని హార్స్ పవర్ ఒకటికి 1300 కట్టండి,. మీరు డబ్బు కడితే మేము రెగ్యులరైజ్ చేస్తాము తప్పో ఒప్పో జరిగిపోయింది, తీసి వేయడం సాధ్యం కాదు, ప్రియారిటీలో ఉన్న వాళ్లకు అన్యాయం చేసి కూడా అనాతరైజ్ కనెక్షన్ రెగుల రైజ్ చేద్దామని ఆలోచించి డిసంబరులో డ్రైవు పెట్టాము మార్చి వరకూ ఎక్స్టెండ్ చేశాము. లాస్ట్టైమ్ మాట్లాడినపుడు 44 వేల పై చిలుకు అనాథరైజ్డ్ కనెక్షన్స్ రెగ్యులరైజ్ చేయడం జరిగింది. 47,799 కరెక్టు ఫిగర్. ఇంకా కొన్ని చేయవలసి ఉంది, ఎలక్ట్రిసిటి బోర్డు వారు సహాయం చేయడానికి సిద్ధంగానే ఉన్నారు, అయితే మెటీరియల్ అది కావాలి అన్నారు, మెటీరియల్స్ సరఫరా చేస్తున్నాము ఇలా డ్రైవు పెట్టి రెగ్యులరైజ్ చేయడం వల్ల ఎలక్ట్రిసిటీ బోర్డు ఆదాయం పెరుగుతుంది. అనడమే కాకుండా ఈ లైన్ లాసులు కానీయండి, జన్యూన్ కన్స్యూమర్స్కి ట్రాన్స్ఫారమ్స్ కాలిపోయి, ఇబ్బంది లేకుండా ఉంటుంది మొత్తం పద్ధతులను మెరుగు పరచడం ద్వారా కొన్ని లైన్స్ కూడా ఓవర్ లోడ్, ఓల్డ్ లైన్స్ ఉన్నాయి వాటన్నిటికి రిప్లేస్ చేయాడానికి ప్రయత్నం చేస్తున్నాను. గ్రాడ్యువల్గా సాధ్యమైనంత వరకు లైన్ లాసెస్ తగ్గించి మనకు అసలు ఇబ్బందిగా ఉన్న సమస్య కొంత అయినా ఊరట కల్గించడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ బోర్డు వారు సింగిల్ నెంబరు ట్రాన్స్ఫారమ్స్ కొన్నవి ఎన్ని ఉపయోగం లేకుండా ఉంచింది?

రెండవది ఇప్పుడు సంవత్సరానికి అవసరమేయ్యే ట్రాన్స్ఫారమ్స్ ఎన్ని? ఎన్ని బి.హెచ్.ఇ.ఎల్. నుంచి కొంటున్నారు? ఎన్ని ప్రయివేటు వాళ్ల దగ్గర కొంటున్నారు? విదేశీయుల దగ్గర ఎన్ని కొంటున్నారు? అసలు ఎందుకు బి.హెచ్.ఇ.ఎల్. దగ్గర మనం కొనకూడదు? బి.హెచ్.ఇ.ఎల్. దగ్గర కొంటే అటు ప్రభుత్వరంగంను మెరుగు పర్చడానికి అవసరం ఉంటుంది కదా?

(శ్రీ కె. ఎర్రన్నాయుడు అధ్యక్ష స్థానములో వున్నారు)

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, సింగల్ ఫేజ్ ట్రాన్స్ఫారంలు ఎన్ని కొన్నారు ఏమిటి అన్నది నా దగ్గర సమాచారం లేదు, నేను కనుక్కొని చెపుతాను. ఈ సింగిల్ నెంబరు ట్రాన్స్ఫారమ్లు కొన్న వాటాన్నిటిని ఉపయోగించడం జరిగింది. రెండవ ట్రాన్స్ఫారంల షార్టేజ్ ఉంది. బి.హెచ్.ఇ.ఎల్. నుంచి కొన్నారా అని అడిగారు, దేర్ ఈస్ట్ ప్యాటర్న్ ఫర్ పర్చేజ్ పర్చేజ్ చేసేప్పుడు బి.హెచ్.ఇ.ఎల్. కానీయండి మిగిలిన వాటి కొటేషన్స్ తీసుకొన్నారు, గత మాసం రోజులుగా ఒక సమస్య వచ్చింది అయోధ్య ఇన్సిడెంట్ ద్వారా మనకు ట్రాన్స్ఫారం సరఫరాలో కొంత ఇబ్బంది కల్గింది అది కూడా మొన్నటి నుండి మెరుగు అయినది అని చెపుతున్నాను, There should be no problem.

చైర్మన్:- మినిస్టర్ ఫర్ కమర్షియల్ టాక్సెస్:

శ్రీ కె. ప్రభాకర రావు:- అధ్యక్షా, శ్రీ విజయభాస్కర రెడ్డి గారు ముఖ్యమంత్రి పదవి లోకి వచ్చిన తరువాత వారు ప్రభుత్వానికి కొన్ని ముఖ్యమైన సూచనలు ఇచ్చారు సత్వరమే కొన్ని నిర్ణయాలు తీసుకోవాలని వారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దానికి అనుగుణంగానే సాగునీటి విభాగానికి, సాంఘిక సంక్షేమం, విద్యుచ్ఛక్తి విభాగాలతోబాటు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలని వారు ఆదేశించడం జరిగింది. ఈ సాగునీటి విభాగంలో ప్రముఖంగా చేపట్టవలసిన పనులకు ముఖ్యమంత్రి గారు ఆదేశాలు నిర్దేశించారు. అలాగే ఈ రోజున ఈ ఇరిగేషన డిమాండ్ పైన సుమారుగా 20 మంది శాసన సభ్యులు వారి యొక్క అనుభవాలను, సూచనలను ఇవ్వడం జరిగింది వారి వారి ప్రాంతాలలో ఉండే టటువంటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కొంచెము ఒకొక్కప్పుడు కొంచము బాధతో వారు మాట్లాడడం జరిగింది. కాని వాస్తవానికి ఈ తయారు చేసిన బడ్జెట్ మనకు ఉన్న వనరులను దృష్టిలో పెట్టుకొని చేయడం జరిగింది. ఏ ఏ పద్దు క్రింద మొత్తం ఉన్న రిసోర్స్‌నే ఆకార్డింగ్ టు ప్రియారిటీ ఇవ్వాలని ఫిక్స్ చేసుకొని ప్రత్యేకమైన శ్రద్ధతోటి మిటిక్యులస్ కేర్ తీసుకొని ఈ బడ్జట్ ప్రిపేర్ చేయడం జరిగిందనిచెపుతున్నాను. సుమారుగా మన రాష్ట్రంలో పండించడానికి అనుకూలంగా ఉన్న భూమి, నాలుగు కోట్ల పన్నెండు లక్షల ఎకరాలు ఉంది. అలాగే అందులో వ్యవసాయానికి వీలుగా ఉండే టువంటిది రెండు కోట్ల తొంభై లక్షలు ఉంది. అలాగే నీటిపారుదల సౌకర్యాలు ఉన్నటువంటి ప్రాంతం ఒక కోటి ఇరవై లక్షల ఎకరాలు ఉంది. సుమారుగా ఈ రోజు మొత్తం పద్దెనిమిది వందల టి.ఎం.సి. నీరు మనము ఉపయోగించుకొంటున్నాము. అలాగే ఈ రోజున మనము రాష్ట్రంలో ఏ ప్రాజక్టులు, చేపట్టాలన్నా కూడా ప్రధానంగా మనకందరకూ తెలిసినదే, ఏ ప్రాజక్టు ఆమోదించాలన్నా కూడా మొట్టమొదట ఈ హైడ్రోలజీ అంటే అవేలబిలిటి ఆఫ్ వాటర్ రిసోర్సెస్ గురించి మనము చర్యలు తీసుకోవాలి. అది అయిన తరువాత ఎన్విరాన్‌మెంట్ రీ సెటిల్‌మెంట్ అండ్ రిహాబిలిటేషన్ అనే విషయం కింద్ర మొత్తం క్లియరెన్స్ తెచ్చుకోవాలి అలాగే టెక్నో ఎకనామిక్ వైయబిలిటి క్రింద క్లియరెన్స్‌లు తెచ్చుకోవాలి.

గం.
20 ఇవన్నీ అయిపోయిన తరువాత ఫారెస్టు అండ్ క్యాచ్‌మెంట్ ఏరియా ట్రీట్‌మెంట్ అన్నదాని గురించి కూడా మనం క్లియరెన్సు తెచ్చుకోవాలి. ఇన్ని గండాలు దాటిన తరువాత ప్లానింగ్ కమీషన్‌కు వెళ్ళడానికి అప్పుడు మనకు అనుమతి లభిస్తుంది. ఇవి దృష్టిలో పెట్టుకుని మనం ఏ విమర్శ చేసినప్పటికీ ఏ ప్రభుత్వానికి అయినా కూడా ఇది నిముషాల మీద సాధ్యం అయ్యేది కాదు. టైం కన్‌స్యూమింగ్ అయిన అఫైర్. గౌరవ సభ్యులు తెలుసుకుంటారని నేను మనవి చేస్తున్నాను. ప్రస్తుతం ఈ ప్రభుత్వం ప్రాంతీయమైన అసమానతలు తొలగించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యంగా విజయభాస్కర రెడ్డి గారు వారికి ఉన్న రాజకీయ అనుభవం సుమారు 50 సంవత్సరాలు ఉన్న రాజకీయ జీవితంలో అయన 1967 సంవత్సరంలోనే మొట్టమొదటగా మంత్రి కావడం జరిగింది. ఆనాటి నుంచి ఈనాటి వరకూ ఉన్న పరిపాలనా సౌలభ్యం వల్ల ఆయన ముఖ్యమంత్రి అయిన తరువాత తనకున్నటువంటి అనుభవాన్నే పురస్కరించకుని ఆ విధంగా రాష్ట్రానికి మేలు చేయాలి, రాష్ట్రంలో ఉండే పేద ప్రజానీకానికి రైతాంగానికి ఏ విధంగా చేయాలన్నది దృష్టిలో పెట్టుకుని ఒక నిర్ణీతమయిన కార్యక్రమం ఏర్పాటు చేయడానికి ఆయన ప్రయత్నం

చేయడం జరిగింది. ఆయనకు కేంద్రంలో ఉన్న గౌరవాన్ని పురస్కరించుకుని రాజకీయ నాయకులతోనే కాకుండా అక్కడ ఉండే ఉద్యోగస్థులతో తనకున్న ప్రత్యేక మయిన పలుకుబడిని, గౌరవాని.. పురస్కరించుకుని ఈ రాష్ట్రానికి దానిని ఉపయోగించుకోవాలనే ఉద్దేశ్యంతో వారు కేంద్రంతోటి గుడ్ రాపోర్ట్ పెట్టుకుని అనేక విషయాలు ఈ కొంది కాలంలోనే మంచి విషయాలు సాధించారు. అలాగే మినిస్ట్రీ ఆఫ్ వాటర్ రీసోర్సెస్ తీసుకుని ప్రతి పెండింగ్ ప్రాజెక్టు విషయంలో వారు సాధించడానికి ప్రయత్నం చేసారని మనవి చేస్తున్నాను. అలాగే ఆంధ్ర ప్రదేశ్ ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో సరయిన సమయంలో జోక్యం చేసుకోవడం వల్ల అది సేవ్ అయింది. ఒక స్టేజ్‌లో వరల్డ్ బ్యాంకు వారు వారు ఇస్తామన్న ఆర్థిక సహాయాన్ని ఆపు చేస్తామని తెలియజేసినప్పుడు ఆనాడు మన ముఖ్యమంత్రి గారు మన ప్రధానమంత్రి గారి దృష్టికి తీసుకు రావడం ప్రధాన మంత్రి గారు టైంలీ ఇంటర్వెన్స్ కావడం డిసెంబరు నెలలో వరల్డ్ బ్యాంకు అధ్యక్షులు మనకు ఇచ్చేలోను కాంపానెంట్ ఆపు చేయకుండా మళ్లీ వారు ఇవ్వడానికి ఒప్పుకోవడం కూడా జరిగింది. అందులో ఇరిగేషన్‌కు - రెండు ప్రాజెక్టులు శ్రీశైలంకుడి గట్టు కాలువ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కూడా ఉన్నాయి. ఈ విషయంలో ప్రపంచ బ్యాంకు వారు నేటిని ఉపయోగించుకునేవిషయంలో ప్రభుత్వాన్ని కొన్ని వివరాలు అడగడం జరిగింది. అవైలబిలిటీ ఆఫ్ వాటర్ గురించి ఈ ప్రాజెక్టు పని గురించి కొంత లోపం జరిగింది ఈ పరిస్థితిలో ప్రభుత్వం గవర్నమెంటాఫ్ ఇండియాలో అత్యంత ఉన్నత స్థానంలో ఉన్న వారికి దీనిని వివరించి తిరిగి ప్రపంచబ్యాంకు సహాయం లభించేలాగా తిరిగి వారు కృషి చేయడం జరిగింది. ఈ ప్రపంచ బ్యాంకులో ఈ రెండు ప్రాజెక్టుల విషయంలో కూడా చర్చలలో మొదటి సెట్ ప్యాకేజీలకు తిరిగి టెండర్స్ పిలువడం, రెండవ సెట్ ప్యాకేజ్ పనులు త్వరగా జరిగేలా చూడడం, మూడవ సెట్ ప్యాకేజీ పనులు ప్రపంచ బ్యాంకుకు పంపినడం జరిగింది. మొదటి సెట్ ప్యాకేజ్ పనులు తిరిగి టెండర్స్ పిలిచే విషయంలో కొన్ని సమస్యలు ఉత్పన్నం అయ్యాయి. అది కంట్రాక్టుకు సంబంధించి. ఈ విషయం త్వరలో మంత్రి మండలి ఒక నిర్ణయం తీసుకుంటుంది. 1 నుండి 6 ప్యాకేజీలు వారు నిర్ణీత కాలంలో బి. 1992 డిసెంబరు నాటికి నిర్ణీతమయిన కాలంలో చేయవలసిన పని నూటికి చూపరేజ్‌న 30 శాతం చేయడం వల్ల వరల్డ్ బ్యాంకు వారు అసంతృప్తి చెందడం వల్ల కంట్రాక్టులను కాన్సిల్ చేయడం జరిగింది. ప్యాకేజ్ నెం 7 వారు కోర్టుకి వెళ్లడం వల్ల కాలయాపన జరిగింది. మొన్ననే జూన్ నెలలో కోర్టులో మనకు ప్రాబబుల జడ్జిమెంటు రావడం జరిగింది. ప్యాకేజీ నెం. 8కు ఇంతవరకూ ఎవరుకూడా టెండర్లు పెట్టడం జరుగలేదు. అక్కడున్నటువంటి ప్రాంతీయమైన ప్రాబ్లమ్స్ ర్యాడికల్స్ నక్సలైట్లు ప్రాబ్లమ్స్ ఉండడం కంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. 9, 10 ప్రోగ్రెసివ్‌గా ఉందనిమనవి చేస్తున్నాను. అలాగే శ్రీశైలం ఎడమగట్టు కాలువకు సంబంధించిన పథకం. ఈ శ్రీశైలం ఎడమ గట్టు కాలువ దీనిని ప్రభుత్వం ప్రముఖంగా పరిగణించిందని కాలువ తవ్వకాలు హెడ్ రెగ్యులేటర్స్ కట్టవలసిన చోట ఎత్తిపోతల ద్వారా సాధించాలా లేక గ్రావిటేషన్ ఫ్లోద్వారా చేయాలా అన్న విషయాన్ని అలాగే టనెల్ నిర్మాణ విషయం కూడా ఆలోచన జరుగుతోంది. ఈ విషయంలో ఒక స్థూలమయిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఈ నిర్ణయం తీసుకోవడంలో కూడా ప్రభుత్వానికి స్కీమ్‌ను రు. 50

కోట్లు అదనంగా ఖర్చుఅయ్యేట్టుగా ఉంది. టనెల్ నిర్మాణం గురించి మనం ఏదయితే స్థలం నిర్ణయం చేసుకుంటున్నామో దానికి టైగర్ సాంక్చుయరీ దగ్గరగా ఉండడం వల్ల ఫారెస్టు క్లియరెన్సు రావడం ఇబ్బంది కావడం ఖర్చు అయినప్పటికీ కూడా స్థలాన్ని మార్చడం జరిగింది. ఇది సుమారు 40 కి.మీ పై బడి ఈ టన్నెల్ త్రవ్వవలసిన అవసరం ఉంది. కాని అప్పుడు వచ్చే మరొక ఇబ్బంది టన్నెల్ నుంచి తీసిన డెబ్రీ ఏదయితే ఉందో అది మధ్యలో ఎక్కడయినా కన్నాలు పెట్టి పైకి తేద్దాము అంటే ఈ ఫారెస్టు డిపార్టుమెంటు వాళ్ళు యాక్సెప్ట్ చేయడం లేదు. 40 కి.మీ డిస్టెన్సు ఉండి డెబ్రీఅంతా ఎగ్జైన్ పుల్ బ్యాక్ చేసి అది ఇంకో పాయింట్ దగ్గర అన్‌లోడ్ చేయడం అంటే సుమారు 50 కోట్ల రూపాయలు ఖర్చు ఎక్కువ అయ్యేటట్లు కనపడుతోందని మీకు మనవి చేస్తున్నాను. తరువాత ఈ టనెల్ నిర్మాణం గురించి ఫీజిబిలిటీ టెక్నికల్ రిపోర్టుల గురించి గ్లోబల్ టెండర్స్ కూడా పిలవడం జరుగుతోంది. అది క్రమ పద్ధతిలో ఈ సమస్యలని కూడా పరిష్కారం చేయవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం దానికి తగిన శ్రద్ధచూపెడుతోంది. హైడ్రాలజీ సమస్య వరకూ గవర్నమెంటాఫ్ ఇండియా పదేపదే గుర్తు చేయడం జరుగుతోంది. ముఖ్యమంత్రి ఈ విషయంపై వాటర్ రిసోర్సెస్ సెంట్రల్ వాటర్ కమీషన్ వారితో సంప్రదింపులు చేస్తున్నది. శ్రీరాంసాగర్ ఫడ్ ఫ్లో కెనాల్ గురించి కూడా ఈ ఫడ్ ఫ్లో కెనాల్ ద్వారా వరంగల్లు, నల్గొండ, ఖమ్మంజిల్లాలో రెండు లక్షల ఎకరాలకు నీటి వసతి కల్పించడానికి నిర్ణయం చేయడం జరిగింది. ప్లైన్ ఎస్టిమేట్ కూడా తయారు చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టుని త్వరగా చేపట్టాలని ప్రభుత్వం ప్రత్యేకమయిన శ్రద్ధతో పని చేస్తున్నది. ఈ బోపు రు. 147 కోట్లతో పార్ట అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ కోసం ప్రయత్నం జరుగుతోంది. ఈ ప్రయత్నం త్వరలోనే విజయవంతం అవుతుందని నేను ఆశిస్తున్నాను. ఇలాగే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద ఎత్తిపోతల పథకానికి ఈ మధ్యనే ముఖ్యమంత్రి గారు వారి ఛాంబర్‌లో ఒక డెసిషన్ తీసుకుని సుమారు 40 ఎత్తిపోతల పథకాలను ఐడెంటిపై చేయడం జరిగింది. వాటిని టేకప్ చేయాలన్న విషయం ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. అలాగే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు–2 గురించి పై పథకం హైడ్రోలాజికల్ పర్టిక్యులర్స్ ఆమోదం లభించింది. ఇది చాలా ముఖ్యమయిన ప్రగతి, అని మనవి చేస్తున్నాను. ఆ పథకం గురించి వరంగల్లు, నల్గొండ, కమ్మం, అదిలాబాదు జిల్లాలో ప్రస్తుతం కడెం ప్రాజెక్టులోని 0.68 లక్షల ఎకరాల ఆయకట్‌ను స్టెబిలైజ్ చేయడానికి కాకుండా 5.69 లక్షల ఎకరాలకు సాగుబడి క్రిందకు తీసుకురావడానికి అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టును సాధించడానికి సర్వ విధాల ప్రయత్నం చేస్తున్నాము. హైడ్రోలాజికల్ క్లియరెన్సు వచ్చింది. తెలంగాణా లోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వరద నీటి కాలువ, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు 2వ స్టేజ్ కార్య రూపం దాలుస్తోంది. ప్రాంతీయ అసమానతలు తొలగించాలనే ప్రభుత్వ ఉద్దేశ్యం. శ్రీశైలం కుడి కాలువ విషయంలో ఆర్థిక సహాయం కొనసాగుతుందిని చెప్పి వరల్డ్ బ్యాంకు హామీ ఇవ్వడంలో కాలువ పనుల పురోగతిని ముమ్మరం చేసింది. ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. గోరకలు రిజర్వాయరులో శ్రీశైలం కుడి కాలువ క్రింద ఆయకట్ రైతులు ఏమయినా స్టెబిలైజ్ కావాలని కోరిక. దానికి అనుగుణంగా ఈ ప్రభుత్వం

రు. 260 కోట్ల ఖర్చుతో గోరకల్లు రిజర్వాయర్ నిర్మాణం చేయడానికి అనుమతి తెలిపింది. దానికి కొద్ది రోజుల క్రితం ప్రధానమంత్రిగారు శంకుస్థాపన చేశారన్న విషయం మన అందరికీ తెలిసిందే. తెలుగు గంగ ప్రాజెక్టు నిర్మాణం అతి చురుకుగానే జరుగుతోంది. ఇంతవరకూ తొలుత నుంచీ ఖర్చు పెట్టిన దానితో చూస్తే 1992–93లో రు. 100 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. 1993–94లో మనం రు. 600 కోట్లు ఖర్చు పెడుతున్నారు. అలాగే సుమారు రు. 70 కోట్లు మద్రాసు గవర్నమెంటు ఖర్చు పెడుతోందని మనవి చేస్తున్నాను. 1992 జనవరి, 1993 జనవరిలో ఆంధ్ర ప్రదేశ, మద్రాసు ముఖ్యమంత్రులు కూడా సమావేశం అయ్యారు. దీని యొక్క ప్రోగ్రెస్ కూడా సా. కూడా మానిటరీ చేయడం జరిగింది. మన రాష్ట్రంలో ఉండే వ్యవసాయ సాగు నీటి ప్రయోజనం ఈ ప్రాజెక్టు క్రింద 1995 జూన్‌లోగా అధికం చేయడం గురించి అతి జాగ్రత్తగా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. 1995 జూన్ నాటికి లక్ష ఎకరాలు ఇవ్వాలన్న ఉద్దేశ్యంలో అన్ని ప్రయత్నాలు కూడా చేయడం జరుగుతోందని మనవి చేస్తున్నాను. కర్నూలు, కడప కాలువ గురించి కాలువ అధునీకరణ గురించి చాలా పట్టుదలతో ముఖ్యమంత్రిగారు కృషి చేస్తున్నారు. ఈ కాలువ పొడవు సమారు 320 కి.మీ ఉంటుంది. ఆధునీకరణలో పాక్షికమయిన లైనింగ్ కట్టడాలు ఇవన్నీ ఉంటాయి. సి.డబ్ల్యు.సి. క్లియరెన్సుకి పంపించడం జరిగింది.

తుంగభద్ర ప్యారలల్ హై లెవల్ కెనాల్ గురించి గౌరవ సభ్యులు నాగిరెడ్డి గారు వీరప్పగారు ముచ్చటించారు. ఈ తుంగభద్రలో 30 టి.ఎం.సి.ల మిగులు జలాలను ప్రస్తుతం ఉన్న హై లెవల్ కెనాల్ మరొక హై లెవల్ కెనల్‌తో తుంగభద్ర రిజర్వాయరు నుంచి సమాంతరంలో ఆ మిగులు జలాలను మళ్ళించి కర్నూలులో 44 వేల ఎకరాలను అనంతపురం జిల్లాలో 3 లక్షల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం కల్పించాలనే ప్రయత్నం ఉంది. రు. 24 కోట్ల అంచనాతో ఈ ప్రాథమిక దర్యాప్తు నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఈ సమాంతర కాలువ సుమారు 87 కి.మీ. కర్నాటక ప్రవాహాన్ని 226 కి.మీ ఆంధ్ర ప్రదేశ్ ప్రవాహాన్ని తరువాత బుక్కపట్నం ట్యాంకులో కలపాలన్న ఆలోచన ఉంది. ఈ పథకం కర్నాటక ప్రభుత్వంతో సంప్రదింపులో ఉంది కనుక కర్నాటకలో ఇన్వెస్టిగేషన్ జరపడానికి వారి అనుమతి కోరడమయినది. ఈ విషయంలో సెప్టెంబరులో 1990 నవంబరులో మన అధికారులు కర్నాటక ప్రభుత్వం అధికారులతో సంబంధిత అధికారులతో చర్చించడం జరిగింది. వారు అనుమతి కూడా కోరడం జరిగింది. కానీ కర్నాటక ముఖ్యమంత్రి ఈ పథకం ఇన్వెస్టిగేషన్ జరపడానికి అనుమతి ఇవ్వడం లేదని 1992న నిరాకరిచడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మాత్రం ఈ విషయంలో చర్చలు జరపడానికే ఇంకా ప్రయత్నం చేస్తున్నాది. అలాగే ఇచ్చంపల్లి ప్రాజెక్టు గురించి మనవి చేసారు. ఈ ప్రాజెక్టు మూడు రాష్ట్రాలకు అనగా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌కు సంబంధించిన ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయడానికి 3 రాష్ట్రాలకు సంబంధించిన అధికారులతో టాస్క్ ఫోర్స్ నియమించడం జరిగింది. ఫిబ్రవరి 1993లో ఢిల్లీలో జరిగిన సమావేశంలో టాస్క్ ఫోర్సుకి బదులుగా ఒక వర్కింగ్ గ్రూపును నియమించాలని అన్నారు. ఇచ్చంపల్లి రిజర్వాయరు ప్రధానంగా ముంపును తగ్గించి ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్టు తగ్గు స్థాయిలో ఉండడానికి వీలుగా రిజర్వాయరు నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక

చేయడానికి నిర్ణయించడం జరిగింది. ఈ వర్కింగ్ గ్రూపు నివేదికలు అందిన తరువాత తగిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది పులి చింతల ప్రాజెక్టు గురించి నాగిరెడ్డిగారు, విఠల్‌రెడ్డి గారు మనవి చేశారు, ఈ కృష్ణా నదిపై పులి చింతల వద్ద కృష్ణా డెల్టా ఆయకట్టుకు నిర్దిష్ట సమయంలో నీటిపారుదల సౌకర్యాలు కలుగజేయాలనే ఉద్దేశ్యంతో 45 టి ఎం సి.ల సౌకర్యం గల రిజర్వాయర్ నిర్మాణం చేయాలని ప్రభుత్వం ఆలోచనలో ఉంది ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నివేదికను తయారు చేయడానికి ఒక ఎక్స్‌పర్టు కమిటీని నియమించడం జరిగింది. ఈ ఎక్స్‌పర్టు కమిటీ రు 269 కోట్లతో ప్రాజెక్టు రిపోర్టును తయారు చేసి ప్రభుత్వానికి 1992 జూలైలో ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం వారు పరిశీలించి కేంద్ర జల సంఘ అమోదం నిమిత్తం పంపాలనే ప్రయత్నంలో ఉన్నారు. ఈ పథకానికి కేంద్ర జల సంఘ అమోదం, కావలసిన ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్సు, ఫారెస్టు క్లియరెన్సు సంబంధించిన వివరాలు సేకరించవలసి ఉంది. హాంద్రీ నీవా, స్రుజల స్రవంతి గురించి గౌరవ సభ్యులు నాగిరెడ్డి గారు, వీరప్పగారు, వీఠల్‌రెడ్డి గారు మనవి చేశారు కృష్ణా తుంగభద్ర జలాలను లిఫ్టు చేసి కర్నూలు, అనంతపురం కడప మరియు చిత్తూరు జిల్లాలో ఉండే 6.25 లక్షల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం కలుగజేయాలనే ఉద్దేశ్యంతో రు 396 కోట్లకు ఒక ప్రాథమిక దర్యాప్తును ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది దీని ప్రకారం 1990 మేలో ప్రభుత్వం వారు అనంతపురం కడప సర్వే ప్రాజెక్టులో ముందుగా మంజూరు చేశారు. ఆగస్టు 1991లో సర్క్యులర్స్ రెండు ప్రారంభించడం జరిగింది. ఆ తరువాత డబ్బు లేక పోవడం వల్ల ఇన్వెస్టిగేషన్ ప్రారంభించడం జరగలేదు 1992-93 కొంచెం నిధులు ఏర్పాటు చేయడం వల్ల సర్క్యులర్స్ డివిజన్లలో మళ్లీ పనులు ప్రారంభించబడుతున్నారు. వారికి కావలసిన బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కనీస సౌకర్యాలు క్రియేట్ చేయడం జరిగింది. ఇప్పుడు పూర్తి స్థాయిలో ఇన్వెస్టిగేషన్ చేపడుతోంది డీటెయిల్డు ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసిన తరువాత ప్రాజెక్టు రిపోర్టు పూర్తి చేయడానికి రెండు సర్క్యులర్స్‌కు వ్యవధి కావలసి ఉంటుంది. కానీ కడప సర్క్యులర్ టి ఎస్ ఎస్.ఎస్. ఇన్వెస్టిగేషన్‌కు, మళ్లించిన హెచ్.ఎన్.ఎస్.ఎస్. ఇన్వెస్టిగేషన్ ఆలస్యం కావడానికి అవకాశం ఉంది. ఈ రిపోర్టు తయారయిన తరువాత కేంద్ర జల సంఘ ఆమోదానికి పంపించ వలసి ఉంటుంది. గవర్నమెంటాఫ్ ఇండియా క్లియరెన్సు వచ్చిన తరువాత పనులు ప్రారంభించడానికి ప్రయత్నం చేసి 1993-94 వార్షిక బడ్జెటులో ఈ పనులకు రు. 50 లక్షలు కేటాయించడం జరుగుతోందని మనవి చేస్తున్నాను. భీమా ప్రాజెక్టు, జూరాల ప్రాజెక్టు రిజర్వాయరు నుండి మూలచెట్టు వాగు రిజర్వాయరు నుండి రెండు అంచెలుగా లిఫ్టు చేసి రు. 359 కోట్ల వ్యయంలో మహబూబ్ నగర్ జిల్లాలో కరువు పీడిత ప్రాంతమయిన మక్తల్, ఆత్మకూరు, వనపర్తి, కొల్హాపూర్, గద్వాల్, అనంతపూర్‌లకు నీటి పారుదల సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ పథకం తయారు చేసి కేంద్ర జల సంఘ ఆమోదం నిమిత్తం పంపించడం అయింది. సెంట్రల్ వాటర్ కమీషన్ నీటి లభ్యత విషయమై తగు వివరాల గురించి నివేదిక సమర్పించవలసిందిగా కోరడమయినది. ఈ నివేదిక ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఈ ప్రాజెక్టు క్లియరెన్సు గురించి మనం ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను. పెండింగ్ ప్రాజెక్టులు గురించి మీ ప్రభుత్వం చేసిందేమిటని కొంతమంది ప్రశ్నించారు. కొద్ది రోజులకు క్రితం 15 మేజరు ఇరిగేషన్స్ 15 మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు పెండింగులో ఉన్న మాట

వాస్తవం. అందులో 5 మేజర్ ఇరిగేషన్, 5 మేడియం ఇరిగేషన్ ప్రాజెక్టులకు క్లియరెన్సు వస్తుందన్న భావంతో పనులు ప్రారభించారు. కౌలాసనాల, ఎర్రకాలువ, పెద్దవాగు ప్రాజెక్టులు డిసెంబరు 1992లో సెంట్రల్ వాటర్ పవర కమీషన్ అమోదంచి క్లియరెన్సు గురించి సిఫారసు చేయడం అయంది.

పోలవరం ప్రాజెక్టు గురించి. గోదావరి నది మీద పోలవరం వద్ద ఒక రిజర్వాయరు నిర్మాణం కావించి 7.7 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడం గురించి 80 టి.ఎం.సి. గోదావరి జలాలను కృష్ణా లోకి మళ్లించుటకు 720 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేయుటకు ఒక నివేదిక రు. 3030 కోట్ల అంచనాలతో రివైజ్డ్ 1990లో కేంద్ర జల సంఘానికి పంపించడం అయింది. దఫదఫాలుగా 60 సెట్ల కామెంట్సు పంపడం దానికి జవాబు అందచేయడం కూడా జరిగింది. ప్రాజెక్టు క్లియరన్సుకు ముందుకు గురించి మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల అనుమతి కోరడం అయింది. అంతే కాకుండా ఎన్విరాన్మెంట్ ఇంపాక్ట్ రిపోర్టు గవర్నమెంటాఫ్ ఇండియాకు పంపడం జరిగింది. ఎన్విరాన్మెంట్ డిపార్టుమెంటులో, Project reports for action plants.......

(Interruptions)

Mr. Speaker:- Is the reply over ?

Sri K. Prabhakara Rao:- No Sir, This is the Major Irragation subject and I have to give some clarifications.

Mr. Speaker:- Complete quickly....

Sri K. Prabhakara Rao:- Let me clarify two more points.. వాటి గురించి యాక్షన ప్లాన్ తయారు చేసి పంపవలసిందిగా కోరాడు ఈ యాక్షన్ ప్లాన్స్ అన్ని కూడా తయారవుతున్నాయి. అఫారెస్టేషన్ భూముల సేకరణకు తగు చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ వివరాలన్ని కూడా ఎన్విరాన్మెంట్ మరియు ఫారెస్టు డిపార్టుమెంట్ అందజేసిన తరువాత క్లియరన్సు రావచ్చని భావించడం అయింది. నిన్న, ఈ ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ మిత్రులు నగిరెడ్డి గారు చిన్న విమర్శ చేశారు ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో ఎలాంటి శ్రద్ధ చూపించడం లేదన్నారు. కాని అది వాస్తవం కాదు . నిన్నగాక మొన్నటి రోజుననే మిత్రులు విద్యాధరరావుగారు వెస్ట్ గోదావరి ఎక్స్ జిల్లా పరిషత్ చైర్మన్ నారాయణస్వామిగారు, ఇంకా తెలుగు దేశం ఎం.ఎల్.ఏ.లు. ఇంకా అనేక మంది రైతు పెద్దలు, నేను అందరం కలసి అందరికి కావలసిన కామన్ ప్రాజెక్టుగా ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్లడం జరిగింది. అప్పుడు వారు ఏమన్నారంటే ఈ విషయంలో ఎట్టి పరిస్థితులు ఎదురయినా మనం వెనుకంజ వేసేది లేదని, ఎవరు అడ్డం చెప్పినా ఊరుకోమని, అలాగే మన ఆంధ్ర రాష్ట్రానికు సంబంధించిన ఏ ప్రాజెక్టు క్రింద ఎవరు అభ్యంతరం పెట్టినా మన రిసోర్సెస్ గురించి ఎవరు అభ్యంతరం పెట్టినా ఆగేది లేదని, తప్పకుండా ప్రయత్నం చేస్తామని' వారు చెప్పడం జరిగింది నాయకు

సభ్యులు చేసిన వ్యాఖ్యానాలు దురదృష్టకరమైనవని మనవి చేస్తున్నాను.

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు, కరువు ప్రాంతం అయిన మహబూబ్‌నగర్ జిల్లాలోని వ్యవసాయ భూములకు సాగు నీరు అందించే నిమిత్తం కృష్ణానది పై 11 టి ఎం.సి.ల సామర్థ్యం కలిగిన జలాశయం నిర్మించబడుతుంది. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారంగా మనకు 17.84 టి.ఎం సి.ల నీరు రావలసి వున్నది ఈ ప్రాజెక్టు పై భాగాన్ని అక్కడ గల ముంపు జలాశయంలో గత 12 సంవత్సరాల నుంచి గల సహజ సిద్ధమైన నీటి ఆవిరి, మరి జిల్లాలో త్రాగునీటి అవసరాలను పరిగణనలోకి తీసుకున్న తరువాత ఈ ప్రాజెక్టు క్రింద 1,20,200 ఎకరాలను సాగులోకి తెచ్చుకునే దానికి నిర్ధారించడం అయింది అందు వలన ఈ ప్రాజెక్టుయొక్క జలాశయాన్ని 11.94 టి ఎం సి.ల సామర్థ్యంతో నిర్మించడానికి నిర్ణయించడం జరిగింది. ఈ ప్రాజెక్టు నిర్మాణం డిసెంబర్ 1980వ సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది 1995–96వ సంవత్సరం నాటికి ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడానికి ఉద్దేశించబడింది. ప్రాజెక్టు నిర్మాణం పూర్తికాకముందే 44, 800 ఎకరాలకు 1993వ సంవత్సరం జూన్ మాసాంతానికి నీరు ఇవ్వడానికి అన్ని ప్రిపరేషన్స్ జరుగుతూ వున్నాయి. కొన్ని సాంకేతిక కారణాల వలన పాక్షిక నీటి సౌకర్యం కొంచెము వాయిదా వేయడం జరిగింది ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టబడినప్పటి నుంచి కూడా 1993వ సంవత్సరం ఫిబ్రవరి నాటికి రు 156 కోట్లు దాకా మనం ఖర్చుచేయడం జరిగింది ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడానికి 1996–97వ సంవత్సరం వరకు ఈ క్రింద విధంగా నిధులు కావలసి వుంటాయని మనవిచేస్తున్నాను. 1993–94వ సంవత్సరం రు. 30 కోట్లు, 1994–95వ సంవత్సరం రు 40 కోట్లు, 1995–96వ సంవత్సరం రు. 30 కోట్లు, 1996–97వ సంవత్సరం రు 18 కోట్లు అని మనవిచేస్తున్నాను. తరువాత అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గురించి నాగిరెడ్డి గారు మనవిచేశారు. అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌నందు 5 టి ఎం సి ల నీటిని నిల్వ చేయడానికి పూర్తి నీటిమట్టం ప్లస్ 265 మీటర్లకు నిర్ణయించబడమయింది. శ్రీశైలం కుడిగట్టు కాలువ నీటిమట్టం అనుసరించి కాంటూర్‌లో పోతున్నాది అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నీటిమట్టం ప్లస్ 265 మీటర్స్ నీటిమట్టం దాటినట్లయితే శ్రీశైలం కుడిగట్టు కాలువ కిలోమీటర్ 20.15 నుంచి 31.78 దాకా వుండేటటువంటి ఏరియా అంతా కూడా ముంపుకు గురి అయ్యే అవకాశం వున్నది. అందుచేత దీనిని 3 టి ఎం.సి. పరిమాణానికి మాత్రమే నిర్మాణం చేయాలనే నిర్ణయం వున్నది. అలాగే తుంగభద్రా ప్రాజెక్టు క్రింద 1992–93 ఖరీఫ్ కాలంలో 91.460 ఎకరాలకు, రెండవ దశ క్రింద 67, 106 ఎకరాలకు సాగునీటి సరఫరా గావించడం అయింది తుంగభద్రా జలాశయం నుంచి ఈ ప్రాజెక్టుకు ఈ సంవత్సరం కేటాయించిన నీరు 31.12 టి.ఎం.సి. కాగా, కె.సి. కెనాల్ కోటా నుంచి 2.66 టి.ఎం సి.ల నీరు మళ్లింపు మూలంగా వెరసి 33.78 టి.ఎం.సి. నీటిని కేటాయింపు చేయగా 33.96 టి.ఎం.సి. నీటిని ఫిబ్రవరి మాసాంతం వరకు వినియోగించుకోవడం జరిగింది. ఆలస్యంగా నాటు వేసిన పంటలకు కూడా జనవరి మాసాంతం వరకు నీరు నిరాటంకంగా సప్లయ్ చేయడం జరిగింది. రబీ పంటకు నీరు

సరఫరా చేయడంలో ఎలాంటి నిర్ణయాలు చేయలేదు. ఆదేశాలు కూడా యివ్వడం జరగలేదని మనవిచేస్తున్నాను. తుంగభద్రా ప్రాజెక్టు మొదటి దశ కాలువ మరమ్మత్తు చేసి, తగు నీటి సరఫరా సామర్థ్యం పెంపొందించడానికి నేషనల్ మేనేజ్‌మెంట్ పథకం రెండవ దశకు ప్రతిపాదనలు రూపొందించబడ్డాయి. అలాగే కర్నూల్ జిల్లాలో సుంకేశల గ్రామంలో తుంగభద్రా బ్యారేజ్ నిర్మాణం గురించి శ్రీ నాగిరెడ్డి మనవిచేశారు. అతి పురాతనమైన ప్రస్తుత సుంకేశల ఆనకట్ట స్థితిగతులు పరిశీలనార్థం సాంకేతిక నిపుణుల కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సిఫారస్ మేరకు 1989వ సంవత్సరం తుంగభద్రా బ్యారేజ్ నిర్మాణం చేపట్టుటకు రు. 33 కోట్ల అంచనాకు పరిపాలన ఆమోదం ఇచ్చారు. ఈ బ్యారేజ్ నిర్మాణం వలన కె.సి.కెనాల్ క్రింద గల ఆయకట్టుకు సమగ్ర పద్ధతిలో నీటిసరఫరా చేయడమే గాకుండా 1.20 టి.ఎం.సి.ల నీరు నిల్వ చేయగల సమర్థత కూడా వుంటుంది. ప్రస్తుత బ్యారేజ్ నిర్మాణ పనులు అతి మురుకుగా జరుగుతున్నాయి. 1992వ సంవత్సరం నవంబర్ కాలం నాటికి సివిల్ వర్క్స్, 1992వ సంవత్సరం అక్టోబర్ కాలం నాటికి అన్ని పనులు పూర్తి అయ్యే అవకాశం కనబడుతున్నది. ఈ లక్ష్య సాధనకు 1992-93వ సంవత్సరం బడ్జెట్‌లో రు. 3.70 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం అనగా 1993-94లో సుమారుగా రు.4 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదనలు పెంచడం జరిగింది. ఈ బ్యారేజ్ నిర్మాణం 1995వ సంవత్సరం జూన్ నాటికి పూర్తి కావాలనే ఉద్దేశ్యంతో ప్రయత్నాలు జరుగుతున్నాయి. అలాగే పెన్నా అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

తుంగభద్రా ఎగువ కాలువ రెండవ క్రింద అదనంగా ఒక లక్ష ఎకరాలలో 50 వేల ఎకరాలు పెన్నా, అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారాను, మరో 50 వేల ఎకరాలు యాడికి కెనాల్ సిస్టం ద్వారా సాగుబడిలోకి తేసుకురావడానికి ప్రతిపాదించడం అయింది. ఈ పెన్నా అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులు గత మూడు సంవత్సరాల నుంచి కూడా వార్ ఫుట్టింగ్ మీద జరుగుతున్నాయి. ఈ సంవత్సరం ఆఖరు నాటికి నిల్వ చేయడానికి తగు చర్యలు తీసుకోబడ్డాయి. ఈ సంవత్సరం కనీసం 5 వేల ఎకరాలకు సాగు నీరు అందజేయాలనే ఉద్దేశ్యంతో కాలువ నిర్మాణం 53 కిలో మీటర్లు కూడా పూర్తి చేయడం జరిగింది. తుంగభద్రా ఎగువ కాలువ రెండవ దశ ప్రాజెక్టు క్రింద గత మూడు సంవత్సరాలలో నిధుల కేటాయింపు ఈ క్రింద విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం 1993-94లో 1 కోటి 40 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. కృష్ణా డెల్టా తరువాత ఏలేరు రిజర్వాయర్ 1979-80వ సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. సుమారుగా రు. 107 కోట్లతో ప్రారంభమైనది. ప్రస్తుత అంచనా ప్రకారం ఇది రు. 350 కోట్లు అయింది. ఈ ప్రాజెక్టు నిర్మాణం వలన వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు ప్రతి రోజుకు 73 మిలియన్ గ్యాలన్ల నీటిని అందించవలసిన అవసరం వున్నది. అదే గాకుండా ఏలేరు ఇరిగేషన్ సిస్టం క్రింద 67,614 ఎకరాల ఆయకట్టుకు నీరు సరఫరా చేయుటకు ఉద్దేశింపబడినది. ఈ ప్రాజెక్టు పనులు దాదాపు పూర్తి అయ్యాయి. ఏలేరు ఎడమ ప్రధాన

కాలువకు 1991వ సంవత్సరం సెప్టెంబర్ నెలలో నీటిని విడుదల చేయడం జరిగింది. ఈ రోజు మనం స్టీల్ ప్లాంట్‌కు కావలసిన నీటిని అందించగలుగుతున్నాం. అలాగే ఈ కాలువకు సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ చేయడానికి రు. 42 కోట్లతో అంచనా తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. చాలా సీవేజ్ లాసెస్ వస్తున్నాయనే ఉద్దేశ్యంతోటి జరిగింది. ఎక్స్‌పర్ట్స్ ఈ ప్రపోజల్ పెట్టారు. వీలైతే దానిని మనకు స్టీల్ ప్లాంట్ వారు ఎడ్వాన్స్ చేయాలని కోరుతున్నాం. అలాగే సింగూర్ ప్రాజెక్టు క్రింద విఠల్‌రెడ్డిగారు, ఇతర పెద్దలు మాట్లాడారు. మెదక్ జిల్లాలో అంధోల్ తాలూకాలో వున్న సింగూర్ గ్రామం వద్ద వున్న ఈ ప్రాజెక్టు ప్రత్యేకంగా జంట నగరాలకు రోజుకు 62.50 మిలియన్ గ్యాలన్ల నీటిని అదనంగా అందించడమే గాకుండా ఈ ప్రాజెక్టు నిర్మాణంలో వున్నా నిజాంసాగర్ మరియు దాని దిగువ జలాశయం కొరకై నదిలోనికి క్రమబద్ధంగా నీటిని విడుదల చేయడం, అలాగే నదిలో ప్రవహించే ఇసుక మేట కూడా అరికట్టబడుతుందనే ఉద్దేశ్యంతో చేయబడింది. ఈ ప్రాజెక్టు ద్వారా 30 మెగావాట్ల జల విద్యుత్ ఉత్పాదన కూడా ప్రతిపాదించబడింది. ప్రస్తుతం ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారంగా 1980వ సంవత్సరం అక్టోబర్‌లో 40 వేల ఎకరాల ఖరీఫ్ ఆరు తడికిగాను........

మిస్టర్ స్పీకర్:- వారు క్లారిఫికేషన్స్ అడిగితే తమరు చెప్పవచ్చు. 7. గంటల వరకు ఓటింగ్ అయిపోవాలి.

శ్రీ కె. ప్రభాకరరావు:- రెండు ముఖ్యమైన పాయింట్లు చెప్పిముగిస్తాను ప్రధానమైనది సైక్లోన్ ఎమర్జెన్సీ రీ కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టు క్రింద 1990వ సంవత్సరంలో కోస్తా ప్రాంతంలో అధిక వర్షాలు ఈ లివింగ్ మెమరీలో ఎప్పుడు కూడా లేని విధంగా ఒక్క సంవత్సర కాలంలో పడవలసిన వర్షాలు ఒక్క మూడు రోజుల కాలంలోనే నెల్లూరు నుంచి శ్రీకాకుళం వరకుపడినప్పుడు ఆ ప్రాంతం అంతా దారుణంగా నష్టపోయినప్పుడు కేవలం కాలువలు, రోడ్లు, బ్రిడ్జిలు అన్నీ కొట్టుకుపోయిన సందర్భంలో ఆ నాడు ప్రపంచ బ్యాంక్‌కు సంబంధించిన అఫీషియల్స్ రావడం, వాళ్ళు చూసిన తరువాత ప్రపంచ బ్యాంక్ అఫీషియల్స్‌ను మనము ఆప్రోచ్ అయినప్పుడు ఈ సైక్లోన్ డ్యామేజ్ వర్క్స్, స్ట్రక్చర్స్, వీటన్నిటిని సైక్లోన్ రీ కన్‌స్ట్రక్షన్ క్రింద పూర్వపు స్థితికి తీసుకురావడానికి ప్రపంచ బ్యాంక్ వారు లోన్ ఇస్తామని చెప్పడం జరిగింది. మనం రు. 2 వేల కోట్లు అడిగినప్పటికి కూడ రు. 718 కోట్లు వారు సి.ఆర్.పి. క్రింద మనకు యివ్వడానికి అంగీకరించారు. ఈ విషయంగా నేను సభా ముఖంగా ఆ నాటి ముఖ్యమంత్రిగా వున్న గౌరవనీయ మర్రి చెన్నారెడ్డిగారికి నేను ధన్యవాదాలు చెబుతున్నాను. వారి ప్రత్యేకమైన కృషితో ఆ నాడు వారు ఆపరేషన్ గురించి హాస్పటల్‌లో అడ్మిట్ అయ్యే ముందు రోజు కూడా ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా ఆ నాటి వరల్డ్ బ్యాంక్ ఛైర్మన్‌తోటి మాట్లాడి ఈ లోన్ తీసుకురావడం

7 జరిగింది. ప్రజలలో సి.ఇ.ఆర్.పి. లోను గురించి ఒక అపోహ ఉంది. ఈ లోన్ ఏదో

50 జనరల్‌గా రోడ్లు ఇంప్రూవ్ చేయడానికో, లేక డ్రైయిన్స్ ఇంప్రూవ్ చేయడానికో లేక కాలువలు త్రవ్వడానికో అని చాల మంది అంటున్నారు. అది నిజం కాదు. 1990 మే నెలలో చెడిపోయిన డ్రైయిన్‌లను తిరిగి వాటి నిర్మాణానికి మాత్రమే లోన్లు ఇవ్వడం జరిగింది

మిస్టర్ స్పీకర్:- ఇంకా మైనర్ ఇరిగేషన్ మీద కూడ రిప్లయిరావాలి. .....

శ్రీ కె. ప్రభాకరరావు:- నన్ను కంటిన్యూ చేయనీయండి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- క్లారిఫికేషన్‌లలో చెప్పండి.

శ్రీ కె. ప్రభాకరరావు:- కోస్తా జిల్లాల్లో ఉండేటటువంటి రైతాంగానికి మరియు కృష్ణా, గోదావరి, పెన్నార్ బేసిన్‌లో ఉండేటటువంటి సుమారు 24 లక్షల ఎకరాలకు సంబంధించిన విషయం గురించి మాట్లాడుతున్నాను. మీరు "నెక్స్ట్" అంటే నేనేమి చెప్పను ?

మిస్టర్ స్పీకర్:- మీరు ఎన్ని చెప్పినా, వారు క్లారిఫికేషన్సు అడుగుతారు. అందుకని క్లారిఫికేషన్‌లో చెప్పితే బాగుంటుందని మిమ్మల్ని కోరుతున్నాను.

శ్రీ కే. ప్రభాకరరావు:- అధ్యక్షా, అలాగే కొంత మంది అసలు డ్రెడ్జింగ్ జరుగుతుందా లేదా అనే అనుమానం కూడ వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడయితే డ్రాయిన్సు వచ్చి సముద్రంలో కాని, గోదావరి నదిలో కాని పడుతాయో, ఆ నదీ ముఖ ద్వారాల దగ్గర ఇంతకు ముందు ఉన్న 8 డ్రెడ్జర్స్‌తోనే కాకుండా కొత్తగా ఇంకా 6 డ్రెడ్జర్స్‌తో ముఖ్యమైన ప్రదేశాల దగ్గర ఈ డ్రెడ్జింగ్ వర్క్ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఈ డ్రెయిన్‌ల గురించి కూడ రైతులకు ఇబ్బంది, బాధగా ఉంది. అది ఏమిటంటే ప్రభుత్వం ఎప్పుడూ మేజర్, మీడియం డ్రాయిన్‌ల గురించే చెప్తుతారు. మైనర్ డ్రెయినేల గురించి పట్టించుకోవడం లేదని.

శ్రీ కె. విద్యాధరరావు:- ఉన్న 8 డ్రెడ్జర్స్‌కు డీజిల్ లేక పనిచేయడం లేదు అది వాస్తవమా కాదా చెప్పమనండి. ఇంకా ఇప్పుడు కొత్త 8 డ్రెడ్జర్స్‌కు ఎక్కడ నుండి డీజిల్ తెస్తారు ? కొల్లేరు ముఖద్వారం దగ్గర ఉన్న డ్రెడ్జర్స్ పనిచేయక మూల పడి ఉన్నాయి.

శ్రీ కె. ప్రభాకరరావు:- విద్యాధరరావుగారు నన్ను పూర్తిగా చెప్పనీయండి. అక్కడ ఉన్నవి డాడ్ డ్రెడ్జర్స్ కాదు, అవి పనిచేస్తున్నాయి. కాకపోతే ఎప్పుడో 20 సంవత్సరాల నాటివి. కొత్తవాటికి ఫాబ్రికేషన్ జరుతున్నది. అవి త్వరలోనే వస్తాయి. నేను ఆఖరుగా ప్రతిపక్షాల వారిని రిక్వెస్టు చేసేదేమిటంటే, కట్‌మోషన్స్‌కు ప్రెస్ చేయకుండా ఈ పద్దును ఏకగ్రీవంగా పాస్ చేయమని కోరుతున్నాను.

(శ్రీ ఎం. రాఘుమారెడ్డి లేచి క్లారిఫికేషన్ అడుగ్గబోతుండగా.........)

మిస్టర్ స్పీకర్:- మైనర్ ఇరిగేషన్ మీద కూడ రిప్లయి కానివ్వండి. రెండింటికి వ్రాసుకొని అడగండి.

డాక్టర్ పి. శంకర్‌రావు:- అధ్యక్షా, మైనర్ ఇరిగేషన్ పద్దు మీద సుమారు 14 మంది సభ్యులు మాట్లాడారు. అది మీకు బాగా తెలుసు, అధ్యక్షా, 1993 సంవత్సరాన్ని మైనర్ ఇరిగేషన్ సంవత్సరంగా రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. దానిని పురస్కరించుకొని మార్చి 14 వ తేదీన జూబ్లీ హాల్‌లో అన్ని పార్టీల గౌరవసభ్యులను పిలిచి, వారి సలహాలు తీసుకోవడం జరిగింది. అది మీకు బాగా తెలుసు, ముఖ్యంగా ఆ సమావేశంలో సుమారు 80 మంది శాసనసభ్యులు పాల్గొన్నారు. ఈ మైనర్ ఇరిగేషన్ సంవత్సరాన్ని ఏ విధంగా విజయవంతం చేయాలి, ఏయే ప్రాజెక్టు ముందు తీసుకోవాలి, ప్రయారిటీ ఆఫ్ వర్క్స్ విషయంలో కాని, ఎగ్జిక్యూషన్ ఆఫ్ వర్క్స్ విషయంలో కాని, మేయిన్‌టెనెన్స్ ఆఫ్ వర్క్స్ విషయంలో కాని చాలా మంది శాసనసభ్యులు వారి అమూల్యమైన సలహా లిచ్చారు. వాటిని ముఖ్యమంత్రిగారికి సమర్పించడం జరిగింది. అవి వారి పరిశీలనలో ఉన్నాయి. ఆ సలహాలలో సుమారు 90 శాతం వరకు మంచి సలహాలున్నాయి.

అధ్యక్షా, ముందుగా ఈ మైనర్ ఇరిగేషన్ సంవత్సరాన్ని ఎందుకుప్రకటించారో చెప్పదలిచాను. ముఖ్యంగా సన్నకారు, చిన్నకారు రైతులకు భూములున్నప్పటికీ వారిని రైతులుగా పరిగణించారు అన్న ఉద్దేశ్యంతో రైతులకు భూమే కాకుండా సేద్యపు నీరు కూడా ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. లేకపోతే వారు రైతు కూలీలుగానే ఉండిపోతారు కాబట్టి, ఈ సంవత్సరాన్ని మైనర్ ఇరిగేషన్ సంవత్సరంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకం క్రింద ఎక్కడయితే మేజర్, మీడియం ఇరిగేషన్ సదుపాయాలు లేక, వర్షపాతం తక్కువగా ఉన్న వెనుకబడ్డ ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్ని ప్రభుత్వం ఉద్దేశ్యం. దీని వలన ముఖ్యంగా మైనర్ ఇరిగేషన్ సెక్టార్‌లోని సర్క్యులేషన్ ట్యాంక్‌లు, చెక్‌డామ్‌లు, బ్రీచ్డ్ ట్యాంక్‌లు, కొత్తట్యాంక్‌లతోబాటు లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్‌లు, బోర్‌వెల్స్ ట్యూబ్‌వెల్స్‌ను ప్రాధాన్యత ఆధారంగా తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నది. అదే విధంగా అధ్యక్షా, డ్రాట్ ప్రోన్ ఏరియాలతోబాటు బ్యాక్‌వర్డ్ ఏరియాలను కూడా అభివృద్ధిచేయాలనే ఉద్దేశ్యంతో ఈ సంవత్సరం పెద్ద ఎత్తున 100 కోట్ల రూ. లు కేటాయించడం జరిగిందనే విషయం తెలియచేస్తున్నాను. గతంలో ఈ మైనర్ ఇరాగేషన్ సెక్టార్‌ను నిర్లక్ష్యం చేయబడటం వల్ల, మేజర్, మీడియం ఇరిగేషన్ సౌకర్యాలు లేని లేక వర్షపాతం తక్కువగా ఉన్న ప్రాంతాలలోని రైతులు ఆందోళన చెంది ఉండటం వల్ల ఆ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గ్రహించి, రైతులను ఆదుకోవాలని ఈ పథకం రాష్ట్రప్రభుత్వం చేపట్టింది. రైతుకు నీరు అందించిన 100 రోజులకే దారిద్ర్య రేఖ నుండి పైకి తీసుకొని వచ్చే పథకం ఏదైనా ఉంది అంటే అది ఈ మైనర్ ఇరిగేషన్ పథకమే. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలు ఇచ్చే ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని ఈసభాముఖంగా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ముఖ్యంగా ఈ పథకం క్రింద 1993-94 సంవత్సరంలో అదనంగా 40 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందిచాడానికి పథకాలు చేపట్టుతున్నాం. అదే విధంగా 1993-94 సంవత్సరంలో మహబూబ్‌నగర్ జిల్లాలోని 36 గ్రామాలలోని 2500 ఎకరాలకు మంచి నీటి సౌకర్యం కల్పించేందుకు నెదర్లాండ్ ప్రభుత్వం యొక్క సహకారంతో ఒక పథకాన్ని పూర్తి చేయబోతున్నాం. అదే విధంగా బ్రీచ్డ్ ట్యాంక్స్ పనులకు ప్రాధాన్యత ఇచ్చి పెద్ద ఎత్తున నిదులు కేటాయించి, రెండు లక్షల అరవై వేల ఎకరాల భూమికి నీరు ఇచ్చి [illegible] ప్రభుత్వం సంకల్పించింది. అదే విధంగా తుఫాను వల్ల దెబ్బ తిన్న ట్యాంక్‌లను మరమ[illegible] చేసి సుమారు లక్షా, ఏభై వేల ఎకరాల భూమిని రెస్టోర్

చేయడం జరిగింది. ఆన్-గోయింగ్ స్కీములను పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగు చర్యలు తీసుకొంటున్నది. గత 10, 15 సంవత్సరాల నుండి వర్షపాతం తక్కువగా ఉండి కరువు కాటకాలనెదుర్కొంటున్న రాయలసీమ, తెలంగాణా జిల్లాలోనూ, కోస్తా ఆంధ్రలోని అప్‌ల్యాండ్ ప్రాంతాలను ఆదుకొనేందుకు పర్క్యూలేషన్ ట్యాంకుల నిర్మాణం సా. పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుంది. అదే విధంగా ముఖ్యంగా ఎ.పి.ఎస్.ఐ.డి.సి.7.00 ద్వారా ఈ సంవత్సరం సుమారు 15000 ఎకరాలకు అదనంగా నీరు అందిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ నిధుల నుంచి సబ్సిడి ద్వారా సుమారు 54 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి వస్తే ప్రధానమంత్రిగారు దానిలో భాగంగా మైనరు ఇరిగేషన్ కింద రూ. 36 కోట్లు కేటాయించారు. ఇరిగేషను డెవలప్‌మెంట్ కార్పొరేషను ద్వారా సుమారు ఒక లక్షా 30 ఎకరాల ఆయకట్టుకు నీరు అందించడానికి పథకాలు చేపట్టడానికి, అవి కూడా ఈ మార్చి 31లోగా పూర్తిచేయడానికి కృషి చేస్తున్నామని తెలియజేస్తున్నాను. గత 4 - 5 సంవత్సరాలలో ఎనర్జయిజు కాకుండా ఐ.డి.సి. ద్వారా బోర్లు తీసిన వాటి విషయంలో 862 పవర్‌వెల్సును ఈ మార్చి 31వ తేదీలోగా ఎనర్జయిజు చేయబోతున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆ తేదీలోపుగానే 1870 కొత్త పవర్‌వెల్సును కూడ పూర్తి చేస్తాం. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన ఫండ్సు ద్వారా యివి చేయబోతున్నాం. 51 కొత్త లిఫ్టు యిరిగేషను స్కీమ్సు కూడ కంప్లీట్ చేయబోతున్నాము. అధ్యక్షా, ముఖ్యంగా డప్ ప్రోగ్రాం కింద మన రాష్ట్రానికి 100 కోట్ల రూపాయలు కేటాయించారు. దానివల్ల 50 కోట్ల రూపాయలు ముఖ్యంగా లిఫ్టు యిరిగేషను స్కీములో గ్రౌండు వాటర్ పొటన్షియాలిటీ సృష్టించడానికి తీసుకుంటున్నాం. 1993 నుంచి 1998లోగా వీటిని పూర్తి చేయాల్సివుంటుంది. అదనంగా దానివల్ల 1 లక్షా 40 ఎకరాలు సాగులోకి వస్తాయి. ఈ వేళ మనది పని చేసే ప్రభుత్వం. ముఖ్యంగా సన్న, చిన్న కారు రైతులు, వెనుకబడిన ప్రాంతాల వారిని వృద్ధి చేయడానికి, ఎక్కడైనా వర్షపాతం తక్కువ వుంటే అక్కడ మేజరు యిరిగేషను, మీడియం యిరిగేషను ప్రాజెక్టులు లేని చోట్ల రైతులను ఆదుకొని తక్కువ ఖర్చుతో ఎక్కువ సదుపాయాలు కలుగజేసే పథకాలు చేపడుతున్నాం. రైతులను దారిద్ర్య రేఖపైకి తీసుకువచ్చేలా చేయబోతున్నాం. గౌరవ సభ్యులు యిచ్చిన సలహాలను తప్పకుండా పాటిస్తామని, అందుకు ప్రయత్నాలు చేసున్నామనే మనవి చేస్తున్నాను.

I request the Hon. Members to withdraw their cut motions and pass the Demands.

శ్రీ వి. జగపతిరావు:- అధ్యక్షా, గత అసెంబ్లీ సమావేశాలలో ముఖ్యమంత్రి గారు హామీ యిచ్చారు, దీని మీద హౌస్ కమిటీ వేయడానికి. శ్రీరాంసాగర్ డిలేడ్ యింప్లిమెంటేషను జరిగినచోట దాని ఎకౌంటబిలిటీ ఫిక్సప్ చేయడానికి ఎవరిద్వారా తప్పు జరిగిందో, ఎందుకు జరిగిందో తెలుసుకోవడానికి ఎలాంటి అభ్యంతరం లేదని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. దాని మీద ఏమీ చెప్పలేదు.

రెండవది, పేజీ 57లో దీనికి సంబంధించిన దాని మీద వాచ్‌డాగ్ సిస్టం అని తెలంగాణా ప్రాజెక్టుల మీద యిరిగేషను విషయంలో డెవలప్‌మెంటు బోర్డు వేయమన్నాం. కాని ఎడ్వయిజరీ బాడీ వేస్తామన్నారు.

మూడవది, ఏ ప్రాజెక్టు కమిట్ చేశాలో వాటికి ఫైనాన్సు కమిట్‌మెంటు లేదు. ఉదాహరణకు శ్రీరాంసాగర్‌కు రూ. 600 కోట్లు ఖర్చుచేసేది వుంటే 1993–94లో రూ. 51 కోట్లు ఖర్చు పెట్టారు. ఆ 51 కోట్లతో 1994లో కంప్లీటు చేయాలి. 1994 వరకు ఎక్స్‌పాన్షను రాలేదు. క్లియరెన్సు వచ్చిందన్నారు. 51 కోట్లతో 3 సంవత్సరాలలో ఎలా కంప్లీట్ చేస్తారు ? తర్వాత, స్టేజి 2కు క్లియరెన్సు వచ్చిందనే, ప్రధానమంత్రిగారు ఒప్పుకున్నారనీ అన్నారు. 10 లక్షల రూపాయలు పెట్టారు. ఫ్లోస్ కెనాలు గురించి ప్రభుత్వం ఒప్పుకుంగని, కమిట్ అయిందనీ చెబుతున్నారు. దాని మీద 20 లక్షలు పెట్టాడు, లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ విషయకంలో స్లూయిసెస్. కెనాల్ రెగ్యులేటర్స్ అన్నీ కనస్ట్రక్ష్ వేస్తామని కమిట్ అయ్యారు. దానికి 6 కోట్లు పెట్టారు.

ఇంకోక క్లారిఫికేషను సార్. సోమశిల ప్రాజెక్టు ఇంటిగ్రేటెడ్ ఆఫ్ ద తెలుగు గంగ ప్రాజెక్టు అన్నారు. ఇప్పుడు మాత్రం సెపరేట్‌గా చూపించారు. దానికి పెట్టిన ప్రొవిజన్ మాత్రం 8 కోట్లు, బడ్జెటు కాకుండా 250 కోట్లు. సోమశిల ప్రాజెక్టుకు 8 కోట్లు పెట్టారు, ఏవిధంగా దానిని పూర్తి చేస్తారు ?

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– 2000 ఎ డి లోపున కృష్ణానీరు బచావత్ ప్రకారం పూర్తిగా ఉపయోగించుకోవాలి. ఏ విధంగా పూర్తి చేస్తారు ? శ్రీశైలం ఎడమ కాలవ గురించి మనం చెప్పేది మొత్తం అదనంగా 100 కోట్లు అవుతుందని. అసలు ఆ రిపోర్టు వచ్చిందా ? ఏ సంవత్సరం లోపున ఈ టన్నెల్ పూర్తి చేస్తారు ? నల్గొండ ప్రజలకు ఏ సంవత్సరం లోపున నీళ్ళు అందిస్తారు. దానికి ఒక ప్లాను గాని, ప్రణాళికగాని వుందా ? శ్రీరాంసాగరు ఫ్లోలెవెల్ కెనాల్‌కు ఎప్పుడుపర్మిషను తెప్పించి కంప్లీట్‌చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తోంది ? అదే విధంగా మొదటి దశ ఎప్పుడు పూర్తి చేస్తారు ? ఈ 3 ప్రాజెక్టులు తెలంగాణాకు కావలసినవి. బడ్జెటులో ఒప్పుకున్న ప్రకారం ప్రాజెక్టువైజ్ కమిటీలు వేసి, సత్వరంగా నడవడానికి చర్యలు తీసుకోవాలి. శాసనసభలో డిస్కస్ చేశాం. ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తామని అన్నారు. ఆ ఆలోచన వున్నదా ?

శ్రీ ఎ. వీరప్ప (నల్లమడ):– రాయలసీమ ప్రాజెక్టుకు అంతా కలిపి, సా. తెలుగుగంగతో సహా మురుగునీరు పారడానికి డ్రైనేజి ఖర్చుల నిమిత్తం ఎంతభాగం
7.10 ఖర్చుపెట్టబడింది ? నీరు పారకానికి, డ్రెయిన్స్‌కు ఖర్చు పెట్టిన దానిలో రాయలసీమకు ఎంత భాగం ఖర్చు పెట్టబడింది ? గాలేరు, నగిరి ప్రాజెక్టుల ఇన్వెస్టిగేషన్‌కు రు. 50 లక్షలు పెట్టడం జరిగింది. ఈ డబ్బుతో ఆ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి కాబోతుంది ? ఎప్పుడు ఈ స్కీమ్స్ తీసుకోడానికి వీలవుతుంది ? నామమాత్రంగా తెలుగుగంగతో సహా రు. 60 కోట్లు పెడితే మురుగు నీటి పారుదలకే రు. 90 కోట్లు ఖర్చు అవుతుంది. ఈ

మొత్తం వరకు అయినా రాయలసీమకు ఖర్చు పెట్టే అవకాశం వున్నదా? ఎలాగయినా సరే శంకరరావుగారు తంటాలు పడి మైనర్ ఇరిగేషన్ సంవత్సరంగా ముఖ్యమంత్రిగారితో ఎనౌన్స్ చేయించారు వారికి ధన్యవాదాలు. అయితే రాయలసీమకు ప్రాధాన్యత ఇవ్వాము అన్నారు. మురుగు నీటికి ఖర్చు పెట్టినంత కూడా మేజర్ ఇరిగేషన్‌కు, మీడియం ఇరిగేషనకు రాయలసీమకు ఖర్చు పెట్టలేదు. మైనర్ ఇరిగేషన్ పైననే రాయలసీమ ప్రజలు ఆధారపడి వున్నారు కాబట్టి అనంతపురం జిల్లాకు మొత్తం రు. 100 కోట్లలో ఎంతవరకు ఖర్చు పెట్టగలరు? మేము అడిగేది ఏమీ లేదు. పెంచామని చెబుదారు. ఎంత అనేదాని గురించి చెప్పరు.

శ్రీ టి. పెంచలయ్య:- కడప జిల్లా కోడూరు నియోజక వర్గంలో ముస్కేరు ప్రాజెక్టుకు 1990వ సంవత్సరంలో అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చినది వాస్తవమేనా? అయితే దానికి టెక్నికల్ శాంక్షన యివ్వకుండా ఇంతవరకు జాప్యం చేస్తున్నందు వలన దాని ఖర్చు రు. 3 కోట్ల నుంచి రు. 5 కోట్లకు పెరిగిన మాట వాస్తవమేనా? అలాంటప్పుడు దీనిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? మైనర్ ఇరిగేషన్‌లో దీనిని చేపడతారా? రెండవది చెయ్యేరు ప్రాజెక్టును దాదాపుగా 20 సంవత్సరాల నుంచి కన్‌స్ట్రక్ట్ చేస్తున్నారు. అది ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ టి. సీతారం:- అధ్యక్షా, గౌరవనీయ మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు అన్ని ప్రాజెక్టుల గురించి చెప్పారు. కానీ వంశధార ప్రాజెక్టు విషయం మాట వరుసకు అయినా వివరణ ఇవ్వలేదు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:- నేను చెప్పాలనుకున్న విషయాలు ఇంకా వున్నాయి. కానీ సమయం లేక చెప్పలేదు. ఇప్పుడు అవకాశం ఇస్తే చెబుతాను.

శ్రీ టి. సీతారాం:- అయ్యా, వంశధార వచ్చేసరికి చెప్పాలనుకున్న మహానుభావులు కూడా చెప్పలేక పోతున్నారే అనేదే మా బాధ, వంశధార ఫేజ్ వన్, ఫేజ్ టు రెండిటికి కలిపి కేంద్ర ప్రభుత్వం 8వ పంచవర్ష ప్రణాళికలో మొత్తంగా రు. 5 కోట్లు కేటాయించిన విషయం వాస్తవమేనా? తరువాత ఆ నాటి ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారు, ఆ నాటి ఒరిస్సా ముఖ్యమంత్రి జె.బి. పట్నాయక్‌గారు ప్రాజెక్టు క్లియరెన్స్‌కు సంతకాలు పెట్టి, సి.డబ్ల్యు.సి. దగ్గర కూడా ఇవాళ క్లియరెన్స్ అయి, ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ కోసం, రీహాబిలిటేషన్ క్లారిఫికేషన్ కోసం మన రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగిన మాట వాస్తవమేనా? అయితే అది ప్రభుత్వం పంపించిందా? ఏ దశలో వున్నది? శ్రీకాకుళం జిల్లాలో వున్న మద్దు వలస రిజర్వాయర్ గురించి కూడా మంత్రిగారు ఎలాంటి వివరణ యివ్వలేదు. ఆ మద్దువలస రిజర్వాయర్‌ను ఎప్పటికి పూర్తి చేస్తారు?

శ్రీ కె. నూకరాజు (పాయకరావు పేట):- అధ్యక్షా, విశాఖపట్టణం జిల్లా పెసరాయర మండలం దార్లపూడి వద్ద వరాహనది మీద రిజర్వాయర్‌కు ఇది వరకు

అంచనాలు తయారు చేయడం జరిగింది. ప్రస్తుత ఇరిగేషన్ స్కీము క్రింద ప్రభుత్వం త్వరలో టేకప్ చేస్తారా ? రు. 50 కోట్లతో డప్ స్కీమును ఏర్పాటు చేస్తామని మంత్రిగారు చెప్పారు. డప్ ప్రోగ్రామ్‌లో లిఫ్టు ఇరిగేషన్ స్కీము క్రింద రు. 50 కోట్లు వుందని చెప్పడం జరిగింది. నక్కపల్లి మండలంలో ఉద్దండపురం గ్రామం వద్ద లిఫ్టు ఇరిగేషన్ స్కీమును ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నది. దాని వలన దాదాపు 2,500 ఎకరాలు ఆయకట్టు ఇరిగేట్ అవుతుంది. అది శాంక్షన్ చేస్తారా ?

శ్రీ కె. బొజ్జి:– అధ్యక్షా, ఖమ్మం జిల్లా భద్రాచలం నియోజక వర్గంలో చెర్ల మండలంలో తాల్‌పేర్ ప్రాజెక్టు 1975వ సంవత్సరంలో మొదలు పెట్టారు. ఎడమ కాలువ 20 కిలోమీటర్ల దూరం వరకు సాగింది. కుడి కాలువ ఇంతవరకు మొదలు పెట్టలేదు. ఈ సంవత్సరం దానిని మొదలు పెడతామని చెప్పి ఎస్టిమేషన్ వేశారు. ఎన్ని కోట్ల రూపాయలు శాంక్షన చేశారు ?

శ్రీ సిహెచ్. జయరాంబాబు :– అధ్యక్షా, 1993–94వ సంవత్సరాన్ని ఇరిగేషన్ సంవత్సరంగా ప్రకటించడం హర్షనీయం. మైనర్ ఇరిగేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 100 కోట్లు కేటాయించడం కూడా హర్షనీయమైన విషయం. ఎన్ని స్కీమ్స్ సర్వే చేశారు ? టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి ఎప్పటిలోగా పూర్తి చేయబోతున్నారు ? ఏ.ఏ. ప్రాంతాలలో ఈ స్కీమ్స్‌ను టేకప్ చేస్తున్నారు ? ఈ స్కీమ్ వలన ఎంత ఆయకట్టు ఇరిగేట్ అవుతుంది ? రెండవ ప్రశ్న నాగార్జునసాగర్ ప్రాజెక్టు సంబంధించిన లెఫ్టు, రైట్ బ్యాంక్స్ రిపేర్స్ కానందున దాని క్రింద సాగవుతున్న 20 లక్షల ఎకరాలలో కొన్ని లక్షల టన్నుల ఆహారధాన్యాలు పండించే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటి రిపేర్స్ కోసం రు. 100 కోట్లలో స్పెషల్ ఫండ్ క్రింద ఎంత అరేంజ్ చేస్తారు ? ఆ ప్రతిపాదన ఏమయినా ప్రభుత్వం దగ్గర వున్నదా ?

శ్రీ ఎన్. ఆంజనేయులు:– అధ్యక్షా, పోచారం మీడియం ప్రాజెక్టు వున్నది. దాని కెనాల్స్‌లో పూడిక వున్నందున 5 వేల ఎకరాలు బీదర్ ప్రాంతంలో పండడం లేదు. ఆ పూడిక వర్షా కాలం లోపల తీయిస్తారా ? గుజ్జులవాగు ప్రాజెక్టును 1985వ సంవత్సరంలో మొదలు పెట్టడం జరిగింది. మరి దానిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు. కొతంగల్ ప్రాజెక్టు విషయం ఎలా వున్నదంటే 'ఎద్దును కొని, పలుగు కొనలేదు 'అన్నట్లుగా వున్నది. 10 సంవత్సరముల క్రితం ప్రాజెక్టు అది. కేవలం కాలువలు లేక అది నిష్ప్రయోజనంగా వున్నది. ఆ కాలువలు ఎప్పటిలోగా చేస్తారు ?

డాక్టర్ జి. చిన్నారెడ్డి:– అధ్యక్షా, మహబూబ్‌నగర్ డిస్ట్రిక్టు మరొక సోమాలియా క్రింద తయారు అయింది. దీని మీద పర్యావరణ శాస్త్రజ్ఞులు ఈ మధ్య ఆందోళన వెలిబుచ్చుతున్నారు. ఈ జిల్లాలో సంవత్సరం, సంవత్సరం వర్షపాతం తగ్గుతూ వున్నది. మహబూబ్‌నగర్ జిల్లా సోమాలియా మాదిరిగా మారకుండా, ఎడారిగా మారకుండా ప్రభుత్వం ఈ సందర్భంగా ఎలాంటి ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టింది.

శ్రీ పి. సుభాష్‌చంద్రబోస్:- అధ్యక్షా, 10 లక్షల ఎకరాలు మొత్తం అంతా డ్రైనేజ్ బోర్డు వారు డ్రెయిన్స్ చేశారు. మైక్రోస్కోపిక్ డ్రెయిన్స్, రెవిన్యూ డ్రైన్స్ త్రవ్వకపోతే ఇప్పుడు ఖర్చు పెట్టిన రు. 700, రు. 800 కోట్లు కూడా వ్యర్థం అవుతాయనే అభిప్రాయం ప్రజలలో వున్నది. దీని విషయంలో మంత్రిగారు ఏమయినా శ్రద్ధ తీసుకుంటారా? మైక్రోస్కోపిక్ డ్రెయిన్స్ రెవిన్యూ డ్రెయిన్స్, మరియు మైనర్ డ్రెయిన్స్ విషయంలో ప్రభుత్వం ఏమి చేయబోతున్నది?

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఈనాడు రాష్ట్రంలో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో 7· 325 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రు. 1059 కోట్లు ప్లాన్ అండ్ నాన్ ప్లాన్ బడ్జెట్ సాంక్షన్ చేయమని ఈనాడు ఈ హౌస్ ముందుకు ముగ్గురు మంత్రులు వచ్చారు. అసలు సూపర్‌విజన్ చేయడానికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు లేకుండా ఈ డబ్బు ఎవరు స్వాహా చేయడానికి మీరు మమ్మల్ని అమోదించమని అంటారు? ఆ విషయం దయచేసి చెప్పాలి. ఎప్పుడు ఈ పోస్టులు ఫిల్ అప్ చేయబోతున్నారు? (2) యూరోపియన్ ఎకనమిక్ కమ్యూనిటి ఎయిడ్ ప్రాజక్ట్స్ క్రింద 57 ప్రాజక్టులలో 28 యూరోపియన్ ఎకనమిక్ కమ్యూనిటీ వారు క్రియేట్ చేశారు. 29 ప్రాజక్టులు స్టేట్ ప్లాన్ క్రింద గత బడ్జెట్ సమావేశాలలో, అనాటి మంత్రిగారు ప్లాన్ క్రింద టేకప్ చేస్తామని అన్నారు. ఈ సంవత్సరం మీరు అవి టేకప్ చేసి...... లాండ్ ఎక్విజిషన్‌కు సగం పూర్తి అయిన స్టేజ్‌లో కొన్ని ఉన్నాయి, 80 శాతం పూర్తి అయిన స్టేజ్‌లో కొన్ని ఉన్నాయి. డాం పూర్తి అయి, రిజర్వాయిర్ పూర్తి అయి, కాలువలు త్రవ్వని పరిస్థితులలో కొన్ని ఉన్నాయి. దయచేసి ఈ సంవత్సరం మీరు అవి పూర్తి చేస్తారా?

శ్రీ డి. చిన మల్లయ్య:- అధ్యక్షా, ఇప్పుడు మన గవర్నమెంటువారు దాధాపు 15 కొనసాగుతున్న భారీ ప్రాజక్టులకు, 22 కొత్త ప్రాజక్టుల కేటాయింపులకు, 22 మిగిలిపోయిన మధ్య తరహా ప్రాజక్టులకు వేలాది జల వనరుల కొరకు, చిన్న గుంటలు, చెరువుల కొరకు ఒక 500 కోట్ల రూపాయలు కేటాయించారు. ఈనాడు ఉన్న పరిస్థితుల దృష్ట్యా, రు. 500 కోట్లు అంటే, రూపాయి విలువ పడిపోయింది, ధరలు పెరిగిపోయాయి, అందువల్ల ఇప్పుడు మనం ఏ పరిస్థితులో కూడా 2000 సంవత్సరం వరకు వాడుకోవలసిన నీటిని వాడుకోవడానికి యుద్ధ ప్రాతిపదికన కార్యక్రమాలు చేపడితే తప్ప, మన రాష్ట్రం బాగుపడదు. అందుచేత రు. 500 కోట్లకు బదులు 1000 కోట్లు కేటాయించండి. డబ్బు లేకపోతే, ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు తీసుకోండి, లేకపోతే, వేరే చోట అప్పు తీసుకోండి. దానిని అంగీకరిస్తాం కాని రు. 1000 కోట్లు ఈ సంవత్సరం కేటాయించి, యుద్ధ ప్రాతిపదికగా ఈ 6 సంవత్సరాల లోపల మనం బచావత్ అవార్డు నీటిని వాడుకోవడానికి తగిన కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటారా? (2) శ్రీరాంసాగర్ వరద కాలువ గురించి రు. 959 కోట్లతో...... ఇప్పుడు ఒప్పుకోలేదు అంటున్నారు, టెక్నికల్ శాంక్షన్ అయింది, ప్రధాన మంత్రిగారు చెప్పారు,

ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు. రు. 20 లక్షలు మాత్రమే దానిమీద కేటాయించారు. రు. 20 లక్షలు కేటాయిస్తే, ఎక్కడ ప్రారంభం అవుంది? కనీసం ఆ ప్రాజక్టుకు అయినా, మీరు ఇమ్మీడియట్‌గా కొన్ని కోట్ల రూపాయలు కేటాయించి, ఆ ప్రాజక్టు చేపడతారా? నేను మిగిలిన ప్రాజక్టుల గురించి అడగను, మొత్తం కలిపి అడిగాను కాబట్టి, ఆ రు. 1000 కోట్లు అంగీకరిస్తారా? లేదా అనేది ఒకటి, ఇంక రెండోది ఏమిటంటే, చిన్న నీటి వనరుల గురించి చాలా వాగ్దానాలు చేశారు, వాటిలో కొన్ని నా నియోజకవర్గంలో ఉన్నాయి. 1, 2 పాయింట్లు మాత్రమే అడుగుతున్నాను, వారిని నోట్ చేసుకుని జవాబు చెప్పమని అడుగుతున్నాను. చింతల లౌద్ది అనే లొద్దినుండి బైలేస్ చెరువులోకి ప్రాపర్ ఛానల్ ద్వారా – దీనికోసం మూడు లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు. అది పూర్తి కాలేదు. మధ్యలో బదలిపెట్టారు. ఇప్పుడు దానిని పూర్తి చేయడానికి ఈ చిన్ననీటివనరుల సంవత్సరంలో పూర్తిచేయడానికి ప్రభుత్వం బాధ్యత తీసుకొంటుందా? అట్లానే నారాయపురం వాగులో ఒక మాటు కట్టారు. దానిని త్రూ ప్రాపర్ ఛానల్ ఇందుర్తికి తెస్తారు. సింగరాయ ప్రాజక్టు అయిపోయింది. కాలువలు రాలేదు. ఆ ప్రాజక్టు మళ్లీ పూడుకుపోయి. కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. దానికి రు. 2 కోట్లు శాంక్షన్ ఇచ్చారు. ఇంతవరకు అది ప్రారంభ దశకు కూడా నోచుకోలేదు. దానిని పూర్తి చేయడానికి ఏమి చర్యలు తీసుకొంటారు? ఇటు వంటి వేలాది గుంటలు, చెరువులు పూడికలు పడ్డాయి. గండ్లు పడ్డాయి. ఆ పూడిక తీయడానికి కాని, గండ్లు పోయ డానికి కాని, సరియైన కార్యక్రమంతీసుకుని, క్రొత్త ప్రాజక్టుల నిర్మాణం కొరకు ఏమి చర్యలు తీసుకుంటారు? ఆ డబ్బు రు. 100 కోట్లు చాలదు. రు. 200 కోట్లు దాని మీద పెట్టించడానికి ప్రభుత్వం ఆ డబ్బు కేటాయిస్తుందా?

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, ఇప్పుడు జగపతిరావు గారు మాట్లాడుతూ, ఈ హౌజ్‌లో కొన్ని ఎస్యూరెన్సెస్ ఇవ్వడం జరిగిందని అన్నారు. అవి త్వరలో పరిశీలన చేయిస్తానని మనవి చేస్తున్నాను. తరువాత ఈ ఫడ్ల ఫ్లో కెనాల్స్‌కు రు. 20 లక్షలు ఏమి సరిపోతుందని అన్నారు. అది అవసరాన్నిబట్టి ఎక్కువ చేసుకోవడానికి ప్రయత్నం చేద్దాము. ఏదో రంకగా ఎడ్జస్ట్‌మెంట్ చేసుకునే ప్రయత్నం చేద్దాము; in case we have more works to be taken up. అలాగే, మన రఘుమారెడ్డి గారు, తరువాత జగపతిరావు గారూ కూడా శ్రీశైలం టన్నెల్ ఎప్పటికి పూర్తి చేస్తారు, ఖర్చు ఎంత? రు. 50 కోట్లు ఎందుకు అవుతుంది అన్నారు, ఈ విషయంలో తమకు మనవి చేస్తున్నాను, అది గ్లోబల్ టెండర్లు పిలుస్తున్నాము ఫీజిబిలిటీ రిపోర్టు, టన్నెల్ గురించి టెక్నికల్ రిపోర్టు తయారు చేయడానికి అది సుమారు ఒకటిన్నర సంవత్సరాల సమయం పడుతుంది. అది వారు టేకప్ చేసిన తరువాత 14 నెలలు, 18 నెలల సమయం పడుతుంది. ఇది 40 కి.మీ. లెంగ్త్ టన్నెల్ ఉంటుంది. ఎక్స్‌ట్రా రు. 50 కోట్లు ఎందుకు అవుతుంది అంటే, ఈ టైగర్ శాంక్చ్యుయరీ అక్కడ ఉండడంవల్ల ఫారెస్టు డిపార్టుమెంటువారు ఏమి అంటున్నారంటే, ఈ 40 కి.మీ. సొరంగంలో మనం త్రవ్విన మట్టి ఏదైతే ఉంటుందో, మధ్యలో ఎక్కడన్నా ఒక కన్నం పెట్టి బయటకు తీస్తామంటే, అలా వీలు పడదు, ఎక్కడ కూడా ఈ డిబ్రి బయటకు పోయడానికి వీలు పడదని అనడంవల్ల – ఎగ్జైన్ వుయ్ హావ్‌టు బ్రింగ్ బ్యాక్ ది ఎంటైర్ డిబ్రి టు ది పాయింట్ – జీరో పాయింట్ ఎక్కడైతే స్టార్ట్

అవుతుందో, అక్కడకు తీసుకురావాలి. కాబట్టి రు. 50 కోట్లు ఎక్స్ట్రా అయినప్పటికి కూడా ఆ సెకండ్ లొకేషన్‌లోనే ఇది చేపట్టాలనే నిర్ణయం ప్రభుత్వం చేసింది, గ్లోబల్ టెండర్లు పిలవడం జరిగిందనిమనవి చేస్తున్నాను.

శ్రీ వి. జగపతిరావు:- అధ్యక్షా,

Sri K. Prabhakara Rao:- Mr. Jagapathi Rao garu, you are a senior Legislator. The Budget is the open secret. I need not tell you in detail..... తరువాత మరి వీరప్ప గారు హంద్రీనీవా సుజల స్రవంతి గురించి అడిగారు. అది రెండు సంవత్సరాలలో పూర్తి చేయబడుతుంది. అలాగే, రెండు సర్క్యూట్లు పని చేస్తున్నాయి. గండికోట గురించి అడిగారు, ఈ సంవత్సరంలో పనులు పూర్తి చేపట్టబడతాయి, ప్రోగ్రెస్‌నుబట్టి ఎలక్ట్రిఫికేషన్ చేయడం జరుగుతుంది. వంశధార గురించి చెప్పలేదు అన్నారు. వంశధార స్టేజ్-2 రిపోర్టు గవర్నమెంట్‌కు పంపడం జరిగింది. క్లియరెన్సు కోసం వెయిట్ చేస్తున్నామని చెబుతున్నాను. అలాగే, ఒరిస్సా ప్రభుత్వం కొన్ని సాటిస్టిక్స్ అన్ కాచ్‌మెంట్ మాడలింగ్ - మూడు నెలలు స్టడీ చేసి, ఒరిస్సాప్రభుత్వానికి ఇన్‌ఫర్మేషన్ పంపించడం జరుగుతుంది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మేజర్ ఇరిగేషన్‌లో 325 పోస్టులు ఖాళీగా వున్నాయి. అవి ఎప్పుడు నింపుతారు అని అడుగుతున్నారు.

శ్రీ కె. ప్రభాకరరావు:- త్వరలో పరిశీలన చేస్తాము.

శ్రీ డి. ప్రసాదరావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పెంచలయ్య గారు చేయ్యేరు ప్రాజక్టు గురించి ఎప్పుడు కంప్లీట్ చేస్తారనే విషయం గురించి అడిగారు. ఈ ప్రాజక్టుకు రు. 1678 లక్షలు అప్పుడే ఖర్చు చేయడం జరిగింది. 1993-94 ఆర్థిక సంవత్సరానికి రు. 150 లక్షలు కేటాయించడం జరిగింది. 9వ పంచవర్ష ప్రణాళికలో ఆ ప్రాజక్టు పూర్తి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మనవి చేస్తున్నాను. అట్లాగే, మద్దు వలస ప్రాజక్టు గురించి గౌరవసభ్యులు అమృతకుమారి గారు, సీతారాంగారు.......

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- మంత్రిగారూ, ఒక్క నిమిషం. ఇప్పుడు నల్గొండ జిల్లాలో దిండి ప్రాజక్టు క్రష్ గేట్స్ కొరకు రు. 5 కోట్లు అంచనా శాంక్షన్ అయింది. కాని డబ్బు ఎలాట్ చేయలేదు, అది ఎప్పుడు చేస్తారు? (2) కనగల్లు వాగు మీద పికప్ వెయిర్‌కు మంత్రిగారు ఒప్పుకున్నారు. అది ఎప్పుడు కడ్తారు? ఈ రెండు అడుగుతున్నాను.

శ్రీ డి. ప్రసాదరావు:- అధ్యక్షా, ఈ మద్దు వలస ప్రాజక్టు గురించి అమృత కుమారి గారూ, సీతారాంగారు పనుల అమలులో జరుగుతున్న జాప్యం గురించి అడిగారు. డామ్ 6,7 బాక్సుల్లో ఒక ఫాల్ట్‌జోన్ ఐడెంటిఫై చేసినందువల్ల ఇది టెక్నికల్‌గా ఉన్న ఇబ్బందులను పూర్తి చేయడానికి ఉన్నతాధికారులతో ఒక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ జోన్‌లో వచ్చిన ఫాల్ట్‌ను గుర్తించి తగినటువంటి సాంకేతికమైన నిర్ణయాలు తీసుకుని, ఇది పూర్తి చేయడానికి అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో రు. 130 లక్షలు కేటాయించడం జరిగింది. వీలైనంత త్వరలో ఆ ప్రాజక్టు పూర్తి చేయాలని, అక్కడ స్థానికుల ప్రయోజనాలు కాపాడడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తున్నాను.

దిండి ప్రాజక్టులో నేషనల్ వాటర్ మేనేజ్‌మెంటు బోర్డు క్రింద ఈ కాలువల లైనింగ్ కార్యక్రమం త్వరితగతిన జరుగుతుంది. ఇటీవల నేను ఆ ప్రాజక్టు కూడా చూడడం జరిగింది. అక్కడ ఎక్స్‌ట్రా స్టోరేజ్ చేయడానికి ఎక్స్‌ట్రా ఆయకట్టు తీసుకోవడానికి రిజర్వాయర్ మీద గేట్లు పెట్టమని చెప్పి ఎప్పటినుంచో ప్రతిపాదన ఉంది. నిధుల సావకాశం బట్టి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తుంది.

శ్రీ పి. శంకర రావు:- అధ్యక్షా, అగిసం వీరప్పగారు అనంతపురం జిల్లా యొక్క పరిస్థితిని గురించి చెప్పారు. అనంతపురం జిల్లా గురించి రాష్ట్ర ప్రభుత్వానికి బాగా తెలుసు, రాష్ట్ర ప్రజలకూ కూడా బాగాతెలుసు. అక్కడ ఏ స్కీములు తీసుకోవాలనే విషయంలో వాటికి ప్రయారిటీ క్రింద ఎక్కువ ఫండ్స్ ప్రొవైడ్ చేయాలనే విషయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం చాలా అర్థం చేసుకున్నది. ఆ విషయాలు ఆలోచించి, ఫండ్స్ కూడా తగిన మొత్తంలో కేటాయించాలనే విషయంలో మేము చర్యలు తీసుకుంటున్నాము. అదే విధంగా పెంచలయ్య గారు మస్వేరు ప్రాజక్టు విషయంలో చెప్పారు, అది 1993-94 సంవత్సరం మైనర్ ఇరిగేషన్ ఇయర్ క్రింద టేకప్ చేస్తామని చెబుతున్నాను. అదే విధంగా డా|| చిన్నారెడ్డి గారు మహబూబ్‌నగర్ జిల్లా విషయంలో చాలా ఆందోళన వ్యక్తం చేసారు. అక్కడ సుమారు 100-150 పెర్కొలేషన్ టాంకులు ఈ సంవత్సరం తీసుకోబోతున్నాము. 400 బోర్‌వెల్స్ తీసుకోబోతున్నాము; 1993-94 సంవత్సరంలో. అదేవిధంగా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు 8 ఉన్నాయి, వాటిని కూడా 93-94లో పూర్తి చేస్తాము అదే విధంగా రఘుమారెడ్డిగారు చెప్పారు. కనగల్లువాగు విషయంలో అది 1993-94లో తీసుకుంటామని ఇంతకుముందు చెప్పాము. సభాముఖంగా ఇప్పుడు చెబుతున్నాను. ఆంజనేయులుగారు చెప్పారు. గాజులవాగు ప్రాజెక్టు విషయంలో రివైజ్డ్ ఎస్టిమేట్ రు. 196 లక్షలు అయ్యింది. దానిని 1993-94లో గ్రౌండ్ చేస్తామని తెలియజేస్తున్నాను. అదే విధంగా లద్దివాగు ప్రాజెక్టు విషయంలో రివైజ్డ్ ఎస్టిమేట్ రు. 42 లక్షలు, దానిని కూడా 1993-94లో టేకప్ చేస్తామని తెలియజేస్తున్నాను.

DEMAND No. XXXVII - IRRIGATION - Rs. 1048, 99, 91, 000/-

Mr. Speaker :- The question is:-

Sri B. Venkateswara Rao:- Sir I beg to move :

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

1౦౦ ఎడమ గట్టుకాలువకు గ్లోబల్ టెండర్స్ పిలిచామని చెప్పి ఇప్పటికి ఏమీ చేయకుండా ఉన్న డివిజన్లు ఎత్తివేసి 2000 సంవత్సరం దాటేవరకు ఆపుచేయునట్లు జాప్యం చేస్తున్నదానికి

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

శ్రీరాం సాగర్ రెండవదశ ఎత్తిపోతల పథకములను ప్రారంభించకుండా జాప్యం చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

పశ్చిమగోదావరి జిల్లా సిద్ధాంతం నుండి లక్ష్మిపాలెం వరకు ఉన్న వశిష్ట గోదావరి ఏటి గట్టుపై రోడ్డువేయమని కోరినను వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులకు ఎటువంటి క్లియరన్సు కేంద్రప్రభుత్వం నుండి ప్రయత్నించవలసిన గ్రాంట్లు మంజురు చేయనందుకు నిరసనగా.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by

For not completing the protected water supply scheme which have been started in the state of Andhra Pradesh.

C. Vittal Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

ఖమ్మం జిల్లాలో నాగార్జున సాగర్, ఎడమకాల్వపై ఎత్తిపోతల పథకాలను మంజూరు చేయబడిన మూటాపురం, కైకొండాయిగూడెం, వెంకటాయపాలెం, ఏమకూరు మొదలైన పథకాలను అమలు జరుపుటలో జాప్యానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

నాగార్జునసాగర్ ఎడమకాల్వకు ఏటా గండ్లుపడి, వ్యవసాయానికి అంతరాయం జరుగుతున్నది. తద్వారా కోట్లాది విలువైన పంటలనష్టం జరుగుతున్నప్పటికి నిర్లక్ష్యంగా చూస్తున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా.

Sri D. Siva Rama Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

For failing to initiate work in the Tungabhadra high level channel stage-II which was approved by the Planning Commission in the year 1967.

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

For failing to take timely and appropriate steps for grounding the Bhima and Shunkesala Projects in Andhra Pradesh.

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

In protest of the total neglect of work of the Janjavathi Project which has been pending for years.

Sri P.V. Krishna Rao:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

For failing to get the approvals for irrigation projects from the Government of India and thus keeping projects pending in Andhra Pradesh.

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

For not even attempting to implement the Polavaram Project on the river Godavari of the State of Andhra Pradesh.

Sri M. Venkateswara Rao:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

In protest of the total neglect of the Polavaram Project in Andhra Pradesh.

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

For procastinating the work on the Janjavathi Project.

Sri P. Narayanaswamy Naidu:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

In protest of the tardy progress of the Pulichintala Reservior.

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

For failing to irrigation to the optimum land which could be brought under cultivation by the Vengalriasagaram in the Vijayanagaram District.

Sri N. Chandrababu Naidu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

In protest of not modernising the Krishna river Delta irrigation systems.

Sri M.V. Krishna Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

For failing to modernise the Godavari River Delta irrigation systems.

Sri N. Yethiraja Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

In protest for not supplying the farmers water from the Raiwada Project in the Visakhapatnam District.

Sri G. Nagi Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

In protest of the state Governments attempts to gift away the right of Andhra Pradesh in the use of the Krishna Waters as determined by the Bachawat Commission.

Sri K. Ramakant:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

For failing to see that the Nagarjunasagar Project serves to its full optimum level as envisaged.

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

శ్రీరాంసాగర్ వరదకాల్వ నిర్మాణంకు గత బడ్జెట్లో 20 లక్షలు ఖర్చుకుపెట్టి ఈ సంవత్సరం ఒక పైసాకూడా కేటాయించకపోవడం వలన కరీంనగర్ జిల్లా, వరంగల్‌జిల్లా, నల్గొండజిల్లా, పెంటప్రాంతాలు ఎడారిగా మారిపోగల ప్రమాదాన్ని గమనించుట లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

శింగిరయ్య ప్రాజెక్టు నిర్మాణం 4 సం||లుగా పూర్తి చెయబడనందుకు ప్రాజెక్టులయ్య కూగా కాల్వల నిర్మాణం చేపట్టబడనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

శనిగర ప్రాజెక్టు క్రింద కాల్వలు ఆ ప్రాజెక్టులోనికి వచ్చే కాలువలను బాగుచేయబడుట లేనందుకు, ఇంతవరకు చేసిన పన్లుకు కంట్రాక్టర్లకు డబ్బులు యివ్వబడుట లేనందుకు నిరసనగా.

Sri M.B. Chowhan:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

ఈ బడ్జెట్ నుండి మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిండి ప్రాజెక్టుపై మూడు అడుగుల షట్టర్స్‌కై నిధులు కేటాయించనందుకు నిరసనగా.

Sri G. Muddukriahnama Naidu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

For constructing a defective bridge on the River Swarnamukhi on N.H. 5 in the Nellore District.

Sri Dadi Veerabhadra Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

For ignoring the Telugu Ganga Project despite its importance.

Sri P. Kanaka Sundara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

For exhibiting an attitude of neglect in the execution of work of the Andhra Project on the river Champavathi thus dening development to the traditional drought prone areas.

Sri N. Raghuram:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1048,99,91,000/- for Irrigation by Rs. 100/-.

For failing to ground the stage-II of the Polavaram Project effecting the already backward areas of the state.

DEMAND No. XXXVIII - MINOR IRRIGATION - Rs. 126,44,06,000/-

Sri M. Raghuma Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 126,44,06,000/- for Minor Irrigation by Rs. 100/-.

For the failure to prevent the rampant dishonesty which has eaten into the vitals of Minor Irrigation schemes reducing the whole Minor Irrigation department to a farce in Andhra Pradesh.

To reduce the allotment of Rs. 126,44,06,000/- for Minor Irrigation by Rs. 100/-.

For failing to effectively take up Minor Irrigation schemes in the drought prone district of Anantapur.

Sri P. Narayanaswamy Naidu: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 126,44,06,000/- for Minor Irrigation by Rs. 100/-.

For totally neglecting Minor Irrigation in the north costal districts of Srikakulam, Vijayanagaram and Visakhapatnam in Andhra Pradesh.

To reduce the allotment of Rs. 126,44,06,000/- for Minor Irrigation by Rs. 100/-.

In protest of not utilising the facilities which nature has endowed for Minor Irrigation in the drought prone district of Vijayanagaram.

Sri P.V. Krishna Rao: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 126,44,06,000/- for Minor Irrigation by Rs. 100/-.

In protest of the total neglect exhibited by the Government in the work known as the Vamsadhara Stage-II which was to benefit the farmers in the Backward District of Srikakulam.

Sri L.B. Dukku: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 126,44,06,000/- for Minor Irrigation by Rs. 100/-.

In protest of not releasing funds in time for repair and restoration works on the left canal thus causing irrepairable damage to crops standing on lakhs of acres in Andhra Pradesh.

Sri P. Chalapathi Rao:

To reduce the allotment of Rs. 126,44,06,000/- for Minor Irrigation by Rs. 100/-.

Despite the scanty rainfall in the State, the state Government has not geared itself up to it's responsibility of providing dringing water in our villages.

Sri M.B. Chowhan:

To reduce the allotment of Rs. 126,44,06,000/- for Minor Irrigation by Rs. 100/-.

గౌ|| ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డిగారు కొండభీమునపల్లి మైనర్ ప్రాజెక్టు కట్టను పెంచుటక్కు నిధులు కేటాయిస్తామని హామీయిచ్చారు. కానీ కేటాయించనందుకు నిరసనగా.

DEMAND No. XXXIX - POWER DEVELOPMENT - Rs. 390,77,56,000/-

Sri B. Venkateswara Rao:- Sri, I beg to move:

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power Development by Rs. 100/-.

పశ్చిమగోదావరి జిల్లా పూలపల్లి గ్రామ ఏరియాను, పాలకల్లు టౌన్‌లో విద్యుదీకర లైనును కలిపి వేయమని అనేకసార్లు కోరినను యింతవరకు పాలకల్లుటౌన్‌ల పూలపల్లి ఏరియాను కలపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power Development by Rs. 100/-.

రాష్ట్రంలో కరంటుకోత విధించబోమని ప్రభుత్వం హామీయిచ్చి ప్రస్తుతం కరంటు కోత విధించడాన్ని నివారించుటకు ఎటువంటి చర్య తీసికోనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power Development by Rs. 100/-.

పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలము లక్ష్మిపాలెం గ్రామపంచాయితీ లక్ష్మిపాలెం అవుట్ ఫాల్స్‌నుండి గ్రామమువరకు విద్యుదీకరణ చేయనందుకు నిరసనగా·

Sri P. Ashok Gajapathi Raju: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power Develpment by Rs. 100/-.

In protest of the misuse of the concept of Private generation to the detriment of the A.P.S.E.B.

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power Development by Rs. 100/-.

For not using compact fluorscent lamps in our street lighting and saving considerable energy.

Sri Vittal Reddy: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power Development by Rs. 100/-.

రాష్ట్రవ్యాప్తంగా కంరెటులో మోల్టేని నివారించి, సేద్యపుబావులకు విద్యుచ్ఛక్తిని అందించుటక్కై విస్తృతంగా 33-11 కె.వి. సబ్‌స్టేషన్లు నిర్మించుటలో శ్రద్ధ తీసుకోలేని గవర్నమెంటు విధానానికి నిరసనగా.

Sri D. Rajagopal: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power development by Rs. 100/-.

పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలము మట్టపర్రు పంచాయితీ పెచ్చెట్టివారి పాలెంకు విద్యుదీకరణ చేయనందుకు నిరసనగా.

Sri K. Ramulu Sir, I beg to move:

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power development by Rs. 100/-.

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పటన్ నియోజకవర్గములో రైతులు వ్యవసాయానికి విద్యుత్తు కనెక్షన్ల కొరకు సం||ల తరబడి పెండింగులో ఉన్న రైతులకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వనందుకు నిరసనగా.

Sri A. Madhava Reddy: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power development by Rs. 100/-.

In protest of the increasing of electrical charges abnormally on the farmers who are forced to use power to energise their pump sets in the State.

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power development by Rs. 100/-.

In protest of the failure to utilise Natural Gas as an base for power gernerating on a substantial level in Andhra Pradesh.

Sri Kolla Appala Naidu: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power Development by Rs. 100/-.

For failing to generate electrical power at an optimum level in the Thermal Power Units within the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power Developmentby Rs. 100/-.

For failing to ground the 132 KVA Sub-station at Kothavalasa in the Vijayanagaram District.

Sri P. Narayanaswamy Naidu: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power Development by Rs. 100/-.

We portest the abnormal hike in the power tariff for all category of consumers of electricity in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power Development by Rs. 100/-.

For interfeasing with the A.P.S.E.B. arrear collection resulting in the boards incapability due to financial incapacity of improving it's performance.

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power Development by Rs. 100/-.

For failing to electrify tribal hamlets in the state of Andhra Pradesh.

Sri P.V. Krishna Rao: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power Development by Rs. 100/-.

For consistantantly and constantly hindering the power supply to all categories of consumers in the State of Andhra Pradesh.

Sri N. Anajaneyulu: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power Development by Rs. 100/-.

In portest of the tardy progress of the Visakhapatnam Super Thermal Project of 1000 MW installed capacity.

Sri N. Yethiraja Rao: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power Development by Rs. 100/-.

In protest for the steep hike of electrical tariff on the agriculture sector in Andhra Pradesh.

Sri M.V. Krishna Rao: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power Development by Rs. 100/-.

For failing to prevent the theft of electrical energy in Andhra Pradesh.

Sri G. Muddukrishnama Naidu: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power development by Rs. 100/-.

For not effectivily using our Natural Gas wealth for the generation of electrical power.

Sri P. Chalapathi Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power Development by Rs. 100/-.

For failing to supply uniterupted power to the cottage and small industry in Andhra Pradesh.

Sri V. Chander Rao: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power Development by Rs. 100/-.

For demonstrating an inability of collecting huge arrears from seclected consumers thus straining the electricity boards finances in Andhra Pradesh.

Sri K. Subba Reddy: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power Development by Rs. 100/-.

In protest of inefficient handeling of power generation in Andhra Pradesh thus aggrevating an power shorage in the State.

Sri K. Kala Venkata Rao: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power Development by Rs. 100/-.

In protest of not being able to supply quality power to all categories of consumers of electricity in Andhra Pradesh.

Sri D. Chinna Mallaiah: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power Development by Rs. 100/-.

రాష్ట్రములు విద్యుత్ సరఫరాలో మీటర్ యూనిట్ ఛార్జీలు పెంచినందుకు, అదేవిధంగా విద్యుత్ కొరత నివారించలేనందుకు హరిజన, గిరిజన, వెనుకబడిన కులాల చిన్నకారు, సన్నకారు రైతులకు వ్యవసాయానికి కరంటు సరఫరా, క్రొత్త సర్వీసులు అందించబడుట లేనందుకు నిరసనగా·

Sri D. Chinna Mallaiah: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power Development by Rs. 100/-.

జలవిద్యుత్ మరియు థర్మల్ విద్యుత్ కేంద్రాలను అభివృద్ధి చేయటంలో వైఫల్యం చెందినందున రాష్ట్ర ఆదాయం పడిపోవడానికి కారణమైనందున పంటలు ఎండిపోయినాయని అందువలన ప్రభుత్వానికి నిరసనగా·

Sri M.B. Chowhan: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 390,77,56,000/- for Power Development by Rs. 100/-.

రాష్ట్రంలో విద్యుత్ కోతను నివారించడానికి, వ్యవసాయ బావులకు కనెక్షన్లు యిచ్చుటకు, గ్రామోదయ స్కీములందు యిచ్చిన స్కీములకు కనెక్షన్లు యిచ్చుటకు ఈ కేటాయింపు సరిపడనందులకు నిరసనగా·

(PAUSE)

The motion was negatived and the cut motions to be lost.

Mr. Speaker:- The question is....

"That the Government be granted a sum not exceedng Rupees One Thousand and Forty eight Crores Ninetynine lakhs and ninetyone thousands under Demand No. 37-- IRRIGATION."

"That the Government be granted a sum not exceeding Rupees Seven Crores Ninetyone Lakhs and Thirtythree Thousands under Demand No. 45-- SCIENCE, THCHNOLOGY AND ENVIRONMENT."

"That the Government be granted a sum not exceeding Rupees Three Hundred and Ninety Crores Seventyseven Lakhs and Fiftysix Thousands under Demand No. 39-- POWER DEVELOPMENT."

"That the Government be granted a sum not exceeding Rupees One Hundred and Twentysix Crores Fortyfour Lakhs and Six thousands under Demand No. 38-- MINOR IRRIGATION."

(Pause)

The motion was adopted and the demands were granted.

Mr. Speaker:- Now the House is adjourned to meet again at 8-30 a.m. to-morrow.

(The House then adjourned at 7-33 p.m. to meet again at 8-30 a.m. on Thursday, the 18th March, 1993.)